సుందరకాండము

పదచ్ఛేద–అన్వయక్రమ–ప్రతిపదార్థ–వ్యాఖ్యాన
విశేష–తాత్పర్యయుక్త

సుబోధినీ వివరణ సహితము

ప్రియవార్తాధిగమము

చతుర్థ సంపుటము
(26–34 సర్గములు)

This book is published with the financial assistance of the Tirumala Tirupathi Devasthanams under their scheme "Aid to Authors of Religious Books".

※

విద్యాప్రవీణ, భాషాప్రవీణ, బోయనపల్లి

ప్రచురణకర్త :
బోయనపల్లి కామేశ్వరరావు బి.ఏ.,
కామరాజుపేట (వయా) రాజమండ్రి.
తూర్పు గోదావరిజిల్లా.

O 15, 1A1
35 M86

గ్రంథము వలయువారు పై చిరునామాకు
వ్రాసి పొందవచ్చును.

మూల్యము : రు. 16-00

O15, 1A1
35 M86

SRI VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE,
Acc. No 32213
Date
TIRUPATI.

ముద్రణ :
విజయశ్రీ ప్రింటింగువర్క్సు
కందకం వీధి, రాజమండ్రి-

విజయతే శ్రీవేంకటేశః ప్రభుః

శ్లో॥ లభ్యతే దర్శనా ద్యస్య
నిర్వృతి ర్నేత్రయోః, హృది।
బ్రహ్మానందాను భూతి శ్చ
తం భజే వేంకట ప్రభుమ్॥

శ్లో॥ వినుతిః కలిదోష శోషణాయ
ప్రణతి ర్వాంఛిత సిద్ధయే చ యస్య
స్మరణం చిరసౌఖ్య లబ్ధయే స్యాత్
కలయే తం హృది వేంకటాధినాధమ్॥

శ్లో॥ యో దేవ స్సుజ నావనాయ కృతసంకల్పోఽవతీర్ణః క్షితౌ
లక్ష్మీశోభిత విగ్రహః స్ఫురివిలసద్వైకుంఠ రమ్యాలయః,
అశ్రాంతోత్సవ రాజితో ఘన దయాసింధు స్స బంధు స్సతాం
భక్తాభీష్ట వరప్రదో విజయతే శ్రీవేంకటేశః ప్రభుః॥

సుబోధినీ సమర్పకులు :

బోయనపల్లి
కామేశ్వరరావు, బి.ఏ.,

మైలవరపు
సుబ్రహ్మణ్యము

ప్రియవార్తాధిగమము.

శ్లో॥ "అహం రామస్య సందేశాత్ దేవి! దూత
స్తవాగతః,
వైదేహి! కుశలీ రామః స త్వాం కౌశల
మబ్రవీత్."

34 వ సర్గము 224 పుట.

తల్లీ, జానకీ! నేను శ్రీరాముని సందేశమును గైకొని
దూతగా నీ యొద్దకు వచ్చితిని. అమ్మా, వైదేహీ! శ్రీరాముడు
కుశలముగానున్నాడు. ఆతడు నీ క్షేమము నడిగినాడు.

శ్లో॥ "న చిరాత్ ద్రక్ష్యసే రామం లక్ష్మణం చ
మహాబలమ్"

34 స. 254 పుట.

తల్లీ! మిక్కిలి త్వరలోనే మహావీరులైన రామలక్ష్మణు
లిద్దరిని కన్నులార చూచుకొన గలవుసుమా!

శ్లో॥ ప్రేమామృతైకనిలయః కరుణార్ద్రదృష్టిః
త్రైలోక్య మోహన వపుః ప్రియదర్శనశ్చ,
కళ్యాణ సద్గుణ గణార్ణవ ఆర్తబంధుః
శ్రీరామ ఏవ శరణం మమ జానకీశః.

శ్రీ జానకీ ప్రియగుణ కీర్తనము

I విజ్ఞాపనము — సుబోధినీ సమర్పకులు

II శుభాశాసనము — శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య పుష్పగిరి మహాసంస్థాన పీఠాధిపతులు

III మంగళాశాసనము — శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజాచార్య చినజియ్యరు స్వామివారు

IV ఆప్తవాక్యము — డాక్టరు కలిదిండి వెంకట రామరాజుగారు. ఎమ్. ఏ; పిహెచ్. డి.

V శ్రీజానకీ ప్రియగుణ కీర్తనము — సుబోధినీ సమర్పకులు

	సర్గము	శ్లో.	పుట
1. రాక్షసీ వశమునున్న సీత జీవితము పై నిరాశ నొందుట	28	1	1
2. తనను గూర్చి రామునికి తెలియలేదని సీత ఆందోళనము	,,	13	9
3. భవిష్యత్తును గూర్చి సీత ఆలోచనలు	,,	22	16
4. సీత తనకు మరణమే మేలనుకొనుట	,,	38	28
5. రాక్షస స్త్రీలను త్రిజట వారించుట	27	1	40
6. రాక్షసాంగనలకు త్రిజట తన స్వప్నమును వివరించుట	,,	9	47
7. తత్ఫలితముగా సీతకు త్వరలో ప్రియము కలుగుననుట	,,	38	76
8. దుఃఖ వివశమైన సీత మరణమున కాయత్త మగుట	28	1	93

9. సీతకు శుభ నిమిత్తములు గోచరించుట	29	1	117
10. హనుమ సీతమ్మ నోదార్చ దలచుట	30	1	127
11. సీతతో మాటాడిన అనర్థములు కల్గునని హనుమ భీతినొందుట	,,	11	135
12. హనుమ ప్రమాదము లేని పద్ధతిని కనుగొనుట	,,	40	158
13. సీతకు వినిపించునట్లు రామచరితమును కీర్తించుట	31	1	163
14. సీత హనుమంతుని కనుగొనుట	,,	17	176
15. హనుమను జూచి ఆమె భయగ్రస్తురాలుఅగుట	32	4	182
16. హనుమ సీతను కుశల ప్రశ్నలడుగుట	33	1	194
17. సీత హనుమకు తన వృత్తాంతము తెలుపుట	,,	15	207
18. హనుమ సీతకు రాముని క్షేమము తెలుపుట	34	1	223
19. హనుమను జూచి సీత రావణుడని శంకించుట	34	9	230
20. హనుమ సీతకు నమ్మకము కల్గించుచు శ్రీరాముని విశేషములు తెలుపుట	34	27	247

శ్రీరామ ప్రభువు కృపచే "ప్రియ వార్తాధిగమము" అను ఈ నాల్గవ సంపుటముతో మా "సుందర కాండ సుబోధిని" సగభాగము ముద్రణము పూర్తి అయినది. ఇట్లు తెల్పుకొను భాగ్యము కలిగించిన రామదేవునకు మా కృతజ్ఞతా వందనము లర్పించు కొనుచున్నాము.

రామప్రభువు కృపవలననే ఇప్పటివఱకును కూడ మా కృషిలో సహృదయ మహనీయులైన పలువురు పండితవరేణ్యుల ఆశీస్సులను, ఆమోద ప్రోత్సాహములను పొందగల్గుచున్నాము. మొట్టమెదటి సంపుటములో ఆశీర్వాద పూర్వకముగా మమ్ము అభినందించిన పలువురు విద్వద్వర్యులవలెనే అటుతరువాత కూడ ఒక్కొక్క సంపుటము ప్రకటించుటకు ముందు ప్రత్యేకముగా మేము దర్శించి అర్థించిన సౌజన్య పూర్ణులైన విఖ్యాత విద్వాంసులు అందరును కూడ అవ్యాజమైన అనురాగముతో ఈ మూడు భాగములకును తమ అభినందన శుభాకాంక్షలు ప్రసాదించి మమ్ము ప్రోత్సహించినారు.

శ్రీరామదేవుని సేవగా మేము గావించుచున్న ఈ మా కృషికి మేము కోరునట్టి పరమార్థము కూడ దైవీ భావసంపన్నులైన ఇట్టి పెద్దల, సహృదయుల ఆమోదాభిమానములే. అర్థార్జనముకూడ కలిసివచ్చు పద్ధతిలో ఆధ్యాత్మిక గ్రంథములను ప్రకటించుచు కృతకృత్యులగుచున్న తత్కళా కోవిదులు కొందఱుండవచ్చును కాని ఇంత వఱకును మా అనుభవమును బట్టి అకళ మాకు అలభ్యమని బోధపడినది.

ఏతదనుగుణముగానే మా అల్ప సంతుష్టిని, అనల్పోత్సాహమును

ముతో తమ ఆమోద ముద్రనొసగి ఈ పావన గ్రంథ విశిష్టతను ఇనుమడింప జేసియున్నారు. ఇట్టి సౌజన్య పూరితములైనవారి అమృత హృదయములకు కృతజ్ఞతా పూర్ణహృదయముతో ప్రణామాంజలి ఘటించుచున్నాము. అవ్యాజమైన గౌరవాను రాగములతో మమ్ము గూర్చి వారు గావించిన ప్రశంసలు మా శక్తికి మించినవైనను మాకృషిలో మాకు ఆత్మ విశ్వాసమును గూర్చి మమ్ము పురోగమింప జేయుచున్నవని సంతోషించుచున్నాము.

వాల్మీకి మహాకవి ప్రసాదించిన వాఙ్మయ మధువును తన్మహర్షి నిరూపితమైన గ్రంథ పరమార్థమును ఆంధ్ర సహృదయ భక్తలోకమునకు ఏ కొంచె మందింప గల్గినను ఈ సుబోధిని ధన్యమే అనియు, మేము రామాను గ్రహమునకు పాత్రులమే అనియును ఆనందింతుము.

తుట్టతుదకు ధర్మ సంవర్ధన నిరతుడును, ఆశ్రిత వత్సలుడును అగు సప్తగిరి స్వామి ఈ గ్రంథప్రకటనమునందు మాపై జూపుచున్న కృపను మరల మరల కృతజ్ఞతతో స్మరించుచున్నాము.

ఇట్లు
బుధ జన విధేయులు
సుబోధినీ సమర్పకులు.

శుభాశాసనము

శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య
పుష్పగిరి మహాసంస్థాన పీఠాధిపతులు
శ్రీ విద్యానృసింహభారతీస్వామివారు
పుష్పగిరి కడపజిల్లా.

నమామి వేదమాతరమ్

అస్మదత్యంత ప్రియశిష్యులైన శ్రీ మైలవరపు సుబ్రహ్మణ్యము, శ్రీ బోయినపల్లి కామేశ్వరరావు గారలకు ఆశీర్వచనపూర్వకముగా_

రామాయణ మహాకావ్యమునకు హృదయము సుందరకాండము. దానిని పదపదార్థ తాత్పర్యములతో ప్రకటించుటకు పూనుకొనిన మీరు నాల్గవ సంపుటమును ప్రకటింపబోవుచున్నారని విని యానందించుచున్నాను ఆ సంపుటము 26వ సర్గ నుండి 34వ సర్గతో అనగా తొమ్మిది సర్గలతో. ప్రణవరూపమున అవతరించబోవు చున్నది. ఈ సర్గలలోనే సుందరుడు, మహాయోగి, వానరపుంగవుడు నయిన హనుమంతుడు ప్రప్రథమముగా పరాదేవతారూపిణియగు సీతతో సంభాషించును. ఆమెతో తన స్వరూపమునుగూర్చి వర్ణించి చెప్పికొనుట ప్రధానవిషయము. పరాదేవతతో సంభాషించిన హనుమంతుడు తన వానరత్వమును సార్థకపఱచుకొనుట గమనింపదగినది.

వానరులనగా వనచరములని సామాన్యార్థము. కిష్కింధలోని వాన

పటచుకొనినాడు. కనుకనే యామె నిట్లు సంబోధింపగలుగు చున్నాడు.

"కాత్వం భవసి రుద్రాణాం మరుతాం వా వరాననే।
వసూనాంచ వరారోహే దేవతా ప్రతిభాసి మే॥
కింను చంద్రమసాహీనా పతితా విబుధాలయాత్।
రోహిణీ జ్యోతిషాం శ్రేష్ఠా శ్రేష్ఠ సర్వగుణాన్వితా॥
కాత్వం భవసి కల్యాణి త్వ మనిందితలోచనే।
కోపాద్వా యదివా మోహాత్ భర్తార మసితేక్షణే॥
వసిష్ఠం కోపయిత్వా త్వం నాసి కల్యా ణ్యరుంధతీ।
రావణేన జనస్థానాత్ బలా దపహృతా యది।
సీతా త్వమసి భద్రం తే త న్మమాచక్ష్వ పృచ్ఛతః"॥

ఇట్లు హనుమంతునకు వివిధ రూపములతో సాక్షాత్కరించిన సీతా పరాదేవతా స్వరూప విశేషములతో, త్రిజటా స్వప్నాది వివిధ సన్నివేశముల నిగూఢ తత్త్వమును, గ్రంథకర్తలు పరిశీలనాత్మక దృష్టితో వివరించుచు నాల్గవ సంపుటమును సర్వాంగసుందరముగా వెలుగులోనికి తీసికొని రాగలరని యాశించుచున్నాను.

శుభం భవతు.

ఇతి నారాయణస్మృతిః
శ్రీ విద్యానృసింహ భారతీ స్వామినః

మంగళాశాసనము

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణరామానుజా చార్య
చిన జియ్యరు స్వామివారు

అధ్యక్షులు - సాంగవేద విశ్వవిద్యాలయము,
విజయవాడ.

శ్లో॥ అనన్య దైవత్వ మియం క్షమాచ
భూమౌచ శయ్యా నియమశ్చ ధర్మే।
పతివ్రతాత్వం విఫలం మమేదం
కృతం కృతఘ్నే ష్వివ మానుషాణామ్॥

సుం. 28-12

'శ్రీరాముని తప్ప వేరొకరిని దైవముని భావించలేదు. ఏకిందు వా చితడే యని స్వప్రయత్నమేమియు లేక ఎంత బాధ కల్గినను ఓరిమినే సహించియుంటిని. శ్రీరాముని సుకుమార గాత్రమున కర్హమైన ఈ దేహమును నేలపై శయనింపజేసితిని. శ్రీరాముని చేతనే నియమింపబడుట యనెడి ధర్మము ఎప్పుడును వీడలేదు. పతినే సకల వ్రతములుగ ఆశ్రయించి యుంటిని. అయినా యివన్నియు వ్యర్థమైనవి. ఎట్లు? (మానుషాణాం (మధ్యే) కృతఘ్నేషు కృతమివ) మానవులలో కృతఘ్న

ఆవేదనలో నిండిన దుఃఖపు పొంగు. పై రకమైన అన్వయంలో అంతగ దుఃఖము కన్పడుటలేదు. కారణమేమంటే మానవులలో కొందరు మంచి వారుండ వచ్చు. కొందరు దుష్టులునూ ఉండవచ్చు. మంచివారిని వదిలివేస్తే దుష్టులను మాత్రమే సీతమ్మ నిందించినట్లు పై శ్లోక భావము స్ఫురిస్తున్నది. కాని ఆమె కోపమునకు మానవులంతా, అపుడు గురికావలసి వచ్చినదట. శ్లో॥ "మానుషాణాం విషయే కృతం. యత్, తత్ కృతఘ్నేషు కృత మివ'అనగ మానవులవిషయంలో ఎంతచేసినా సరే। అబ్బా। కృతజ్ఞత అనేదే అసలు తెలియని వానికి చేసినదానితో సమమే. మానవులంతా కృతఘ్నతే స్వరూపంగా కలవారని సీతమ్మ అభిప్రాయం. అందుకనే తననుకూడ "మానవునిగనే" భావించుకొనినందున ఆతనికి, చెప్పకనే ఈకృతఘ్నత జాతిలక్షణమయ్యెను. మరి తానో అనగా, తాను అయోనిజ కనుక మాన వత్వ దోష మామెకు లేదట. మానవుల విషయంలో యింత కోపమును పొందినప్పటికీ సీతమ్మకు తన సంతానమైన ఈ జీవులంటే వల్లమాలిన వాత్సల్యం. కనుకనే రావణ వధానంతరము హనుమ ఈ అర్ధాపరాధలగు రాక్షస స్త్రీలను హింసింతునని కోరగనే 'నకశ్చిన్నా పరాధ్యతిః' ఈ లోకమున తప్పుచేయని వారెవరుః' అని వివిదీసి యడిగినది. దానికి ప్రతిగనే త్రిజటా స్వప్నమును విని గజగజ వణికి సీతమ్మకే విజయము కలిగితే తమందరను ఏరకముగ చిత్రహింసల పాలు చేయునో అని భయపడిన రాక్షస స్త్రీలను గూర్చి వారడుగక పోయిననూ 'భవేయం శరణం హి వః' అట్టి శుభ సమయమే ఆసన్నమైతే తానే వారందరిని రక్షిస్తానని, హింసిం చుచున్న రాక్షసస్త్రీలకు అభయమిచ్చినది మన సీతమ్మ. తాత్కాలిక కోపంతో అంత కఠినముగ పల్కినను తాను వాత్సల్యమే, క్షమాగుణమే రూపు

సమర్థుడు. అంతియేగాక ఎన్ని ఘోర తప్పిదములు చేసిననూ తెలిసిన నాటి నుండి ఒక్కసారి 'తవాస్మి' అని ఎవరనిననూ, అట్టివారిని రక్షించుట ధర్మమని ఎఱింగిన 'శరణాగత వత్సలుడు' మా శ్రీరాముడు. అని రావణా దులకు గూడ హితోపదేశము చేసినది మన సీతమ్మ. ఇంతగా ఈ జీవులను ప్రేమించిన దెందులకు? అనిన, స్వామిచే రక్షింపజేసి త్వరలో తనసన్నిధిని అనందింప జేసుకొనవలెననెడి కృపచే. రక్షించువాడు స్వామి. కాని అచ్చటికిచేర్చి రక్షింపజేయునది మాత్రము మన అమ్మయే.

అమ్మలో నుండెడి కృపా, పారతంత్ర్యము, శ్రీరామునికే చెంది యుండెడి అనన్యార్హత్వం అనెడి మూడు గుణములే మనకు రక్షకములు. ఇవి సీతమ్మలో పుష్కలముగా నిండియున్నవి కనుకనే శ్రీరాముడా అమ్మను వెదుకుకొని పోయెను. ఈ త్రిగుణములున్నందుననే సీతమ్మ శ్రీరామునికంటె నేత్ర సౌందర్యాది గుణములలో గొప్పదని హనుమ గుర్తించెను. ఆ గుణాధిక్యత చేతనే ఈమెయనిన శ్రీరాముడంత మోహపడుచున్నాడని, ఈమెకై, రోగాతురుడైనవాడు ఔషధము కొఱకెట్లు పరితపించునో అట్లు శ్రీరాముడునూ 'ఏతేనఖలు జీవిష్యే', హనుమా, నీవు చెప్పబోవు సీతమ్మ పలుకలనే ప్రియ ఓషధిగగ్రహించి దానితోనే జీవించి యుందును. ఏమన్నది నాభామిని? అని పరితపించెను, ఆ త్రిగుణములున్న సీతమ్మ పలుకే మధురమని, విడువలేక విడువలేక మరల మరల హనుమను శ్రీరాముడు అడిగెను. "మధురా మధురాలాపా కిమాహ మమ భామినీ?" ఆమె మాటల గొప్పదన మెంతదనినచో అది విని వచ్చి తిరిగి నావద్ద పలుకబోవునపుడు నీమాటలను కూడ తన మాటలవలెనే మార్చివేయ గలిగినంత మాధుర్యము కల నాభామిని ఏమన్నదని, ప్రశ్నించెను.

'రావయితీతి' ఏడిపించు వాడే మన మనస్సనెడి రావణుడు. కోరిన కోరికలు తీర్చనిచో ఈమనస్సు ఎంత ఏడిపించును? ఈఅసురుని రాజ్యమే అందమైన లంకానగరము, ఈశరీరము. దీనిని ఆవరించిన సాగరమే, లోతు తెలియని సంసారమనే ఘోరజలధి. ఈ అసురుని దశ శిరస్సులే పది ఇంద్రియములు. ఇందెందరో కామక్రోధాది మూలబలము రావణున కున్నది. రామునితో ప్రియవార్తాలాపన చేయుయోగ్యతగల ఈ సీతమ్మ వంటి "ఆత్మ" కూడా వెంటనే రావణుని చెఱనబడినది. అయితే వెంటనే గుర్తించి మిగిలిన స్త్రీలవలె రావణుని సౌందర్యానికో ఐశ్వర్యానికో లొంగకే, రామునికై య్యే ఆర్తితో ఆక్రోశించి రామదూతగా విర్ణయించు కొవినాకనే తన గురుతును. శ్రీరామునకు హనుమ ద్వారా పంపగలిగినది. కనుకనే ఆమెకై ఎదురు తెన్నులు స్వామిచూచినాడు. అట్లు చేసినాడు గూడ. ఈవివరము తెలిసి శరీరమనే అందమైన లంకలో పడి దుఃఖించు జీవులందరకునూ ఏదోఒక నాడట్టి సుందర దిన మాసన్నము కావలెనని, సుందరుడగు ఆచార్యుని ప్రాప్తికల్గి, సుందరుడగు భగవానుని గుర్తు తెలిసి ఆతనిదైన సుందరమగు ఆత్మను ఆతనికే ఆచార్యునిద్వారా అర్పించే సుందర దినం ఏనాదొస్తేఆనాడే ఈజన్మ సుందరము తప్ప లేనిచో వినాశ కరమని సుందర కాండ యందు శ్రీవాల్మీకి భగవానుడు నిరూపించెను. అట్టి సుందర ఆత్మను పొందదలచును ఆతడు. ఆతడు సుందరుడు గాన పొందవలెననే తపన ఈజీవునికి కల్గుట సహజము. అయితే ఇరువురిలో ఎవరి తపన అధికము? జీవులమైన మనకే తప్ప ఆతనికేమి ఉండును?

శ్రీరాముడు దీర్ఘముగా నిశ్వసించి 'నెలరోజులు జీవించగల సీతమ్మ చిరకాలము జీవించియే ఉండగలదు. అందేమీ సందేహములేదు. కాని హనుమా! ఆమెను విడినేను మాత్రము 'నజీవేయం క్షణమపి' ఒక్క క్షణము గూడ తాళ జాలనయ్యా'' అని విలపించెను. అట్టి ఆర్తత్రాణ పరాయణునికి 'నీరక్షణకు అటంకములేదు గాన నీవేవచ్చి నా ఆటంకములు నిర్మూలించి 'మాం నయేద్యది' నన్ను గైకొన్నచో అది నీస్వరూపమునకనురూపము సుమా!" అని ఒక్కమాట అనగలిగితే, అంతకుమించిన ప్రియవార్త మరొకటి ఉండనే ఉండదు. జీవునకు రామ వృత్తాన్తము 'మృత సంజీవని' అని అందురు. అందుకు కారణము మెడకు ఉచ్చు బిగించుచున్న సీతమ్మకు 'రాజా దశరథోనామ....' అని అరంభించగనే తెలియకనే ఉచ్చుసడలి తిరిగి దేహము లభించి జీవించెను గనుక. కాని మరికొంచెమాలోచించినచో, జీవుని విశ్లేషము నోర్వజాలని వెర్రిప్రేమచే పీడింపబడ్డ భగవానునికి ఈజీవుడు పలికెడి 'మాం నయేద్యది ...' నీవే నన్ను గైకొనుట నీకుచితము. అట్లు గైకొనబడుట నాస్వరూపమనియెడి పలుకులు మాత్రమే 'మృత సంజీవనములు' అతనిని జీవించి పోషించు ఓషధులు. వీనితోనే 'భేషజేన ఆతురో యథా' దీర్ఘరోగి ఓషధులతోనే జీవించునట్లు తాను జీవించును. ఇది తెలిసి అతని వ్యాధిని తొలగించునట్లు అతనికి ధైర్యము చిక్కునట్లున్ను మన రక్షణ నాతనికి అప్పజెప్పవలెనని, అట్లు చెప్పుటకు 'సుందర కాండ'యే పట్టుకొమ్మయని, ఎఱింగి, కాని భావమెరుగక, అర్థమెఱుంగక పోవుటచే అందఱకునూ అందు రుచి ఉన్ననూ శ్రద్ధ కల్గుట లేదని గుర్తించి చాలాకాలం తదుపరి వానిక్వారి

వ్రాయించి చిన్న చిన్న పుస్తకములుగ రూపొందించి జనులకు అందింప దలచుట ఎంతయో శ్లాఘనీయము. ఇది విద్యార్థులకేమి సంస్కృతము నేర్వదలచిన వారికేమి చాల ఉపయోగకారి అనుటలో సందేహమిసుమంతైననూ లేదు. వీరిరువురి కృషికి తగిన ఫలితము శ్రద్ధాళువులీ గ్రంథములను ఉపయోగించుటయే. అట్లు పయోగిస్తున్నామని మదలవారికి తెలిపితే అంతకు మించిన పురస్కృతి ఈజంటకు మరొకటి ఉండదని మా యూహ.

వీరికృషి యిట్లే దినదిన ప్రవర్థమాన మగుచు మరిన్ని ఆధ్యాత్మిక సేవలను జనులకు అందించునట్లు చల్లని చూపులతో శ్రీరామ చంద్ర ప్రభువను గ్రహించుగాక యని ప్రార్థిస్తూ అనేక మంగళా శాసనములను వీరియువురకూ చేయుచున్నాము.

(సం) చిన శ్రీ. రా. జీయరు,
సీతానగరం 16-1-86

భాషాప్రవీణ, ఎమ్. ఏ; పిహెచ్. డి.
రీడరు, పి. జి. తెలుగుశాఖ,
డి. యన్. ఆర్. కాలేజి.
భీమవరం, ప॥ గో॥ జిల్లా,

శ్లో॥ కూజంతం రామరామేతి మధురం మధురాక్షరం,
ఆరుహ్య కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్॥

ఆదర్శ ప్రాయములైన మాన్యమానవ ప్రవృత్తులను దైవశక్తితో ముడిపెట్టి లలిత పదజాల సంయుత సరళశైలిలో లోకమున కందించిన మొట్టమొదటి మహాకావ్యము రామాయణము. కనుకనే రామాయణము నాది కావ్యమని, తత్కర్తయైన వాల్మీకి నాదికవి యనియు మనము కీర్తించు చున్నాము. భగవత్సంసారమంతయు రామాయణములో ప్రతిబింబితమైనది. సకలవేదసారరూపమైనది రామాయణము. రసమయ రమణీయ రచనా ఫణితులలో మానవ హృదయమును సంస్కరించుచు దివ్య సందేశా మృతమును నిరంతరము పంచి యిచ్చు రామాయణము మహాకావ్యరాజము. శ్రీమన్నారాయణుని యవతారమై, మానవోత్తముఁడైన శ్రీరామచంద్రుఁడే కావ్యమహానాయకుఁడు.

వేదః ప్రాచేతసా దాసీ త్సాక్షా ద్రామాయణాత్మనా॥

అని వేదవేద్యుఁడైన శ్రీమహావిష్ణువు శ్రీరామచంద్రుఁడుగ నవతరించఁగ, వేదమే వాల్మీకి ముఖ కమలమునుండి రామాయణ రూపమున వెలువడినదని రామాయణ ప్రతిపత్తి ని ప్రశంసించుచున్నారు. కష్టనష్టాలతోఁ గూడిన మానవ జీవితమునకు సమధిక ప్రాధాన్యము నిచ్చి యవతార పురుషుఁడైన శ్రీరామచంద్రుని మానవోత్తమునిగ, సాధ్వీ మతల్లియైన సీతాదేవిని నారీతిలకముగను తీర్చిదిద్ది రమణీయ రామాయణ కావ్యమును సర్వాంగ సుందరముగ రచించి లోకమున కందించిన వాల్మీకిమునిపుంగవుఁడు సకల జనహృదయ వేదికలపై తిష్ఠవేసి ధ్రువతారగా నాత్మకవితా ప్రభావమును నేటికిని వెలువుచునే యున్నాఁడు. ఏ శుభసమయములో ప్రారంభించినారో కవికుల్లజుఁడు పావన సీతారామాది పాత్రలను తన మధుర లేఖినితో మలచినాఁడోకాని యవి యజరామరములై మానవ హృదయ సదనములలో నేటికిని ప్రాభవాంచిత విన్యాసములు సల్పుచునే యున్నవి. రసనాగ్రస్థితులపై రసమయ నాట్యములు చేయుచునే యున్నవి. నిరంతరము శారీరక మానసిక వ్యథలకు గురియై బండరాళ్లుగూఁడ కరఁగునట్లు గుండె లవియ విలపించి కడగండ్ల సుడిగుండములలో పరిభ్రమించుచు మానవత్వములో దైవత్వమును నిరూపించిన సీతారాములవంటి ధర్మమూర్తులు సృష్టిలో కానరారు. కనుకనే 'రామో విగ్రహవాన్ ధర్మః' అని రామునకు, 'సీతాయాః చరితం మహత్' అని సీతాచరిత్రకును కమనీయకత పత్రములు లభించినవి. రూపుగట్టిన ధర్మమే రాముఁడు. రూపు గట్టిన యకళంక శీలమే సీత. అట్టి మహత్త్వపూరిత సీతా రాముల చరిత్ర నుట్టంకించి రామాయణము వాసిని కావ్యరాజముగ ప్రసిద్ధికెక్కినది. కాలగతిలో నది యన్ని భాషలలో నెన్ని ప్రక్రియా రూపములు దాల్చినను దాని సహజ సుందర రూపరేఖలు,

గలదు. ఈ యంతర్గత కాండమే యొక ప్రత్యేక కావ్య మనఁదగియున్నది దీనికి హనుమంతుఁడు నాయకుఁడు, శ్రీరాము ననుచరుఁడు. ఈశ్వరాంశ సంభూతుఁడై భగవ ద్రూపమును తన హృదయమున నిలుపుకొనిన మహా భక్తుఁడు, దివ్య జ్ఞాన సంపన్నుఁడు నైన హనుమంతుని యొక్క బాహ్యాంత స్సౌందర్యము లిందు ప్రధానముగ చిత్రింపబడి నందున దీనికి సుందర కాండ వ్యవహారము సార్థకమైనది. భగవద్గుణత్రయములో నొకటగు సౌందర్యమును లోకోత్తర దంపతులగు సీతారాముల నాధారముగఁ జేసికొని సాంగో పాంగముగ చిత్రించిన దగుటచే నీ కాండమునకు సుందర విశేషణము తగిన రీతిగ నందగించియున్నది.

మఱియు నీకాండము సత్ఫలముల నిచ్చునట్టి బీజాక్షరములతో కూడుకొని గంభీర శైలీ సమన్వితమై లౌకిక పారమార్థిక సుందరార్థములను మనోహర ఫణితులలో ప్రతిపాదించుచున్నది గనుక నీ పూర్వానుబంధ రూప సుందర శబ్దమన్ని విధములుగా తగియున్నది.

అట్టి పరిష్కరచనా సమన్వితమగు సుందరకాండము తమ సుబోధినీ వ్యాఖ్యతో మాన్యులు, విద్వత్కవులునైన శ్రీ పోలునవల్లి కామేశ్వర రావుగారు, శ్రీ మైలవరపు సుబ్రహ్మణ్యముగారును ముందుగ ప్రకటింప బూనుట మిక్కిలి ముదావహమైన విషయము. రామాయణ భారత భాగవతములు విపుల వ్యాఖ్యలతో వెలువడవలసిన యావశ్యకత యెంతేని యున్నది. శ్లోకములకు పదచ్ఛేద, క్రమాన్వయ, ప్రతిపదార్థ, తాత్పర్య, విషయ విశేషములతోఁ గూడిన విపుల వ్యాఖ్యానము రామాయణమున కింతకు ముందు సుబోధకమగు సరళ శైలిలో వెలువడలేదు. ఈ వ్యాఖ్యానము యొక్క తీరును బట్టి దీనికి సుబోధినీ నామము సమర్థనీయ

స్వయంప్రయాసల కోర్చి తమ ప్రతిభావ్యుత్పన్నతలకు నికషోపలమువంటి యిట్టి బృహత్కార్యమునకు పూనుకొనిన యీ మాన్య మూర్తిద్వయము ధన్యులు. మిగిలిన సుందరకాండ సంపుటములే గాక తదితర కాండములు గూడ వీరి యమృత లేఖినీ విన్యాసాత్మక వ్యాఖ్యానముతో త్వరలో వెలువడి వ్యాఖ్యానసమన్విత రామాయణ మంతయు నాంధ్రుల నోముల పంటగ నందఁగలదని విశ్వసించుచున్నాను. ఈ భారవత్కార్యక్రమము నకు సహృదయులైన సంపన్నులు, ప్రభుత్వాధికారులు, టి.టి.డి. వారు, తదితర సహాయక సంస్థలు నార్థికముగ సహకరించినచో వీరియక్షయకృషి త్వరిత గతిని ముద్రితాక్షర రూపమును దాల్చగలదు. మీ ప్రయోజనాత్మక కృషికి నాయామోదమును తెలియజేయుచున్నాను.

మీ వ్యాఖ్యానాత్మక కృషికి నా పావన దంపతులగు సీతారాములు, కామితదాయకుఁడగు నాంజనేయ స్వామియు సర్వ విధముల సహకరించు గాక!

శుభం భూయాత్.

ఇట్లు
కందిండి వెంకట రామరాజు

శ్లో॥ ప్రాణ ప్రియా ధరణిజా నిజవామభాగే
వామేతరే ప్రియతమో ఽనుజలక్ష్మణశ్చ,
యస్య ప్రియో ఽనుచరమారుతిరగ్రతః స
శ్రీరామ ఏవ శరణం మమ జానకీశః.

తనఎడమప్రక్క తన నీడవలె నిత్యానపాయినిగా నుండు సీతమ్మ, 'అనన్యా హి మయా సీతా భాస్కరేణ ప్రభా యథా'. ఆమెతనకు ప్రాణ సమానురాలు. "రామస్య దయితా భార్యా నిత్యం ప్రాణసమా హితా." ఈవలివైపు తన బహిః ప్రాణమైన లక్ష్మణుడు. "లక్ష్మణో లక్ష్మ సంపన్నో బహిః ప్రాణ ఇవాపరః." అతడు లేనిదే రామునకు అన్న కూడ రుచింపదట. "మృష్టమన్న ముపానీత మశ్నాతి నహి తం వినా." 'అతనిని చూచుకొనియే రాముడు చనిపోయిన తండ్రిని మఱువ గలిగెను... నా కంటెను గూడ సుకుమార వీరుడైన లక్ష్మణుడే అన్నకు ఇష్టుడు' అనునట సీతమ్మ. "మృదుర్నిత్యం శుచిర్దక్షః ప్రియో రామస్య లక్ష్మణః యం దృష్ట్వా రాఘవో నైవ వృత్తమార్య మనుస్మరేత్, ... మర్త

సాన్నిధ్యము సంపాదించుకొన్న మారుతి. అతడు తనకు చేసిన ప్రియము లకు తన పంచప్రాణములిచ్చినను చాలవు; అందుచే ఋణపడి యుండవలసి నదే యనునట రాముడు. 'ఏకైక స్యోపకారస్య ప్రాణాన్ దాస్యామి తే కపే, శేష స్యే హోప కారస్య భవామ ఋణినో వయమ్.'

ఇట్లు హనుమ త్సిరా లక్ష్మణ సమేతుడై భక్త హృదయస్థితు ముద్రితుడై యుండు రామ భద్రుడే నాకురక్ష.

శ్లో॥ కోదండ మండిత కరః కమలాయ తాక్షః
పీతాంబరో మణి సువర్ణ కిరీట హారః,
వర్షాభ్ర నీల సుతనూ సుమ మాభిరామః
శ్రీరామ ఏవ శరణం మమ జానకీశః.

ఖల దుష్ట సంహార లక్ష్యమును వెల్లడించు కోదండము చేతిలో వెలయుచుండ, కనులకు విందు గూర్చు తామర పువ్వులవంటి వెడద కన్నులు కరుణార్ద్ర దృష్టుల నీనుచుండ, కటితటమున పచ్చని బంగరు పుట్టము, ఉరమున నవరత్న హారములు, శిరమున మణిగణ ఖచిత సువర్ణ కిరీటము మెఱయుచుండ, వర్షాకాల మేఘము వంటి నీలసుందరమైన దేహచ్ఛాయతో శోభిల్లుచుండు సీతావల్లభుడే నాకు రక్షకుడు.

శ్లో॥ ప్రేమామృతైక నిలయః కరుణార్ద్రదృష్టిః
త్రైలోక్య మోహన వపుః ప్రియ దర్శనశ్చ,
సద్గుణ గణార్ణవ ఆర్త బంధుః
శ్రీరామ ఏవ శరణం మమ జానకీశః.

శ్రీరాముడు ప్రేమమూర్తి, అమృత హృదయుడు. అతనికి తనవారి సంతోషమే తనసంతోషము. 'ఉత్సవేషు చ సర్వేషు పితేవ పరితుష్యతి.'' * అతని ప్రేమ నిరుపమానమైనది. తన వనవాసమునకును రాజ్యభ్రంశమునకును కారణ మనవలసినవాడై నను, భరతునిపై తన పూర్వప్రేమ ఏమియు చెక్కుచెదరలేదు. 'నాతమ్మునికి రాజ్యమిచ్చుటకు వేరొకరునన్నుకోరవలెనా - 'అహం హి సీతాం రాజ్యం చ ప్రాణా నిష్టాన్ ధనాని చ, హృష్టో భ్రాత్రే స్వయం దద్యాం భరతా యాప్రచోదితః.' అనినాడు. * అతడు కరుణామయుడు. పరుల కష్టములు గాంచిన అతని హృదయము ద్రవించిపోవును. 'వ్యసనేషు మనుష్యాణాం భృశం భవతి దుఃఖితః.' తన సీతకై ప్రాణములర్పించిన పక్షిరాజును ఒడిలోనికి తీసికొని 'తం గృధ్రం ప్రేక్ష్య ...గతాసుం స్వబంధు మివ' దుఃఖించినాడు. • శ్రీరాముడు భువన మోహనసౌందర్యమూర్తితో ప్రియదర్శనుడై నవాడు. "లోకకాంత శ్శశీ యథా; సదైవ ప్రియ దర్శనః.'' చూచిన కొలది పురుషులకుకూడ కనులకును మనస్సునకును ఆనందముప్పొంగ జేయునట్టి అద్భుత దర్శన మాతనిది. ''రూపౌదార్య గుణైః పుంసాం దృష్టి చిత్తాపహారకః, ...నహి తస్మా న్మనః శక్యం క్రష్టు మతిక్రాంతే ఽపి దర్శనే. ''అనాడు రాముని చూడనివాని జన్మ నిరర్థకమట. అట్లే తనను రాముడు చూడని వాని పుట్టుకయు అట్టిదేయట. ''యశ్చ రామం న పశ్యేత్తు యంచ రామో న పశ్యతి, నిందిత స్స భవే ల్లోకే స్వాత్మా ఽప్యేనం విగర్హతే.'' • అతని కళ్యాణ గుణములు అనంతములు. పౌరులు దశరధునితో ''బహవో నృప కళ్యాణ గుణాః పుత్రస్య సంతితే'' అనుచుందురట. అతడు ధర్మ ప్రియుడు, సత్యప్రియుడు, సజ్జనప్రియుడు, సర్వలోక ప్రియుడు. ప్రియభాషి సత్యభాషి, మృదుభాషి, మధురభాషి, పూర్వభాషి

త్రైలోక్య గణ్య సుకృతాంచిత దంపతిభ్యాం
కౌసల్యయా దశరథేన చిరా దవాప్తః,
సూనుః ప్రియః ప్రియతమో౽ఖిల దేహభాజాం
శ్రీరామ ఏవ శరణం మమ జానకీశః.

కౌసల్యా దశరథులు చేసిన పుణ్యము మిక్కిలి గణ్యమైనది. మిగుల ఘనమైనది. దశరథుడు అనెను. "షష్టిర్వర్ష సహస్రాణి జాతస్య మమ కౌశిక, దుఃఖే నోత్పాదిత శ్చాయమ్.' 'కౌసల్య అనెను.' 'ఉపవాసైశ్చ యోగైశ్చ బహుభి శ్చ పరిశ్రమైః అవాప్తః.' ఆ పుణ్య దంపతులు కన్నకుమారుడు లోకమున సాటిలేని బిడ్డడు 'రామా వనుపమ స్సూనుః'. ఆ ప్రియుడు ఆ ఒక్క తల్లిదండ్రులకు మాత్రమే ప్రియుడుకాదు, జనులందరికిని, సర్వప్రాణులకును కూడ అత్యంత ప్రియుడట. 'ఇష్ట స్సర్వస్య లోకస్య సర్వ సత్త్వ మనోహరః.' అనాడు జనులకు రామునితోడిదే లోకమయ్యెను. 'రామో రామో రామ ఇతి ప్రజానా మభవన్ కథా; రామ భూతం జగద భూత్". రాముని క్షేమము కోరుచు స్త్రీలు వృద్ధులు యువకులు ఎల్ల వేళల దేవతలెల్లరకును మ్రొక్కు చుండువారట. "స్త్రియో వృద్ధా స్తరుణ్య శ్చ సాయం ప్రాత స్సమాహితాః, సర్వాన్ దేవాన్ నమస్యంతి రామ స్యార్థే మనస్వినః': ఇంతటిప్రియతముడు కనుకనే ఆతడు అడవికి వెడలుచున్నప్పుడు ఆతనిని వెంబడించుచు, దూడను గోల్పోయిన గోవులవలె విలపించినారట. "అనుజగ్ముః ప్రయాంతం తం వనవాసాయ.... విలపంతిస్మ దుఃఖార్తాః వివత్సా ఇవ ధేనవః. అప్రహృష్టా మనుజు స్సర్వే . ఆనాడు ఇంటిలో వంటలు మానిరట. 'నాపచన్ గృహమేధినః". లేక లేక పుట్టిన కొడుకు కూడ తల్లికి సంతోషము కలించ

అనాటి సుమంత్రుని దుఃఖము వర్ణనాతీతము. 'నిన్ను రథముపై విహరింపజేయు భాగ్యమునకే ఇంతవయస్సులో కూడ నేనీ రథసారథ్యము చేయుచున్నాను. -'త్వత్కృతే హి మయాఽవాప్తం రథచర్యా కృతం సుఖమ్." కావున నన్ను నీతోరానిమ్ము. లేనిచో నేనిదే అగ్నిలో దూకెదను; 'వనవాసానుయానాయ మా మనుజ్ఞాతు మర్హసి; నరథో ఽగ్నిం ప్రవేక్ష్యామి త్యక్తమాత్ర ఇహ త్వయా." అనెను. 'నీవు కూర్చుండని యెడల గుఱ్ఱములు రథమును లాగజాలవు-'కథం రథం త్వయా హీనం ప్రవక్ష్యంతి హయోత్తమాః', నీవులేని రథమును చూచిన అయోధ్యానగరి గుండె బ్రద్దలైపోవును- "వినారామం రథం దృష్ట్వా విదీర్యే తాపి సా పురీ.'' అనెను. రాముని దుఃఖము చెట్లు చేమలు గూడ భరింపలేవట-'అపి వృక్షాః పరిమ్లానాః సపుష్పాంకుర పల్లవాః.''

ఇట్టి సర్వ సత్త్వ ప్రియుడైన రామచంద్రుడే నాకు రక్ష.

శ్లో॥ బాల్యాద్వసిష్ఠ కుశికాత్మజ శస్త్రశీలః
సస్మార్త స్వగస్త్య ముఖ సంస్తుత ధర్మనిష్ఠః.
వాల్మీకి ముఖ్య కవిపుంగవ గీత కీర్తిః
శ్రీరామ ఏవ శరణం మమ జానకీశః.

శ్రీరాముడు బాల్యవయస్సు నుండి ప్రభావశాలి. వినయశీలి -అని వసిష్ఠ విశ్వామిత్రాది మహర్షులచే మెచ్చబడినవాడు. విశ్వామిత్రుడు-'అహం వేద్మి మహాత్మానం రామం సత్య పరాక్రమమ్, వసిష్ఠో ఽపి మహాతేజా యే చే మే తపసి స్థితాః.'' *సాటిలేని ధర్మనిష్ఠ గలవాడని అగస్త్యాది మహామునులచే శ్లాఘింపబడినవాడు. అగస్త్యుడు -'రంస్యసే త్వం పితు ర్వాక్యం

[illegible] మహాకవి – 'ఎంతో మంచి చెప్పిన ఆ రామ కథనే మరల నీవు వ్రాయ [illegible] వేరా అందురేమో, మరి సర్వోత్తముడైన మహాపురుషుని [illegible] చెప్పినదెవన్నదో ఇంకొక్కటి చెపుచున్నాడు? – 'యది ఛిద్రం [illegible] [illegible] రామస్య చరితం గుణై రేతావద్భిః జయతి ప్రసరన్నా [illegible]' అని అడిగినాడట.'

ఇట్టికీర్తనీయ విశిష్ట చరితుడైన శ్రీరాముడే నాకు రక్షకుడు.

యేనైన ప్రభాకర కులం భవతి ప్రదీప్తం
స్నేహేన మేవ సుకృతీతి గురుర్భి ర్యస్య,
సంత్రాయతే స్మ నిహతైః రిపుభి శ్చ యుః, సః
శ్రీరామ ఏవ శరణం మమ జానకీశః.

శ్రీరాముడు సర్వలోక ప్రకాశకుడైన సూర్యుని వంశమునకే ప్రకాశము చేకూర్చినవాడు. 'నీకు విద్యగరపు అదృష్టముపట్టినది, నేనెంత [illegible]" అని తనగురువులనే సంతసింప జేసినవాడు. 'నీచేతిలో మర [illegible] భాగ్యము కలిగినది. నేనెంత ధన్యుడనో' అని శత్రువులచే గూడ [illegible]నవాడు. తనచేవధించబడిన విరాధుడు – 'భవనం స్వం గమిష్యామి [illegible] పరంతప.... తవ ప్రసాదా న్మక్తో హ మభిశాపా త్సుదా [illegible]." అని సంతోషముతో పలికెను. అట్లే మారీచుడు – 'రామో విగ్రహవా [illegible], సాధుః సత్య పరాక్రమః, రాజా సర్వస్య లోకస్య' అనుచు ఇంకొక [illegible] ఎదుట ప్రశంసించినాడు. వాలి కూడ మొదట నిందించినప్ప [illegible] 'అయుక్తం తు మయా పూర్వం ప్రమాదా దభిభాషితమ్' [illegible] పట్టుకొని 'త్వం హి దృష్టార్థ తత్త్వజ్ఞః పరిజానాం చ

శ్లో॥ య స్సత్య ధర్మ సుజనావన సక్త చిత్తః
య శ్శాంతి దాంతి నిలయో జగ దేకవీరః,
య శ్చైవ రావణ ఖరాది ఖ లాంతకః, సః
శ్రీ రామచన్ద్ర శరణం మమ జానకీశః॥

సత్యపాలనము, ధర్మరక్షణము, సజ్జన పరిత్రాణము, దుష్ట సంహారము అనునవి శ్రీరాముని జీవితలక్ష్యములు, ఇవియే అతని చరిత్రము నిండ, అని జగద్విదితము. ఇక శమము దమము అను ఈ రెండు గుణములును అతని జీవనాడులే. కాబట్టియే కొద్ది సేపటిలో తా నధిష్ఠింపవలసియున్న రాజ్య సింహాసనము తనకు లేక, అరణ్యమునకు పోవలసివచ్చినప్పుడు కూడ అతని సహజ సంతోషస్థితికిలో ఎట్టి మార్పును రాలేదట– 'ఉచితం చ మహాబాహుః న జహౌ హర్ష మాత్మనః, వ్యాహతే ఉప్యభిషేకే ఉన్య పరితాపో న విద్యతే'.

అతని బలపరాక్రమములు సాటిలేనివి. అతని మహాసత్త్వము శివధనుర్భంగమున వెల్లడియైనదిగదా–"లీలయా స ధను ర్మధ్యే జగ్రాహ, పూరయామాస త ద్ధనుః ....తద్ బభంజ ధను ర్మధ్యే ....తస్య శబ్దో మహా నాసీత్....భూమికంప శ్చ సుమహాన్....నిపేతు శ్చ జనా స్సర్వే." అప్పుడు జనకుని ఆశ్చర్యము– "అత్యద్భుత మచింత్యం చ న వితర్కిత మిదం మయా" ఇట్లే ఇంకొకమారు–సుగ్రీవునికి తనసామర్థ్యమునుచూపినప్పుడు – "దుందుభేః కాయ ముత్తమమ్,....మహాపర్వత సన్నిభం.... పాదాంగుష్ఠేన చిక్షేప సంపూర్ణం శతయోజనమ్; బిభేద చ పునః సాలాన్ స ప్తైకేన మహేషుణా, గిరిం రసాతలం చైవ జనయన్ ప్రత్యయం

శ్రీరామవేవ శరణం మమ జానకీశః.

లోక సౌఖ్యములపై వాంఛలను వీడిన మహామునులనుగూడ అపూర్వమైన తన అద్భుత సౌందర్యముచే మోహింపజేసి జన్మబంధములను బాసినట్టి అవైరాగ్యవంతులచేతనే తన సౌందర్యోపాసన కొఱకై మఱల జన్మనెత్తుటకు ఇష్టపడునట్లు చేసిన భువన మోహనుడు శ్రీరాముడు. ఈ విషయమునందు అభియుక్తోక్తి – ''య త్సౌందర్య మపేక్ష్య జీర్ణమునయః వారాంబు పర్ణాశనాః గాఢాలింగన కామినః సమభవన్–''.వాల్మీకి చరిత్రము– "ప్రావృ ణ్ణీల ఘనశ్యామం సీతా లక్ష్మణ సంయుతం, మునయః మునిపత్న్యశ్చ దృష్ట్వా మోహం ప్రపేదిరే." అపుడు శ్రీరాముడు వారితో– "కృష్ణావతారే భవతాం కామః పూర్ణో భవిష్యతి, యూయం హి గోపికా భూత్వా సర్వాన్ కామా నవాప్స్యథ." అనెనట.

అట్టి దివ్యసుందరలీలా విగ్రహుడు రామచంద్రుడే నాకు రక్ష.

[illegible]॥ రాజ్యం కళత్ర మపి యస్య తృణం బభూవ
ప్రేమాస్పదాః శబర వానర పక్షిణో ఽపి,
కర్తవ్యపాలన మహేః కరుణాంబుధేః, సః
శ్రీరామవేవ శరణం మమ జానకీశః.

కర్తవ్య పాలనమే జీవితమున ప్రధానమని యెంచి లోభమోహము లను దరిచేరనీయని ఆ ధర్మవీరునకు రాజ్యమును అర్ధాంగియు కూడ తృణ ప్రాయమైనాడు. దయా సముద్రుడు కావున ఆటవికులైన గుహుడు, శబరి మొదలి వారిని కూడ కోరి చేరి ఆదరించినాడు –"తతో నిషాదాధిపతిం

పూజ్యుడైన ఆ ధర్మాత్మునకు మరణావస్థలో నున్న పక్షిరాజు జటాయువు తండ్రి కంటెను అధికుడైన బంధు వైనాడు. -'తం గృధ్రం ప్రేక్ష్య ధర్మాత్మా గతాసు మచలోపమం, రామః సుబహుభి ర్దుఃఖైః.... దదాహ రామో ధర్మాత్మా స్వబంధు మివ దుఃఖితః.' వనచరులైన అసంఖ్యమగు వానరులు ఆతనికి చిరకాలానుచరులైనారు గదా! హనుమంతుని మొదటి మాఱుగా చూచినప్పుడు రాముడు లక్ష్మణునితో -'అభిభాషస్వ సౌమిత్రే సుగ్రీవ సచివం కపిం, వాక్యజ్ఞం మధురై ర్వాక్యైః స్నేహయుక్త మరిందమ'. అనెను. ఆతని మృదుమధుర హృదయమునకు మానవులలోనే గాదు పశు పక్ష్యాదులలో సైతము ఎల్లయెడల సాధువులు, ధార్మికులు, శూరులు, శరణ్యులే కనపడుదురు. -"సర్వత్ర ఖలు దృశ్యంతే సాధవో ధర్మచారిణః, శూరాః శరణ్యాః సౌమిత్రే తిర్య గ్యోనిగతే ష్వపి." రామునిలోని ఇట్టి విశేషములను గమనించియే భవభూతి మహాకవి- 'వజ్రా దపి కఠోరాణి మృదూని కుసుమా దపి, లోకోత్తరాణాం చేతాంసి-' అనెను. ♦ఇట్టి ధర్మవీరుడు దయాసాగరుడునగు దశరథాత్మజుడే నాకురక్ష.

శ్లో॥ యస్య ప్రసూ శ్చ జనక శ్చ తథా ఽనుజా శ్చ
పత్నీ సుతౌ చ సుహృదో ఽనుచరాః ప్రజా శ్చ,
ధర్మ ప్రధాన చరితా న రతాః సుఖే, సః
శ్రీరామ ఏవ శరణం మమ జానకీశః॥

శ్రీరాముని గన్న తల్లి దండ్రులు, ఆతని అనుగుతమ్ములు, అతని ఇల్లాలు, బిడ్డలు, మిత్రులు, అనుచరులు, తుదకు ఆతని ఏలుబడిలోని ప్రజలెల్లరును గూడ ధర్మాను వర్తనము నందే ఆనందము, ఆత్మోన్నతి కలదనియు, అనిత్యమైన లోక సుఖములకై ప్రాకులాడుట

అప్పుడు వాడు అమెపై కురిపించిన వాక్ శరములే తెలుపుచున్నవి. 'రాజ్యాత్ భ్రంశస్వ కైకేయి, నృశంసే దుష్టచారిణి, ... కైకేయి, నరకం గచ్ఛ దుర్వృత్తే, పతిఘాతిని, నచు కామం కరిష్యామి త వాహం పాప నిశ్చయే, ... సా త్వ మగ్నిం ప్రవిశ వా, ...రజ్జుం బధాన వా కంఠే.'' అని శపించెను. "....నివర్తయిత్వా రామస్య దాసో భవిష్యామి.... స్వయమేవ ప్రవేక్ష్యామి వనం ... కథం దశరథాత్ జాతో భవేత్ రాజ్యాపహారకః? .... త్రయాణా మపి లోకానాం రాజ్య మర్హతి రాఘవః' అనుచు ఆమెకు తన నిర్ణయమును తెలిపి రాముని రాజ్యమునకు మరలించి తెచ్చుటకై అడవికి పోవుచుండగా త్రోవలో గుహుడు అతనిని గాంచి శంకించి -'రాముడు నాకు అత్యంత ప్రియుడు .... నీ వాతని కేమియు హాని తలపెట్టుట లేదు గదా? '....నహి రామాత్ ప్రియతరః?' మ మాస్తి భువి కశ్చన... కచ్చిన్న దుష్టో వ్రజసి రామ స్యాక్లిష్ట కర్మణః.... అని అడిగెనట. ఈ ప్రశ్నకు ఆ భరతుని హృదయము ఎంతక్షోభించినదో ఆ అనుమానమును దిగ్భ్రమించి అయ్యా, రాముడు నాఅన్న, నాతండ్రితో సమానుడు; అతనిని రాజ్యమునకుతిరిగి తీసికొని వచ్చుటకే నేనిపుడు పోవు చున్నాను. -'రాఘవ స్స హి మే భ్రాతా జ్యేష్ఠః పితృసమో మతః... తం నివర్తయితుం యామి....' అనెను. ఆ మాట వినగానే భరతుని ధర్మ బుద్ధికి గుహుని గుండె కరిగి పోయినది. వెంటనే 'ధన్య స్త్వం న త్వయా తుల్యం పశ్యామి జగతీ తలే, అయత్నా దాగతం రాజ్యం య స్త్వం త్యక్తు మి హేచ్ఛసి'. అనుచు మహానందముతో అతనిని ముక్త కంఠముగా మెచ్చుకొనినాడు. రాముని పాలనలోని ప్రజలెల్లరును గూడ ధర్మ నిరతులే "సర్వే లక్షణ సంపన్నాః సర్వే ధర్మ పరాయణాః,

దేవో హి స్తుత్యో బహుధా విధం బహుధా కోటి కోటి,
కంఠైః శుభాని తనుతే జగతాం సదా, సః
శ్రీరామ ఏవ శరణం మమ జానకీశః.

అనంత కాలమునుండి అనంతకోటి మానవులు, అనంతమైన రీతులలో శ్రీరాముని సేవించుచున్నారు. వారి అందరి ప్రార్థనయు ఒక్కటే. 'రామా నీవే నా సర్వస్వము. నీవే నన్ను దయతో బ్రోవవలెను". అని. ఏరీతి లో తనను సేవించినను వారి భక్తికి వశుడై వారి వారి కోరికలను తీర్చి శుభములను గూర్చుచున్నాడు. 'శ్రీరామ మంత్ర స్తవరాజము___ 'పరస్య యోగ్యతాపేక్షరహితో నిత్యమంగళం దదాత్యేవ నిజౌదార్యాత్ యస్తం భద్రం నమామ్యహమ్'.

అట్టి సర్వలోక శరణ్యుడు సర్వశుభప్రదుడు రామభద్రుడే నాశరణు.

శ్లో॥ యస్యైవ నామ మధురం మహిత ప్రభావం
సాక్షాచ్ఛివో హ్యుపదిదేశ ముదా భవాన్యై,
యస్యైవ నామ భవసాగర తారకం, సః
శ్రీరామ ఏవ శరణం మమ జానకీశః॥

రామ నామము మధురము - 'మధుర మధుర- మేతత్ మంగళం మంగళానామ్.' మహా ప్రభావ సంపన్నము - 'రామ పూర్వతాపనీయో పనిషత్'. -'యథైవ వట బీజస్థః ప్రాకృతశ్చ మహాద్రుమః, తథైవ రామ నామస్థం జగదేతచ్చరాచరమ్'. ఆరామ నామ ప్రభావము పూర్తిగా తెలిసినవాడు ఒక్క మహేశ్వరుడు మాత్రమే- "శివ ఏ వాస్య జానాతి

నామతత్తుల్యం రామనామ వరాననే." ప్రపంచ దుఃఖముల నుండి సర్వ జనులను సులభముగా విడిపింప గల మహామంత్రము రామనామమే. "సంసారార్ణవ సమ్మగ్నం నరం య స్తారయే న్మనుః, స ఏవ తారక స్తత్ర రామమంత్రః ప్రకథ్యతే". (తంత్రశాస్త్రము)

అట్టి మధుర తారకనాముడు రాముడే నాకు రక్ష.

శ్లో॥ య స్యైవ మంగళ గుణా ననిశం స్మరంతః
స్వాంతా దపాస్య దురితా వహ భావనాని,
మర్త్యా భవంతి మహితాశయ దీపితాః, సః
శ్రీరామ ఏవ శరణం మమ జానకీశః.

రామ భద్రుని మంగళ గుణములు అతివిశిష్టమైనవి. మక్కువతో వానిని మననము చేయుకొంటిది మానవుల మానసములందు దురిత చింతలు తొలగి నిర్మలత్వమునొంది ఉన్నతాశయములు కలిగి అవి ఫలింపజేసికొని నరులు జన్మ సాఫల్యము నొందగల్గుచున్నారు.

అట్టి భవ్యగుణ విరాజితుడైన రఘురాముడే నాకు రక్షకుడు.

శ్లో॥ ప్రాప్నోతి యస్య ఖలు నామ జపన్ మనుష్యః
పాపౌఘనాశ మతి నిర్మల చిత్తతాం చ,
ఆత్మోన్నతిం చిరసుఖాను భవం పరం, సః
శ్రీరామ ఏవ శరణం మమ జానకీశః

"మధుర మధుర మేతత్

మహా మహిమోపేతమైన రామనామమును జపముచేయు ధన్యుడు పాప సంచయములను తొలగించుకొని అతి నిర్మలమైన అంతఃకరణము నొంది ఆత్మవికాసమును సాధించుకొని తేలికగా బ్రహ్మానందానుభవము పొందగల్గుచున్నాడు. ఉమాసంహిత – 'శ్రీరామ ప్రాతిపదిక మపహే నాపి సంగృణన్, ముక్తిం ప్రాప్నోతి మనుజః, ...' సూతసంహిత – 'యః శ్రీరామపదం నమః ప్రతిపదం సంకీర్తయేత్ తత్ క్షణం, ముక్తో దుష్కృతరాశితః .... త్యక్త్వా సంసృతి దుఃఖపటలం సంశుద్ధచిత్తః పుమాన్ .... ఉన్నతం పరపదం ప్రాప్నోతి.' శ్రీరామ శరణ గురుదేవుల నామమహిమార్ణవము ..'రామనామాత్ పరో మంత్రః న భూతో న భవిష్యతి.

అట్టి శాశ్వతానందమూలకందమైన రామప్రభువు [illegible].

శ్లో॥ రామాత్ పరో న శరణాగతవత్సలోऽస్తి
[illegible] ,
[illegible] , [illegible]
శ్రీరామచన్ద్ర [illegible] ॥

శ్రీరాముడు శరణాగతవత్సలుడు, తన భక్తులైన వారలకు ఎట్టి క్లేశమును కలుగుటకు అంగీకరింపనివాడు. మహనీయమైన తన చరిత్రచేత సూర్యవంశమును సుప్రకాశమును [illegible] గావించినట్టి వాడు. సర్వవిధముల ధర్మమును ఆచరించినాడు. రామపూర్వతాపిన్యుపనిషత్ – 'ధర్మమార్గం చరిత్రేణ జ్ఞానమార్గం చ నామతః'. సత్యమును జయింప జేయు అమోఘమైన పరాక్రమము గలవాడు. శ్రీరాముని శరణాగతవ...

[illegible]

[illegible] వారించి "సకృదేవ ప్రపన్నాయ త వాస్మీ తి చ యాచతే, [illegible] సర్వభూతేభ్యో దదా మ్యేతత్ వ్రతం మమ.'' అని అతనికి [illegible] ఆత్మీయుని చేసికొన్నాడు. ఇట్టి సర్వలోక శరణ్యుడైన [illegible]నికంటె వేఱు రక్షకుడెవ్వడున్నాడు? 'రామాత్ నాన్య త్పరం [illegible].' శ్రీరామ శరణ గురుదేవుల శ్రీరామోపాసనా సర్వస్వము - '[illegible] పరో దేవో న భూతో న భవిష్యతి'.

ఇట్టి జానకీజాని శ్రీరాముడే నాకు శరణము.

[illegible] సత్సలతయా సులభైకసేవ్యం
[illegible] మానుషతనుం భువి యో ఒవతీర్ణః,
[illegible]బ్రహ్మాకృతి రనాది పరం మహః, సః
శ్రీ[illegible]నవ శరణం మమ జానకీశః ॥

[illegible] భక్తజనులపై అవ్యాజానురాగముతో వారికి సులభ[illegible] మానవరూపమున భూమిపై అవతరించినట్టి సచ్చిదానందరూప[illegible]. "ఏవం సంసృతి చక్రస్థే భ్రామ్యమాణే స్వకర్మభిః, [illegible] కృపా కా ఒప్యుపజాయతే".... "స హి దేవై [illegible] పథార్థిభిః, అర్థితా మానుషే లోకే జజ్ఞే విష్ణుః సనా[illegible] పరే పుంసి జాతే దశరథాత్మజే...." బ్రహ్మసంహిత - "[illegible] నంతమాధుర్య విగ్రహం, పరిపూర్ణతమం [illegible] రామ స్సనాతనః.'' ఇట్టి లీలామానుష విగ్రహుండు, భక్త[illegible] శ్రీరామ పరబ్రహ్మమే నాకు శరణ్యము.

హరిః ఓం తత్ సత్
శ్రీ రామా ర్ప ణ ము.

శ్రీరామ శరణ గురుభ్యో నమః

శ్రీ మద్వాల్మీకి రామాయణే

సుందర కాండే

షడ్వింశ స్సర్గః

శ్లో॥ ప్రసక్తాశ్రుముఖీ త్యేవం బ్రువంతీ జనకాత్మజా,
అధోముఖముఖీ బాలా విలప్తు ముపచక్రమే. 1

శ్లో॥ ఉన్మత్తేవ ప్రమత్తేన భ్రాంతచిత్తేవ శోచతీ,
ఉపావృత్తా కిశోరీవ వివేష్టంతీ మహీతలే. 2

పదచ్ఛేదము :- ప్రసక్తాశ్రుముఖీ - తు-ఏవం - బ్రువంతీ - జనకాత్మజా - అధోముఖముఖీ-బాలా-విలప్తుం-ఉపచక్రమే॥ ఉన్మత్తా - ఇవ-ప్రమత్తా-ఇవ-భ్రాంతచిత్తా-ఇవ-శోచతీ - ఉపావృత్తా-కిశోరీ- ఇవ-వివేష్టంతీ - మహీతలే.

అన్వయక్రమము -: ఏవం బ్రువంతీ, ప్రసక్తాశ్రుముఖీ బాలా జనకాత్మజా, ఉన్మత్తా ఇవ, ప్రమత్తాఇవ, భ్రాంతచిత్తా ఇవ శోచతీ, ఉపావృత్తా కిశోరీ ఇవ మహీతలే వివేష్టంతీ, అధోముఖముఖీ విలప్తుం ఉపచక్రమే.

ప్రతిపదార్థము :- ఏవం = ఈరీతిగా, బ్రువంతీ = పలుకు చున్నదై, ప్రసక్తాశ్రుముఖీ = స్రవించుచున్న కన్నీరుగల ముఖముగలదై, బాలా జనకాత్మజా = జానకీకుమారి, ఉన్మత్తా ఇవ = (భూతావిష్టురాలయిన) పిచ్చిదానివలెను, ప్రమత్తా ఇవ = (ఆహారదోషముచే) మత్తునొందిన దాని వలెను, భ్రాంతచిత్తా ఇవ = భ్రమచే కలతనొందిన మనస్సుగల దాని వలెను, శోచతీ = శోకించుచున్నదియునై, ఉపావృత్తా కిశోరీఇవ = నేలపై పొర్లాడు గుఱ్ఱపుపిల్లవలె, మహీతలే = నేలపై, విచేష్టంతీ = దొర్లుచు, అధోముఖముఖీ = క్రిందికి వంచినట్టి ముఖముగలదై, విలప్తుం ఉపచక్రమే = విలపింపదొడగెను.

తాత్పర్యము :- సుకుమారురాలైన సీతాదేవి కన్నీటితో తడిసి పోయిన ముఖము గలిగి పిచ్చిదానివలెను, మత్తునొందినదానివలెను, భ్రాంతిలో మునిగిన మనస్సుగల దానివలెను మిక్కిలి దుఃఖించుచున్నదై రక్కసులతో ఈరీతిగా పలుకుచు, అలసట తొలగుటకై నేలపై దొర్లు ఆడు గుఱ్ఱపుపిల్లవలె భూమిపై పొర్లుచు, ముఖము క్రిందికి వంచుకొని దీనముగా శోకింపసాగెను.

శ్లో॥ రాఘవస్య ప్రమత్తస్య రక్షసా కామరూపిణా,
రావణేన ప్రమథ్యాహ మానీతా క్రోశతీ బలాత్. 2

పదచ్ఛేదము :- రాఘవస్య - ప్రమత్తస్య-రక్షసా -కామరూపిణా - రావణేన - ప్రమథ్య - అహం - ఆనీతా - క్రోశతీ - బలాత్॥

అన్వయక్రమము :- రాఘవస్య ప్రమత్తస్య, కామరూపిణా రక్షసా రావణేన బలాత్ ప్రమథ్య అహం ఆక్రోశతీ, ఆనీతా,

తాత్పర్యము :- శ్రీరాముడేమయుపాటుగా నుండగా, మాయ రూపమును ధరించి రావణాసురుడు, నన్ను బ్రహ్మముగా పీడించి రక్షణ లేక నేను విపత్తురాలనై యుండుచుండగా ఇచ్చటికి నన్ను బలవంతముగా తీసికొని వచ్చినాడు.

శ్లో॥ రాక్షసీవశ మాపన్నా భర్త్స్యమానా సుదారుణమ్, ।
చింతయంతీ సుదుఃఖార్తా నాహం జీవితు ముత్సహే.

పదచ్ఛేదము :- రాక్షసీవశం - ఆపన్నా - భర్త్స్యమానా - సుదారుణం - చింతయంతీ - సుదుఃఖార్తా - న - అహం - జీవితుం - ఉత్సహే.

అన్వయక్రమము :- రాక్షసీవశం అపన్నా, సుదారుణం భర్త్స్యమానా, సుదుఃఖార్తా, చింతయంతీ అహం జీవితుం న ఉత్సహే.

ప్రతిపదార్థము :- రాక్షసీవశం ఆపన్నా = రాక్షస స్త్రీల యధీన మున చిక్కుకొన్నదాననై, సుదారుణం = మిక్కిలి దారుణముగా, భర్త్స్యమానా = బెదరింపబడుచున్నదాననై; సుదుఃఖార్తా = గొప్పదుఃఖముచే పీడింపబడుచున్నదాననై, చింతయంతీ = శోకించుచు, జీవితుం = బ్రదికి యుండుటకు, అహం = నేను, న ఉత్సహే = ఇష్టపడుటలేదు.

తాత్పర్యము :- ఇచ్చట క్రూరులైన రాక్షసాంగనల వశ

[illegible]

శ్లో॥ నహి మే జీవితే నార్థో నైవార్థైర్నచ భూషణైః'
వసంత్యా రాక్షసీమధ్యే వినా రామం మహారథమ్. 5

పదచ్ఛేదము :- న-హి-మే-జీవితేన-అర్థః-న-ఏవ - అర్థైః - న-చ-భూషణైః- వసంత్యాః- రాక్షసీ-మధ్యే-వినా- రామం -మహారథమ్.

అన్వయక్రమము :- మహారథం రామం వినా, రాక్షసీమధ్యే వసంత్యాః మే జీవితేన అర్థ;నహి; అర్థైః అర్థఃనైవ; భూషణైః చ అర్థః న అస్తి॥

ప్రతిపదార్థము:- మహారథం=మహాపరాక్రమశాలియైన, రామం వినా= శ్రీరాముని విడచి, రాక్షసీ మధ్యే=రాక్షసస్త్రీలనడుమ, వసంత్యాః= వసించుచున్నట్టి, మే =నాకు, జీవితేన=జీవితముతో, అర్థః=ప్రయోజనము న = ఏమియులేదు; అర్థైః =సంపదలతోడను, అర్థః = ప్రయోజనము, నైవ=ఉండబోదు; భూషణైఃచ = ఆభరణములతోడనుగూడ, అర్థః = ప్రయోజనము, న (అస్తి) = లేదు.

తాత్పర్యము :- మహాపరాక్రమ సంపన్నుడైన శ్రీరామునకు దూరమై ఈరాక్షస స్త్రీల నడుమ వసియింపవలసి వచ్చిన నాకు ఈ జీవిత ములో ఏమి పనియున్నది? ఎన్ని సంపదలు దక్కినను, ఎన్ని ఆభరణ ములు లభించినను ఈ జీవితమునకు ఫలితమేమున్నది? నా సర్వస్వము నా జీవితేశుడైన ఆ శ్రీరాముడే.

శ్లో॥ అశ్మసార మిదం నూన మథ వా ప్యజరామరమ్।
హృదయం మమ యే నేదం న దుఃఖే

పదచ్ఛేదము :- అశ్మసారం - ఇదం - నూనం- అథవా - అపి-అజరామరమ్, హృదయం-మమ - యేన-ఇదం - న - దుఃఖేన- అవశీర్యతే॥

అన్వయక్రమము :- ఇదం మమ హృదయం నూనం అశ్మసారం; అథవా అజరామరం అపి, యేన ఇదం దుఃఖేన న అవశీర్యతే॥

ప్రతిపదార్థము :- ఇదం = ఈ, మమ= నాయొక్క, హృదయం = గుండె, నూనం = నిశ్చయముగా, అశ్మసారం= బాయివలె దృఢమైనవి, అథవా-అపి = అట్లుగాకున్నప్పటికిని, అజరామరం = జరామరణములు లేనట్టిది, యేన = ఎందుచేతననగా, ఇదం = ఈగుండె,దుఃఖేన = (ఇంతటి) దుఃఖముచేతను, న అవశీర్యతే=బ్రద్దలై పోవుటలేదు.

తాత్పర్యము -: నాగుండెకాయ నిజముగా పాషాణమువలె మిక్కిలి కఠోరమైనది; మఱియు నిది ఏశైథిల్యము వినాశము గూడ లేనట్టిది వలెనున్నది. లేనిచో ఇంతటిదుఃఖము సంభవించినప్పుడు ఇది ముక్కలు ముక్కలు గాకుండ ఎట్లు నిలిచియుండ గలిగినది ।

శ్లో॥ ధి జ్మా మనార్యా మసతీం యాऽహం తేన వినాకృతా
ముహూర్తమపి రక్షామి జీవితం పాపజీవితా. 7

పదచ్ఛేదము :- ధిక్-మాం-అనార్యాం-అసతీం-యా-అహం-తేన- వినాకృతా, ముహూర్తం-అపి-రక్షామి-జీవితం-పాపజీవితా.

ముహూర్తమపి = కొండుక్షణములకాలమైనను, జీవితం=ప్రాణములను, రక్షామి = కాపాడు కొనుచున్నానో, తాం అనార్యాం= అట్టి పాపాత్మురాల నైన, అసతీం = పతివ్రతనుగానట్టి, మాం = నన్నుగూర్చి, ధిక్=నింద యగుగాక॥

తాత్పర్యము :— పాపముతో నిండిన జీవితము గలదాననై, నానాధునికి దూరముగనుండి కొన్నిక్షణముల కాలమైనను ఈపాడు జీవితమును నేను నిలుపుకొనుచున్నా ననగా నావంటి పాపాత్మురాలును పాతివ్రత్య ధర్మహీనురాలును వేఱొకతె యుండదు. అయ్యో॥ నా జన్మమేల॥

శ్లో॥ కాచ మే జీవితే శ్రద్ధా సుఖే వా తం ప్రియం వినా,
భర్తారం సాగరాంతాయా వసుధాయాః ప్రియంవదమ్ 8

పదచ్ఛేదము :— కా-చ-మే-జీవితే-శ్రద్ధా-సుఖే- వా-తం - ప్రియం-వినా-భర్తారం-సాగరాంతాయాః-వసుధాయాః-ప్రియంవదమ్॥

అన్వయక్రమము :— సాగరాంతాయాః వసుధాయాః భర్తారం, ప్రియంవదం తం ప్రియంవినా, మే జీవితే, సుఖేవా కా శ్రద్ధా॥

ప్రతిపదార్థము :— సాగరాంతాయాః = సముద్రము లంతముగాగల్గిన, వసుధాయాః = భూమండలమునకు, భర్తారం = అధిపతియును, ప్రియంవదం = ప్రియభాషియు నగు, తం ప్రియంవినా= అట్టి ప్రియుని విడిచి, మే = నాకు, జీవితే = జీవితమునందుగాని, సుఖేవా = సుఖమునందుగాని, కా శ్రద్ధా = ఎట్టి ఆసక్తి (ఉండగలదు॥)

శ్లో॥ భిద్యతాం భక్ష్యతాం వాఽపి శరీరం విసృజామ్యహమ్,
న చాప్యహం చిరం దుఃఖం సహేయం ప్రియవర్జితా. 9

పదచ్ఛేదము :- భిద్యతాం-భక్ష్యతాం-వా-అపి-శరీరం- విసృజామి-అహం-న-చ-అపి-అహం-చిరం-దుఃఖం-సహేయం-ప్రియవర్జితా॥

అన్వయక్రమము :- (మమ) శరీరం భిద్యతాం, భక్ష్యతాం వా అపి; అహం శరీరం విసృజామి; ప్రియవర్జితా అహం దుఃఖం చిరం నచ సహేయమ్॥

ప్రతిపదార్థము :-మమ శరీరం=నాశరీరము, భిద్యతాం=ముక్కలుచేయబడుగాక; భక్ష్యతాంవా అపి = లేక మఱియు తిని వేయబడుగాక; అహం = నేను, శరీరం=దేహమును, విసృజామి=వదలి వేయుదును, ప్రియవర్జితా = ప్రియునిచే వర్జింపబడినట్టి, అహం = నేను, దుఃఖం = దుఃఖమును, చిరం = చిరకాలము, నచ సహేయం = సహింపనేలేను.

తాత్పర్యము :- ఓ రాక్షస స్త్రీలారా! నా శరీరమును మీ ఇష్టము వచ్చినట్లు ముక్కలు ముక్కలుచేయుడు: తినివేయుడు: నేనీ శరీరమును విడిచివేయుదును. నానాథునికి దూరముగానుండి ఈ దుఃఖమును నేను చిరకాలము సహింపజాలను.

శ్లో॥ చరణేనాపి సవ్యేన న స్పృశేయం నిశాచరమ్,
రావణం కిం పున రహం కామయేయం విగర్హితమ్ 10

పదచ్ఛేదము :- చరణేన - అపి - సవ్యేన-న -స్పృశేయం-

ప్రతిపదార్థము :- సవ్యేన చరణేన అపి = ఎడమ కాలితో గూడ, నిశాచరం = రాక్షసుడును, విగర్హితం = పరమనిందితుడు నగు, రావణం = రావణుని, న స్పృశేయం = అంటను, పునః = తిరిగి, కిం= ఎట్లుగా, కామయేయమ్ = ప్రేమించెదను?

తాత్పర్యము :- నిశాచరుడును, నింద్య చరిత్రుడు నగు ఆ రావణుని, నేను నా ఎడమకాలితో గూడ తాకను; అట్టియెడ నాతనిని నే నెట్లు కామించెదను?

శ్లో॥ ప్రత్యాఖ్యానం న జానాతి నాత్మానం నాత్మనః కులమ్,
యో నృశంస స్వభావేన మాం ప్రార్థయితు మిచ్ఛతి. 11

పదచ్ఛేదము :- ప్రత్యాఖ్యానం-న-జానాతి-న-ఆత్మానం - న-ఆత్మనః-కులమ్-యః-నృశంసస్వభావేన - మాం-ప్రార్థయితుం=ఇచ్ఛతి.

అన్వయక్రమము :- నృశంసస్వభావేన మాం ప్రార్థయితుం యః ఇచ్ఛతి (సః రావణః) ప్రత్యాఖ్యానం నజానాతి; ఆత్మానం నజానాతి ఆత్మనః కులం నజానాతి॥

ప్రతిపదార్థము :- నృశంసస్వభావేన =క్రూరస్వభావముతో, మాం ప్రార్థయితుం = నన్ను (భార్యగా) కోరుటకు, యః ఇచ్ఛతి = ఎవడు సిద్ధపడుచున్నాడో, (సః రావణః =ఆరావణుడు) ప్రత్యాఖ్యానం= తిరస్కారమును, నజానాతి = తెలిసికొనుటలేదు, ఆత్మానం=తనస్థితిని, న జానాతి = తెలిసికొనుటలేదు, ఆత్మనః కులం = తనవంశ మర్యాదను, న జానాతి=తెలిసికొన లేకున్నాడు.

దీప్తే వాగ్నౌ ప్రదీపితా,
రావణం నోపతిష్ఠేయం కిం ప్రలాపేన వశ్చిరమ్. 12

పదచ్ఛేదము :- ఛిన్నా-భిన్నా-విభక్తా-వా-దీప్తే-వా- అగ్నౌ-ప్రదీపితా, రావణం-న-ఉపతిష్ఠేయం- కిం-ప్రలాపేన- వః - చిరమ్॥

అన్వయక్రమము :- ఛిన్నా భిన్నా విభక్తావా; దీప్తే అగ్నౌ ప్రదీపితావా, రావణం న ఉపతిష్ఠేయం; వః చిరం ప్రలాపేన కిమ్?

ప్రతిపదార్థము :- ఛిన్నా = తెంపబడినను, భిన్నా = బ్రద్దలు కొట్టిబడినను, విభక్తావా - ముక్కలు ముక్కలు చేయబడినను, దీప్తే = ప్రజ్వలించియున్న, అగ్నౌ = అగ్నిలో, ప్రదీపితావా = కాల్చివేయబడినను, రావణం = రావణుని, న ఉపతిష్ఠేయం = చేరబోను, వః = మీయొక్క, చిరం = చిరకాలము, ప్రలాపేన = ప్రలాపముచే, కిం = ఏమిప్రయోజనము?

తాత్పర్యము :- ఓ రాక్షసాంగనలారా! నన్ను మీరు నరికివేసినను సరియే, ముక్కలు ముక్కలుగా చీల్చినను సరియే, అవయవములను లాగివేసినను సరియే, అగ్నిలో గాల్చివేసినను సరియే; నేను మాత్రము రావణుని కన్నెత్తి చూడను. మీరు ఎంతకాలము ఎన్ని విధముల ప్రలాపములు చేసినను ఏమియు ప్రయోజనములేదు.

శ్లో॥ ఖ్యాతః ప్రాజ్ఞః కృతజ్ఞశ్చ సానుక్రోశశ్చ రాఘవః,
సద్వృత్తో నిరనుక్రోశః శంకే మద్భాగ్య సంక్షయాత్.

సద్వృత్తిః చ రాఘవః, మద్భాగ్యసంక్షయాత్ నిరనుక్రోశః (సంజాతః ఇతి) శంకే.

ప్రతిపదార్థము :— ఖ్యాతః = శత్రువులచేగూడ కొనియాడ బడిన వాడును, ప్రాజ్ఞః=దోషులందుగూడ గుణమును గ్రహించ గలవాడును, కృతజ్ఞః=చిన్నమేలునుగూడ గొప్పగా నెంచువాడును, సానుక్రోశః = పరులకష్టములను జూచి మిక్కిలిగా దుఃఖించువాడును, సద్వృత్తిః చ = ఇతరులకు మేలుచేయు సాధువర్తనము గలవాడు నగు, రాఘవః=శ్రీరాముడు, మత్ భాగ్య సంక్షయాత్=నాభాగ్యములు క్షీణించుట వలన, నిరను క్రోశః= కృపారహితుడుగ (సంజాతః ఇతి=అయె నని) శంకే = ఊహించుచున్నాను.

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

వాసుదాసస్వామి —: ఇట్టి భావము నిజమగు భక్తుని లక్షణము. భక్తుడు భగవత్కటాక్షము తనయందు కలుగనిచో, ఆయన భగవంతుని తప్పుపట్టడు. ఆయన కటాక్షము వచ్చుటకు నాయందుగల లోపములను సరిచేసికొనలేదనని తన్నుతాను తప్పు పట్టుకొనునేగాని తాను చేయవలసిన దంతయుచేసి పూర్ణ భక్తి సంపాదించుకొనినట్లును, భగవంతుడు కఠినుడై తనను అనుగ్రహింపనట్లుగను భావింపడు. తాను పరిపూర్ణ భక్తుడనని తలచువాడు నిజమైన భక్తుడు గాదు.

తాత్పర్యము :— దోషులయందుగూడ గుణములు దర్శింప గలవాడు, చిన్న ఉపకారమునే గొప్పగా చేసి ఎల్లకాలము స్మరించు

నేడు
దయాహీనుడై యున్నాడని నే ననుకొనుచున్నాను.

శ్లో॥ రాక్షసానాం సహస్రాణి జనస్థానే చతుర్దశ,
యేనైకేన నిరస్తాని స మాం కిం నాభిపద్యతే॥ 14

పదచ్ఛేదము :- రాక్షసానాం — సహస్రాణి - జనస్థానే - చతుర్దశ - యేన - ఏకేన - నిరస్తాని - సః-మాం- కిం-న-అభిపద్యతే॥

అన్వయక్రమము :- జనస్థానే రాక్షసానాం చతుర్దశసహస్రాణి ఏకేన యేన నిరస్తాని, సః మాం కిం న అభిపద్యతే?

ప్రతిపదార్థము :- జనస్థానే=జనస్థానమునందు, రాక్షసానాం చతుర్దశ సహస్రాణి = పదునాల్గువేలమంది రాక్షసులు, ఏకేన = ఏకాకియైన, యేన = ఏ వీరునిచే, నిరస్తాని = సంహారింపబడిరో, సః = ఆ శ్రీరాముడు, మాం = నన్ను, కిం న అభిపద్యతే=ఏల రక్షింపకున్నాడు?

తాత్పర్యము :- ఆనాడు జనస్థానమునందు పదునాల్గువేల రాక్షసయోధులను తానొక్కడే ఏకాకియై సంహరించిన ఆ రఘురాముడు నేడు ఇటకు వచ్చి నన్నేల రక్షింపకున్నాడు?

శ్లో॥ నిరుద్ధా రావణేనాహ మల్పవీర్యేణ రక్షసా,
సమర్థః ఖలు మే భర్తా రావణం హంతు మాహవే. 15

పదచ్ఛేదము :- నిరుద్ధా - రావణేన - అహం అల్పవీర్యేణ - రక్షసా, సమర్థః - ఖలు - మే - భర్తా - రావణం -

ప్రతిపదార్థము :— అహం = నేను, అల్పవీర్యేణ=అల్పమైన శౌర్యముగల, రావణేన రక్షసా = రావణాసురునిచే, నిరుద్ధా= నిర్బంధింపబడితిని, ఆహవే = యుద్ధమునందు, రావణం = రావణుని, హంతుం = వధించుటకు, మే భర్తా= నా నాధుడు. సమర్థః ఖలు=సమర్థుడుగదా!

తాత్పర్యము :— ఆ రావణాసురుని యుద్ధములో నేలగూల్చుటకు నా భర్త ఎంతయును సమర్థుడే, ఐనను నేను ఒక సామాన్యుడైన ఆ రావణాసురునిచే, నేడీ రీతిగా ఇక్కడ బంధింపబడియున్నాను గదా!

శ్లో॥ విరాధో దండకారణ్యే యేన రాక్షస పుంగవః,
రణే రామేణ నిహత స్స మాం కిం నాభిపద్యతే॥ 16

పదచ్ఛేదము :— విరాధః - దండకారణ్యే - యేన - రాక్షస పుంగవః-రణే-రామేణ-నిహతః-సః-మాం- కిం-న-అభిపద్యతే.

అన్వయ క్రమము :— దండకారణ్యే రణే రాక్షసపుంగవః విరాధః యేన రామేణ నిహతః, సః మాం కిం న అభిపద్యతే?

ప్రతిపదార్థము :— దండకారణ్యే = దండకారణ్యమునందు, రణే=యుద్ధమున, రాక్షస పుంగవః=రాక్షసశ్రేష్ఠుడైన, విరాధః=విరాధుడు, యేన రామేణ = ఏ రామునిచే, నిహతః=సంహరింపబడెనో, సః =అట్టి శ్రీరాముడు, మాం=నన్ను, కిం న అభిపద్యతే = ఏల రక్షింపకున్నాడు?

పదచ్ఛేదము :- కామం - మధ్యే - సముద్రస్య - లంకా - ఇయం - దుష్ప్రధర్షణా - న - తు - రాఘవ బాణానాం - గతిరోధీ - ఇహ - విద్యతే.

అన్వయక్రమము :- మధ్యే సముద్రస్య ఇయం లంకా కామం దుష్ప్రధర్షణా (అస్తు); రాఘవబాణానాం గతిరోధీ తు ఇహ నవిద్యతే.

ప్రతిపదార్థము :- మధ్యే సముద్రస్య = సముద్రమునడుమ, ఇయం లంకా = ఈ లంకాపట్టణము, కామం = ఎంతయును, దుష్ప్రధర్షణా (అస్తు) = ఎదుర్కొన శక్యము కానిది గావచ్చును; రాఘవ బాణానాం తు = శ్రీరాముని బాణములకు మాత్రము, గతిరోధీ = అడ్డగించు నట్టిది, ఇహ = ఈ లోకమున, న విద్యతే = లేదు.

తాత్పర్యము :- సముద్రమునట్టనడుమ నున్నట్టి ఈ లంకా పట్టణము ఈలోకమున ఎదుర్కొనుటకు ఎల్లరికిని భయంకరమైనది కావచ్చునుకాని శ్రీరాముని శర పరంపరకు మాత్రము చేరరాని తావు ఈ జగమున నుండబోదు.

శ్లో॥ కిన్ను తత్కారణం యేన రామో దృఢపరాక్రమః,
రక్షసాపహృతాం భార్యా మిష్టాం నాభ్యవపద్యతే.

పదచ్ఛేదము :- కిం - ను - తత్ - కారణం - యేన - రామః - దృఢపరాక్రమః - రక్షసా - అపహృతాం - భార్యాం - ఇష్టాం - న - అభ్యవపద్యతే.

అన్వయక్రమము :- దృఢపరాక్రమః రామః రక్షసా అపహృతాం, ఇష్టాం, భార్యాం యేన న అభ్యవపద్యతే తత్ కారణం కింను?

[illegible]
కారణం = అట్టికారణము, కిం ను = ఏమోగదా?

తాత్పర్యము :- అమిత పరాక్రమ శాలియైన నా రాముడు రాక్షసు డపహరించిన తన ప్రియురాలైన భార్యను రక్షింప రాకున్నట్టి అ కారణ మేమై యుండునోగదా!

శ్లో॥ ఇహస్థాం మాం న జానీతే శంకే లక్ష్మణపూర్వజః.
జానన్నపి హి తేజస్వీ ధర్షణం మర్ష యిష్యతి. 19

పదచ్ఛేదము :- ఇహస్థాం - మాం - న - జానీతే - శంకే- లక్ష్మణ పూర్వజః-జానన్ - అపి - హి - తేజస్వీ - ధర్షణం - మర్ష యిష్యతి.

అన్వయక్రమము :- లక్ష్మణ పూర్వజః మాం ఇహస్థాం నజానీతే (ఇతి) శంకే; హి - జానన్ అపి తేజస్వీ (సః) ధర్షణం మర్ష యిష్యతి (కిమ్?)

ప్రతిపదార్థము :- లక్ష్మణ పూర్వజః-లక్ష్మణా గ్రజుడైన రాముడు, మాం = నన్ను, ఇహస్థాం = ఇచ్చట నున్నదానిగా, న జానీతే= తెలిసికొని యుండడు, (ఇతి) శంకే = (అని) ఊహించుచున్నాను; హి = ఎందు చేతననగా, జానన్ అపి = తెలియుచుగూడ, తేజస్వీ (సః) - మహా ప్రతాప శాలియైన యాతడు, ధర్షణం = అవమానమును, మర్ష యిష్యతి (కిం) = సహింపగలడాయేమి?

తాత్పర్యము :- లక్ష్మణ సహితుడై, దయాళువును, మానధనుడు నగు నా శ్రీరాముడు నేనిచ్చట నున్నట్లు ఎఱుగ డని నేను ఊహించుచున్నాను. ఎఱిగియే యున్నచో అంతటి పరాక్రమ వంతుడు శత్రువు చేసినట్టి ఈయవమానమును ఎట్లు సహించి యూరకుండ గలడు।

శ్లో॥ హృతేతి యోఽధిగత్వా మాం వా రాఘవాయ నివేదయేత్,
గృధ్రరాజోఽపి స రణే రావణేన నిపాతితః ॥ 20

పదచ్ఛేదము :- హృతా - ఇతి - యః - అధిగత్వా-మాం - రాఘవాయ - నివేదయేత్ -గృధ్రరాజః - అపి - సః- రణే - రావణేన- నిపాతితః ॥

అన్వయక్రమము :- యః మాం హృతా ఇతి అధిగత్వా రాఘవాయ నివేదయేత్, సః గృధ్రరాజః అపి రణే రావణేన నిపాతితః ॥

ప్రతిపదార్థము :- యః = ఎవ్వడు, మాం= నన్నుగూర్చి, హృతాఇతి = దొంగిలింప బడినదని, అధిగత్వా = తెలిసికొని, రాఘవాయ = శ్రీరామునకు, నివేదయేత్ = విన్నవింపగలడో, సః గృధ్రరాజః అపి = ఆ పక్షిరాజగు జటాయువు గూడ, రణే = యుద్ధమునందు, రావణేన = రావణా సురునిచే, నిపాతితః = కూల్చబడెను.

తాత్పర్యము :- నేను దొంగిలింప బడినట్టి విషయమును [illegible]

అన్వయక్రమము :— మాం తథా అభ్యుపపద్యతా, రావణ ద్వంద్వే స్థితా, వృద్ధేనాపి తేనజటాయుషా మహత్ కర్మకృతమ్ ॥

ప్రతిపదార్థము :— మాం = నన్ను, తథా = ఆ రీతిగా, అభ్యుపపద్యతా = రక్షించుచున్నవాడును, రావణద్వంద్వే = రావణుని తోడి ద్వంద్వయుద్ధమునందు, స్థితా = నిలచినవాడును, వృద్ధేనాపి = వృద్ధుడై నప్పటికిని, తేన జటాయుషా = ఆ జటాయునిచే, మహత్ కర్మ = గొప్ప కార్యము, కృతమ్ = చేయబడెనుగదా ।

తాత్పర్యము :— ఆనాడు నన్ను రక్షించుటకై రావణుని ఎదుర్కొని ద్వంద్వ యుద్ధమొనర్చిన ఆ జటాయువు కడు వృద్ధుడైనను నాకొఱకై ఎంతయో దుష్కర మైన కృత్యము నొనర్చెను.

శ్లో॥ యది మామిహ జానీయా ద్వర్తమానాం స రాఘవః
అద్య బాణై రభిక్రుద్ధః కుర్యా ల్లోక మరాక్షసమ్. 22

పదచ్ఛేదము :— యది - మాం - ఇహ - జానీయాత్ - వర్తమానాం - సః - రాఘవః - అద్య-బాణైః - అభిక్రుద్ధః-కుర్యాత్ - లోకం - అరాక్షసమ్.

అన్వయక్రమము :— సః రాఘవః మాం ఇహ వర్తమానాం జానీయాత్ యది, అభిక్రుద్ధః అద్య బాణైః లోకం అరాక్షసం కుర్యాత్.

ప్రతిపదార్థము :– సః రాఘవః = ఆ శ్రీరాముడు, మాం = నన్ను, ఇహ = ఇక్కడ, వర్తమానాం = ఉన్నదానినిగా, జానీయాత్ యది = తెలిసికొన్న యెడల, అభిక్రుద్ధః = తీవ్రమైన క్రోధమునొందిన వాడై, అద్య = ఇప్పుడే, బాణైః = శరములచే, లోకం = జగమును, అరాక్షసం = రాక్షస శూన్యముగా, కుర్యాత్ = చేసివైచును.

తాత్పర్యము :– నా శ్రీరాముడు నేనీ లంకలో నున్నట్లుగా ఏమాత్రము తెలిసికొనినప్పటికిని తీవ్రమైన క్రోధముతో వెంటనే తన శర పరంపరల ప్రభావముచే ఈ లోకమునే రాక్షసరహితముగా చేసి వైచును.

శ్లో॥ విధమేచ్చ పురీం లంకాం శోషయేచ్చ మహోదధిమ్,
రావణస్య చ నీచస్య కీర్తిం నామ చ నాశయేత్.

పదచ్ఛేదము :– విధమేత్ - చ - పురీం - లంకాం - శోషయేత్ - చ - మహోదధిమ్, రావణస్య - చ-నీచస్య-కీర్తిం - నామ - చ - నాశయేత్.

అన్వయక్రమము :– (సః) లంకాంపురీం విధమేచ్చ, మహోదధిం శోషయేత్ చ; నీచస్య రావణస్య కీర్తిం నామచ నాశయేత్ చ.

ప్రతిపదార్థము :– (సః అతడు) లంకాంపురీం = లంకానగరమును, విధమేచ్చ = ఊదివేయును; మహోదధిం శోషయేత్ చ = మహాసాగరమును ఎండింపచేయును; నీచస్య రావణస్య =నీచుడైన రావ

[illegible]

శ్లో॥ తతః నిహతనాథానాం రాక్షసీనాం గృహే గృహే,
యథాహ మేవం రుదతీ తథా భూయో న సంశయః

పదచ్ఛేదము :— తతః - నిహతనాథానాం - రాక్షసీనాం - గృహే - గృహే - యథా-అహం- ఏవం - రుదతీ - తథా-భూయః - న - సంశయః.

అన్వయక్రమము :— తతః అహం ఏవం యథా రుదతీ; నిహత నాథానాం రాక్షసీనాం గృహేగృహే తథా భూయః (రోదనం భవిష్యతి) న సంశయః ॥

ప్రతిపదార్థము :— తతః = పిమ్మట, అహం = నేను, యథా ఏవం రుదతీ = ఏరీతిగా నిట్లు దుఃఖించుచున్నానో, తథా = ఆరీతిగా, భూయః = తిరిగి, నిహతనాథానాం రాక్షసీనాం = భర్తలను గోల్పోయి నట్టి రాక్షస స్త్రీల యొక్క; గృహేగృహే = ప్రతిఇంటియందును. (రోదనం భవిష్యతి = శోకము కలుగగలదు;) న సంశయః = సందే హములేదు.

తాత్పర్యము :— నే నిప్పుడేరీతిగా దుఃఖములపాలైయున్నానో తిరిగి ఇదే రీతిగా నాభర్త లంకను నశింపజేసి రాక్షసశూన్యము చేసినప్పుడు విగత భర్తృకలైన రాక్షస స్త్రీలందరును ఇంటింటను రోదనములు గావించి తీరుదురు; సందేహములేదు.

పదచ్ఛేదము :- అన్విష్య - రక్షసాం - లంకాం - కుర్యాత్ - రామః - సలక్ష్మణః - న - హి - తాభ్యాం - రిపుః - దృష్టః - ముహూర్తం - అపి - జీవతి.

అన్వయక్రమము :- సలక్ష్మణః రామః, రక్షసాం లంకాం అన్విష్య (హతరాక్షసాం) కుర్యాత్; తాభ్యాం దృష్టః రిపుః ముహూర్తమపి నహి జీవతి.

ప్రతిపదార్థము :- సలక్ష్మణః రామః = లక్ష్మణునితో కూడి యున్న శ్రీరాముడు, రక్షసాం లంకాం = రాక్షసుల లంకను, అన్విష్య = వెదకి, హతరాక్షసాం కుర్యాత్ = రాక్షస శూన్యముగా చేసివేయును. హి = ఎందు చేతననగా, తాభ్యాం దృష్టః రిపుః = ఆ సోదరులిరువురిచే చూడబడిన శత్రువు, ముహూర్తమపి = క్షణకాలము గూడ, నహి జీవతి = జీవించి యుండడు.

తాత్పర్యము :- లక్ష్మణుడు తోడయియున్నట్టి నా శ్రీరాముడు లంకనంతయును వెదకి, ఒక్క రాక్షసుడు గూడ లేకుండగ నశింపజేయును. ఆ సోదరుల కంటబడిన శత్రువెవ్వడైనను జీవముతో నుండుట అసంభవము.

శ్లో॥ చితాధూమాకులపథా గృధ్రమండల సంకులా,
అచిరేణ తు లంకేయం శ్మశానసదృశీ భవేత్.

పదచ్ఛేదము :- చితాధూమాకులపథా - గృధ్ర మండల సంకులా - అచిరేణ - తు - లంకా - ఇయం - శ్మశానసదృశీ - భవేత్.

అన్వయక్రమము :- ఇయం లంకా అచిరేణ చితాధూమాకుల పథా, గృధ్రమండల సంకులా (చ సతీ) శ్మశాన సదృశీ భవేత్.

ప్రతిపదార్థము :- ఇయం లంకా = ఈ లంకా నగరము, అచిరేణ = కొద్దికాలములోనే, చితాధూమాకులపథా = చితాధూమము వ్యాపించినట్టి వీథులు గలదిగను, గృధ్రమండల సంకులా = గ్రద్దల గుంపులతో నిండినదిగను, (సతీ = అగుచు) శ్మశానసదృశీ భవేత్ = వల్లకాటిని బోలినది అగును

తాత్పర్యము :- ఈ లంకానగరము అచిరకాలములోనే వీథు లన్నియు చితాధూమములతో వ్యాపించి యుండగా, గుంపులు గుంపులుగా గ్రద్దలు సంచరించు చుండగా, శ్మశానవాటిక కాగలదు.

శ్లో॥ అచిరే ణైవ కాలేన ప్రాప్స్యా మ్యేవ మనోరథమ్,
దుష్ప్రస్థానోఽయ మాఖ్యాతి సర్వేషాం వో విపర్యయమ్.

పదచ్ఛేదము :- అచిరేణ - ఏవ - కాలేన - ప్రాప్స్యామి - ఏవ - మనోరథమ్, దుష్ప్రస్థానః - అయం - ఆఖ్యాతి - సర్వేషాం - వః - విపర్యయమ్.

అన్వయక్రమము :- అచిరేణ కాలేనైవ మనోరథం ప్రాప్స్యామి ఏవ: అయం దుష్ప్రస్థానః వః సర్వేషా విపర్యయం ఆఖ్యాతి.

ప్రతిపదార్థము :- అచిరేణ కాలేన ఏవ =కొద్ది కాలముననే,

తాత్పర్యము :– మీరు చేయుచున్న ఈ దురాచరణమే మీకు కలుగ బోవు కీడును స్పష్టముగా తెలుపు చున్నది. అందుచేత అచిరకాలముననే నా మనోరథము తప్పక సిద్ధింపగలదు.

శ్లో॥ యాదృశానీహ దృశ్యంతే లంకాయామశుభాని వై,
అచిరేణ తు కాలేన భవిష్యతి హతప్రభా.

పదచ్ఛేదము ;– యాదృశాని - ఇహ - దృశ్యంతే - లంకాయాం - అశుభాని-వై. అచిరేణ -తు- కాలేన - భవిష్యతి - హతప్రభా.

అన్వయక్రమము :– ఇహ లంకాయాం యాదృశాని అశుభాని దృశ్యంతే, (తేన) అచిరేణ కాలేన, (లంకా) హతప్రభా భవిష్యతి.

ప్రతిపదార్థము :– ఇహ లంకాయాం = ఈ లంకానగరమునందు, యాదృశాని అశుభాని దృశ్యంతే = ఎట్టి అమంగళ కరమైన దృశ్యములు కాన్పించు చున్నవో, తేన = ఆ కారణమున, లంకా = లంకానగరము, అచిరేణ కాలేన=అతిస్వల్పమైన కాలముననే, హతప్రభా భవిష్యతి = తేజోవిహీనమైనది కాగలదు.

తాత్పర్యము :– ఈ లంకానగరము నందు కాన్పించుచున్నట్టి అమంగళ కరమైన అపశకునములచే అతి స్వల్పకాలములోనే ఈ లంకానగరము రూపు మాసిపోవునని తెలియుచున్నది.

శ్లో॥ నూనం లంకా హతే పాపే రావణే రాక్షసాధమే,

ప్రమదా యథా = భర్తను గోల్పోయిన తరుణివలె, నూనం = నిశ్చయ
ముగా, శోషం యాస్యతి = శుష్కమై పోవును.

తాత్పర్యము :- రాక్షసాధముడైన మహాపాపాత్ముడగు రావణుడు శ్రీరాముని చేతిలో ప్రాణములు గోల్పోవగనే నేటి వఱకు పరులకు దుర్గమమాగానున్న ఈ లంకా నగరము రేపు భర్తను పోగొట్టుకొన్న యువతివలె, కళావిహీనమై వినాశము నొందగలదు.

శ్లో॥ పుణ్యోత్సవసముత్థా చ నష్టభర్త్రీ సరాక్షసీ,
భవిష్యతి పురీ లంకా నష్టభర్త్రీ యథాఽంగనా.

పదచ్ఛేదము :- పుణ్యోత్సవసముత్థా - చ - నష్టభర్త్రీ - సరాక్షసీ - భవిష్యతి - పురీ - లంకా - నష్టభర్త్రీ - యథా - అంగనా.

అన్వయక్రమము :- నష్టభర్త్రీ, పుణ్యోత్సవసముత్థా, సరాక్షసీ లంకాపురీ, నష్టభర్త్రీ అంగనా యథా భవిష్యతి.

ప్రతిపదార్థము :- నష్టభర్త్రీ = చనిపోయిన నాథుడుగల, సరాక్షసీ లంకాపురీ = రాక్షసులతో గూడిన ఈ లంకాపట్టణము, నష్టభర్త్రీ అంగనా యథా = వితంతువైన స్త్రీవలె, పుణ్యోత్సవసముత్థా భవిష్యతి = పుణ్యోత్సవ విహీనమైనది కాగలదు.

తాత్పర్యము :- రాక్షసాధిపతియగు రావణుని గోల్పోయిన ఈ లంకా నగరమంతయును, వైధవ్యము నొందిన స్త్రీవలెనే, సర్వ శుభములకును, ఉత్సవములకును దూరమైనది కాగగలదు.

శ్లో॥ నూనం రాక్షసకన్యానాం రుదంతీనాం గృహే గృహే,
శ్రోష్యామి నచిరా దేవ దుఃఖార్తానా మిహ ధ్వనిమ్.

పదచ్ఛేదము :- నూనం - రాక్షస కన్యానాం - రుదంతీనాం - గృహే - గృహే - శ్రోష్యామి - న - చిరాత్ - ఏవ - దుఃఖార్తానాం - ఇహ - ధ్వనిమ్.

అన్వయక్రమము :- ఇహ గృహే గృహే దుఃఖార్తానాం రుదంతీనాం రాక్షస కన్యానాం ధ్వనిం నూనం నచిరాదేవ శ్రోష్యామి.

ప్రతిపదార్థము :- ఇహ - ఈ లంకలో, గృహే గృహే = ఇంటింటను, దుఃఖార్తానాం = శోకార్తలై, రుదంతీనాం - విలపించుచున్నట్టి రాక్షసకన్యానాం = రాక్షస యువతుల యొక్క, ధ్వనిం = ధ్వనిని, నూనం = నిశ్చయముగా, న చిరా దేవ శ్రోష్యామి = స్వల్పకాలములోనే వినగలను.

తాత్పర్యము :- ఈ లంకలో ప్రతిగృహము నందును దుఃఖార్తలై విలపించుచున్న రాక్షస కన్యల రోదన ధ్వని, అల్పకాలములోనే తప్పక నాకు వినిపించును.

శ్లో॥ సాంధకారా హతద్యోతా హత రాక్షసపుంగవా,

పదచ్ఛేదము :- సాంధకారా - హతద్యోతా - హతరాక్షస పుంగవా - భవిష్యతి - పురీ - లంకా - నిర్దగ్ధా - రామసాయకైః - యది నామ - సః - శూరః - మాం - రామః - రక్తాంతలోచనః - జానీయాత్ - వర్తమానాం - హి - రావణస్య - నివేశనే॥

అన్వయక్రమము :- రక్తాంతలోచనః, శూరః సరామః మాం రావణస్య నివేశనే వర్తమానాం యది నామ జానీయాత్; (తదా) లంకా పురీ రామసాయకైః నిర్దగ్ధా (సతీ), సాంధకారా, హతద్యోతా, హతరాక్షస పుంగవా భవిష్యతి.

ప్రతిపదార్థము :- రక్తాంతలోచనః = ఎఱ్ఱని కంటి కొనలు గల్గినట్టి, శూరః స రామః = శూరుడైన ఆ శ్రీరాముడు, మాం = నన్ను, రావణస్య నివేశనే వర్తమానాం = రావణుని మందిరమునందున్న దానిగా, యది నామ జానీయాత్ = తెలిసికొనియే యున్నచో, లంకాపురీ = లంకానగరము, రామసాయకైః నిర్దగ్ధా (సతీ) =రామ బాణములచే దహింపబడినదై, సాంధకారా = చీకట్లు గ్రమ్మినదిగను, హతద్యోతా = కాంతి శూన్యమైనదిగను, హతరాక్షస పుంగవా -. హతమారిన రాక్షసులు గలదిగను, భవిష్యతి = కాగలదు.

తాత్పర్యము :- మహావీరుడును క్రోధముచే అరుణములైన కంటి కొనలు గల వాడును అగు శ్రీరాముడు నేనిచ్చట నున్నట్లు తెలిసి

స చ మే విహితో మృత్యు రస్మిన్ దుష్టేన వర్తతే. 34

పదచ్ఛేదము :- అనేన - తు- నృశంసేన - రావణేన - అధమేన - మే - సమయః - యః - తు - నిర్దిష్టః -తస్య -కాలః -అయం అగతః - సః - చ - మే - విహితః - మృత్యుః- అస్మిన్-దుష్టేన-వర్తతే.

అన్వయక్రమము :- అధమేన, నృశంసేన అనేన రావణేన యః సమయః నిర్దిష్టః, తస్య అయం కాలః అగతః; (అనేన) దుష్టేన విహితః, సః మృత్యుః చ అస్మిన్ కాలే ప్రవర్తతే.

ప్రతిపదార్థము :- అధమేన = నీచుడును, నృశంసేన = క్రూరుడును అగు, అనేన రావణేన = ఈ రావణునిచే, మే = నాకు, యః సమయః నిర్దిష్టః= ఏయవధి నిర్ణయింప బడినదో, తస్య అయం కాలః= దానియొక్క- ఆగడువు కాలము, అగతః = వచ్చియున్నది. అనేన దుష్టేన విహితః = ఈ దుర్మార్గునిచే నిర్ణయింప బడిన, సః మృత్యుః చ = ఆ మృత్యువు కూడ, అస్మిన్ కాలే = ఈ సమయమున, ప్రవర్తతే = సంభవించును.

విశేషార్థములు—వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- సమయః - ద్వాదశమాసరూప మైనట్టి కాలావధి. ఈయవధి ఇంకను రెండు మాసములున్నను, సంవత్సరము గడువు ముగిసినట్లే ఎంచుకొనవలసి యున్నది.

మృత్యువు అతి సన్నిహితముగను యున్నది.

శ్లో॥ అకార్యం యే న జానంతి నైరృతాః పాపకారిణః,
అధర్మాత్తు మహోత్పాతో భవిష్యతి హి సాంప్రతమ్.

పదచ్ఛేదము :– అకార్యం – యే–న – జానంతి – నైరృతాః పాపకారిణః – అధర్మాత్ – తు – మహోత్పాతః – భవిష్యతి – హి – సాంప్రతమ్.

అన్వయక్రమము :– పాపకారిణః యే నైరృతాః అకార్యం న జానంతి, (తేషాం) అధర్మాత్ సాంప్రతం మహోత్పాతః భవిష్యతి.

ప్రతిపదార్థము :– పాపకారిణః = పాప కర్ములైనట్టి, యే నైరృతాః = ఏరాక్షసులు, అకార్యం న జానంతి = దుష్ట కృత్యమును గూర్చి తెలిసికొనలేరో, తేషాం = ఆరాక్షసుల యొక్క, అధర్మాత్ = అధర్మాచరణము వలన, సాంప్రతం=ఇప్పుడు, మహోత్పాతః భవిష్యతి= గొప్ప ఉపద్రవము సంభవింప బోవుచున్నది.

తాత్పర్యము :– కార్యా కార్య విచక్షణా జ్ఞానములేని ఈ రాక్షసులు చేయుపాపకృత్యములచే కలిగిన అధర్మము వలననే, ప్రస్తుతము వీరికి మహోపద్రవము సంభవింపబోవు చున్నది.

శ్లో॥ నైతే ధర్మం విజానంతి రాక్షసాః పిశితాశనాః,
ధ్రువం మాం ప్రాతరాశార్థే రాక్షసః కల్పయిష్యతి.

పదచ్ఛేదము :– న – ఏతే – ధర్మం – విజానంతి– రాక్షసాః–
పిశితాశనాః – ధ్రువం–మాం – ప్రాతరాశార్థే – ...

విజానంతి; (అయం) రాక్షసః ధ్రువం మాం ప్రాతరాశార్థే కల్పయిష్యతి.

ప్రతిపదార్థము :— ఏతే పిశితాశనాః రాక్షసాః = ఈ మాంసాహారులైనట్టి రాక్షసులు, ధర్మం న విజానంతి = ధర్మమును గూర్చి తెలిసికొనలేరు. (అయం) రాక్షసః = ఈ రావణాసురుడు, ధ్రువం = నిశ్చయముగా, మాం = నన్ను, ప్రాతరాశార్థే కల్పయిష్యతి = ప్రాతః కాలపు ఆహారమునకై వినియోగింపగలడు.

తాత్పర్యము :— మాంస భోజనులైన ఈ రాక్షసులకు ధర్మమును గూర్చి ఏమి తెలియును ! ఈ రావణాసురుడు తప్పక నన్ను ఒకనాడు తన ప్రాతః కాలపు ఆహారమునకై వినియోగించు కొనగలడు.

శ్లో॥ సా ఽహం కథం కరిష్యామి తం వినా ప్రియదర్శనమ్,
రామం రక్తాంతనయన మపశ్యంతీ సుదుఃఖితా.

పదచ్ఛేదము :— సా - అహం - కథం - కరిష్యామి - తం - వినా - ప్రియదర్శనమ్, రామం - రక్తాంతనయనం - అపశ్యంతీ - సుదుఃఖితా.

అన్వయక్రమము :— రక్తాంతనయనం రామం అపశ్యంతీ సుదుఃఖితా సా అహం తం ప్రియదర్శనం వినా దేహధారణం కథం కరిష్యామి?

ప్రతిపదార్థము :— రక్తాంతనయనం రామం = ఎఱ్ఱని కంటి కొనలు గలిగిన శ్రీరాముని, అపశ్యంతీ = చూడలేని దాననై, సుదుఃఖితా = దుఃఖాగము రాలనై యున్న, సా అహం ...

శ్లో॥ యది కశ్చి త్ప్రదాతా మే విష స్యాద్య భవే దిహ,
క్షిప్రం వైవస్వతం దేవం పశ్యేయం పతినా వినా.

పదచ్ఛేదము :- యది - కశ్చిత్ - ప్రదాతా - మే - విషస్య - అద్య - భవేత్ - ఇహ - క్షిప్రం - వైవస్వతం - దేవం - పశ్యేయం - పతినా - వినా -

అన్వయక్రమము :- మే ఇహ అద్య విషస్య ప్రదాతా కశ్చిత్ భవేత్ యది, పతినా వినా (అహం) క్షిప్రం, వైవస్వతం దేవం పశ్యేయమ్.

ప్రతిపదార్థము :- మే = నాకు, ఇహ = ఇచ్చట, అద్య = నేడు, విషస్య ప్రదాతా = విషము నొసగు నట్టివాడు, కశ్చిత్ = ఎవడైనను, భవేత్ యది = ఉన్నయెడల, పతినా వినా = భర్తలేకుండగా (నున్న) అహం = నేను, క్షిప్రం = శీఘ్రముగ, వైవస్వతం దేవం = యమధర్మరాజును, పశ్యేయం = దర్శింపగలను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

రా. శిరోమణి :- అద్య = ఇప్పుడు, అనగా రాక్షసులు నన్ను వధించుటకు పూర్వము.

తాత్పర్యము :- ఈ సమయమున నాకు ఇంత విషము నిచ్చి పుణ్యము గట్టుకొను మహాత్ముడెవ్వడైన నున్న యెడల, భర్తనెడబాసి యున్న నేను శీఘ్రముగ ఈలోకమును విడిచి పోయి యమధర్మరాజును దర్శించ గలను.

శ్లో॥ నాజానా జ్జీవతీం రామ స్స మాం లక్ష్మణపూర్వజః,
జానంతౌ తౌ న కుర్యాతాం నోర్వ్యాం హి మమ మార్గణమ్.

పదచ్ఛేదము :- న - అజానాత్ - జీవతీం - రామః - సః - మాం - లక్ష్మణ పూర్వజః - జానంతౌ - తౌ - న - కుర్యాతాం - న - ఉర్వ్యాం - హి - మమ - మార్గణమ్.

అన్వయక్రమము :- లక్ష్మణపూర్వజః సః రామః, మాం జీవతీం, న అజానాత్; హి, జానంతౌ, తౌ ఉర్వ్యాం మమ మార్గణం న న కుర్యాతామ్.

ప్రతిపదార్థము :- లక్ష్మణ పూర్వజః = లక్ష్మణాగ్రజుడైన సః రామః = ఆ శ్రీరాముడు, మాం = నన్ను, జీవతీం = బ్రదికియుండిన దానినుగా, న అజానాత్ = ఎఱుగడు. హి = ఎందుచేతననగా జానంతౌ = ఎఱిగియున్న (యెడల), తౌ = ఆ సోదరు లిరువురును. ఉర్వ్యాం = భూమిపై, మమ మార్గణం = నా అన్వేషణమును న న కుర్యాతాం = చేయకుండ నుండరు.

తాత్పర్యము :- రామ లక్ష్మణులు నేను జీవించి యున్న సంగతి ఏమియు నెఱుగరు. ఎఱిగియే యున్నచో వారిరువురును నన్ను గూర్చి భూమి అంతయు గాలించి నన్ను వెదకి పట్టుకొని తీరెదరు.

శ్లో॥ నూనం మ మైవ శోకేన స వీరో లక్ష్మణాగ్రజః,

అన్వయక్రమము :- లక్ష్మణాగ్రజః సః వీరః, నూనం మమ శోకేన ఏవ దేహం మహీతలే త్యక్త్వా ఇతః దేవలోకం యాతః॥

ప్రతిపదార్థము :- లక్ష్మణాగ్రజః సః వీరః = లక్ష్మణుని 'యన్న యగు ఆ మహావీరుడు శ్రీరాముడు, నూనం = నిశ్చయముగా, మమ శోకేన ఏవ = నన్ను గూర్చిన దుఃఖముతోడనే, మహీతలే దేహం త్యక్త్వా = భూమిపై దేహమును వీడి, ఇతః దేవలోకం యాతః = ఈ లోకమునుండి స్వర్గమునకు వెడలి పోయినాడు.

తాత్పర్యము :- నిశ్చయముగా లక్ష్మణాగ్రజుడైన నా నాధుడు నా విరహ దుఃఖమును భరింపలేకయే శరీరమును విడిచి స్వర్గలోకమునకు వెడలిపోయి యుండును.

శ్లో॥ ధన్యా దేవా స్సగంధర్వా స్సిద్ధా శ్చ పరమర్షయః,
మమ పశ్యంతి యే నాథం రామం రాజీవలోచనమ్. 41

పదచ్ఛేదము :- ధన్యాః - దేవాః - సగంధర్వాః - సిద్ధాః - చ - పరమర్షయః - మమ - పశ్యంతి - యే నాథం - రామం - రాజీవ లోచనమ్.

అన్వయక్రమము :- రాజీవలోచనం మమనాథం రామం యే పశ్యంతి (తే) దేవాః సగంధర్వాః సిద్ధాః పరమర్షయః చ ధన్యాః.

ప్రతిపదార్థము :- రాజీవలోచనః = పద్మములవంటి లోచన ములు గల మమ నాథం రామం

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు :

వాసుదాసస్వామి :- సంసారమందున్నప్పుడు భక్తులెట్టి రూపమునం దాసక్తులై చూచగోరుదురో వారు పరమ పదమునం దట్టి రూపమునే చూడగలరు. ఇహలోకమునందు సీతా రాములను సేవించు ముక్తులగు వారికి పరమునందు డాడ భగవానుడు సీతారామమూర్తిగనే కానవచ్చుచుండును.

తాత్పర్యము :- ఆ స్వర్గలోకమునందు కమలాయతలోచను డైన నా భర్తను కన్నులార దర్శించు భాగ్యముగల ఆ దేవతలును గంధ ర్వులును, సిద్ధులును, పరమ ఋషులును ఎంతధన్యులోగదా!

శ్లో॥ అథవా కిన్ను తస్యార్థో ధర్మకామస్య ధీమతః,
మయా రామస్య రాజర్షే ర్భార్యయా పరమాత్మనః 42

పదచ్ఛేదము :- అథవా - కిం - ను - తస్య - అర్థః - ధర్మకామస్య - ధీమతః - మయా - రామస్య - రాజర్షేః - భార్యయా - పరమాత్మనః.

అన్వయక్రమము :- అథవా ధర్మకామస్య ధీమతః, రాజర్షేః, పరమాత్మనః తస్య రామస్య భార్యయా మయా కిం ను అర్థః ?

ప్రతిపదార్థము :- అథవా = అట్లుగాక, ధర్మకామస్య =

గోవిందరాజీయము :— పరమాత్మనః-ఉత్కృష్ట స్వభావము కిల్గియున్న

తాత్పర్యము :— కేవలము ధర్మమునే కోరు వాడును, ప్రజ్ఞాశాలియును, రాజర్షిగా చరించుచున్న వాడును, ఆత్మజ్ఞానియును అగు శ్రీరామునకు - భార్యనగు నాతో ఏమి ప్రయోజనము? నేను లేకున్నను అతనికి కొదువ యేమి?

శ్లో॥ దృశ్యమానే భవే త్ప్రీతి స్సౌహృదం నా స్త్యపశ్యతః,
నాశయంతి కృతఘ్నాస్తు న రామో నాశయిష్యతి. 43

పదచ్ఛేదము :— దృశ్యమానే - భవేత్ - ప్రీతిః — సౌహృదం - న - అస్తి - అపశ్యతః - నాశయంతి - కృతఘ్నాః - తు - న- రామః - నాశయిష్యతి.

అన్వయక్రమము :— దృశ్యమానే ప్రీతిః భవేత్; అపశ్యతః సౌహృదం నా స్తి; కృతఘ్నాః తు సౌహృదం నాశయంతి; రామః తు న నాశయిష్యతి.

ప్రతిపదార్థము :— దృశ్యమానే = చూచు చున్నప్పుడు, ప్రీతిః భవేత్ = ప్రీతి గలుగు చుండును; అపశ్యతః = చూడకున్నవానికి, సౌహృదం నా స్తి = స్నేహముండదు, కృతఘ్నాః=కృతఘ్నులైన వారు, సౌహృదం నాశయంతి = సౌహార్దమును నశింప చేయుదురు. రామః తు = రాముడుమాత్రము, న నాశయిష్యతి = నశింపచేయడు.

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

వాసుదాసస్వామి :- రామచంద్రమూర్తి తనకు ఒక్క ఉపకారము చేసినను కలకాలము దానిని తన స్మృతియందుంచుకొనును. అయన ప్రత్యక్షమందును పరోక్షమందును ఏక విధముగ నుండును. అనగా జీవాత్మలు భగవంతుని విషయమున ఎన్ని అపచారములైనను చేయుదురు, గాని భగవంతు డట్లుచేయడు.

తాత్పర్యము :- సామాన్యముగా లోకములో ఎదుటనుండి చూచు నట్టి వస్తువులపై ప్రీతి కలుగుట సహజము. కనుమఱుగైన వానిపై అనురాగముండుట కష్టము. కాని దూరముగ నుండుటచే ప్రీతిని గోల్పోవు నట్టి కృతఘ్నులైన ఆ సామాన్యుల విషయము వేఱు. నా శ్రీరాముడు మాత్రము నా ప్రేమను ఎట్టి పరిస్థితిలోకూడ మఱచునట్టివాడు కాడు.

శ్లో॥ కింను మే న గుణాః కేచిత్కిం వా భాగ్యక్షయో మమ,
యాఽహం సీదామి రామేణ హీనా ముఖ్యేన భామినీ.

పదచ్ఛేదము :- కిం - ను - మే - న - గుణాః - కేచిత్ - కిం - వా - భాగ్యక్షయః - మమ - యా - అహం - సీదామి- రామేణ- హీనా - ముఖ్యేన - భామినీ॥

అన్వయక్రమము :- ముఖ్యేన రామేణ హీనా భామినీ యా అహం సీదామి, (తస్యాః) మే కేచిత్ గుణాః న (సంతి) కింనుః కింవా మమ భాగ్యక్షయః?

సీదామి = క్షీణించుచున్నానో, తస్యాః = అట్టి, మే = నకు, కేచిత్ గుణాః = కొన్ని (అవశ్యకములైన) గుణములు, న (సంతి) కిం ను = లేకున్న వాయేమిః కింవా మమ భాగ్యక్షయః = లేక నాభాగ్యక్షీణతయో?

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :— నగుణాః - అనగా పాపములు, నా దుస్థితికి నా పాపములే కారణమా ?

తాత్పర్యము :— అబలనైన నేను ఇట్లు నాప్రాణనాడుడైన రామునికి దూరమై దుఃఖించుటకు నాలోని గుణలోపము కారణమై యుండునా! లేక నాయదృష్టమే క్షీణించి యుండెనా?

శ్లో॥ శ్రేయో మే జీవితా న్మర్తుం విహీనాయా మహాత్మనః,
రామా దక్లిష్టచారిత్రా చ్ఛూరా చ్ఛత్రునిబర్హణాత్. 45

పదచ్ఛేదము :— శ్రేయః - మే - జీవితాత్ - మర్తుం - విహీనాయాః - మహాత్మనః - రామాత్ - అక్లిష్టచారిత్రాత్ - శూరాత్ - శత్రునిబర్హణాత్.

అన్వయక్రమము :— అక్లిష్టచారిత్రాత్, శూరాత్, శత్రునిబర్హణాత్, మహాత్మనః రామాత్ విహీనాయాః మే, జీవితాత్ మర్తుం శ్రేయః.

ప్రతిపదార్థము :— అక్లిష్టచారిత్రాత్ = ఉత్తమ మైన వర్తనము

శ్లో॥ అథవా న్యస్తశస్త్రౌ తౌ వనే మూలఫలాశనౌ,
భ్రాతరౌ హి నరశ్రేష్ఠౌ సంవృత్తౌ వనగోచరౌ. 46

పదచ్ఛేదము :- అథవా- న్యస్తశస్త్రౌ - తౌ - వనే - మూల ఫలాశనౌ - భ్రాతరౌ - హి - నరశ్రేష్ఠౌ - సంవృత్తౌ -. వనగోచరౌ.

అన్వయక్రమము :- అథవా నరశ్రేష్ఠౌ, భ్రాతరౌ, వనే మూల ఫలాశనౌ (సంతౌ), న్యస్తశస్త్రౌ వనగోచరౌ. సంవృత్తౌ (కిమ్)?

ప్రతిపదార్థము :- అథవా = లేక, నరశ్రేష్ఠౌతౌ భ్రాతరౌ = పురుషోత్తములైన ఆ యన్నదమ్ము లిరువురును, వనే =అరణ్యమునందు, న్యస్తశస్త్రౌ = ఆయుధములను విడిచి వేసినవారై, మూలఫలాశనౌ (సంతౌ) = కందమూల ఫలములను తినుచున్నవారై, వనగోచరౌ సంవృత్తౌ (కిమ్) = ముని వృత్తిని అవలంబించిన వారయిరా ఏమి?

తాత్పర్యము :- లేక పురుష శ్రేష్ఠులైన ఆ యన్నదమ్ము లిరువురును ఆయుధములను విసర్జించి అరణ్యము నందు కందమూలములను తినుచు తాపసవృత్తిని అవలంబించి యున్నారేమో। అట్టివారికి స్త్రీ చింత యేముండును।

శ్లో॥ అథవా రాక్షసేంద్రేణ రావణేన దురాత్మనా,
ఛద్మనా ఘాతితౌ శూరౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ. 47

పదచ్ఛేదము :- అథవా - రాక్షసేంద్రేణ - రావణేన - దురాత్మనా - ఛద్మనా - ఘాతితౌ - శూరౌ - భ్రాతరౌ - రామ లక్ష్మణౌ॥-

ప్రతిపదార్థము :- అథవా = అట్లుగాక, శూరౌ = మహావీరు లైన, భ్రాతరౌ రామలక్ష్మణౌ=సోదరులైన ఆ రామలక్ష్మణు లిరువురును, దురాత్మనా = దుర్మార్గుడైనట్టి, రాక్షసేంద్రేణ = రాక్షస రాజైన, రావణేన - రావణునిచే, ఛద్మనా = మోసముచే, ఘాతితౌ = పరిమార్చబడి యుందురు.

తాత్పర్యము :- అట్లుగాని యెడల ఎంతటి మహావీరులైన ప్పటికిని ఆయన్నదమ్ముల నిరువురిని మహా దుర్మార్గుడైన ఆరావణుడు ఏదియో గొప్ప మోసముచేసి చంపివేసి యుండును.

శ్లో॥ సా௨హ మేవం గతే కాలే మర్తు మిచ్ఛామి సర్వథా,
న చ మే విహితో మృత్యు రస్మిన్ దుఃఖే௨పి వర్తతి. 48

పదచ్ఛేదము :- సా - అహం - ఏవం - గతే - కాలే - మర్తుం - ఇచ్ఛామి - సర్వథా - న - చ - మే - విహితః - మృత్యుః అస్మిన్ - దుఃఖే - అపి - వర్తతి॥

అన్వయక్రమము :- ఏవం కాలే గతే, సా అహం సర్వథా మర్తుం ఇచ్ఛామి.: అస్మిన్ దుఃఖే వర్తతి అపి, మే మృత్యుః నచ విహితః

ప్రతిపదార్థము :- ఏవం కాలే గతే = ఈ రీతిగా కాలము గడచిపోవుచుండగా, సా అహం= అట్టి దుస్థితిలో నున్న నేను, సర్వథా= ఎల్లి విధములను, మర్తుం ఇచ్ఛామి = మరణించుటకే కోరుచున్నాను.

తాత్పర్యము :- ఈరీతిగా కాలమంతయు గడచి పోవుచున్న దిగాని ఏ విధమగు ఆశయును నాకు కాన్పించుట లేదు. కాబట్టి నా అంతట నేను చని పోవుటయే నేను చేయదగినపని. ఇంత దుఃఖము నన్ను అలము కొన్నను నాకు దైవము వలన సహజమైన మృత్యువు ప్రాప్తింపకున్నది.

శ్లో॥ ధన్యాః ఖలు మహాత్మానో మునయ స్త్యక్తకిల్బిషాః,
జితాత్మానో మహాభాగా యేషాం న స్తః ప్రియా
ప్రియే॥ 49

పదచ్ఛేదము :- ధన్యాః - ఖలు - మహాత్మానః - మునయః - త్యక్తకిల్బిషాః - జితాత్మానః - మహాభాగాః - యేషాం - న - స్తః - ప్రియాప్రియే॥

అన్వయక్రమము :- యేషాం ప్రియా ప్రియే న స్తః తే జితాత్మానః, మహాభాగాః, త్యక్తకిల్బిషాః, మహాత్మానః మునయః ధన్యాః ఖలు,

ప్రతిపదార్థము :- యేషాం = ఏమహనీయులకు, ప్రియా ప్రియే = ప్రియము అప్రియము అనునవి, న స్తః = లేకుండ నుండునో, తే = అట్టి, జితాత్మానః = జితేంద్రియులును, మహాభాగాః = మహా భాగ్య వంతులును, త్యక్తకిల్బిషాః = పాపవిదూరులును అగు, మహా త్మానః మునయః = మహాత్ములైన ఋషులు, ధన్యాః ఖలు = అదృష్ట వంతులు గదా ।

నట్టి ఉత్తమ కర్మరూపమైన మహా భాగ్యము కలిగినట్టి వారు.

తాత్పర్యము :- ఇది ప్రియము, ఇది యప్రియము అనుభేద దృష్టి లేక, ఇంద్రియములను జయించి, పాపములకు దూరముగా నుండు భాగ్యవంతులైన మహాఋషులు ఎంత ధన్య జీవనులో గదా !

శ్లో॥ ప్రియా న్న సంభవే ద్దుఃఖ మప్రియా దధికం భయమ్,
తాభ్యాం హి యే వియుజ్యంతే నమ స్తేషాం
మహాత్మనామ్. 50

పదచ్ఛేదము :- ప్రియాత్ - న - సంభవేత్ - దుఃఖం - అప్రియాత్ - అధికం - భయం - తాభ్యాం - హి - యే-వియుజ్యన్తే- నమః - తేషాం - మహాత్మనామ్॥

అన్వయక్రమము :- ప్రియాత్ దుఃఖం న సంభవేత్; అప్రియాత్ అధికం భయం న సంభవేత్; యేహి తాభ్యాం వియుజ్యన్తే, తేషాం మహాత్మనాం నమః.

ప్రతిపదార్థము :- లోకే = లోకమునందు, ప్రియాత్ = ప్రియమైన దాని వలన, దుఃఖం న సంభవేత్ = దుఃఖము సంభవింప కుండును, అప్రియాత్ = అప్రియమైనదాని వలన, అధికం భయం సంభవేత్ = అధికమైన భయము సంభవించును, యే హి = ఎవరైతే తాభ్యాం = ఆప్రియా ప్రియముల రెండింటి నుండి, వియుజ్యంతే = దూరముగ నుందురో, తేషాం మహాత్మనాం = ఆ మహానుభావులకు,

వాసుదాసస్వామి :- దేహాభిమానము గల వారికి ప్రియము కలిగినా సంతోషము కలుగును. అప్రియము కలిగినా భయము కలుగును. కావున మనస్సు ప్రియము మీదికిని అప్రియము మీదికిని పోక పోయినా ముదములేదు భయమును లేదు.

(మునులని చెప్పబడుటచే ఇచట ఇది వానప్రస్థుల విషయ మని యేర్పడుచున్నది.)

తాత్పర్యము :- ఏమహానుభావులకు ప్రియవస్తువు తొలగి పోయినను దుఃఖము లేక సుఖమే కలుగునో; అప్రియ వస్తువుల వలన కూడ భయము సంభవింపక సుఖమే కలుగు చుండునో, అట్టి ద్వంద్వాతీతులైన మహాత్ముల దివ్య శక్తికి నమస్కరించుచున్నాను.

శ్లో॥ సాహం త్యక్తా ప్రియార్హేణ రామేణ విదితాత్మనా,
ప్రాణాం స్త్యక్ష్యామి పాపస్య రావణస్య గతా వశమ్. 51

ఇత్యార్షే । శ్రీ మద్వాల్మీకి రామాయణే సుందరకాండే
"సీతా ప్రాణత్యాగ చింతనం" నామ
షడ్వింశ స్సర్గః

పదచ్ఛేదము :- సా - అహం - త్యక్తా - ప్రియార్హేణ - రామేణ - విదితాత్మనా - ప్రాణాన్ - త్యక్ష్యామి - పాపస్య - రావణస్య - గతా - వశమ్.

నా ప్రాణ నాథునిచే విడువబడి మహాపాపాత్ముడైన రావణునకు వశమై ఇట్టి దీనస్థితి యందున్న నేను ఇప్పుడే ప్రాణములను విడిచెదను.

ఇది శ్రీమత్సుందర కాండ మునకు "సుబోధిని" యను ఆంధ్ర వివరణమున "సీతాప్రాణత్యాగ చింతనము" అను ఇఱువది యాఱవ సర్గను.

శ్రీరామాయ నమః

శ్రీరామ శరణ గురుభ్యో నమః

అథ శ్రీమత్సుందరకాండే

సప్తవింశస్సర్గః

శ్లో॥ ఇత్యుక్తా సీతయా ఘోరా రాక్షస్యః క్రోధమూర్ఛితాః
కాశ్చి జ్జగ్ము స్త దాఖ్యాతుం రావణస్య తరస్వినః. 1

పదచ్ఛేదము :- ఇతి - ఉక్తాః - సీతయా - ఘోరాః - రాక్షస్యః - క్రోధమూర్ఛితాః - కాశ్చిత్ - జగ్ముః - తత్ - ఆఖ్యాతుం - రావణస్య - తరస్వినః.

అన్వయక్రమము :- ఇతి సీతయా ఉక్తాః, ఘోరాః, క్రోధ మూర్ఛితాః కాశ్చిత్ రాక్షస్యః తత్ రావణస్య ఆఖ్యాతుం తరస్వినః (సత్యః) జగ్ముః.

ప్రతిపదార్థము :- ఇతి = ఈ విధముగా, సీతయా = సీతాదేవిచే, ఉక్తాః=చెప్పబడినవారై, ఘోరాః=భీకరులును, క్రోధమూర్ఛితాః=క్రోధావేశము నొందిన వారు నగు, కాశ్చిత్ రాక్షస్యః = కొలది మంది రాక్షస స్త్రీలు, తత్ = ఆవిషయమును, రావణస్య ఆఖ్యాతుం = రావణునకు విన్నవించుటకై, తరస్వినః (సత్యః) జగ్ముః = వేగము గలవారై వెడలిరి.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- తత్ ఆఖ్యాతుం-అనగా సీతాదేవి మరణ నిశ్చయమును చెప్పుటకు.

తాత్పర్యము :- ఈ విధముగా సీతాదేవి పలుకగా భయంకరులైన ఆ రాక్షస స్త్రీలు క్రోధావేశము నొంది కొందరు ఆ సీతాదేవి మరణ నిశ్చయమును రావణునకు తెలుపుటకై వెంటనే బయలుదేరి పోయిరి.

శ్లో॥ తత స్సీతా ముపాగమ్య రాక్షస్యో ఘోరదర్శనాః,
పునః పరుష మేకార్థ మనర్థార్థ మథాబ్రువన్. 2

పదచ్ఛేదము :- తతః - సీతాం - ఉపాగమ్య - రాక్షస్యః

అన్వయక్రమము :- తతః ఘోరదర్శనాః రాక్షస్యః సీతాం ఉపాగమ్య, అథ పరుషం, ఏకార్థం, అనర్థార్థం (వచః) పునః అబ్రువన్.

ప్రతిపదార్థము :- తతః=పిమ్మట, ఘోరదర్శనాః రాక్షస్యః= భీకరాకారులైన రాక్షస స్త్రీలు, సీతాం ఉపాగమ్య = సీతను సమీపించి, పునః = తిరిగి, పరుషం = కటువైనదియు, ఏకార్థం = ఒకే అర్థము కల్గినట్టిదియు, అనర్థార్థం= అనర్థకరమైన అర్థము గలదియు నగు, [వచః = మాటను] అథ = అంతట, అబ్రువన్ = పలికిరి.

తాత్పర్యము :- పిమ్మట ఆ భీకరాకారులైనరాక్షస వనితలు సీతమ్మ సమీపమునకు వచ్చి, తిరిగి వెనుకటి వలెనే, అనర్థ కరమైన వచనములను పరుషముగా ఇట్లు పలుక దొడగిరి.

శ్లో॥ అ ద్యేదానీం త వానా ర్యే సీతే పాప వినిశ్చ యే,
రాక్షస్యో భక్షయిష్యంతి మాంస మేత ద్యథా సుఖమ్.

పదచ్ఛేదము :- అద్య - ఇదానీం - తవ - అనార్యే - సీతే - పాపవినిశ్చయే - రాక్షస్యః భక్షయిష్యంతి - మాంసం - ఏతత్ - యథా సుఖమ్.

అన్వయక్రమము :- అనార్యే ; పాప వినిశ్చయే; సీతే; అద్య ఇదానీం తవ ఏతత్ మాంసం రాక్షస్యః యథాసుఖం భక్షయిష్యంతి.

ప్రతిపదార్థము :- అనార్యే = ఓదుష్టురాలా! పాప వినిశ్చయే= పాప నిశ్చయము కల్గినట్టి, సీతే! = ఓ జానకీ! అద్య = నేడే, ఇదానీం=

శ్లో॥ సీతాం తాభి రనార్యాభి ర్దృష్ట్వా సంతర్జితాం తదా,
రాక్షసీ త్రిజటా వృద్ధా శయానా వాక్య మబ్రవీత్. 4

పదచ్ఛేదము :— సీతాం - తాభిః - అనార్యాభిః దృష్ట్వా - సంతర్జితాం - తదా - రాక్షసీ - త్రిజటా - వృద్ధా - శయానా - వాక్యం- అబ్రవీత్.

అన్వయక్రమము :— తాభిః అనార్యాభిః సంతర్జితాం సీతాం దృష్ట్వా, తదా శయానా, వృద్ధా త్రిజటా రాక్షసీ వాక్యం అబ్రవీత్.

ప్రతిపదార్థము :— తాభిః అనార్యాభిః = ఆ దుర్మార్గురాండ్రైన రాక్షస స్త్రీలచే, సంతర్జితాం= గద్దింపబడినట్టి, సీతాం =జానకిని, దృష్ట్వా= చూచి, తదా = అప్పుడు, శయానా = పరుండి యున్నట్టి, వృద్ధా = వృద్ధురాలైన, త్రిజటా రాక్షసీ = త్రిజట యనురాక్షసి, వాక్యం అబ్రవీత్ = ఈ మాటలను పలికెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- వృద్ధా - ధర్మమందును, యోగము నందును, జ్ఞానము నందును, వయస్సునందును కూడ వృద్ధురాలైనది. శయానా అనుటకు బదులుగా ప్రబుద్ధా యని పాఠాంతరము. (నిద్రనుండి మేల్కొనినది అని అర్థము.)

గోవిందరాజీయము :- త్రిజటా - విభీషణుని కుమార్తె.

శయానా - స్వప్నవృత్తాంతమును తెలుపుటకై వెగిరపాటుతో అప్పుడే లేచినది యని భావము.

తాత్పర్యము :- ఈ విధముగా దుర్మార్గురాండ్రైన ఆ రాక్షస స్త్రీలు సీతాదేవిని భయపెట్టుచు పలుకు చుండగా చూచి త్రిజట యను ఒక వృద్ధురాలైన రాక్షసస్త్రీ అప్పుడే నిద్ర నుండి మేల్కొని వారితో ఈవిధముగా పలికెను.

శ్లో॥ ఆత్మానం ఖాద తానార్యా న సీతాం భక్షయిష్యథ,
జనకస్య సుతా మిష్టాం స్నుషాం దశరథస్య చ. 5

పదచ్ఛేదము :- ఆత్మానం - ఖాదత - అనార్యాః - న - సీతాం - భక్షయిష్యథ - జనకస్య - సుతాం - ఇష్టాం - స్నుషాం - దశరథస్య - చ.

అన్వయక్రమము :- అనార్యాః, ఆత్మానం ఖాదత; సీతాం న భక్షయిష్యథ; జనకస్య సుతాం, దశరథస్య ఇష్టాం స్నుషాం, న భక్షయిష్యథ.

ప్రతిపదార్థము :- (హే) అనార్యాః = ఓదుష్ట వనిత లారా! ఆత్మానం ఖాదత = నన్ను తినుడు. జనకస్య సుతాం = జనక మహారాజు పుత్రికయు, దశరథస్య ఇష్టాం స్నుషాం = దశరథ మహారాజునకు ప్రియమైన కోడలునగు, సీతాం = సీతాదేవిని, న భక్షయిష్యథ = భక్షింపకుడు.

తాత్పర్యము :- ఓదుర్బుద్ధులారా! సీతమ్మను తినెద మను

పదచ్ఛేదము :- స్వప్నః - హి - అద్య - మయా - దృష్టః, దారుణః - రోమహర్షణః, రాక్షసానాం - అభావాయ - భర్తుః అస్యాః - జయాయ - చ.

అన్వయక్రమము :- రాక్షసానాం అభావాయ, అస్యాః భర్తుః జయాయచ, మయా దారుణః, రోమహర్షణః స్వప్నః అద్య దృష్టః.

ప్రతిపదార్థము :- రాక్షసానాం అభావాయ = రాక్షసుల వినాశము కొఱకును, అస్యాః భర్తుః = ఈమె పెనిమిటికి, జయాయ చ = విజయము కొఱకును, అద్య = ఇప్పుడే, మయా = నాచేత దారుణః = భయంకరమును, రోమ హర్షణః = గగుర్పాటును కలిగించు నదియునగు, స్వప్నః = (ఒక) కల, దృష్టః = కనబడినది.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- దారుణః - రాక్షసులకు వినాశకరము కాబట్టి ఘోరమైనది. రోమహర్షణః - శ్రీరామునకు విజయమును గల్గించునది కాబట్టి అద్భుతమైనట్టిది.

'జయాయచ" అను చివరి మాటకు బదులుగా భవాయచ అని బొంబాయి ముద్రణము. (అనగా అభ్యుదయము కొఱకు)

తాత్పర్యము :- రాక్షస వంశమునకు వినాశకరమైనదియును ఘోరమైనదియును, ఈమె భర్తకు లభింపబోవు విజయమును సూచించు

శ్లో॥ ఏవ ముక్తా స్త్రిజటయా రాక్షస్యః క్రోధమూర్ఛితాః,
సర్వా ఏ వా బ్రువ న్భీతా స్త్రిజటాం తా మిదం వచః 7

పదచ్ఛేదము :— ఏవం - ఉక్తాః - త్రిజటయా - రాక్షస్యః - క్రోధమూర్ఛితాః సర్వాః - ఏవ - అబ్రువన్ - భీతాః - త్రిజటాం - తాం - ఇదం - వచః.

అన్వయక్రమము :— క్రోధమూర్ఛితాః రాక్షస్యః, త్రిజటయా ఏవం ఉక్తాః (సత్యః,) సర్వాఏవ, తాం త్రిజటాం ఇదంవచః అబ్రువన్.

ప్రతిపదార్థము :— క్రోధమూర్ఛితాః = క్రోధావేశము నొందిన, రాక్షస్యః = రాక్షసస్త్రీలు, త్రిజటయా = త్రిజటచే, ఏవం ఉక్తాః = ఈరీతిగా పలుకబడినవారై, భీతాః సత్యః = భయపడినవారై, సర్వా ఏవ = అందరును, తాం త్రిజటాం = ఆత్రిజటను గూర్చి, ఇదం వచః = ఈమాటను, అబ్రువన్ = పలికిరి.

తాత్పర్యము :— ఆ త్రిజట, ఇట్లు పలుకగనే క్రోధావేశముతో నున్న అరాక్షస స్త్రీలెల్లరును మిక్కిలి భయము నొంది ఆమెతో ఈరీతిగా పలికిరి.

శ్లో॥ కథయస్వ త్వయా దృష్టః స్వప్నోఽయం కీదృశో నిశి. 8

పదచ్ఛేదము :— కథయస్వ - త్వయా - దృష్టః - స్వప్నః - అయం - కీదృశః - నిశి.

అన్వయక్రమము :— నిశి త్వయాదృష్టః అయం స్వప్నః

తాత్పర్యము :- ఈరాత్రి నీకు వచ్చినట్టి కల ఎట్టిదో మాకు చెప్పుము.

శ్లో॥ తాసాం శ్రుత్వా తు వచనం రాక్షసీనాం ముఖా
చ్చ్యుతమ్,
ఉవాచ వచనం కాలే త్రిజటా స్వప్నసంశ్రితమ్. 9

పదచ్ఛేదము :- తాసాం - శ్రుత్వా - తు - వచనం - రాక్షసీనాం - ముఖాత్ - చ్యుతమ్, ఉవాచ - వచనం - కాలే - త్రిజటా - స్వప్న సంశ్రితమ్.

అన్వయక్రమము :- తాసాం రాక్షసీనాం ముఖాత్ చ్యుతం వచనం శ్రుత్వా, త్రిజటా కాలే స్వప్నసంశ్రితం వచనం ఉవాచ.

ప్రతిపదార్థము :- తాసాం రాక్షసీనాం = ఆరాక్షస స్త్రీల యొక్క, ముఖాత్ = నోటినుండి, చ్యుతం = వెడలినట్టి, వచనం = మాటను, శ్రుత్వా = విని, త్రిజటా = త్రిజటయను ఆరక్కసి, కాలే = ఉషః కాలము నందు, స్వప్న సంశ్రితం వచనం = స్వప్నసంబంధమైన వచనమును, ఉవాచ = పలికెను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు :

తిలకము :- 'కాలే' - ప్రాతః కాలము నందని భావము. తెల్ల

యుక్తాం హంససహస్రేణ స్వయ మాస్థాయ రాఘవః
శుక్ల మాల్యాంబరధరో లక్ష్మణేన సహాగతః. 10

పదచ్ఛేదము :- గజదంతమయీం - దివ్యాం - శిబికాం - అంతరిక్షగామ్, యుక్తాం - హంససహస్రేణ - స్వయం - అస్థాయ - రాఘవః - శుక్లమాల్యాంబరధరః - లక్ష్మణేన - సహ - ఆగతః.

అన్వయక్రమము :- రాఘవః లక్ష్మణేన సహ గజదంతమయీం అంతరిక్షగా హంససహస్రేణ యుక్తాం దివ్యాం శిబికాం స్వయంఅస్థాయ శుక్లమాల్యాంబరధరః (సన్) ఆగతః.

ప్రతిపదార్థము :- రాఘవః = శ్రీరాముడు, శుక్లమాల్యాంబరధరః = తెల్లని పుష్పహారములను వస్త్రములను ధరించినవాడై, లక్ష్మణేన సహ = లక్ష్మణునితో గూడ, గజదంతమయీం = ఏనుగు దంతముతో నిర్మింపబడినదియును, హంససహస్రేణ యుక్తాం = వేయిహంసలచే వహింప బడినదియును, అంతరిక్షగాం = అకసము నందు పయనించు చున్నదియునగు, దివ్యాం శిబికాం =దివ్యమైన పల్లకీని, స్వయం అస్థాయ = స్వయముగా అధిష్ఠించి, అగతః = వచ్చెను.

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

"హంససహస్రేణ" అనుటకు బదులుగా వాజిసహస్రేణ యని కొంబాయి పాఠము.

తిలకము :- ఈ సందర్భము ననుసరించి శిబిక యనగా విమానమని అర్థము చెప్పుకొన వలెను.

తాత్పర్యము :- ఏనుగు దంతముతో నిర్మింపబడి వేలకొలది హంసలచే వహింపబడుచు, అంతరిక్షమున పయనించుచున్న పల్లకియందు తెల్లని పూల మాలలను వస్త్రములను ధరించిన శ్రీరాముడు లక్ష్మణునితో గూడి లంకానగరమునకు విచ్చేసెను.

శ్లో॥ స్వప్నే చాద్య మయా దృష్టా సీతా శుక్లాంబరావృతా,
సాగరేణ పరిక్షిప్తం శ్వేతం పర్వత మాస్థితా,
రామేణ సంగతా సీతా భాస్కరేణ ప్రభా యథా. 11

పదచ్ఛేదము :- స్వప్నే - చ - అద్య - మయా - దృష్టా- సీతా - శుక్లాంబరావృతా, సాగరేణ - పరిక్షిప్తం - శ్వేతం - పర్వతం - ఆస్థితా - రామేణ - సంగతా - సీతా - భాస్కరేణ - ప్రభా - యథా.

అన్వయక్రమము :- అద్య మయా స్వప్నే శుక్లాంబరావృతా సీతాచ దృష్టా; భాస్కరేణ ప్రభాయథా, రామేణ సీతా సంగతా, సాగరేణ పరిక్షిప్తం శ్వేతం పర్వతం ఆస్థితా.

ప్రతిపదార్థము :- అద్య = నేడు, మయా = నాచేత, శుక్లాంబరావృతా సీతా చ = ధవళ వస్త్రములు ధరించి యున్నట్టి సీతయును, దృష్టా = చూడబడినది. భాస్కరేణ=సూర్యునితో, ప్రభా యథా= తేజస్సు

తాత్పర్యము :- నేడు ఆ స్వప్నమునందే సీతాదేవి గూడ శ్వేత మాల్యాంబర ధారిణియై గానవచ్చినది. ప్రభాదేవి భాస్కరునితో గూడియున్నట్లు సీతాదేవి శ్రీరామునితో కూడినదై క్షీరసముద్రముచే పరివేష్టింప బడిన తెల్లని పర్వతమును అధిరోహించి యుండెను.

శ్లో॥ రాఘవ శ్చ మయా దృష్ట శ్చతుర్దంతం మహాగజమ్,
ఆరూఢ శ్శైలసంకాశం చచార సహలక్ష్మణః. 12

పదచ్ఛేదము :- రాఘవః - చ - మయా - దృష్టః - చతుర్దంతం - మహాగజమ్, ఆరూఢః - శైలసంకాశం - చచార - సహలక్ష్మణః.

అన్వయక్రమము :- మయా దృష్టః, రాఘవశ్చ సహలక్ష్మణః చతుర్దంతం, శైలసంకాశం మహాగజం ఆరూఢః చచార.

ప్రతిపదార్థము :- మయా దృష్టః రాఘవః = నాచేత చూడబడిన శ్రీరాముడు, సహలక్ష్మణః = లక్ష్మణునితో కూడినవాడై, చతుర్దంతం = నాలుగు దంతములు కలిగినట్టి, శైలసంకాశం = పర్వత సన్నిభమైనట్టి, మహాగజం ఆరూఢః = భద్రగజమును అరోహించినవాడై, చచార = పర్యటించెను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

బొంబాయిపాఠము :- "రాఘవశ్చ మయా దృష్టః' కు బదులుగా "రాఘవశ్చపునః దృష్టః" అనిగలదు. మఱియు "చచార సహ

(స్వప్నాధ్యాయగ్రంధము)

అనగా స్వప్నము నందు మహాగజమును ఆరోహించినట్లు కాన వచ్చుట మహాభాగ్యసూచకము.

తిలకము :- రామేణ సంగతా సీతా-అనుటచే శ్రీరాముడీ లంక యందే సీతను చూచునని సూచింపబడెను.

తాత్పర్యము :- పర్వతమును బోలి యుండి, నాల్గు దంతము లుగలదై యున్న ఒక మహాగజమును లక్ష్మణునితో కలసి ఆరోహించి శ్రీరాముడు సీతను వెదకి కొనుచు వచ్చుటనుగూడ నేను జూచితిని.

శ్లో॥ తత స్తౌ నరశార్దూలౌ దీప్యమానౌ స్వతేజసా,
శుక్లమాల్యాంబరధరౌ జానకీం పర్యుపస్థితౌ. 13

పదచ్ఛేదము :- తతః - తౌ - నరశార్దూలౌ - దీప్యమానౌ - స్వతేజసా - శుక్లమాల్యాంబరధరౌ - జానకీం - పర్యుపస్థితౌ.

అన్వయక్రమము :- తతః శుక్లమాల్యాంబర ధరౌ, స్వతేజసా దీప్యమానౌ తౌ నరశార్దూలౌ జానకీం పర్యుపస్థితౌ.

ప్రతిపదార్థము :- తతః = అటుపిమ్మట. శుక్లమాల్యాంబర ధరౌ = తెల్లని పుష్పమాలికలను వస్త్రములను ధరించినట్టియు, స్వతేజసా = తమతేజముచే, దీప్యమానౌ = మిక్కిలి ప్రకాశించు చున్నట్టియు,

తౌ నరశార్దూలౌ = ఆపురుష పుంగవు లిరువురును, జానకీం = సీతాదేవిని, పర్యుపస్థితౌ = సమీపించిరి.

తాత్పర్యము :- పిమ్మట తెల్లని పుష్పమాలలను, వస్త్రములను ధరించి తమదేహకాంతులతో మిక్కిలిగా దీపించుచున్న ఆపురుష శ్రేష్ఠు లిరువురును జానకిని సమీపించిరి.

శ్లో॥ తత స్తస్య నగ స్యాగ్రే హ్యాకాశస్థస్య దంతినః,
భర్త్రా పరిగృహీతస్య జానకీ స్కంధ మాశ్రితా. 14

పదచ్ఛేదము :- తతః - తస్య - నగస్య - అగ్రే - హి - ఆకాశస్థస్య - దంతినః - భర్త్రా - పరిగృహీతస్య - జానకీ - స్కంధం - ఆశ్రితా.

అన్వయక్రమము :- తతః జానకీ తస్య నగస్య అగ్రే ఆకాశస్థస్య, భర్త్రా పరిగృహీతస్య దంతినః స్కంధం ఆశ్రితా.

ప్రతిపదార్థము :- తతః = అటు పిమ్మట, జానకీ = సీతాదేవి, తస్య నగస్య అగ్రే = అశ్వేత పర్వతము యొక్క శిఖరమున, ఆకాశస్థస్య = ఆకాశమునందున్నట్టి, భర్త్రా పరిగృహీతస్య = భర్తయైన శ్రీరామునిచే స్వీకరింపబడినట్టి (అరోహింపబడినట్టి) దంతినః = ఏనుగు యొక్క, స్కంధం = మూపును, ఆశ్రితా = ఆశ్రయించినది (కూర్చుండినది)

మొదటిది. గాయత్రీమంత్రములోని పదమూడవ అక్షరమైన 'స్య' , తత స్తస్య-అను ఈ పాదములోని నాల్గవ అక్షరముగా కూర్చబడినది.

తాత్పర్యము :- పిమ్మట సీతాదేవి ఆకాశమున శ్వేత పర్వతముపై శ్రీరాము డధిష్ఠించియున్న ఆ దివ్యగజము మూపున, భర్తను జేరి కూర్చుండెను.

శ్లో॥ భర్తు రంకా త్సముత్పత్య తతః కమలలోచనా;
చంద్రసూర్యౌ మయా దృష్టౌ పాణినా పరిమార్జతీ. 15

పదచ్ఛేదము :- భర్తుః - అంకాత్ - సముత్పత్య - తతః - కమలలోచనా - చంద్రసూర్యౌ - మయా - దృష్టా - పాణినా - పరిమార్జతీ.

అన్వయక్రమము :- తతః కమలలోచనా భర్తుః అంకాత్ సముత్పత్య పాణినా చంద్ర సూర్యౌ పరిమార్జతీ మయా దృష్టా.

ప్రతిపదార్థము :- తతః = పిమ్మట, కమలలోచనా = కమలాక్షియైన సీతాదేవి, భర్తుః అంకాత్ = భర్తయొక్క ఒడినుండి, సముత్పత్య = మీదికి లేచి, పాణినా = చేతితో, చంద్రసూర్యౌ = చంద్రసూర్యులను, పాణినా పరిమార్జతీ = చేతితో దుడుచుచున్నదిగా, మయా = నాచే, దృష్టా = చూడబడినది.

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

[illegible]
చున్నట్లుగా నాకు కాన్పించినది.

శ్లో॥ తత స్తాభ్యాం కుమారాభ్యా మాస్థిత స్స గజోత్తమః,
సీతయా చ విశాలాక్ష్యా లంకాయా ఉపరి స్థితః. 16

పదచ్ఛేదము :- తతః - తాభ్యాం - కుమారాభ్యాం - ఆస్థితః - సః- గజోత్తమః - సీతయా - చ - విశాలాక్ష్యా- లంకాయాః- ఉపరి- స్థితః.

అన్వయక్రమము :- తతః తాభ్యాంకుమారాభ్యాం విశాలాక్ష్య సీతయాచ, ఆస్థితః సః గజోత్తమః లంకాయాః ఉపరి స్థితః.

ప్రతిపదార్థము :- తతః=పిమ్మట, తాభ్యాం కుమారాభ్యాం= ఆ యువకులైన రామలక్ష్మణు లిరువురి చేతను, విశాలాక్ష్య సీతయా చ = వెడల్పయిన కన్నులుగల సీతచేతను, ఆస్థితః = అధిష్ఠింపబడినట్టి, సః గజోత్తమః = ఆమేలు జాతి ఏనుగు, లంకాయాః ఉపరి స్థితః = లంకానగరము మీద నిలచెను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

వాసుదాసస్వామి :- 'ఆరోహణం గో వృష కుంజరాణాం ప్రాసాద శైలాగ్ర వనస్పతీనాం, విష్ఠానులేపో రుదితం మృతంచ స్వప్నే ష్వగమ్యాగమనం చ ధన్యమ్' (స్వప్నాధ్యాయము) కలలందు ఎద్దులను ఏనుగులను, మేడలను కొండశిఖరములను, కాచుచున్నట్టి చెట్లను ఎక్కుట,

తాత్పర్యము :- అటు వెమ్మట రామలక్ష్మణులును, సీతాదేవి యును అధిష్ఠించియున్న ఆ భద్రగజము లంకానగరము మీదకి వచ్చి నిలచి యుండెను.

శ్లో॥ పాండరర్షభయుక్తేన రథే నాష్టయుజా స్వయమ్,
ఇ హాోపయాతః కాకుత్థ్స స్సీతయా సహ భార్యయా.17

పదచ్ఛేదము :- పాండరర్షభయుక్తేన - రథేన -అష్టయుజా- స్వయమ్, ఇహ - ఉపయాతః - కాకుత్థ్సః - సీతయా - సహ - భార్యయా.

అన్వయక్రమము :- కాకుత్థ్సః భార్యయా సీతయాసహ పాండు రర్షభయుక్తేన అష్టయుజా రథేన, ఇహ ఉపయాతః.

ప్రతిపదార్థము :- కాకుత్థ్సః = శ్రీరాముడు, భార్యయా సీతయా సహ = భార్యయైన సీతాదేవితో గలసి, అష్టయుజా పాండరర్షభ యుక్తేన = ఎనిమిది తెల్లని వృషభములతో గూడిన, రథేన = రథముచే, ఇహ = ఈలంకానగరమునకు, ఉపయాతః = విచ్చేసెను.

తాత్పర్యము :- శ్రీరాముడు ఎనిమిది శ్వేత వృషభములు వహించుచున్న, రథముపై సీతాదేవితో గూడి ఈలంకా నగరమునకు విచ్చేసెను.

శ్లో॥ శుక్లమాల్యాంబరధరో లక్ష్మణేన స హాగతః,
తత్రో ఉన్మత మయా దృష్టో రామ స్సత్యపరాక్రమః18

పదచ్ఛేదము :- శుక్లమాల్యాంబరధరః - లక్ష్మణేన - సహ - ఆగతః, తతః - అన్యత్ర - మయా - దృష్టః - రామః - సత్య పరాక్రమః.

అన్వయక్రమము :- తతః అన్యత్ర శుక్ల మాల్యాంబరధరః, సత్యపరాక్రమః రామః లక్ష్మణేన సహ ఆగతః మయా దృష్టః.

ప్రతిపదార్థము :- తతః = పిమ్మట, అన్యత్ర = వేరొక స్వప్నమున, శుక్లమాల్యాంబరధరః = తెల్లని పూలమాలలను దుస్తులను ధరించినట్టి, సత్యపరాక్రమః రామః = సత్యమైన పరాక్రమము గల్గినట్టి శ్రీరాముడు, లక్ష్మణేన సహ ఆగతః = లక్ష్మణునితో కలసి వచ్చిన వాడుగా, మయా దృష్టః = నాచేత చూడబడెను.

తాత్పర్యము :- పిమ్మట ఇంకొక కలయందు మహాపరాక్రమ సంపన్నుడైన శ్రీరాముడు తెల్లని పూల మాలలను చీనాంబరములను ధరించి లక్ష్మణునితో గలసి వచ్చుచున్నట్లుగా నాకు కాన్పించినాడు.

శ్లో॥ లక్ష్మణేన సహః భ్రాత్రా సీతయా సహ వీర్యవాన్,
ఆరుహ్య పుష్పకం దివ్యం విమానం సూర్యసన్నిభమ్.
ఉత్తరాం దిశ మాలోక్య జగామ పురుషోత్తమః.

పదచ్ఛేదము :- లక్ష్మణేన - సహ - భ్రాత్రా - సీతయా - సహ - వీర్యవాన్ - ఆరుహ్య - పుష్పకం - దివ్యం - విమానం - సూర్యసన్నిభమ్, ఉత్తరాం - దిశం - ఆలోక్య - జగామ - పురుషోత్తమః.

నం = పుష్పకవిమానమును, ఆరుహ్య = ఆరోహించి, ఉత్తరాం దిశం ఆలోక్య = ఉత్తరదిశను ఉద్దేశించి, జగామ = వెడలిపోయెను.

తాత్పర్యము :- పరాక్రమ శాలియైన శ్రీరాముడు తమ్ముడైన లక్ష్మణునితోడను భార్యయైన సీత తోడను గలసి సూర్యునివలె గొప్ప ప్రకాశముతో ప్రజ్వలించు చున్న దివ్యమైన ఆ పుష్పక విమానము నారోహించి ఉత్తర దిశగా వెడలెను.

శ్లో॥ ఏవం స్వప్నే మయా దృష్టో రామో విష్ణుపరాక్రమః,
లక్ష్మణేన సహ భ్రాత్రా సీతయా సహ రాఘవః. 20

పదచ్ఛేదము :- ఏవం - స్వప్నే - మయా - దృష్టః - రామః - విష్ణుపరాక్రమః - లక్ష్మణేన - సహ - భ్రాత్రా - సీతయా - సహ - రాఘవః.

అన్వయక్రమము :- ఏవం, విష్ణుపరాక్రమః, రాఘవః రామః స్వప్నే మయా భ్రాత్రా లక్ష్మణేన సహ, సీతయాచ సహ దృష్టః.

ప్రతిపదార్థము :- ఏవం = ఈరీతిగా, మయా = నాచేత, స్వప్నే = స్వప్నమునందు, విష్ణుపరాక్రమః = విష్ణుతుల్యమైన పరాక్రమము కలిగినట్టి, రాఘవః రామః = రఘువంశతిలకుడైన శ్రీరాముడు, భ్రాత్రా లక్ష్మణేన సహ = తమ్ముడైన లక్ష్మణుని తోడను,

సీతయా చ సహ = భార్యయైన సీతతోడను గూడి, దృష్టః = చూడబడెను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- ఇచ్చట స్వప్నక్రమ మిట్టిది - శ్రీరాముడు (శిబిక) పల్లకీయందు గాన్పించినాడు. సీతాదేవి శ్వేత పర్వతముపై గాన్పించినది. శ్రీరాముడు శిబిక నుండి ఏనుగు నెక్కి లక్ష్మణుడు వెంబడి రాగా పర్వతము కడకు వచ్చెను, అచ్చట నున్న సీతను, తన ఏనుగుపై కూర్చుండ బెట్టుకొని లంకానగరము మీదికి వచ్చి నిలచెను. పిమ్మట వారిదువురితో ఎనిమిది వృషభములు వహించుచున్న రథము నధిరోహించి, కొంతదూరము వచ్చి, వారిరువురి తోడనే పుష్పక విమానము నారోహించి తన నగరమునకు వెడలిపోయెను.

కొన్ని ప్రతులలో కానవచ్చుచున్న - "సాండం త్రిభువనం అని ప్రారంభించి రామః సత్యపరాక్రమః" అను శ్లోకము వఱకును గల మొత్తము 14 శ్లోకములు ప్రక్షిప్తములని తెలియవలెను. ఏలననగా పూర్వము చెప్పిన 'విష్ణుపరాక్రమః అను శ్రీరాముని విశేషణముతో ఈ శ్లోకములందలి, విష్ణు రేవ స్వయం భూత్వా' అను వచనమునకు విరోధము స్పష్టముగా కానవచ్చుచున్నది కాబట్టి.

ఈ త్రిజటా స్వప్న ఘట్టమునందలి "భర్తా రంహా త్వముత్ప్రత్య" అను 16వ శ్లోకము రామాయణ గ్రంథము యొక్క నట్ట నడుమ నున్నట్టి పదుమూడవ వెయ్యికి మొట్ట మొదటిది, ఈ శ్లోకము యొక్క ఆద్య వర్ణమైన భకారము - "భర్గో దేవస్య ధీమహి"అను గాయత్రీ మంత్ర ద్వితీయపాద ప్రథమాక్షరము. అనగా మంత్రమధ్యమున నున్న అక్షరము.

వాల్మీకిచే ఈ త్రిజటాస్వప్న ఘట్టము అను రత్నము - రామాయణ రత్నహారమున నాయకమణిగా ఉద్దేశింపబడినది. సుందరకాండము రామాయణమునకు హృదయము కాగా త్రిజటా స్వప్నము ఆ సుందర కాండమునకు హృదయము అని ఋషి హృదయము.

ఈ త్రిజటాస్వప్న వృత్తాంతమును వాల్మీకి ఉత్తమఫలము నిచ్చు ఒక స్వప్నముయొక్క వర్ణనము గానేగాక సంపూర్ణ గాయత్రీ మహామంత్రము యొక్క రూపవర్ణనముగా కూడ ధ్వనిమార్గమున మనకు ప్రసాదించినాడు.

ఈ స్వప్నవర్ణనమున రామునకును గాయత్రీ మంత్రాధిష్ఠాన దైవతమైన పరబ్రహ్మమునకును అభేదము చెప్పబడినది. ఎట్లనగా-"గజ దంతమయీం దివ్యాం శిబికా మంతరిక్షగామ్, యుక్తాం హంససహస్రేణ స్వయ మాస్థాయ రాఘవః"-అనుచు గజశబ్దముచేత గాయత్రీ అష్టాక్షరపాదము సూచింపబడినది, దంతశబ్దముచేత ఈ మంత్రము యొక్క మొత్తము అక్షరములు-32 అని చెప్పబడినది. "అంతరిక్షగాం శిబికాం"అనుచు ఆకాశ తత్త్వమయమగు విశుద్ధచక్రస్థానమైన కంఠదేశమునందు చరించునది అనగా గానముచేయ బడునది (గాయంతం త్రాయతే ఇతి గాయత్రీ) అని చెప్పబడినది.

త్రమును అధిష్ఠించిన పరబ్రహ్మయే రాముడు అని వర్ణింపబడినది.

గాయత్రీమంత్రమున అక్షరములు 24 కదా! 32 ఉండుట యెట్లు? అనగా-సామాన్యమైన గాయత్రి త్రిపద. ఈ మూడుపాదముల మంత్రమునకు అక్షరములు (3×8) 24. యతులు జపించునట్టిది సంపూర్ణ గాయత్రి. దానికి నాలుగుపాదములు. అందుందునవి (4×8) 32 అక్షరములు. "పరో రజసి సా వ దోమ్" అనునది ఆ చతుర్థపాదము.

వెనుకటి దృశ్యముతోకలిపి అస్వప్నమునందు త్రిజటకు మొత్తము నాలుగు దృశ్యములు కానవచ్చినవి.

రెండవమాట "రాఘవశ్చ మయా దృష్టః చతుర్దంతం మహాగజమ్, ఆరూఢ శ్శైలసంకాశం చకాస సహలక్ష్మణః." నాలుగుదంతముల మహాగజము అనగా ఐరావతమునెక్కి రాముడు ప్రకాశించెను.

మూడవమాట 'పాండ రర్ష భయుక్తేన రథే నాష్టయుజా స్వయమ్ ఇ హోపయాతః కాకుత్స్థః సీతయా సహ భార్యయా" - తెల్లని ఎనిమిది వృషభములు పూన్చిన రథమెక్కి రాముడు సీతతోకూడి వచ్చెను.

నాల్గవమాట "లక్ష్మణేన సహ భ్రాత్రా సీతయా సహ వీర్యవాన్, ఆరుహ్య పుష్పకం దివ్యం విమానం సూర్యసన్నిభమ్"- సీతాలక్ష్మణ సహితుడై సూర్యసన్నిభమైన విమానము నెక్కి శ్రీరాముడు వెడలెను.

ఈ దృశ్యములలో మొదటి మూడిటియందును వరుసగా హంస, ఐరావతము, వృషభము వాహనములుగా చెప్పబడెను. మూడు పాదములు

... బ్రహ్మ విష్ణు శివాత్మకము అగుచున్నది. 'గుణత్రయాత్మకాః ప్రోక్తాః బ్రహ్మ విష్ణు మహేశ్వరాః' (దేవీ భాగవతము) ఈ హంస, ఐరావతము, వృషభము అనునవి ఆ త్రిమూర్తుల వాహనములేగదా! ''హంసస్థా గరుడారూఢా తథా వృషభ వాహనా', గాయత్రి త్రిసంధ్యలయందును బ్రహ్మవిష్ణు మహేశ్వర రూపములు కలిగి తత్తద్వాహనలాంఛనములతో విలసిల్లుచుండును. ఇందు గరుడినికి మాఱుగా ఐరావతము చెప్పబడినది. విష్ణువు ఉపేంద్రుడు కాబట్టి ఐరావతము అతనికికూడ వాహనము కావచ్చును. అందుచేతనే మాధ్యాహ్నిక గాయత్రియైన ఈవైష్ణవి "ఐంద్రీ హ్యైరావతారూఢా హైహి కాముష్మికప్రదా'' అని చెప్పబడినది.

మూడవదృశ్యమున - 'పాండరర్షభ యుక్తేన రథే నాష్టయుజా స్వయమ్' అనుచు "రమతే పరబ్రహ్మ అత్ర ఇతి రథః" అని గాయత్రీ మహామంత్రమును రథముగా చెప్పి ఎనిమిది శ్వేతవృషభములు దానిని వహించుచున్నట్లు చెప్పెను. సప్తవ్యాహృతియుక్త గాయత్రీ మంత్రము నందలి ఎనిమిది. ఓంకారములే ఈ అష్టవృషభము లని తెలియవచ్చును. 'త్రిధా బద్ధో వృషభో రోరవీతి' అను వేదమంత్రము ప్రసిద్ధము. ఈ వృషభములు తెల్లని వనుటకు 'చతుశ్శృంగో వమీద్ గౌర ఏతత్' అని శ్రుతి ప్రమాణము.

నాల్గవదృశ్యమున వాహనము చెప్పబడలేదు. "దివ్యం విమానం సూర్యసన్నిభమ్"అనిమాత్రమే చెప్పబడెను. గాయత్రీమంత్రమున కుపాస్య దైవము సూర్యుడే ...

కొందరు భ్రమించుచున్నట్లు ఈ త్రిజట విభీషణపుత్రిక కాదు. ఈ త్రిజట వృద్ధురాలు. 'రాక్షసీ త్రిజటా వృద్ధా ప్రబుద్ధా వాక్యమబ్రవీత్'. విభీషణుని పుత్రిక పేరు 'నల'. 'జ్యేష్ఠా కన్యా నలానామ విభీషణసుతా కపే' అనికదా చెప్పబడెను. విభీషణుడే వృద్ధుడు కాడు. అట్టి కుమార్తె వృద్ధురా లె ట్లగును? సాయంసంధ్యా దేవతయైన గాయత్రి వృద్ధ, ప్రబుద్ధ, జ్ఞానస్వరూపిణి అని ప్రసిద్ధము. అందుచే వాల్మీకి త్రిజటకు ఉపయోగించిన విశేషణములు సార్థకములు.

ఈ స్వప్నము గాయత్రీరూప మనుటకు మఱియొక నిదర్శనము. గాయత్రి ప్రధానముగా శ్వేతవర్ణ, "శ్వేతవర్ణా సాంఖ్యాయన సగోత్రా గాయత్రీ" అనికదా గాయత్రీ ప్రస్తుతి. త్రిజటకు స్వప్నమున కాన్పించిన సీతారామలక్ష్మణమూర్తులు - 'శుక్లమాల్యాంబరావృతా "అనియు'శుక్లమాల్యాంబర ధరౌ" అనియేకదా వర్ణింపబడిరి, అదృశ్యము గాయత్రీరూపము కాక మ తేమగును?

ఇట్లు రామాయణమహాకావ్యమున ఈ త్రిజటాస్వప్న దృశ్యముచే వాల్మీకి మహర్షి గాయత్రీ స్వరూపమును కావ్యమార్గమున లోకమునకు ప్రసాదించి తన ఆదికవితను లోకమున అద్వితీయకవిత అనిపించుకొన్నాడు.

(ఈ విశేషాంశములకు మూలమైన వ్యాసము—

"త్రిజటాస్వప్నము గాయత్రీ మంత్రమే" అనునది)

శ్లో॥ న హి రామో మహాతేజా శ్శక్యో జేతుం సురాసురైః,
రాక్షసై ర్వాపి చాన్యై ర్వా స్వర్గః పాపజనై రివ. 21

స్వర్గః - పాపజనైః - ఇవ.

అన్వయక్రమము :- స్వర్గః పాపజనైః ఇవ, మహాతేజాః రామః సురాసురైః, రాక్షసైః వా, అపిచ అన్యైఃవా జేతుం నహిశక్యః.

ప్రతిపదార్థము :- స్వర్గః పాపజనైః ఇవ = స్వర్గలోకము పాపాత్ములచేతవలె, మహాతేజాః రామః = మహాప్రతాపశాలియైన శ్రీరాముడు, సురాసురైః = దేవాసురుల చేతగాని, రాక్షసైః వా = రాక్షసుల చేతగాని, అపిచ = మఱియును, అన్యైః వా = వేఱెవ్వరి చేతనుగాని, జేతుం నహి శక్యః = జయించుటకు శక్యమైన వాడుగాదు సుడీ!

తాత్పర్యము :- స్వర్గలోకము పాపాత్ములకు చేర సాధ్యము గానట్లుగా మహాపరాక్రమ వంతుడైన శ్రీరాముడు దేవదానవులకు గాని రాక్షసులకుగాని ఇంకెవ్వరికైన గాని జయించుటకు వీలుపడడుసుడీ!

శ్లో॥ రావణ శ్చ మయా దృష్టః క్షితౌ తైల సముక్షితః,
రక్తవాసాః పిబ న్మత్తః కరవీర కృతస్రజః. 22

పదచ్ఛేదము :- రావణః - చ - మయా - దృష్టః - క్షితౌ - తైల సముక్షితః - రక్తవాసాః - పిబన్ - మత్తః - కరవీరకృతస్రజః.

అన్వయక్రమము :- రావణః చ, తైలసముక్షితః, రక్తవాసాః, కరవీరకృతస్రజః, పిబన్ మత్తః, క్షితౌ మయా దృష్టః.

ప్రతిపదార్థము :- రావణః చ = రావణుడుగూడ, తైల సము

తాత్పర్యము :- [illegible]
ఎఱ్ఱని దుస్తులు ధరించి మెడనిండ గన్నేరు పూలదండలు వేసికొని, తప్ప త్రాగి మత్తెక్కి నేలపై దొర్లుచు నాకు కాన బడినాడు.

శ్లో॥ విమానాత్పుష్పకా దద్య రావణః పతితో భువి,
కృష్యమాణః స్త్రియా దృష్టో ముండః కృష్ణాంబరః పునః23

పదచ్ఛేదము :- విమానాత్ – పుష్పకాత్ – అద్య–రావణః – పతితః – భువి – కృష్యమాణః – స్త్రియా – దృష్టః – ముండః–కృష్ణాంబరః – పునః.

అన్వయక్రమము :- పునః, అద్య, రావణః, పుష్పకాత్ విమానాత్ స్త్రియా కృష్యమాణః, కృష్ణాంబరః, ముండః భువి పతితః దృష్టః.

ప్రతిపదార్థము :- పునః = తిరిగి వేఱొక మాఱు కలలో, అద్య = నేడు, రావణః = రావణుడు, పుష్పకాత్ విమానాత్ = పుష్పక విమానమునుండి, భువి = నేలపై, పతితః = పడినవాడై, స్త్రియా కృష్యమాణః = ఒకస్త్రీచే లాగబడు చున్నవాడై, ముండః = ముండిత శిరస్కుడై, కృష్ణాంబరః = మలిన వస్త్రములను ధరించినవాడై, దృష్టః = చూడబడెను.

తాత్పర్యము :- తిరిగి కలలోనే వేఱొకమాఱు రావణుడు నల్లని వస్త్రములను ధరించి ముండిత శిరస్కుడై విమానము నుండి క్రింద బడి ఒకస్త్రీచే లాగివేయబడుచు కానవచ్చినాడు.

శ్లో॥ రథేన ఖరయుక్తేన రక్తమాల్యానులేపనః,
పిబం స్తైలం హాస నృత్యన్ భ్రాంతచిత్తాకులేంద్రియః,
గర్ధభేన యయౌ శీఘ్రం దక్షిణాం దిశ మాస్థితః. 24

పదచ్ఛేదము :– రథేన – ఖరయుక్తేన – రక్త మాల్యానులేపనః – పిబన్ – తైలం – హసన్ – నృత్యన్ – భ్రాంతచిత్తాకులేంద్రియః – గర్ధభేన – యయౌ – శీఘ్రం – దక్షిణాం – దిశం – ఆస్థితః.

అన్వయక్రమము :– రక్తమాల్యానులేపనః, భ్రాంతచిత్తాకులేంద్రియః, తైలం పిబన్, హసన్, నృత్యన్, ఖరయుక్తేన రథేన దక్షిణాం దిశం ఆస్థితః గర్ధభేన శీఘ్రం యయౌ.

ప్రతిపదార్థము :– రక్తమాల్యానులేపనః = ఎఱ్ఱని పూలమాలికలును, చందనపు పూతయును గలవాడై, భ్రాంతచిత్తాకులేంద్రియః = భ్రాంతినొందిన మనస్సును ఇంద్రియములును గలవాడై, తైలం పిబన్ = నూనెను త్రాగుచు, హసన్ = నవ్వుచును, నృత్యన్ = నాట్యముచేయుచు, ఖరయుక్తేన రథేన = గాడిదలు పూన్చిన రథముతో, దక్షిణాం దిశం = దక్షిణదిక్కును, ఆస్థితః = చేరినవాడై, శీఘ్రం = వేగముగా, గర్ధభేన యయౌ = గాడిదపైననే వెడలిపోయెను.

తాత్పర్యము :- ఎఱ్ఱని పూలమాలలను మైపూతలను ధరించినవాడై, కుదురులేని మనస్సు, ఇంద్రియములును గలవాడై, అతడు నూనెను త్రాగుచు, పిచ్చిగా నవ్వుచు గంతులు వేయుచు, గాడిదలు పూన్చిన రథము

శ్లో॥ పున రేవ మయా దృష్టో రావణో రాక్షసేశ్వరః,
పతితో ఽవాక్ఛిరా భూమౌ గర్దభా ద్భయమోహితః,
సహ సోత్థాయ సంభ్రాంతో భయార్తో మదవిహ్వలః 25

పదచ్ఛేదము :- పునః - ఏవ - మయా - దృష్టః - రావణః - రాక్షసేశ్వరః - పతితః - అవాక్ఛిరాః - భూమౌ - గర్దభాత్ - భయ మోహితః - సహసా - ఉత్థాయ - సంభ్రాంతః - భయార్తః - మదవిహ్వలః.

అన్వయక్రమము :- పునః ఏవ రాక్షసేశ్వరః రావణః భయ మోహితః, గర్దభాత్ భూమౌ అవాక్ఛిరాః పతితః, సహసా ఉత్థాయ సంభ్రాంతః, మదవిహ్వలః, భయార్తః (సన్) మయా దృష్టః.

ప్రతిపదార్థము :- పునః ఏవ = తిరిగి ఇంకొకమాఱు, రాక్షసేశ్వరః రావణః = రాక్షసరాజైన రావణుడు, గర్దభాత్ = గాడిదనుండి, భయమోహితః = భయ విహ్వలుడై, అవాక్ఛిరాః = తలక్రిందుగా, భూమౌ = నేలపై, పతితః = పడినవాడై, సహసా ఉత్థాయ = వెంటనే లేచి, మదవిహ్వలః = గర్వముచేత వివశుడై, సంభ్రాంతః = తొట్రుపాటు నొందుచున్నవాడై, భయార్తః (సన్) = భయముచే దీనస్థితి నొందినవాడై, మయా దృష్టః = నాచే చూడబడెను.

తాత్పర్యము :- ఇంకొక కలలో ఆ రావణుడు ఆ గాడిదనుండి భయవిహ్వలుడై తలక్రిందుగా నేలపైబడి వెంటనే లేచి తొట్రుపడుచు, ఒక వంక గర్వము, వేఱొక వంక భయము తనను పీడించు చుండగా నేలపై దొర్లుచు గానవచ్చెను.

ప్రలపన్ - బహు - దుర్గంధం - దుస్సహం - ఘోరం - తిమిరం - నరకోపమమ్, మలపంకం - ప్రవిశ్య - ఆశు - మగ్నః - తత్ర - సః- రావణః,

అన్వయక్రమము :- ఉన్మత్తః ఇవ దిగ్వాసాః సన్ బహు దుర్వాక్యం ప్రలపన్, దుర్గంధం, దుస్సహం, ఘోరం తిమిరం, నరకోపమం మలపంకం ప్రవిశ్య సః రావణః తత్ర ఆశు మగ్నః.

ప్రతిపదార్థము :- ఉన్మత్తః ఇవ = పిచ్చివాడువలె, దిగ్వాసాః (సన్) = దిగంబరుడై, బహు దుర్వాక్యం ప్రలపన్ = బహుదుర్భాషలాడుచు, దుర్గంధం = దుర్వాసనగలదియును, దుస్సహం = అసహ్యమైనదియును, ఘోరం = దారుణమైనదియును, తిమిరం = చీకటిగనున్నదియును, నరకోపమం = నరకమువలె నున్నదియును అగు, మలపంకం = మల పంకమును, ప్రవిశ్య = ప్రవేశించి, సః రావణః = ఆ రావణుడు, తత్ర = ఆ బురదలో, ఆశు = వెంటనే, మగ్నః = దిగబడి పోయెను.

తాత్పర్యము :- ఆ రావణుడు ఉన్మత్తుని వలె దిగంబరుడై పలు విధములైన దుర్భాషల నాడుచు, గొప్పదుర్వాసనతో, ఘోరముగా అసహ్యముగానున్న మలముతో నిండి నరకము వలెనున్న ఒక బావిలోనికి దిగి అందు కూరుకొని పోయెను.

శ్లో॥ కంఠే బద్ధ్వా దశగ్రీవం ప్రమదా రక్తవాసినీ,
కాలీ కర్దమలిప్తాంగీ దిశం యామ్యాం ప్రకర్షతి. 27

దా = నల్లని స్త్రీ యొకతె, దశగ్రీవం = రావణుని, కంఠే = కంఠము నందు, బద్ధ్వా = పాశమును బిగించి, యామ్యాం దిశం ప్రకర్షతి = దక్షిణ దిక్కునకు ఈడ్చుచుండెను.

తాత్పర్యము :– ఎఱ్ఱని వస్త్రములు ధరించి ఒడలినిండ బురద కలిగియున్నదై, కాటుక కొండవలె కాన్పించుచు కాళియను ఒక రాక్షస స్త్రీ రావణుని కంఠమునకు పాశమును బిగించి, దక్షిణ దిక్కుగా ఈడ్చుకొని పోవుచుండెను.

శ్లో॥ ఏవం తత్ర మయా దృష్టః కుంభకర్ణో నిశాచరః,
రావణస్య సుతా స్సర్వే దృష్టా స్తైలసముక్షితాః. 28

పదచ్ఛేదము ;– ఏవం - తత్ర - మయా - దృష్టః - కుంభకర్ణః -నిశాచరః - రావణస్య - సుతాః - సర్వే - దృష్టాః - తైలసముక్షితాః.

అన్వయక్రమము :– నిశాచరః కుంభకర్ణః (చ) మయా తత్ర ఏవం దృష్టః, రావణస్య సర్వేసుతాః, తైలసముక్షితాః దృష్టాః.

ప్రతిపదార్థము ;- నిశాచరః కుంభకర్ణః = రాక్షస శ్రేష్ఠుడైన కుంభకర్ణుడు కూడ, తత్ర = ఆస్వప్నమునందు, మయా = నాచేత, ఏవం దృష్టః = ఇట్లే చూడబడెను, రావణస్య సర్వే సుతాః = రావణుని పుత్రు

నారు.

శ్లో॥ వరాహేణ దశగ్రీవ శ్శింశుమారేణ చేంద్రజిత్,
ఉష్ట్రేణ కుంభకర్ణ శ్చ ప్రయాతా దక్షిణాం దిశమ్. 29

పదచ్ఛేదము :- దశగ్రీవః - వరాహేణ - శింశు మారేణ - చ - ఇంద్రజిత్ - ఉష్ట్రేణ - కుంభకర్ణః - చ - ప్రయాతాః - దక్షిణాం - దిశమ్.

అన్వయక్రమము :- దశగ్రీవః వరాహేణ, ఇంద్రజిత్ శింశు మారేణ, కుంభకర్ణః ఉష్ట్రేణచ, దక్షిణాం దిశం ప్రయాతాః.

ప్రతిపదార్థము :- దశగ్రీవః వరాహేణ = రావణుడు సూకరము మీదను, ఇంద్రజిత్ శింశుమారేణ = ఇంద్రజిత్తు మకరము మీదను, కుంభకర్ణః ఉష్ట్రేణ = కుంభకర్ణుడు ఒంటె మీదను, దక్షిణాం దిశం ప్రయాతాః = దక్షిణ దిక్కుగా వెడలిపోయిరి.

తాత్పర్యము :- రావణుడు వరాహ వాహనమును, ఇంద్రజిత్తు మకర వాహనమును, కుంభకర్ణుకు ఉష్ట్రవాహనమును, ఆరోహించిన వారై, దక్షిణ దిక్కుగాతిరిగి పోవు చుండిరి.

శ్లో॥ ఏక స్తత్ర మయా దృష్ట శ్వేతచ్ఛత్రో విభీషణః,
శుక్లమాల్యాంబరధర శ్శుక్లగంధానులేపనః. 30

ప్రతిపదార్థము :– తత్ర = ఆ స్వప్నమునందు, ఏకః విభీషణః = విభీషణుడొక్కడు, శ్వేతచ్ఛత్రః = తెల్లని గొడుగు గలవాడై, శుక్లమాల్యాంబరధరః = తెల్లని పూలమాలలను వస్త్రములను ధరించినవాడై, శ్వేతగంధానులేపనః = తెల్లని చందనము పూత కలవాడై, మయా దృష్టః = నాచే చూడబడినాడు.

తాత్పర్యము :– నాకు అస్వప్నము నందు విభీషణు డొక్కడు మాత్రము శ్వేతచ్ఛత్రముతో విరాజిల్లుచు, తెల్లని పుష్పమాలను చీనాంబరములను ధరించి తెల్లని గంధములతో అలంకరింపబడి సుందరముగా గానవచ్చినాడు.

శ్లో॥ శంఖ దుందుభినిర్ఘోషై ర్నృత్తగీతై రలంకృతః,
ఆరుహ్య శైలసంకాశం మేఘస్తనిత నిస్వనమ్.
చతుర్దంతం గజం దివ్య మాస్తే తత్ర విభీషణః. 31

పదచ్ఛేదము :– శంఖదుందుభి నిర్ఘోషైః – నృత్తగీతైః – అలంకృతః – ఆరుహ్య – శైలసంకాశం – మేఘస్తనిత నిస్వనమ్, చతుర్దంతం – గజం – దివ్యం – ఆస్తే – తత్ర – విభీషణః.

అన్వయక్రమము :– తత్ర అలంకృతః, విభీషణః శంఖ దుందుభి నిర్ఘోషైః, నృత్తగీతైః శైలసంకాశం, మేఘస్తనితనిస్వనం, చతుర్దంతం దివ్యం గజం ఆరుహ్య ఆస్తే.

నృత్తగీతైః = నాట్యముతోడను గీతముతోడను, శైలసంకాశం = పర్వత సన్నిభమైనట్టియు, మేఘ స్తనిత నిస్వనం = మేఘము ఉఱుముల వంటి ధ్వని గలిగినట్టియు, చతుర్దంతం = నాల్గుదంతములు కల్గినట్టియు, దివ్యం గజం = అద్భుతమైన ఏనుగును, ఆరుహ్య = అధిష్ఠించి, ఆస్తే = విరాజిల్లు చుండెను.

తాత్పర్యము :- ఆ స్వప్నమునందే రాజ లాంఛనములతో చక్కగా అలంకరింప బడియున్న ఆ విభీషణుడు, శంఖధ్వానములతోడను దుంధుభి వాద్యములతోడను, నృత్తగీతముల తోడను కదలివచ్చును, పర్వతమువలె ఉన్నతమై, మేఘముల ఉఱుముల వంటి గంభీరమైన ధ్వనులు చేయుచున్న నాల్గు దంతములుగల ఒక భద్రగజమును అధిష్ఠించి రాజ ఠీవితో విరాజిల్లుచుండెను.

శ్లో॥ చతుర్భి స్సచివై స్సార్థం వైహాయస ముపస్థితః. 32

పదచ్ఛేదము :- చతుర్భిః - సచివైః - సార్థం - వైహాయసం - ఉపస్థితః.

అన్వయక్రమము :- (సః) చతుర్భిః, సచివైః, సార్థం, వైహాయసం, ఉపస్థితః.

ప్రతిపదార్థము :- (సః = ఆ విభీషణుడు) చతుర్భిః సచివైః సార్థం = (తన) నలుగురు మంత్రుల తోడను, వైహాయసం ఉపస్థితః = ఆకాశమున సంచరించు చుండెను.

పిబతాం రక్తమాల్యానాం రక్షసాం రక్తవాససామ్.౩౩

పదచ్ఛేదము :- సమాజః - చ - మయా - దృష్టః - గీతవాదిత్రనిస్వనః - పిబతాం - రక్తమాల్యానాం - రక్షసాం - రక్తవాససామ్.

అన్వయక్రమము :- (తత్ర) పిబతాం, రక్తమాల్యానాం, రక్తవాససాం రక్షసాం గీతవాదిత్ర నిస్వనః సమాజః, చ మయా దృష్టః.

ప్రతిపదార్థము :- తత్ర = ఆ స్వప్నమునందు, పిబతాం = తైలపానము చేయుచున్నట్టియు, రక్తమాల్యానాం = ఎఱ్ఱని పూలమాలలు కలిగినట్టియు, రక్తవాససాం = ఎఱ్ఱని వస్త్రములు కలిగినట్టియు, రక్షసాం = రాక్షసుల యొక్క, గీతవాదిత్రనిస్వనః సమాజః చ = పాటల యొక్కయు వాద్యముల యొక్కయు ధ్వనులతో గూడిన గుంపుకూడ, మయా దృష్టః = నాచే చూడబడినది.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- పిబతాం = తైలాదిపానము చేయుచున్నట్టి.

తాత్పర్యము :- ఆస్వప్నము నందు నూనెలు త్రాగుచు ఎఱ్ఱని పూలమాలలు, వస్త్రములు ధరించి పాటలతోను వాద్యములతోను పెద్దగోల చేయుచున్న రాక్షసుల మూకగూడ నాకు గానవచ్చెను.

శ్లో॥ లంకా చేయం పురీ రమ్యా సవాజిరథ కుంజరా,
సాగరే పతితా దృష్టా భగ్నగోపుర తోరణా. ౩౪

పదచ్ఛేదము :- లంకా - చ - ఇయం - పురీ - రమ్యా - సవాజి రథకుంజరా - సాగరే - పతితా - దృష్టా - భగ్నగోపుర తోరణా.

అన్వయక్రమము :- రమ్యా ఇయం లంకా పురీచ సవాజిరథ కుంజరా, భగ్నగోపురతోరణా (సతీ) సాగరే పతితా దృష్టా.

ప్రతిపదార్థము :- ఇయం = ఈ, రమ్యా = సుందరమైన, లంకా పురీ చ = లంకాపురముగూడ, భగ్నగోపురతోరణా (సతీ) = విరిగిపోయిన గోపురములు, తోరణములును గలదై, సవాజిరథకుంజరా = గుఱ్ఱముల తోడను, రథములతోడనుగూడ, సాగరే = సముద్రమున, పతితా = కూలిపోయినదిగా, దృష్టా = చూడబడినది.

తాత్పర్యము :- ఎంతయో రమణీయమైన ఈ లంకానగరము గూడ, భవనములు గోపురములు విఱిగిపోయి, ఇచ్చటి గుఱ్ఱములతోడను ఏనుగులతోడను సముద్రములో దిగబడిపోయినది గా కాన వచ్చినది.

శ్లో॥ లంకా దృష్టా మయా స్వప్నే రావణే నాభిరక్షితా,
దగ్ధా రామస్య దూతేన వానరేణ తరస్వినా. ౩౫

పదచ్ఛేదము :- లంకా - దృష్టా - మయా - స్వప్నే - రావణేన- అభిరక్షితా - దగ్ధా - రామస్య - దూతేన - వానరేణ - తరస్వినా.

అన్వయక్రమము :- మయా స్వప్నే రావణేన అభిరక్షితా

తాత్పర్యము :- ఈ స్వప్నము నందు నాకు రావణుడు భద్రముగా కాపాడుచున్నట్టి, ఈలంకానగరమును శ్రీరాముని దూతయైన ఒకానొక బలశాలియగు వానరుడు భయంకరముగా తగులపెట్టుట కానవచ్చెను.

సూచన:- ఈ శ్లోకము ప్రక్షిప్తమని కొందఱి భావము.

శ్లో॥ పీత్వా తైలం ప్రనృత్తాశ్చ ప్రహసంత్యో మహాస్వనాః,
లంకాయాం భస్మరూక్షాయాం ప్రవిష్టా రాక్షసస్త్రియః.

పదచ్ఛేదము :- పీత్వా - తైలం - ప్రనృత్తాః - చ - ప్రహసంత్యః - మహాస్వనాః - లంకాయాం - భస్మరూక్షాయాం - ప్రవిష్టాః - రాక్షసస్త్రియః.

అన్వయక్రమము :- రాక్షసస్త్రియః తైలంపీత్వా, ప్రనృత్తాః, ప్రహసంత్యః మహాస్వనాః, భస్మరూక్షాయాం లంకాయాం ప్రవిష్టాః.

ప్రతిపదార్థము :- రాక్షసస్త్రియః = రాక్షసస్త్రీలు, తైలం పీత్వా = నూనెనుత్రాగి, ప్రనృత్తాః = గంతులు వేయుచున్నవారై, ప్రహసంత్యః = వికటముగా నవ్వుచున్నవారై, మహాస్వనాః = పెద్ద గోల చేయుచున్నవారై, భస్మరూక్షాయాం = బూడిద గ్రమ్మియున్న, లంకాయాం = లంకలోనికి, ప్రవిష్టాః = ప్రవేశించిరి.

ప్రనృత్తాః "అనుటకు బదులుగా" ప్రమత్తాః అని పాఠాంతరము.

తాత్పర్యము :_ మఱియు నిచ్చటి రాక్షస స్త్రీలెల్లరును తైల పానము చేయుచు, గంతులు వేయుచు, వికటహాసములు చేయుచు పెద్ద గోలతో, బూడిదమైయున్న లంకలోనికి పోవుచు కాన్పించిరి.

శ్లో॥ కుంభకర్ణాదయ శ్చేమే సర్వే రాక్షసపుంగవాః,
రక్తం నివసనం గృహ్య ప్రవిష్టా గోమయహ్రదే. 37

పదచ్ఛేదము :_ కుంభకర్ణాదయః - చ - ఇమే - సర్వే - రాక్షసపుంగవాః - రక్తం - నివసనం - గృహ్య - ప్రవిష్టాః - గోమయహ్రదే.

అన్వయక్రమము :- ఇమే కుంభకర్ణాదయః సర్వే రాక్షస పుంగవాః రక్తం నివసనం గృహ్య, గోమయహ్రదే ప్రవిష్టాః.

ప్రతిపదార్థము :_ ఇమే కుంభకర్ణాదయః = ఈ కుంభకర్ణుడు మొదలైనట్టి, సర్వే రాక్షసపుంగవాః = రాక్షసవీరులెల్లరును, రక్తం నివసనం గృహ్య = ఎఱ్ఱని వస్త్రములను ధరించి, గోమయహ్రదే ప్రవిష్టాః = పేడమడుగులోనికి దిగబడిరి.

తాత్పర్యము _: కుంభకర్ణుడు మున్నగు ఈరాక్షస శ్రేష్ఠులంద ఱను గూడ ఎఱ్ఱని చింకిగుడ్డలను కట్టుకొని, పేడతో నిండియున్న మడు గులో దిగబడిపోయిరి.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

పురుషునకు అనగా జీవాత్మకు రెండు స్థానములే గలవు. ఈలోకము, పరలోకము. మూడవది స్వప్నమను స్థానము. జీవుడు ఇహలోకము నకు పరలోకమునకు సంధిస్థానము అగు ఈ స్వప్న ప్రపంచమున నిలచి రెంటిని జూచును, భగవంతుడు వీనిని నిద్రపుచ్చునపుడు ఇతనికి మేలు కొన్నప్పుడున్న జ్ఞానమును, ఇంద్రియములను తానే గ్రహించి బాహ్యేంద్రి యముల నెల్ల నివర్తింపజేసి స్వప్న పదార్థములను వారి వారి అదృష్టము గొలది సృష్టించి యా పదార్థములను తన జ్యోతిచే ప్రకాశింపజేసి స్వప్నము నందలి ఆలోచనము తానే ప్రకాశింపచేయును. అప్పుడు జీవి స్వయం జ్యోతి యగును.

శ్లో॥ అపగచ్ఛత నశ్యధ్వం సీతా మాప స రాఘనః,
ఘాతయే త్పరమామర్షీ సర్వైస్సార్థం హి రాక్షసైః. 38

పదచ్ఛేదము :- అపగచ్ఛత - నశ్యధ్వం - సీతాం - ఆప - సః - రాఘవః - ఘాతయేత్ - పరమామర్షీ - సర్వైః- సార్థం - హి - రాక్షసైః.

అన్వయక్రమము :- అపగచ్ఛత; నశ్యధ్వం; సః రాఘవః, సీతాం ఆప; పరమామర్షీ సః సర్వైః రాక్షసైః సార్థం (యుష్మాన్) ఘాతయేత్.

ప్రతిపదార్థము :- అపగచ్ఛత = తొలగిపొండు, నశ్యధ్వం=

పొందాయి పారిసు సందిట్లున్నది - అపగచ్ఛత పశ్యధ్వం సీతా మాప్నోతి రాఘవః, ఘాతయేత్ పరమామష్షీ యుష్మాన్ సార్ధం హి రాక్షసైః.

తాత్పర్యము :- వెంటనే సీతకడనుండి మీరు తొలగిపోవుడు, లేనిచో మీరు నశించిపోయెదరు; ఆ శ్రీరాము డిప్పుడే వచ్చిసీతను గొని పోవుచున్నాడు; క్రోధము నొందిన అతడు ఇచ్చటి రాక్షసు లెల్లరితో కలిపి మిమ్ము త్వరలోనే హతమార్చును.

శ్లో॥ ప్రియాం బహుమతాం భార్యాం వనవాస మనువ్రతామ్
భర్త్సితాం తర్జితాం వాపి నానుమంస్యతి రాఘవః. 39

పదచ్ఛేదము :- ప్రియాం - బహుమతాం - భార్యాం - వనవాసం - అనువ్రతామ్, భర్త్సితాం - తర్జితాం - వా - అపి - న - అనుమంస్యతి - రాఘవః.

అన్వయక్రమము :- రాఘవః వనవాసం అనువ్రతాం, ప్రియాం, బహుమతాం భార్యాం, భర్త్సితాం, తర్జితాం వా అపి న అనుమంస్యతి.

ప్రతిపదార్థము :- రాఘవః = శ్రీరాముడు, వనవాసం అనువ్రతాం = వనవాసమును గూడ అనుమతించి అనుసరించు చున్నదియును, ప్రియాం = ఇష్టురాలును, బహుమతాం = గౌరవార్హురాలునగు, భార్యాం = భార్యయైన సీతను, భర్త్సితాం = అవమానింపబడిన దానివిగా గాని, తర్జితాం వా అపి = బెదరింపబడిన దానివిగా గాని, న అనుమంస్యతి - [illegible]

శ్లో॥ తదలం క్రూరవాక్యై ర్వ స్సాంత్వ మేవాభిధీయతామ్,
అభియాచామ వైదేహీ మేతద్ధి మమ రోచతే. 40

పదచ్ఛేదము :- తత్ - అలం - క్రూరవాక్యైః - వః - సాంత్వం - ఏవ - అభిధీయతామ్ - అభియాచామ - వైదేహీం - ఏతత్ - హి - మమ - రోచతే.

అన్వయక్రమము :- తత్, వః క్రూరవాక్యైః అలం; సాంత్వం ఏవ అభిధీయతామ్; వైదేహీం(క్షమాం)అభియాచామ; మమ ఏతత్ హి రోచతే.

ప్రతిపదార్థము :- తత్ = అందువలన, వః క్రూరవాక్యైః అలం = మీ క్రూరవచనములచే చాలును, సాంత్వం ఏవ = సామవచనమే, అభిధీయతామ్ = పలుకబడుగాక; వైదేహీం = సీతను, (క్షమాం) అభియాచామ = (అభయమును) వేడుకొందము. మమ = నాకు, ఏతత్ హి = ఇదియే, రోచతే = ఇష్టమగుచున్నది.

తాత్పర్యము :- అందుచే ఈమెను గూర్చి మీరిక క్రూరవచనములు పలుకకుడు. సామవచనములే పలుకుడు. మన మామెను అభయమును వేడుకొందము. ఇదియే నాకు నచ్చిన పద్ధతి.

శ్లో॥ యస్యా హ్యేవం విధః స్వప్నో దుఃఖితాయాం ప్రదృశ్యతే,
సా దుఃఖై ర్వివిధై ర్ముక్తా ప్రియం ప్రాప్నోత్యనుత్తమమ్.

స్వప్నః ప్రదృశ్యతే, సా, వివిధైః దుఃఖైః ముక్తా అనుత్తమం ప్రియం ప్రాప్నోతి.

ప్రతిపదార్థము :- యస్యాం దుఃఖితాయాం = ఏ వనిత దుఃఖించు చుండగా, ఏవంవిధః స్వప్నః = ఈ విధమైనట్టి స్వప్నము, ప్రదృశ్యతే = చూడబడు చున్నదో, సా-ఆ వనిత, వివిధైః దుఃఖైః= సమస్తవిధములైన దుఃఖముల చేతను, ముక్తా = విడువబడినదై, అనుత్తమం ప్రియం = సర్వశ్రేష్ఠమైన మేలును, ప్రాప్నోతి = పొందును.

తాత్పర్యము :- ఈమె ఈరీతిగా దుఃఖములలో చిక్కుకొని యుండగా నాకీరీతి స్వప్నము వచ్చినది కాబట్టి ఈమెకు నిశ్చయముగా ఈ దుఃఖముల నన్నియు తొలగి గొప్పమేలును పొందగలదు.

శ్లో॥ భర్త్సితా మపి యాచధ్వం రాక్షస్యః కిం వివక్షయా,
రాఘవా ద్ధి భయం ఘోరం రాక్షసానా ముపస్థితమ్.42

పదచ్ఛేదము :- భర్త్సితాం - అపి - యాచధ్వం - రాక్షస్యః కిం - వివక్షయా - రాఘవాత్ - హి - భయం - ఘోరం - రాక్షసానాం- ఉపస్థితమ్.

అన్వయక్రమము :-(హే) రాక్షస్యః, భర్త్సితాం అపి (సీతాం అభయం) యాచధ్వం; కిం వివక్షయాః రాక్షసానాం రాఘవాత్ ఘోరం భయం ఉపస్థితం హి.

ప్రతిపదార్థము :- (హే) రాక్షస్యః = ఓరాక్షసాంగనలారా, విషణయా కిం = మాటలతో పనియేమి? భర్త్సితాం అపి = నిందించబడి నప్పటికిని, (సీతాం-సీతను అభయం = అభయము) యాచధ్వం = వేడు కొనుడు; రాక్షసానాం = రాక్షసులకు, రాఘవాత్ = శ్రీరాముని వలన, ఘోరం భయం = దారుణమైన ప్రమాదము, ఉపస్థితం హి = వచ్చి నదిగదా.

తాత్పర్యము :- ఓరాక్షస వనితలారా! పెక్కుమాటలు చెప్ప వలసిన పనిలేదు. ఇంతవఱకు మీరు సీతను ఎంత హింసించినను, ఇప్పుడు వెంటనే ఆమెను అభయము వేడుకొనుడు. నేడు శ్రీరామునివలన రాక్ష సుల కెల్లరకును దారుణమైన మహాప్రమాదము వచ్చిపడుచున్నది.

శ్లో॥ ప్రణిపాతప్రసన్నా హి మైథిలీ జనకాత్మజా,
అల మేషా పరిత్రాతుం రాక్షస్యో మహతో భయాత్ .43

పదచ్ఛేదము :- ప్రణిపాత ప్రసన్నా - హి - మైథిలీ - జన కాత్మజా - అలం - ఏషా - పరిత్రాతుం - రాక్షస్యః - మహతః - భయాత్.

అన్వయక్రమము :- రాక్షస్యః! మైథిలీ జనకాత్మజా, ప్రణి పాత ప్రసన్నా హి: ఏషా మహతో భయాత్ (అస్మాన్) పరిత్రాతుం అలమ్.

ప్రతిపదార్థము :- రాక్షస్యః = ఓరాక్షసాంగనలారా! జన

వాసుదాసస్వామి :- 'సర్వకామప్రదాం రమ్యాం సంసారార్ణవతారిణీం, క్షిప్రప్రసాదినీం లక్ష్మీం శరణ్యా మనుచింతయేత్' సమస్త కామితములు నిచ్చునదియు, మనోజ్ఞమైనదియు, సంసార సముద్రమును దాటించునదియు, శీఘ్రముగ ననుగ్రహించునదియు అగు లక్ష్మీదేవిని శరణు జొరనర్హ మగు రక్షకురాలినిగా ధ్యానించవలెను.

తాత్పర్యము :- నమస్కార మాత్రముచేతనే ప్రసన్నురాలగు ఈజానకీదేవియే మనకు సంభవించిన నేటిమహా విపత్తు నుండి మనను కాపాడుటకు సమర్థురాలుసుడీ!.

శ్లో॥ అపి చాస్యా విశాలాక్ష్యా న కించి దుపలక్షయే,
విరూప మపి చాంగేషు సుసూక్ష్మ మపి లక్షణమ్. 44

పదచ్ఛేదము :- అపి - చ - అస్యాః - విశాలాక్ష్యాః - న - కించిత్ - ఉపలక్షయే - విరూపం - అపి - చ - అంగేషు - సుసూక్ష్మం- అపి - లక్షణమ్.

అన్వయక్రమము :- అపిచ, అస్యాః విశాలాక్ష్యాః అంగేషు కించిత్ విరూపంఅపి, సుసూక్ష్మం లక్షణంఅపి నఉపలక్షయే.

ప్రతిపదార్థము :- అపిచ=మఱియును, అస్యాః విశాలాక్ష్యాః= ఈ సుందరీమణి యొక్క, అంగేషు = అవయవములందు, కించిత్ విరూపం అపి = కొంచెము విరూపముగాని, సుసూక్ష్మం లక్షణం అపి = చిన్నదైన అశుభ లక్షణముగాని,న ఉపలక్షయే = చూడకున్నాను.

శ్లో॥ ఛాయావైగుణ్యమాత్రం తు శంకే దుఃఖ ముపస్థితమ్,
అదుఃఖార్హా మిమాం దేవీం వైహాయస ముపస్థితామ్.46

పదచ్ఛేదము :- ఛాయావైగుణ్యమాత్రం - తు - శంకే - దుఃఖం - ఉపస్థితమ్, అదుఃఖార్హాం - ఇమాం - దేవీం - వైహాయసం - ఉపస్థితామ్.

అన్వయక్రమము :- వైహాయసం ఉపస్థితాం, అదుఃఖార్హాం ఇమాం దేవీం, ఛాయావైగుణ్యమాత్రం దుఃఖం, ఉపస్థితం శంకే.

ప్రతిపదార్థము :- వైహాయసం ఉపస్థితాం = దివ్యభోగములకు అర్హమైనట్టిదియు, అదుఃఖార్హాం = దుఃఖములకు తగనిదియు నగు, ఇమాం దేవీం = ఈసీతా దేవినిగూర్చి, ఛాయావైగుణ్య మాత్రం = తేజస్సు తగ్గుట మాత్రమైన, దుఃఖం = దుఃఖమును, ఉపస్థితం = సంభవించిన దానినిగా, శంకే = ఊహించు చున్నాను.

విశేషార్థములు–వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- 'ఛాయావైగుణ్యమాత్రం' - స్నానము, అనులేపనము మున్నగునవి లేకుండుటచే శోభ లోపించుట అనిభావము. అంతియేగాని ముఖము పాలిపోవుట, కుడికన్ను అదురుట మున్నగు దుర్నిమిత్తములు, ఎవ్వియును లేవని తెలుపబడినది. వైహాయసం ఉపస్థితాం - స్వప్నమునందు కాన్పించిన రూపమును అనుసరించి అని భావము.

పదచ్ఛేదము :- అర్థసిద్ధిం - తు - వైదేహ్యాః - పశ్యామి - అహం - ఉపస్థితామ్, - రాక్షసేంద్రవినాశం -చ-విజయం రాఘవస్య-చ.

అన్వయక్రమము :- వైదేహ్యాః అర్థసిద్ధిం ఉపస్థితాం అహం పశ్యామి; రాక్షసేంద్రవినాశంచ, రాఘవస్య విజయంచ ఉపస్థితం పశ్యామి.

ప్రతిపదార్థము :- వైదేహ్యాః = సీతాదేవికి, అర్థసిద్ధిం = కార్యసిద్ధిని, ఉపస్థితాం = సంప్రాప్తించిన దానినిగా, అహం = నేను, పశ్యామి = చూచుచున్నాను, రాక్షసేంద్రవినాశం చ = రావణుని వినాశమును, రాఘవస్య విజయం చ = శ్రీరామునకు విజయమును, ఉపస్థితం= సమీపించిన దానినిగా, పశ్యామి = చూచుచున్నాను.

తాత్పర్యము :- సీతాదేవికి ఇష్టసిద్ధి సంభవింప బోవుచున్నదనియు, రావణునకు వినాశము కలుగ బోవుచున్నదనియు, శ్రీరామునకు విజయము, ప్రాప్తింప బోవుచున్నదనియు నాకు స్పష్టముగా తెలియు చున్నది.

శ్లో॥ నిమిత్తభూత మేతత్తు శ్రోతు మస్యా మహత్ప్రియమ్,
దృశ్యతే చ స్ఫురచ్చక్షుః పద్మపత్ర మివాయతమ్. 48

పదచ్ఛేదము :- నిమిత్తభూతం - ఏతత్ - తు - శ్రోతుం అస్యాః - మహత్ - ప్రియమ్ - దృశ్యతే - చ స్ఫురత్ - చక్షుః -

స్ఫురత్ దృశ్యతేచ; అస్యాః మహత్ ప్రియం శ్రోతుం ఏతత్ నిమిత్త భూతమ్.

ప్రతిపదార్థము :– పద్మపత్రం ఇవ = తామర తేకువలె, ఆయతం = విశాలమైనట్టి, అస్యాః = ఈమెయొక్క (వామం) చక్షుః = ఎడమకన్ను, స్ఫురత్ = అదురుచు, దృశ్యతే, = కనబడు చున్నది. అస్యాః = ఈమెకు, మహత్ ప్రియం = గొప్పశుభమును, శ్రోతుం = వినుటకు, ఏతత్ = ఇది, నిమిత్త భూతం = కారణభూతమై యున్నది.

తాత్పర్యము :– సీతాదేవికి త్వరలో కలుగబోవు గొప్పదైన ప్రియము వినిపించుటకు కారణభూతముగా – తామరతేకువలె విశాలమైన ఈమె ఎడమ కన్ను అదురుట కానవచ్చు చున్నది. చూడుడు.

శ్లో॥ ఈషచ్చ హృషితో వాస్యా దక్షిణాయా హ్యదక్షిణః
అకస్మాదేవ వైదేహ్యా బాహురేకః ప్రకంపతే. 49

పదచ్ఛేదము :– ఈషత్ – చ – హృషితః – వా – అస్యాః – దక్షిణాయాః – హి – అదక్షిణః – అకస్మాత్ – ఏవ – వైదేహ్యాః – బాహుః – ఏకః – ప్రకంపతే.

అన్వయక్రమము :– దక్షిణాయాః, అస్యాః వైదేహ్యాః, అదక్షిణః ఏకః బాహుః, ఈషత్‌హృషితః అకస్మాత్ ఏవ ప్రకంపతే.

ప్రతిపదార్థము :– దక్షిణాయాః = సమర్థురాలైనట్టి, అస్యాః వైదేహ్యాః = ఈసీతాదేవియొక్క, ఏకః అదక్షిణః బాహుః = ఒక్క

శ్లో॥ కరేణుహస్తప్రతిమ స్సవ్య శ్చోరు రనుత్తమః,
వేపమాన స్సూచయతి రాఘవం పురత స్స్థితమ్. 50

పదచ్ఛేదము :- కరేణుహస్తప్రతిమః - సవ్యః - చ - ఊరుః - అనుత్తమః - వేపమానః - సూచయతి - రాఘవం - పురతః - స్థితమ్.

అన్వయక్రమము :- కరేణు హస్త ప్రతిమః అనుత్తమః, (అస్యాః) సవ్యః ఊరుః చ వేపమానః (సన్) రాఘవం పురతః స్థితం సూచయతి.

ప్రతిపదార్థము :- కరేణు హస్తప్రతిమః = ఆడు ఏనుగు తొండమును బోలినట్టి, అనుత్తమః (అస్యాః) సవ్యః ఊరుః చ = సుందరమైనట్టి ఈమె ఎడమ తొడగూడ, వేపమానః (సన్) = కంపించుచున్నదై, రాఘవం = శ్రీరాముని, పురతః స్థితం = ఎదుట నిలిచియున్న వానినిగా, సూచయతి = సూచించుచున్నది.

తాత్పర్యము :- ఏనుగు తొండమును బోలిన సుందరమైన ఈమె ఎడమ తొడగూడ అదురుచు శ్రీరాముడు ఎదుటికి వచ్చి నిలచియున్నాడని తెలుపు చున్నది చూచితిరా॥.

శ్లో॥ పక్షీ చ శాఖానిలయః ప్రహృష్టః
పునః పున శ్చోత్తమ సాంత్వవాదీ,
సుస్వాగతాం వాచ ముదీరయానః

అన్వయక్రమము :- శాఖావిలయః, ప్రహృష్టః, పక్షీచ పునః పునః ఉత్తమ సాంత్వవాదీ (సన్) హృష్టః, సుస్వాగతాం వాచం ఉదీరయానః, పునః పునః చోదయతి ఇవ.

ప్రతిపదార్థము :- శాఖానిలయః = కొమ్మ నివాసముగా గలిగినట్టి, ప్రహృష్టః = సంతోషము నొందియున్నట్టి, పక్షీ చ = (ఈ) పక్షి గూడ, పునః పునః = మఱల మఱల, ఉత్తమ సాంత్వవాదీ (సన్) = శ్రేష్ఠమైన సాంత్వన వచనములు పలుకు చున్నదై, సుస్వాగతాం వాచం = ప్రియబంధువు యొక్క రాకను తెలుపునట్టి మాటను, ఉదీరయానః = పలుకుచున్నదై, హృష్టః = ఆనందము నొందినదై, పునః పునః = మఱల మఱల, చోదయతి ఇవ = ప్రోత్సహించు చున్నదివలె (నున్నది)

తాత్పర్యము :- ఈ పచ్చని చెట్టుకొమ్మపై గూటిలోనున్న ఈ పక్షికూడ మహానందముతో సీతమ్మ మనస్సునకు ఊరట కలుగునట్లుగా ఇంపుగా కూయుచు, ప్రియమైన ఆమె ఆత్మబంధువు వచ్చుచున్నాడని సూచించుచు "నీమనస్సులోని దిగులు తొలగించుకొని ఉత్సాహముగా నుండు" మని ఆమెకు ధైర్యము చెప్పుచున్నదా యన్నట్లున్నది, చూడుడు.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- ఇచ్చట పక్షియనగా గొప్పపక్షములు అనగా రెక్కలు గలది. అనగా బలమైన రెక్కలతో స్వేచ్ఛగా విహ

ప్రహృష్టః :- అచ్చటి ఫలము లారగించుటచే మిక్కిలి సంతో షముగనున్నది.

పునః పునః చ ఉత్తమ సాంత్వవాదీ :- ఉత్తరోత్తర విశేషముగా సాంత్వన వచనములు పలుకుచున్నది. అనగా దుఃఖింపకుము, నీభర్త ఇప్పుడే రాగలడు. దుఃఖింపవలసిన అవసరములేదు. అని ఓదార్చు చున్నట్లుగ నున్నది.

సుస్వాగతాం వాచం ఉదీరయాన :- ఉత్తమ బంధువు యొక్క రాకను సూచించు మాటను (సు+స్వ+ఆగతాం, వాచం- స్వ అనగా బంధు వని అర్థము) పలుకు చున్నది. నీప్రియుడు నీకంటెను అమితమైన విరహ తాపము నొందుచు త్వరలో రాబోవుచున్నాడని సూచించు చున్నది.

పునః పునః చోదయ తీవ :- నీప్రియునిరాక నిశ్చయమై యుండగా, ఏల అభ్యంగనము అలంకారము మున్నగునవి గావించుకొనవు అని సీతాదేవిని ప్రేరేపించు చున్నది వలె నున్నది.

హృష్టః- శ్రీరాముని రాకవలన కలుగు ఆనందము తాను గూడ పొందుచున్నట్లు తన శరీరము నందలి పుల కాంకురములచే, సూచించు చున్నది.

ఈ రామాయణ కావ్య ముత్తమ కావ్యము గదా! ఉత్తమ కావ్య మనగా ధ్వని ప్రధానమైన కావ్యము. ఆధ్వని పదగతము, వాక్యగ

కి నియున్న ఆచార్యుని యొక్క ప్రవృత్తి ఇచ్చట ధ్వనించు చున్నది. ఈ విషయమే ఈ కాండము యొక్క మొదటి శ్లోకమునందును తెలుపబడినది.

ఇచ్చట 'లంక' యనగా శరీరము. ఏకాక్షీ ప్రభృతులైనట్టి రాక్షసీ గణము ఇంద్రియములు. రావణ కుంభకర్ణులు అహంకార మమకారములు. ఇంద్రజిత్ ప్రభృతులు కామక్రోధ లోభమోహ మద మాత్సర్య దంభాదులు. అట్టి లంకలో బంధింపబడినది సీతారూపముగ నున్న జీవుడు. అజీవికి భగవద్ జ్ఞానమును ఉపదేశించు ఆచార్యుడే హనుమంతుడు. అట్టి ఆచార్యుని యొక్కలక్షణమే ఈశ్లోకముచే సూచింప బడుచున్నది.

పక్షియనగా భగవత్ప్రాప్తికొఱకు సాధనములైన జ్ఞాన కర్మలు అనెడి, రెండు పక్షములను వహించినవాడు.

" ఉభాభ్యామేవ పక్షాభ్యాం యథా ఖే పక్షిణాం గతిః,
తథైవ జ్ఞానకర్మభ్యాం నియతా పరమా గతిః. "

అవి ఇట్లు జ్ఞానకర్మలకు అంగాంగీభావముండుట వలన ఆచార్యుడు ఆరెండింటిని కలిగియుండ వలయును. ఇచ్చట శ్రుతి ప్రమాణము. బ్రాహ్మణా వివిదిషంతి, యజ్ఞేన దానేన తపసా అనాశకేన అనగా యజ్ఞము చేతను, దానముచేతను, ఉపవాసములచేతను, బ్రాహ్మణుడు, జ్ఞానియగు చున్నాడు. ఆచార్య శబ్దనిర్వచన మిట్లు చెప్పబడి యుండెను.

" ఆచినోతి హి శాస్త్రార్థాన్ ఆచారే స్థాపయ త్యపి, స్వయ
మాచరతే యస్మాత్, తస్మా దాచార్య ఉచ్యతే. "

నిలయ శబ్దము ఆ వేదాధ్యయన నిష్ఠను తెలుపుచున్నది. వేదపరిత్యాగముచే గొప్ప ప్రత్యవాయము కలుగునని శాస్త్రమున చెప్పబడి యున్నదిగదా।.

" అధీత మపి యో వేదం విముంచతి నరాధమః,
భ్రూణహా స తు విజ్ఞేయః వియోని మధిగచ్ఛతి. "

మఱియు శాఖానిలయః అనుటచే అ వేదార్థ విషయముల యొక్క శ్రవణ మనన నిదిధ్యాన రూపమైన అనుష్ఠానము లని గూడ చెప్పబడుచున్నది. అంతటి అనుష్ఠానము గలవాడే గురు పదమునకు అర్హుడై యుండును.

" ఆచార్యో వేదసంపన్నః విష్ణుభక్తో విమత్సరః,
మంత్రజ్ఞో మంత్రభక్త శ్చ సదా మంత్రాశ్రయ శ్శుచిః.
గురుభక్తి సమాయుక్తః పురాణజ్ఞో విశేషతః,
ఏవంలక్షణ సంపన్నో గురు రి త్యభిధీయతే. "

ప్రహృష్టః - అనగా నిత్యము సంతుష్ట హృదయుడని అర్థము. అనగా ఎల్లప్పుడును ఆనంద రూపముతో నుండి ఎల్లవేళల సేవనీయుడై యుండువాడని అర్థము.

" ఆహ్లాద శీత నేత్రాంబుః పులకీకృత గాత్రవాన్,
సదా వరగుణావిష్టో ద్రష్టవ్య స్సర్వదేహిభిః. "

పునః పునః చ ఉత్తమ సాంత్వవాదీ - ఉత్తముడనగా ఉత్తమ

' త్వం మే. ' ' ఒహం మే. ' ఇతి ? ' ' స్తత్త్రదపి ఇతి ? '

' ఇదం వేదమూల ప్రమాణాత్, '

ఏత చ్చానాదిసిద్ధా, దనుభవవిభవా. ' ' త్తర్హి సాక్రోశ ఏవ. ' ।

క్వాఒఒక్రోశః ? కస్య ? ' 'గీతాదిషు మమ విదితః' ' కో ఒత్ర

సాక్షీ ? ' ' సుధీః స్యా. ' ।

' ద్దంత ! త్వ త్పక్షపాతీ స ! ' ఇతి నృకలహే మృగ్యమధ్య స్థవ

త్త్వమ్. '॥

అని చెప్పబడిన రీతిగా భగవంతునితో మూర్ఖులైన మనుష్యులకు కలహము సంభవింపగా

"యమో వైవస్వతో రాజా య స్తవైవ హృది స్థితః, తేన చేదపి వాద స్తే మా గంగాం మా కురూన్ గమః. " అనుచు సాంత్వన వచనములతో సమ్యగ్ జ్ఞానముపదేశించువాడు గురువే.

పునః పునః అనగా కర్షకుడు ఒకప్పుడు తన కృషి ఫలించలేదను కారణమున అంతటితో విడువకుండ తనకృషిని మఱలమఱల ఎట్లు సాగించునో, అట్లే ఆచార్యుడు గూడ తన వచనమును వినకపోయినను శిష్యునకుపదేశింపక మానడు అని తెలుపబడు చున్నది. అందుచేతనే గురువు భగవంతుని కంటెను గూడ శ్రేష్ఠుడు. శ్రీకృష్ణ భగవానుడు అర్జునునకు గీత నుపదేశించి తిరిగి మఱియొక మాఱు (అశ్వమేధ పర్వమునందు) పూర్వోపదేశమును మఱచితిని, తిరిగి తెలుపుము, అని అడుగగా, నేను రెండవ మాఱు చెప్పనని శ్రీకృష్ణ పరమాత్మ తిరస్కరించెను

" నూన మశ్రద్ధధానో ఒసి, దుర్మేధా హ్యసి పాండవః. "

మఱియు సుస్వాగతాం వాచం ఉదీరయానః, అనగా ఉత్తమ

కించుట కొఱకై ప్రోత్సహించు చున్నవాడై యని అర్థము. అట్టి ప్రోత్సాహములేనిచో ఉపదేశము వ్యర్థమై పోవునుగదా. అందుచేతనే 'స్థాలిత్యే శాసితాదం' అని గురువును ప్రశంసించెదరు.

హృష్టః- అనుటచే శిష్యులకు ఉపదేశించుచు ఆ యుపదేశముచే తనకు ప్రయోజనము సిద్ధించినట్లు గురువు సంతోషించునని సూచింప బడినది.

మహేశ్వరతీర్థులు :- శాఖానిలయం ప్రవిష్టః- అనగా కొమ్మపై నున్నట్టి గూటిని చేరినది. 'ఉత్తమ సాంత్వవాదీ'- ఉత్తమమైన శాంత స్వరముతో పలుకు చున్నది. "సుస్వాగతాం వాచం ఉదీరయానః" నీకు మంగళము సంభవించిన దను మాటను పలుకు చున్నది. "పునః పునః చోదయతి" - నీకు మంగళము సంభవించినది. లేచి ఎదురేగుమని మఱల మఱల ప్రబోధించు చున్నది.

'పక్షీచ శాఖానిలయం ప్రవిష్టః' అని పాఠాంతరము.

శ్లో॥ తత స్సా హ్రీమతీ బాలా భర్తు ర్విజయహర్షితా,
అవోచ ద్యది త త్తథ్యం భవేయం శరణం హి వః. 52

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
సుందరకాండే "త్రిజటా స్వప్నో" నామ
సప్తవింశ స్సర్గః.

పదచ్ఛేదము :- తతః - సా - హ్రీమతీ - బాలా - భర్తుః - విజయహర్షితా, అవోచత్ - యది - తత్ - తథ్యం - భవేయం - శర

అన్వయక్రమము :- తతః హ్రీమతీ సా బాలా భర్తుః విజయ హర్షితా (సతీ) అవోచత్ - తత్ తథ్యం (భవేత్) యది, (అహం) వః శరణం భవేయం హి.

ప్రతిపదార్థము :- తతః = పిమ్మట, హ్రీమతీ = లజ్జాశీల యైన, సా = ఆ, బాలా = ముగ్ధయైన సీతమ్మ, భర్తుః = నాథునియొక్క విజయ హర్షితా (సతీ) = విజయమునకు ఆనందము నొందినదై, అవోచత్ = పలికెను. తత్ = ఆ స్వప్నఫలితము, తథ్యం = యథార్థమైనది. (భవేత్) యది = అయిన యెడల, (అహం) = నేను, వః = మీకు, శరణం = రక్షకురాలిని, భవేయం హి = కాగలను జుడీ.

తాత్పర్యము :- త్రిజట తెలిపిన స్వప్నవృత్తాంతమును విని సీతమ్మ తన సహజమైన లజ్జా స్వభావముచే వంచికొని యున్న తలను ఎత్తకుండగనే తన ప్రాణనాథునికి కలుగబోవు విజయమునకు ఆనందము నొంది ఆ రాక్షసాంగలను జూచి ఈస్వప్న ఫలితము సిద్ధించినప్పుడు మీకు ఎట్టి హాని కలుగకుండ రక్షణము కలిగించెదను జుడే అని అభయవచనము పలికెను.

సూచన :- ఈ చివరి శ్లోకము కొన్ని ప్రతులలో మాత్రమే కానవచ్చుచున్నది.

ఇది శ్రీమద్వాల్మీకి రామాయణము నందలి

శ్రీరామ శరణగురుభ్యో నమః

అష్టావింశస్సర్గః

శ్లో॥ సా రాక్షసేంద్రస్య వచో నిశమ్య
తద్రావణ స్యాప్రియ మప్రియార్తా
సీతా విత్రాస యథా వనాంతే,
సింహాభిపన్నా గజ రాజకన్యా. 1

పదచ్ఛేదము :- సా - రాక్షసేంద్రస్య - వచః - నిశమ్య - తత్ - రావణస్య - అప్రియం - అప్రియార్తా - సీతా - విత్రాస - యథా - వనాంతే - సింహాభిపన్నా - గజరాజకన్యా.

అన్వయక్రమము :- అప్రియార్తా సా సీతా రాక్షసేంద్రస్య రావణస్య తత్ అప్రియం వచః నిశమ్య, వనాంతే, సింహాభిపన్నా గజ రాజకన్యాయథా విత్రాస.

ప్రతిపదార్థము :- అప్రియార్తా సా = అప్రియ (సంఘటన) ములచే వ్యథ నొందియున్న, సా సీతా = ఆ సీతాదేవి, రాక్షసేంద్రస్య= రాక్షసరాజైన, రావణస్య = రావణుని యొక్క, తత్ అప్రియం వచః = ఆ దారుణమైన మాటను, నిశమ్య = విని, వనాంతే=అరణ్య మధ్యమున, సింహాభిపన్నా = సింహముచే పటబడిన, గజరాజకన్యా

గా. శిరోమణి :- త్రిజటాస్వప్న వృత్తాంతమును విని, కొంత యూరట చెంది నప్పటికిని, అంతకు పూర్వము రావణుడు దారుణముగా పలికినమాటలు, జ్ఞాపకము వచ్చుటచే కలిగిన దుఃఖముతో సీత ఇట్లు విల పించు చున్నదని కవి హృదయము.

తాత్పర్యము :- రాక్షస రాజైన రావణుని దారుణ వచనము లను విని సీతాదేవి యా దుఃఖముచే వివశురాలై, అడవినడుమ సింహము వకు చిక్కిన గజరాజ వదువువలె, అమితమైన భీతినొందెను.

శ్లో॥ సా రాక్షసీమధ్యగతా చ భీరు,
వ్వాగ్భి ర్భృశం రావణతర్జితా చ,
కాంతారమధ్యే విజనే విసృష్టా,
బా లేవ కన్యా విలలాప సీతా. 2

పదచ్ఛేదము :- సా - రాక్షసీ మధ్యగతా - చ - భీరుః - వాగ్భిః - భృశం - రావణతర్జితా - చ - కాంతారమధ్యే - విజనే-విసృష్టా- బాలా - ఇవ - కన్యా - విలలాప - సీతా.

అన్వయక్రమము :- రాక్షసీ మధ్యగతా, వాగ్భిః భృశం రావణతర్జితాచ, భీరుః సాసీతా, విజనే కాంతారమధ్యే విసృష్టా బాలా కన్యా ఇవ, విలలాప.

విసృష్టా, = విడిచి పెట్టబడినట్టి, బాలా కన్యా ఇవ = చిన్న ఆడుపిల్లవలె, విలలాప = శోకించెను.

విశేషార్థములు -- వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- విసృష్టా బాలా కన్యా ఇవ - మహా దుర్భిక్షము ఏర్పడి, అక్షోభను భరింప జాలక కన్నబిడ్డను అడవిలో విడిచి పెట్టినప్పుడు తటస్థించిన ఆ బిడ్డ యొక్క స్థితిని ఇచ్చట స్మరింపు కొనవలెను. (అనగా అక్రమ సంతానమైనట్టి బిడ్డ కాదని భావము)

తాత్పర్యము :- క్రూరులైన రాక్షసీగణము మధ్యనుండి దారుణములైన రావణుని మాటలచే గుండె చెదిరిపోయి యున్న సీతాదేవి ధైర్యమును గోల్పోయి, నిర్జనారణ్యము నందు పరిత్యజింపబడిన పసిబిడ్డవలె విలపించు చుండెను.

శ్లో॥ సత్యం బ తేదం ప్రవదంతి లోకే
నాకాల మృత్యు ర్భవ తీతి సంతః,
య త్రాహ మేవం పరిభ ర్త్స్యమానా
జీవామి కించి త్క్షణ మ ప్యపుణ్యా. 3

పదచ్ఛేదము :- సత్యం - బత - ఇదం - ప్రవదంతి - లోకే - న - అకాలమృత్యుః - భవతి - ఇతి - సంతః - యత్ర - అహం - ఏవం - పరిభ ర్త్స్యమానా - జీవామి - కించిత్ - క్షణం - అపి - అపుణ్యా.

ప్రతిపదార్థము :- యత్ర = ఏకారణమున, ఏవం = ఈరీతిగా పరిభర్త్స్యమానా = బెదరింపబడుచు, అపుణ్యా = పుణ్యహీనురాలవైన, అహం = నేను, క్షణ మపి = క్షణకాలమైనను, కించిత్ = కొన ఊపిరితో, జీవామి = బ్రతికి యున్నానో, తత్ర = అకారణమున, బత = అయ్యో, లోకే = లోకమున, అకాలమృత్యుః = కాలము రాకుండగా మరణము, న భవతి = సంభవింపదు. ఇతి = అని, సంతః = పెద్దలు, యత్ ప్రవదన్తి = ఏ మాటను పలుకుచున్నారో, ఇదం తత్ = ఇయ్యది, సత్యం = యథార్థము.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

రా. శిరోమణి :- అపుణ్యా = స్నానాదుల అభావముచే శుద్ధిహీనవై యున్నానని సీతమ్మ భావము.

గోవిందరాజీయము :- కించిత్ జీవామి - కుత్సితమైన జీవితమును భరించు చున్నానని భావము.

తాత్పర్యము :- దుష్టుడైన రావణునిచే అవాచ్యములైన దుర్వచనములకు గురియగుచు, నాపుణ్య విశేష మేమియును ఫలింపక ఇట్లు ప్రాణములతో ఇంత కాలము నిలచి యున్నాననగా, "కాలము తటస్థింపనిదే మరణము ఎవ్వరికిని సంభవింప"దను పెద్దలమాట పరమ సత్యము గదా!

శ్లో॥ సుఖా ద్విహీనం బహుదుఃఖపూర్ణ

పదచ్ఛేదము :– సుఖాత్ – విహీనం – బహుదుఃఖ పూర్ణం – ఇదం – తు – నూనం – హృదయం – స్థిరం – మే – విశీర్యతే – యత్ – న – సహస్రధా – అద్య – వజ్రాహతం – శృంగం – ఇవ – అచలస్య.

అన్వయక్రమము :– సుఖాత్ విహీనం, బహుదుఃఖ పూర్ణం ఇదంమే హృదయం, వజ్రాహతం అచలస్య శృంగం ఇవ సహస్రధా యత్ న విశీర్యతే, తత్ నూనం ఇదం స్థిరమ్.

ప్రతిపదార్థము :– సుఖాత్ = సుఖమునుండి, విహీనం = తొలగినదియు, బహుదుఃఖపూర్ణం = పెక్కుదుఃఖములతో నిండినదియు నగు, మే = నాయొక్క, ఇదం హృదయం = ఈ గుండె, వజ్రాహతం = వజ్రాయుధముచే ప్రహరింపబడిన, అచలస్య = పర్వతముయొక్క, శృంగం ఇవ = శిఖరమువలె, సహస్రధా = వేయి తునుకలుగా, యత్ = ఏకారణమున, న విశీర్యతే = ఖండములు గాకున్నదో, తత్ = అకారణమున, నూనం = నిశ్చయముగా, ఇదం = ఈ గుండె, స్థిరం = కఠినమైనది.

విశేషార్థములు – వ్యాఖ్యాతల అభిప్రాయములు

రా. శిరోమణి :– స్థిరమ్ – ఆ శైల శిఖరము కంటెను గూడ కఠోరమైనదని భావము.

తాత్పర్యము:– సుఖములకు దూరమై, బహువిధములగు దుఃఖ

మలం ద్విజ మంత్రమి వాద్విజాయ.

పదచ్ఛేదము :- న - ఏవ - అస్తి - దోషం - మమ - నూనం - అత్ర - వధ్యా - అహం - అస్య - అప్రియదర్శనస్య - భావం- న - చ - అస్య - అహం - అనుప్రదాతుం - అలం - ద్విజః - మంత్రం - ఇవ - అద్విజాయ.

అన్వయక్రమము :- అప్రియదర్శనస్య అస్య అహం వధ్యా: అత్ర మమదోషం నూనం నైవ అస్తి; ద్విజః అద్విజాయ మంత్రం అనుప్రదాతుం ఇవ, అహం అస్య భావం అనుప్రదాతుం న అలమ్.

ప్రతిపదార్థము :- అప్రియదర్శనస్య = అసహ్య రూపము కలిగినట్టి, అస్య = ఈ రావణునకు, అహం = నేను, వధ్యా = వధింపబడవలసిన దాననే, అత్ర = ఇప్పటున, (అనగా ఆత్మహత్యయందు), మమ = నాకు, దోషం = దోషము, నైవ అస్తి = ఎంతమాత్రములేదు, ద్విజః = బ్రాహ్మణుడు, అద్విజాయ = బ్రాహ్మణేతరునకు, మంత్రం= మంత్రమును, అనుప్రదాతుం ఇవ = ఇచ్చుటకువలె, అహం = నేను, అస్య = ఈ రావణునకు, భావం = మనస్సును, అనుప్రదాతుం = ఇచ్చుటకు, న అలం = సమర్థు రాలనుగాను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- వధ్యా అహం అస్య - నై వా స్తి నూనం మమ దోష మత్ర - నేను ప్రాణత్యాగముచేసినను, నాకు ఆత్మ హత్యాదోషము లేదు. రావణుని చేతనైనను నాకు దుర్మరణమే సంభవింపనున్నదిగదా!

ధర్మశాస్త్రములు ఆత్మహత్య చేసికొన్న వానికిని, బ్రాహ్మణునిచే చంప బడిన వానికిని, సమానముగనే దహనాది సంస్కారములకు అర్హతలేదని వక్కాణించు చున్నవి. అందుచే తన ప్రాణత్యాగముతో అతిప్రధానమైన పాతివ్రత్య రక్షణము చేసికొనుటయే సర్వదోష పరిహారమని సీతాదేవి భావము.

గోవిందరాజీయము :- అహం అస్య భావం ప్రదాతుం న అలం - నాహృదయము ఏనాధో శ్రీరామునకు వశమై పోయియున్నది. అతని సొత్తుగా నున్న నామనస్సును వేఱొకనికి ఈయగల్గుట ఎట్లు సాధ్య మగు నని సీతాదేవి భావము.

వాసుదాసస్వామి :- ఒక ఋషీశ్వరుడు శూద్రునకొకనికి వైదిక విధానముగ పైతృకకర్మము తెలిపి వానిచే నట్లు చేయించి, రాజ పురోహితుడుగా బుట్టినట్లు భారతము-అనుశాసన పర్వమున గలదు. కాని ఈశాస్త్రము ముముక్షువునకు భగవన్మంత్రము నుపదేశించుటను నిషేధింపదు. ఏలన - భక్తిప్రపత్తి పర్గమున మోక్షమున కందరు అధి కారులే. ఒక్క-వైదిక కర్మములందు మాత్రము శూద్రున కధికారము లేదు. కావున వాని విధానము మాత్రము చెప్పరాదని భావము.

తాత్పర్యము :- ఈ దుర్మార్గుడు ఎట్లయినను నన్ను చంప గలడు. ఈ నీచుని చేతిలో మృతికంటె ఆత్మహత్య ఎక్కువ దోషావహ మైనది గాదు. ద్విజేతరునకు వేదమంత్రమును ఉపదేశించుట యోగ్యము కానట్లు నేనునా మనస్సును ఈదుర్మార్గున కిచ్చుటమాత్రము సాధ్యముకాదు.

పదచ్ఛేదము :– నూనం - మమ - అంగాని - అచిరాత్ - అనార్యః - శస్త్రైః - శితైః - ఛేత్స్యతి - రాక్షసేంద్రః - తస్మిన్ - అనాగచ్ఛతి - లోకనాధే - గర్భస్థజంతోః - ఇవ - శల్యకృంతః.

అన్వయక్రమము :– లోకనాధే తస్మిన్ అనాగచ్ఛతి సతి, శల్యకృంతః గర్భస్థజంతోః అంగాని ఇవ, అనార్యః రాక్షసేంద్రః, అచిరాత్ శితైః శస్త్రైః మమ అంగాని నూనం ఛేత్స్యతి.

ప్రతిపదార్థము :– లోకనాధే తస్మిన్ = జగత్ప్రభువైన ఆ శ్రీరాముడు, అనాగచ్ఛతి = రాకున్నయెడ, అనార్యః = దుర్మార్గుడైన, రాక్షసేంద్రః = రావణుడు, శల్యకృంతః = శస్త్ర చికిత్సకుడు. గర్భస్థ జంతోః అంగాని ఇవ = గర్భములోని శిశువుయొక్క అవయవములను వలె, మమ = నాయొక్క, అంగాని =అవయవములను, నూనం = నిశ్చయముగా; అచిరాత్ = శీఘ్రముగనే, శితైః = వాడియైన. శస్త్రైః = శస్త్రములచే, ఛేత్స్యతి = ఖండించును.

తాత్పర్యము :– లోకరక్షకుడైన శ్రీరాముడు గడువు ముగియక ముందు రాని యెడల ఈదుర్మార్గుడు, మరణించిన గర్భస్థ శిశువును వెలికి తీయుటకు శస్త్రచికిత్సకుడు దానిని ఖండ ఖండములు చేయునట్లుగా, నా అవయవములను తప్పక ముక్కలుగా ఖండించి తీరును.

శ్లో॥ దుఃఖం బ తేదం మమ దుఃఖితాయా
మాసౌ చిరా యాధిగమిష్యతో ద్వౌ,

... - నిశాంతే - రాజాపరాధాత్ - ఇవ - తస్కరస్య.

అన్వయక్రమము :- బత! ఇదం దుఃఖం; రాజాపరాధాత్ బద్ధస్య, తథా నిశాంతే వధ్యస్య తస్కరస్య ఇవ, చిరాయ దుఃఖితాయాః మమ ద్వౌ మాసౌ అధిగమిష్యతః.

ప్రతిపదార్థము :- బత = అయ్యో! ఇదం = ఇది, దుఃఖం = సంతాపకరమైనది, రాజాపరాధాత్ = రాజద్రోహమను అపరాధము వలన బద్ధస్య = బంధింప బడినట్టియు, తథా = అట్లు, నిశాంతే వధ్యస్య = తెల్లవారగనే చంపబడవలసి యున్నట్టియు, తస్కరస్య ఇవ = దొంగ వానికివలె చిరాయ = చిరకాలము, దుఃఖితాయాః = దుఃఖించి యున్నట్టి, మమ = నాకు, ద్వౌ మాసౌ = రెండు నెలలును, అధిగమిష్యతః = సమీపించు చున్నవి.

తాత్పర్యము :- రాజద్రోహమను అపరాధమునకు బంధించి తెల్లవారగనే వధింపవలసియున్న చోరునకువలె చిరకాలము దుఃఖించి యున్ననాకు మిగిలిన ఈ రెండు నెలలును త్వరలోనే గడచిపోవునుగదా! ఆ తరువాతి విషయ మూహించిన ఎంత ఘోరముగా నుండును.

శ్లో॥ హా రామ హా లక్ష్మణ హా సుమిత్రే
హా రామమాత స్సహ మే జనన్యా,
ఏషా విపద్యా మ్యహ మల్పభాగ్యా
మహార్ణవే నౌ రివ మూఢవాతా. 8

పదచ్ఛేదము :- హా రామ ...

ప్రతిపదార్థము :_ హా రామ = అయ్యో శ్రీరామా ! హా లక్ష్మణ = అయ్యోలక్ష్మణా, హా సుమిత్రే = అయ్యో సుమిత్రా ! హే జనన్యా సహ = నాతల్లితో గూడిన, హా రామమాతః = అయ్యో రాముని తల్లివైన ఓ కౌసల్యా దేవీ! మహార్ణవే = నట్టనడి సముద్రమున, మూఢ వాతా = పెనుగాలి కలిగియున్న, నౌః ఇవ = ఓడవలె, అల్పభాగ్యా = భాగ్యహీను రాలనై నట్టి, ఏషా అహం = ఈ నేను, విపద్యామి = నశించి పోవుచున్నాను.

తాత్పర్యము :_ అయ్యో శ్రీరామచంద్రా! హా లక్ష్మణా! హా సుమిత్రా! అయ్యో ! నాకన్నతల్లీ! శ్రీరామ జననివైన ఓ కౌసల్యా ! నట్టనడిసముద్రమున పెనుతుఫానులో చిక్కుకొన్న నౌకవలె మీకెల్లరకును దూరమైన ఇచ్చట నేను ఈరీతిగా అంతరించి పోవుచున్నాను జుడీ!

శ్లో॥ తరస్వినౌ ధారయతా మృగస్య
సత్త్వేన రూపం మనుజేంద్రపుత్రౌ.
నూనం విశస్తౌ మమ కారణాత్తౌ
సింహర్షభౌ ద్వా వివ వైద్యుతేన. 9

పదచ్ఛేదము :_ తరస్వినౌ - ధారయతా - మృగస్య - సత్త్వేన - రూపం - మనుజేంద్రపుత్రౌ - నూనం - విశస్తౌ - మమ - కారణాత్ - తౌ - సింహర్షభౌ - ద్వౌ - ఇవ - వైద్యుతేన.

అన్వయక్రమము :_ మృగస్య రూపం ధారయతా సత్త్వేన

ప్రతిపదార్థము :— మృగస్య = లేడియొక్క, రూపం = రూపమును, ధారయతా = ధరించినట్టి, సత్త్వేన = ప్రాణిచే, వైద్యుతేన = పిడుగుచేత, ద్వౌ సింహర్షభౌ ఇవ = రెండు సింహ వృషభములవలె, తరస్వినౌ = ప్రతాపవంతులైన, తౌ మనుజేంద్రపుత్రౌ = ఆ రాజకుమారులిరువురును, మమ కారణాత్ = నామూలముననే, నూనం = నిశ్చయముగా, విశస్తౌ = వధింపబడిరి.

విశేషార్థములు — వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :— ద్వౌ సింహర్షభౌ ఇవ - రెండు సింహములవలెను, రెండు వృషభముల వలెను.

రా. శిరోమణి :— సింహర్షభౌ - రెండు శ్రేష్ఠములైన సింహములవలె.

తాత్పర్యము :— పెద్దపిడుగు పాటుచే హతమారిన సింహముల జంటవలెను, వృషభముల జంటవలెను, మహావీరులైన ఈరాజకుమారులిరువురును దుష్టమైన నాకోరిక కారణముగా, లేడిరూపమును ధరించి వచ్చిన ఒకానొక దుష్టసత్త్వము చేతిలో చనిపోయిరి. ఇదే యథార్థము.

శ్లో॥ నూనం స కాలో మృగరూపధారీ,
మా మల్పభాగ్యాం లులుభే తదానీమ్,
య త్రార్యపుత్రం విససర్జ మూఢా,

పదచ్ఛేదము :- నూనం - సః - కాలః - మృగ రూపధారీ - మాం - అల్పభాగ్యాం లులుభే - తదానీం - యత్ర - ఆర్యపుత్రం - విససర్జ - మూఢా - రామానుజం - లక్ష్మణ పూర్వజం - చ.

అన్వయక్రమము :- యత్ర అహం రామానుజం ఆర్యపుత్రం లక్ష్మణ పూర్వజంచ మూఢా విససర్జ, తదానీం నూనం కాలః మృగ రూపధారీ సన్ అల్పభాగ్యాం మాం లులుభే.

ప్రతిపదార్థము :- యత్ర = ఎప్పుడు, ఆర్యపుత్రం = నా భర్తయును, లక్ష్మణపూర్వజం = లక్ష్మణుని అన్నయునైనట్టి శ్రీరాముని, రామానుజంచ = రామునికి ప్రియుడైన తమ్ముడగు లక్ష్మణుని, మూఢా = మూర్ఖురాలనై, విససర్జ = పంపి వేసియుంటినో, తదానీం = ఆసమయమున, కాలః = యమధర్మరాజే, సః మృగరూపధారీసన్ = ఆ లేడి రూపమును ధరించినవాడై, నూనం = నిశ్చయముగా, అల్పభాగ్యాం = భాగ్యహీనురాలనైనట్టి, మాం = నన్ను, లులుభే = లోభపెట్టెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- రామానుజం లక్ష్మణ పూర్వజంచ - బాల్యము నుండియు పరమస్నేహముతో నుండుటచేతను ఒకరిని బోలి ఒకరుండుట చేతను, రామలక్ష్మణులకు ఉపర్యాయ పదములు ఇట సరసముగ వాడబడినవి.

వారిని వాల్మీకి పరస్పరస్య సదృశౌ - అని పూర్వమే వర్ణించియుండెను.

శ్లో॥ హా రామ సత్యవ్రత దీర్ఘబాహో
హా పూర్ణ చంద్రప్రతిమాన వక్త్ర,
హా జీవలోకస్య హితః ప్రియ శ్చ
వధ్యాం న మాం వేత్సి హి రాక్షసానామ్. 11

పదచ్ఛేదము :- హా - రామ - సత్యవ్రత - దీర్ఘబాహో - హా - పూర్ణచంద్రప్రతిమానవక్త్ర - హా - జీవలోకస్య - హితః - ప్రియః - చ - వధ్యాం - న - మాం - వేత్సి - హి - రాక్షసానామ్.

అన్వయక్రమము :- సుగమము.

ప్రతిపదార్థము :- హా రామ=అయ్యో శ్రీరామా!, సత్యవ్రత= సత్యవాక్యపరిపాలకుడా!, దీర్ఘబాహో = మహావీరలక్షణ సంయుతుడా, హా పూర్ణ చంద్రప్రతి మానవక్త్ర = అయ్యో! నిండు చందురుని బోలిన ముఖము గలవాడా! హా జీవ!= అయ్యో నాప్రాణమా! లోకస్య = జగత్తునకు, హితః = శ్రేయస్సును గూర్చువాడవును, ప్రియ శ్చ = ప్రియమైన వాడవునగు, త్వం = నీవు, రాక్షసానాం = రాక్షసులకు, వధ్యాం = వధ్యురాలనుగా నున్న, మాం = నన్నుగూర్చి, న వేత్సి హి = ఎఱుగకున్నావుగదా!.

తాత్పర్యము :- అయ్యో! శ్రీరామచంద్రా! సత్య పాలకుడా! మహావీరుడా! పూర్ణచంద్ర సన్నిభ సుందర వదనార విందుడా!

శ్లో॥ అనన్యదైవత్వ మియం క్షమా చ
భూమౌ చ శయ్యా నియమ శ్చ ధర్మే,
పతివ్రతాత్వం విఫలం మ మేదం,
కృతం కృతఘ్నే ష్వివ మానుషాణామ్. 12

పదచ్ఛేదము :- అనన్యదైవత్వం - ఇయం - క్షమా - చ - భూమౌ - చ - శయ్యా - నియమః - చ - ధర్మే, పతివ్రతాత్వం - విఫలం - మమ - ఇదం - కృతం - కృతఘ్నేషు - ఇవ - మానుషాణాం.

అన్వయక్రమము :- సుగమము.

ప్రతిపదార్థము :- కృతఘ్నేషు = చేసినమేలు మఱచు దుష్టులయందు, మానుషాణాం = మానవులయొక్క, కృతం ఇవ = ఉపకారము వలె, మమ = నాయొక్క, ఇదం = ఈ, అనన్యదైవత్వం = భర్తపై ఏకైక దైవత్వ భావమును, ఇయం = ఈ, క్షమాచ = కష్టసహనమును, భూమౌ = భూతలమందు, శయ్యా చ = శయనమును, ధర్మే = ధర్మమునందు, నియమః చ = నియమమును, ఇదం = ఈ, పతివ్రతాత్వం చ = పాతివ్రత్య ధర్మమును, విఫలం = వ్యర్థము.

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- 'ధర్మో రక్షతి రక్షితః' = అను నిర్వివాదమైన సత్యము నాయెడల నిష్ఫలమైనది. నా క్షమాగుణము అనగా శాపముచే శత్రువులను సంహరించునట్టి శక్తియున్నను దానిని వినియోగింపక కష్టములను సహించుచున్న నాఓర్పు నిష్ఫలమైనది.

గోవిందరాజీయము :- 'ధర్మో నియమః చ' - రక్షకత్వ ధర్మము (బాధ్యత) శ్రీరాముని యందేగలదని, అతని అనుజ్ఞలేనిదే ఆత్మ రక్షణ ప్రయత్నము గూడ అధర్మమే యగునని సీతమ్మ రావణుడు పెట్టు చున్న బాధలను సహించెనేగాని ప్రతీ కారమునకు పూనుకొనలేదు. ఈ విషయమే 'న త్వాం కుర్మి దశగ్రీవ భస్మ భస్మార్హతేజసా' అని రావణు నితో పలికియున్నది గదా!.

వాసుదాసస్వామి :- "అనన్యదైవత్వం, పతివ్రతాత్వం" - భక్తుడు, ప్రపన్నుడు, పతివ్రత - ఈముగ్గురును సమానులు. కావున పతి వ్రతయైనసీతమ్మ భావమిట్లున్నది." నాథా! నీయందునేను ఏకభక్తిగల దాన నగుటచేతనే నీవు నారాయణపూజ చేయునప్పుడు నేను నీసహాయురాలుగా నుండి కావలసినవి అందిచ్చు చుంటినేగాని నారాయణునందుగూడ దైవబుద్ధి నుంచి యర్చించిన దానను కాదుగదా!

'ఏకభక్తి ర్విశిష్యతే.' 'అనన్యా శ్చింతయంతో మాం' అనన్యచేతా స్సతతం, అనన్యభాక్, అనన్యమనసః, అనన్యయోగేన'ఇత్యాది భగవద్గీతా వాక్యము లిచట అనుసంధించు కొనవలెను.

తాత్పర్యము :- చేసినమేలు మఱచునట్టి దుర్మార్గుల యెడల కావించిన ఉపకారమువలె, నాభర్తృసేవ, నా సహన శీలము, నా నియమ పాలనము, నాధర్మాచరణము, నా పాతివ్రత్యము, సర్వము నేడు విఫల మయ్యెనుగదా!.

అన్వయక్రమము :- త్వయా సంగమనే నిరాశా, హీనా, కృశా, వివర్ణా, యా అహం త్వాం నపశ్యామి, (తయా) మయా చరితః అయంధర్మః మోఘఃహి: తథా (మమ) ఇదం ఏకపత్నీత్వం నిరర్థకమే.

ప్రతిపదార్థము :- త్వయా = నీతోడ, సంగమనే = కలసికొనుట యందు, నిరాశా = ఆశలేనిదాననై, హీనా = భాగ్యహీనురాలనై, కృశా = కృశించినదాననై, వివర్ణా = దీనురాలనైయున్న, (యా) అహం=(ఏ)నేను, త్వాం=నిన్ను, న పశ్యామి=చూడలేక పోవుచున్నానో, (తయా) మయా = (అట్టి) నాచేత, చరితః = ఆచరింప బడినట్టి, అయం ధర్మః = ఈ ధర్మము, మోఘః హి = వ్యర్థమే గదా: తథా = అట్లే, ఇదం ఏకపత్నీత్వం = ఈపాతివ్రత్య ధర్మము, నిరర్థకం = వ్యర్థము.

తాత్పర్యము :- నీకు దూరమై, నిన్ను కలిసికొను ఆశలేనిదాననై, కృశించి దైన్యముతో నిన్ను గనలేకున్నట్టి నేను చేసిన ధర్మమంతయును వ్యర్థమైనదిగదా: నా పాతివ్రత్య విశేషము గూడ నిరర్థకమేయైనది గదా:

శ్లో॥ పితు ర్నిదేశం నియమేన కృత్వా
వనా న్నివృత్త శ్చరితవ్రతశ్చ,
స్త్రీభి స్తు మన్యే విపులేక్షణాభి,
స్త్వం రంస్యసే వీతభయః కృతార్థః. 14

పదచ్ఛేదము :- పితుః - నిదేశం - నియమేన - కృత్వా - వనాత్ - నివృత్తః - చరితవ్రతః - చ - స్త్రీభిః - తు - మన్యే - విపులేక్షణాభిః - త్వం - రంస్యసే - వీతభయః - కృతార్థః.

అన్వయక్రమము :- నియమేన పితుః నిదేశం కృత్వా, చరితవ్రతః, వనాత్ నివృత్తః త్వం కృతార్థః, వీతభయః చ సన్, విపులేక్షణాభిః స్త్రీభిః రంస్యసే ఇతి మన్యే.

ప్రతిపదార్థము :- నియమేన = నియమముతో, పితుః = తండ్రి యొక్క, నిదేశం = ఆజ్ఞను, కృత్వా = పాలించి, చరితవ్రతః = నెఱవేర్చు కొన్న నియమ పాలనము గలవాడవై, వనాత్ = అరణ్యము నుండి, నివృత్తః = వెనుకకు వెళ్ళినవాడవై, కృతార్థః = చరితార్థుడవును, వీతభయః చ (సన్) = భయముతొలగిన వాడవు నగుచు, త్వం = నీవు, విపులేక్షణాభిః = పెద్దకన్నులు గలిగినట్టి, స్త్రీభిః = కాంతలతో, రంస్యసే = క్రీడింపగలవు. ఇతి = అని, మన్యే = తలంచుచున్నాను.

తాత్పర్యము :- నీ తండ్రి ఆజ్ఞను యథావిధిగా నెఱవేర్చి కృత కృత్యుడవై అరణ్యము నుండి మఱలి అయోధ్యకు చేరుకొని తల పెట్టిన కార్యమును సాధించిన సంతోషముతోడను, తొలగిన శత్రు భయముతోడను నిన్నుకామించు పెక్కుసుంది కాంతలను చేరదీసి నీవు స్వేచ్ఛగా విహరింప గలవు గదా! అనినేను తలచుచున్నాను.

శ్లో॥ అహం తు [illegible]

అన్వయక్రమము :- హేరామ! త్వయి జాతకామా అహం వినాశాయ త్వయి నిబద్ధభావా, తపశ్చ, వ్రతంచ మోఘం చరిత్వా. అల్పభాగ్యా జీవితం త్యక్ష్యామి; మాం ధిక్.

ప్రతిపదార్థము :- హేరామ = ఓరామా! త్వయి = నీయందు, జాతకామా = జనించిన ప్రేమగలదాననై, వినాశాయ = నాశము కొఱకు, త్వయి = నీయందు, చిరం = చిరకాలము, నిబద్ధభావా = లగ్నమైనట్టి హృదయము గలదాననై, మోఘం = వ్యర్థమైన, తపః = తపస్సును, వ్రతంచ = వ్రతమును, చరిత్వా = ఆచరించి, అల్పభాగ్యా = క్షీణభాగ్యురాలనై, జీవితం = ప్రాణమును, త్యక్ష్యామి = విడిచెదను. మాం = నన్నుగూర్చి, ధిక్ = నిందయగు గాక!

విశేషార్థములు – వ్యాఖ్యాతల అభిప్రాయములు

వాసుదాసస్వామి :- ఇందు చెప్పబడిన వన్నియు పరమభక్తులయు, ప్రపన్నులయు కృత్యములు. ఏకదేవోపాస్తి గలవాడైన భక్తుడు భగవచ్చరిత్రములు తప్ప వేఱు లౌకిక వార్తలు వినరాదు. ఇతరదేహసుఖములు కోరరాదు. రక్షకుడు భగవంతుడే యని దృఢవిశ్వాసము గలిగి, తన యోగక్షేమములకై తానుగా ప్రయత్నించరాదు.

తాత్పర్యము :- ఓరామా! నేను నిన్ను ప్రేమించిన దాననై నీయందే హృదయమును నిల్పుకొని చిరకాలము గడిపి చివరకు వినాశము తెచ్చుకొని వ్యర్థమైన తపస్సును, వ్రతమును గావించుచు భాగ్యహీనురా

లనై చిపర కిట్లు ప్రాణమును గోల్పోవుచున్నాను. ఇట్టి నే నెంత నిర్భాగ్య రాలనో గదా!

శ్లో॥ సా జీవితం క్షిప్ర మహం త్యజేయం
విషేణ శస్త్రేణ శితేన వా పి,
విషస్య దాతా న హి మే ౾ స్తి కశ్చి
చ్ఛస్త్రస్య వా వేశ్మని రాక్షసస్య. 16

పదచ్ఛేదము :- సా - జీవితం - క్షిప్రం - అహం - త్యజే యం - విషేణ - శస్త్రేణ - శితేన - వా - అపి - విషస్య - దాతా-న- హి - మే - అస్తి - కశ్చిత్ - శస్త్రస్య - వా - వేశ్మని - రాక్షసస్య.॥

అన్వయక్రమము :- సా అహం క్షిప్రం విషేణ, శితేన శస్త్రేణ వా అపి జీవితం త్యజేయం, రాక్షసస్య వేశ్మని మే విషస్య, శస్త్ర స్యవా దాతా కశ్చిత్ నాస్తిహి.

ప్రతిపదార్థము :- సా అహం = అట్టి నేను, విషేణ = విష ముచేతగాని, శితేన = వాడియైన, శస్త్రేణ వా అపి = ఆయుధము చేత గాని, క్షిప్రం = శీఘ్రముగా, జీవితం = జీవితమును, త్యజేయం = విడిచి పెట్టెదను, రాక్షసస్య = (ఆ) రాక్షసుని యొక్క, వేశ్మని = భవనమునందు, మే = నాకు, విషస్య = విషము యొక్క-గాని, శస్త్రస్య వా = శస్త్రము యొక్క-గాని, దాతా = ఇచ్చువాడు, కశ్చిత్ = ఎవ్వడును, న అస్తి హి = లేడు గదా!

మునందు నాకింత విషము నిచ్చువాడు గాని, ఏఖడ్గమునైన నొసగు వాడు గాని ఎవ్వడును లేడు గదా.

శ్లో॥ ఇ తీ వ దేవీ బహుధా విలప్య
సర్వాత్మనా రామ మనుస్మరంతీ,
ప్రవేపమానా పరిశుష్క-వక్త్రా
నగో త్తమం పుష్పిత మాససాద. 17

పదచ్ఛేదము :- ఇతి - ఇవ - దేవీ - బహుధా - విలప్య - సర్వాత్మనా - రామం - అనుస్మరంతీ - ప్రవేపమానా -పరిశుష్కవ క్త్రా- నగో త్తమం - పుష్పితం - అససాద.

అన్వయక్రమము :_ దేవీ ఇతీవ బహుధా విలప్య సర్వాత్మనా రామం అనుస్మరంతీ, ప్రవేపమానా, పరిశుష్క- వక్త్రా పుష్పితం నగో త్తమం అససాద.

ప్రతిపదార్థము :_ దేవీ: = పూజ్యురాలైన సీతాదేవి, ఇతీవ = ఇటువలె, బహుధా = పెక్కు-భంగుల, విలప్య = విలపించి, సర్వాత్మనా = సర్వవిధముల, రామం అనుస్మరంతీ = రాముని ధ్యానించుచు, ప్రవేపమానా = మిక్కి-లి కంపించుచున్నదై, పరిశుష్కవక్త్రా= తడియారి పోవుచున్ననోరు గలదియగుచు, పుష్పితం = పూచియున్న, నగో త్తమం = శ్రేష్ఠమైన (శింశుపా)వృక్షమును, అససాద = చేరెను.

మహం గమిష్యామి యమస్య మూలమ్. 18

శ్లో॥ ఉపస్థితా సా మృదుసర్వగాత్రీ
శాఖాం గృహీత్వాఽథ నగస్య తస్య. 19

పదచ్ఛేదము :- శోకాభితప్తా - బహుథా - విచింత్య - సీతా - అథ - వేణ్యుద్గ్రథనం - గృహీత్వా - ఉద్బధ్య - వేణ్యుద్గ్రథనేన - శీఘ్రం - అహం - గమిష్యామి - యమస్య - మూలమ్. ఉపస్థితా - సా - మృదుసర్వగాత్రీ - శాఖాం - గృహీత్వా - అథ - నగస్య - తస్య.

అన్వయక్రమము :- అథ మృదు సర్వగాత్రీ సా సీతా వేణ్యుద్గ్రథనేన ఉద్బధ్య అహం శీఘ్రం యమస్యమూలం గమిష్యామి, ఇతి శోకాభితప్తా బహుథా విచింత్య, అథ వేణ్యుద్గ్రథనం గృహీత్వా తస్య నగస్య శాఖాం గృహీత్వా ఉపస్థితా.

ప్రతిపదార్థము :- అథ = పిమ్మట, మృదుసర్వగాత్రీ = కోమలమైన సర్వావయవములను గలిగినట్టి, సా సీతా = ఆ సీతా దేవి, వేణ్యుద్గ్రథనేన = జడముడితో, ఉద్బధ్య = ఉరిపోసికొని. అహం = నేను, శీఘ్రం = వెంటనే, యమస్య = యమునియొక్క, మూలం = సన్నిధినిగూర్చి, గమిష్యామి = పోయెదను, ఇతి = అని, శోకాభితప్తా = శోకముచే సంతాపము నొందినదై, బహుథా = పెక్కువిధములుగా, విచింత్య = ఆలోచించి, అథ = అనంతరము, వేణ్యుద్గ్రథనం =

జడను, గృహీత్వా =పట్టుకొని, తస్య నగస్య= ఆ (శింశుపా) వృక్షము యొక్క, శాఖాం = కొమ్మను, గృహీత్వా= (ఇంకొకచేతితో) పట్టుకొని, ఉపస్థితా = నిలచి యుండెను.

బొంబాయి పాఠము:- 'వేణ్యుద్గ్రథనం, కు మాఱుగా వేణీ[గథనం' అని పాఠము కలదు.

తాత్పర్యము :- అటు పిమ్మట కుసుమ కోమలాంగియైన ఆ సీతాదేవి పలువిధములగు చింతలతో సంతాపము నొంది పెక్కు ఆలోచనలు చేసి పిమ్మట నా కేశపాశముతోడనే మెడకు ఉరిపోసికొని త్వరలో యముని చేరుకొందునని తన జడముదిని ఒకచేతితో పట్టుకొని ఆ శింశుపా వృక్షము యొక్క కొమ్మను క్రిందికి లాగి ఇంకొక చేతితో పట్టుకొని అచట నిలచి యుండెను.

శ్లో॥ తస్యా స్తు రామం ప్రవిచింతయంత్యా
రామానుజం స్వం చ కులం శుభాంగ్యాః,
శోకానిమిత్తాని తథా బహూని
ధైర్యార్జితాని ప్రవరాణి లోకే,
ప్రాదు ర్నిమిత్తాని తదా బభూవుః
పురాఽపి సిద్ధా న్యుపలక్షితాని. 20

ఇత్యార్షే శ్రీమద్వాల్మీకి రామాయణే సుందరకాండే
"ఉద్బంధన ప్రయత్నో" నామ అష్టావింశ సర్గః

ప్రాదుః - నిమిత్తాని - తదా - బభూవుః - పురా - అపి - సిద్ధాని - ఉపలక్షితాని.

అన్వయక్రమము :- రామం, రామానుజం, స్వం కులం చ ప్రవిచింతయంత్యాః, శుభాంగ్యాః తస్యాః బహూని, శోకానిమిత్తాని, ధైర్యాక్షితాని, తథా లోకే ప్రవరాణి, పురా అపి సిద్ధాని ఉపలక్షితాని నిమిత్తాని తదా ప్రాదుర్బభూవుః.

ప్రతిపదార్థము:- రామం = శ్రీరాముని గూర్చియు, రామానుజం = లక్ష్మణుని గూర్చియు, స్వం కులం చ = తన కులమును గూర్చియు, ప్రవిచింతయంత్యాః = మిక్కిలిగా ఆలోచించు చున్నట్టి, శుభాంగ్యాః తస్యాః = శుభలక్షణ సంపన్నమైనట్టి ఆ సీతమ్మకు, తదా = అప్పుడు, శోకానిమిత్తాని = శోకమునకు కారణము గానట్టివియును, ధైర్యాక్షితాని = ధైర్యమును గూర్చునట్టివియు, తథా = అట్లే, లోకే = లోకమున, ప్రవరాణి = ప్రసిద్ధమైనవియును, పురా అపి = పూర్వకాలమునందుగూడ, సిద్ధాని = సఫలమైనవిగా, ఉపలక్షితాని = నిర్ణయింప బడినట్టివియు నగు, బహూని నిమిత్తాని = పెక్కు శుభశకునములు, ప్రాదుర్బభూవుః = సంభవించినవి.

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- స్వం కులం చ విచింతయంత్యాః - అనుటచే తనవంశమునకు మచ్చతెచ్చు ఆత్మహత్యకు భయపడు చున్నదని సూచింప బడినది.

గాని, స్నేహముచేగాని, భయముచేగాని, ఉరిపోసుకొనియో ఏ బలవంతపు మరణము చేతనో స్త్రీయైనను, పురుషుడైనను చచ్చినయెడల దుర్గంధముతో కూడిన యంధతమిస్ర మను నరకమున బడి యుండవలెను.

ఇట్టి నీచపు చావు జనకుని వంటి మహాత్ముని వంశమున బుట్టినదాన నై ఎట్లు చత్తునా యని ఆలోచించెను.

రామలక్ష్మణులను దలచుట - నేనిట్లు చేసిన వారికపకీర్తి రాదా? వారేమైన యత్నము చేయుచున్నారేమో? నేనిప్పుడు చచ్చినచో వారు అసమర్థులై అడుదానిని రక్షింపలేక చావ విడిచిరని లోకులు తలపోయుదురేమో? అనియు తలచెను.

తాత్పర్యము:-తన భర్తయైన శ్రీరాముని, అతని ప్రియసోదరుడైన లక్ష్మణుని, నిష్కళంకమైన తన వంశమును-గూర్చి తలచుకొనుచున్న ఆ సీతాదేవికి ధైర్యమును కల్పించునవియును, శోకము నణచునవియును, శుభశకునములుగా, లోకప్రసిద్ధమైనవియును, పలుమారులు తనకు శుభసూచకములుగా అనుభవమున నున్నవియును అగు శుభశకునములు ఎన్నియో గాన్పింపసాగెను.

ఇది శ్రీమత్సుందర కాండమునకు "సుబోధిని"
యను ఆంధ్ర వివరణమున "ఉద్బంధనప్రయత్నము" అను
ఇరువది ఎనిమిదవ సర్గము.

—+—

శ్రీరామాయ నమః

శ్రీరామశరణ గురుభ్యో నమః

ఏకోనత్రింశ స్సర్గః

శ్లో॥ తథాగతాం తాం వ్యథితా మనిందితాం
వ్యపేతహర్షాం పరిదీనమానసాం,
శుభాం నిమిత్తాని శుభాని భేజిరే
నరం శ్రియా జుష్ట మి వోపజీవినః. 1

పదచ్ఛేదము :- తథాగతాం - తాం - వ్యథితాం - అనిందితాం - వ్యపేతహర్షాం - పరిదీనమానసామ్, శుభాం - నిమిత్తాని - శుభాని - భేజిరే - నరం - శ్రియా - జుష్టం - ఇవ - ఉపజీవినః.

అన్వయక్రమము :- తథాగతాం, వ్యథితాం, అనిందితాం, వ్యపేత హర్షాం, పరిదీన మానసాం, తాం శుభాం శ్రియా జుష్టం నరం ఉపజీవినః ఇవ, శుభాని నిమిత్తాని భేజిరే.

ప్రతిపదార్థము :- తథాగతాం = అట్టిస్థితిలో నున్నట్టిదియు, వ్యథితాం = దిగులు చెందినదియు, అనిందితాం = ఉత్తమ స్వభావురాలైనట్టియును, వ్యపేతహర్షాం=తొలగిపోయిన సంతోషము గల్గినదియు,

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :– 'తథాగతాం' – రహస్యం చ ప్రకాశం చ, అని గ్రంథాదియందు చెప్పినట్లుగా సీతారాముల చరిత్ర సర్వమును తనకు గోచరించుచున్నట్టి దైనప్పటికిని ఆ సమయము నందలి సీతమ్మ దుఃఖము తన వాక్కులకందనిదిగా తానే చెప్పుకొనుచు అట్టి దుఃఖములో మునిగి యున్నదని ఆదికవియైన వాల్మీకి యథార్థమును వెల్లడించు చున్నాడు. అట్లే ఈ శ్లోకమున 'సీతాం' అనిచెప్పక 'తాం' అని చెప్పుటచే అచ్చట సీతగాక మూర్తీభవించిన ఒక శోకదేవతయే యున్నదని కవి మనకు తెలుపుచున్నాడు.

'అనిందితాం' – శ్రీరాముని ఎడబాటు కాలమున అతని ధర్మపత్ని నిందకు దూరముగా ఎట్లుండవలెనో అట్లే యున్నట్టిది.

శుభాని నిమిత్తాని భేజిరే–సేవాభావముతో స్వయముగా శుభశకునములు సీతమ్మకు గాన్పించుచు తమ ఉనికిని అవి సార్థకముచేసికొన్నవి.

తాత్పర్యము :– అపారమైన దుఃఖ భారముతో మునిగి సంతోషమునకు దూరమై, దిగులుతో నిండిన హృదయముతో నుండియు నిందకు దూరమైన వర్తనముతో చరించు చున్న ఆ సీతాదేవికి ఐశ్వర్య వంతుడైన ఉదార పురుషుని (కడకు చేరి) ఆశ్రితులు చుట్టు ముట్టునట్లుగా ఎన్నియో శుభ శకునములు పరం పరగ గోచరింపసాగెను.

శ్లో॥ [illegible]

పదచ్ఛేదము :- తస్యాః - శుభం - వామం - అరాళపక్ష్మ రాజీవృతం - కృష్ణవిశాల శుక్లం - ప్రాస్పందత - ఏకం - నయనం- సుకేశ్యాః - మీనాహతం - పద్మం - ఇవ - అభితామ్రమ్.

అన్వయక్రమము :- తస్యాః సుకేశ్యాః, శుభం, అరాళ పక్ష్మ రాజీ వృతం, కృష్ణ విశాలశుక్లం, అభితామ్రం, వామం ఏకం నయనం, మీనాహతం పద్మంఇవ ప్రాస్పందత.

ప్రతిపదార్థము :- తస్యాః సుకేశ్యాః = సుందరమైన కేశ సంపదగల ఆ సీతా దేవియొక్క, శుభం = మంగళకరమును అరాళ పక్ష్మరాజీవృతం = వంపుతిరిగి యున్న కను రెప్పల వెంట్రుకలతో చుట్టు కొనబడి యున్నదియును, కృష్ణవిశాల శుక్లం = నల్లనిదియును విస్తార మైన తెలుపుగలదియునగు, అభితామ్రం = చుట్టును ఎఱుపుగల, వామం ఏకం నయనం = ఎడమ కన్నొకటి, మీనాహతం = చేపచే కదల్పబడి నట్టి, పద్మంఇవ = తామర పువ్వువలె, ప్రాస్పందత = కంపించెను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము:- అభితామ్రం నయనం-"ప్రాంతరక్తేచ నేత్రే" యని కంటి చుట్టును ఎఱ్ఱని రేఖలు గలిగి యుండుట పద్మినీ జాతి స్త్రీకి లక్షణము.

శ్లో॥ భుజ శ్చ చార్వంచిత పీనవృత్తః
పరార్థ్య కాలాగరు చందనార్హః,
అనుత్తమే నాధ్యుషితః ప్రియేణ
చిరేణ వామ స్సమవేప తాఽశు. 3

పదచ్ఛేదము :- భుజః - చ - చార్వంచిత పీనవృత్తః - పరార్థ్య కాలాగరు చందనార్హః, అనుత్తమేన - అధ్యుషితః - ప్రియేణ - చిరేణ - వామః - సమవేపత - అశు.

అన్వయక్రమము :- చార్వంచిత పీనవృత్తః, పరార్థ్య కాలాగరు చందనార్హః, చిరేణ అనుత్తమేన ప్రియేణ అధ్యుషితః, వామః భుజః చ అశు సమవేపత.

ప్రతిపదార్థము :- చార్వంచిత పీనవృత్తః = సుందరముగను శ్రేష్ఠముగను బలిసి గుండ్రముగ నున్నదియును, పరార్థ్యకాలాగరు చందనార్హః = శ్రేష్ఠములైన కాలాగరు చందన ద్రవ్యములకు పాత్రమైనదియును, చిరేణ=చిరకాలము, అనుత్తమేన = సర్వోత్తమమైన,ప్రియేణ = భర్తచే, అధ్యుషితః = సేవింప బడినదియు నగు, వామః భుజః చ = ఎడమ భుజముగూడ, అశు = తత్క్షణమే, సమవేపత = కంపించెను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

వాసుదాసస్వామి :- అనుత్తమే నాధ్యుషితః - లోకముల

తాత్పర్యము :— సుందరముగాను, బలిసి గుండ్రముగాను ఉండి, శ్రేష్ఠమైన సుగంధ ద్రవ్యములకు యోగ్యమై, చిరకాలము సర్వోత్తముడైన భర్తచే సేవింప బడిన ఆ సీతాదేవి ఎడమ భుజము కూడ ఆ క్షణమున ఒక్కమారు కంపించెను.

శ్లో॥ గజేంద్రహస్త ప్రతిమశ్చ పీన
స్తయో ర్ద్వయో స్సంహతయో స్సుజాతః,
ప్రస్పందమానః పున రూరు రస్యా
రామం పురస్తాత్ స్థిత మాచచక్షే. 4

పదచ్ఛేదము :— గజేంద్రహస్త ప్రతిమః - చ - పీనః - తయోః - ద్వయోః - సంహతయోః - సుజాతః - ప్రస్పందమానః - పునః - ఊరుః - అస్యాః - రామం - పురస్తాత్ - స్థితం - ఆచచక్షే.

అన్వయక్రమము :— సంహతయోః తయోఃద్వయోః, గజేంద్రహస్త ప్రతిమః, పీనః, సుజాతః, అస్యాః (వామః) ఊరుః చ పునః ప్రస్పంద మానః (సన్), రామం పురస్తాత్ స్థితం ఆచచక్షే.

ప్రతిపదార్థము :— సంహతయోః = పరస్పరము చక్కగ కలిసి యున్నట్టి, తయోః ద్వయోః = ఆమె యూరుద్వయము నందు, గజేంద్రహస్త ప్రతిమః = ఏనుగు తొండమును బోలియున్నట్టి, పీనః = స్థూలమైనదియును, సుజాతః = శుభలక్షణోపేతమైనదియు నగు, అస్యాః = ఆమెయొక్క, (వామః) ఊరుః చ = ఎడమ తొడగూడ, పునః =

తాత్పర్యము :- శుభలక్షణోపేతమైయున్న ఆ సీతమ్మ యూరుద్వయము నందు, ఏనుగు తొండమువలె సుందరముగాను స్థూలము గాను ఉన్న ఎడమతొడకూడ అప్పుడే కంపము నొందుచు, ఇదే శ్రీరాముడు నీ ఎదుటికి వచ్చినిలచు చున్నాడు చూడుము-అను ప్రియ వార్త చెప్పినట్టు లుండెను.

శ్లో॥ శుభం పున ర్హేమసమానవర్ణ
మీషద్రజోధ్వస్తమి వామలాక్ష్యాః,
వాస స్థితాయా శ్శిఖరాగ్రదత్యాః
కించి త్పరిస్రంసత చారుగాత్ర్యాః. 5

పదచ్ఛేదము :- శుభం - పునః - హేమసమానవర్ణం - ఈషత్ రజోధ్వస్తం - ఇవ - అమలాక్ష్యాః - వాసః - స్థితాయాః - శిఖరాగ్రదత్యాః - కించిత్ - పరిస్రంసత - చారుగాత్ర్యాః.

అన్వయక్రమము :- అమలాక్ష్యాః, శిఖరాగ్ర దత్యాః, చారు గాత్ర్యాః, స్థితాయాః సీతాయాః హేమసమానవర్ణం, ఈషత్ రజోధ్వస్తం, శుభం వాసః కించిత్ పరిస్రంసత.

ప్రతిపదార్థము :- అమలాక్ష్యాః = నిర్మలమైన నేత్రములు గల్గినదియును, శిఖరాగ్రదత్యాః = దాడిమి గింజలవంటి సుందరమైన పలువరుస గలదియును, చారుగాత్ర్యాః = సుందరమైన శరీరము గలది

జారినదియని భావము.

గోవిందరాజీయము :- కట్టుకొన్న చీర ఒడలి నుండిజారుట ప్రియాగమన సూచకమని భావము. శిఖరాగ్రదత్యాః = కొనలుదేరిన పలువరుస గల్గియుండుట సాముద్రిక శాస్త్రప్రకారము అత్యంత మంగళ కరము.

"స్నిగ్ధాః సమానరూపాః సుపంక్తయః శిఖరిణః శ్లక్ష్ణాః, దంతా భవంతి యాసాం, తాసాం పాదే జగత్సర్వం". 'యాసాం శిఖరిణో దంతాః దీర్ఘం జీవంతి తాః స్త్రియః".

తాత్పర్యము :- సుందరమైన కన్నులతో, కొనలుదేరినట్టి దాడిమ గింజల వంటి పలువరుసతో, సుందరతరమైన శరీరముతో అచట నిలువబడియున్న సీతాదేవి ధరించియున్న-సువర్ణచ్ఛాయ గలిగినను కొంల దిగ భూళిభూసరితమైయున్నట్టి - చీర చెఱగు ఆమె భుజమునుండి కొద్దిగా జారెను.

శ్లో॥ ఏతై ర్నిమిత్తై రపరై శ్చ సుభ్రూః
సంబోధితా ప్రా గపి సాధుసిద్ధైః,
వాతాతపక్లాంతమివ ప్రణష్టః
వర్షేణ బీజం ప్రతిసంజహర్ష. 6

పదచ్ఛేదము :- ఏతైః - నిమిత్తైః - అపరైః - చ - సుభ్రూః - సంబోధితా, - ప్రాక్ - అపి - సాధు - సిద్ధైః - వాతాతపక్లాంతం - ఇవ ప్రణష్టం - వర్షేణ - బీజం - ప్రతిసంజహర్ష ॥

అన్వయక్రమము :- సుభ్రూః ప్రాక్ అపి సాధుసిద్ధైః ఏ తైః సంబోధితా వాతాతపక్లాంతం, ప్రణష్టం బీజం, వర్షేణఇవ, ప్రతిసంజహర్ష.

ప్రతిపదార్థము :- సుభ్రూః = మంచి కను బొమలు గల్గిన సీత, ప్రాక్ అపి = పూర్వకాలము నందుగూడ, సాధుసిద్ధైః = చక్కగా సిద్ధిని కనబఱచినట్టి, ఏ తైః = ఈ చెప్పబడినట్టివియును, అపరైః చ = మఱి వేఱయినట్టివియును అగు, నిమి త్తైః = (శుభ) శకునములచే, సంబోధితా = చక్కగా తెలుపబడినదై, వాతాతపక్లాంతం = గాలుల చేతను ఎండ చేతను వాడిపోయినదై, ప్రణష్టం = చెడిపోయియున్నట్టి (అనగా నేల అడుగున బడిన) బీజం = వి త్తనము, వర్షేణఇవ = వర్ష ముచేతవలె, ప్రతిసంజహర్ష = గొప్పసంతోషము నొందెను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

శా. శిరోమణి :- ప్రాక్ అపి సాధుసిద్ధైః = పూర్వము మిథిలానగరమునందు గూడ కార్యసిద్ధిని సూచించిన శుభశకునము లని భావము.

గోవిందరాజీయము :- ప్రణష్టం బీజం - నేలలో లోతున ఎండిపోయి యున్నట్టి వి త్తనమని భావము.

తాత్పర్యము :- పూర్వకాలము నుండియు తనకు కార్యసిద్ధిని

శ్లో॥ తస్యాః పున ర్బింబఫలాధరోష్ఠం
స్వక్షిభ్రుకేశాంత మరాళపక్ష్మ,
వక్త్రం బభాసే సిత శుక్ల దంష్ట్రం
రాహో ర్ముఖా చ్చంద్రఇవ ప్రముక్తః. 7

పదచ్ఛేదము :- తస్యాః - పునః - బింబఫలాధరోష్ఠం - స్వక్షి భ్రుకేశాంతం - అరాళపక్ష్మ - వక్త్రం - బభాసే - సిత శుక్లదంష్ట్రం - రాహోః - ముఖాత్ - చంద్రః - ఇవ - ప్రముక్తః.

అన్వయక్రమము :- బింబఫలాధరోష్ఠం, స్వక్షిభ్రుకేశాంతం అరాళపక్ష్మ,సితశుక్లదంష్ట్రం తస్యాః వక్త్రం, రాహోః ముఖాత్ ప్రముక్తః చంద్రః ఇవ బభాసే.

ప్రతిపదార్థము :- బింబఫలాధరోష్ఠం = దొండ పండువంటి క్రిందిపెదవి గలదియును, స్వక్షిభ్రుకేశాంతం = సుందరములైన కనుబొమలును, ముంగురులును గల్గినదియు, అరాళపక్ష్మ = వంపుతిరిగిన కనురెప్పలు కలదియును, సితశుక్లదంష్ట్రం = స్వచ్ఛమైన తెల్లని పలువరుసగలదియు నగు, తస్యాః = ఆసీతమ్మయొక్క, వక్త్రం = ముఖము, పునః = తిరిగి, రాహోః = రాహువుయొక్క, ముఖాత్ = నోటినుండి, ప్రముక్తః = విడువ బడినట్టి, చంద్రఃఇవ = చంద్రుడువలె, బభాసే = శోభిల్లెను.

తాత్పర్యము :- దొండపండు వంటి పెదవియు, సుందర

శీతాంశునా రాత్రి రి వోదితేన. 8

ఇత్యార్షే శ్రీమద్వాల్మీకి రామాయణే సుందరకాండే

'శుభనిమిత్తాని' నామ ఏకోనత్రింశ స్సర్గః

పదచ్ఛేదము :- సా - వీతశోకా - వ్యపనీతతంద్రీ శాంత జ్వరా - హర్ష విన్రృద్ధ సత్వా - అశోభత - ఆర్యా - వదనేన - శుక్లే - శీతాంశునా - రాత్రిః - ఇవ - ఉదితేన.

అన్వయక్రమము :- వీతశోకా, వ్యపనీత తంద్రీ, శాంత జ్వరా, హర్ష వివృద్ధసత్వా సా ఆర్యా శుక్లే ఉదితేన శీతాంశునా రాత్రిః ఇవ, 'వికసితేన' వదనేన అశోభత.

ప్రతిపదార్థము :- వీతశోకా = తొలగిన దిగులు గలది యును, వ్యపనీతతంద్రీ = పోయినట్టి నిరుత్సాహము గలదియును, శాంత జ్వరా = ఉపశమించిన తాపము గలదియును, హర్షవివృద్ధసత్వా = ఆనందముచే పెంపొందిన ఉత్సాహము గలదియు నగు, సా ఆర్యా = అ పూజ్యురాలైన సీతాదేవి, శుక్లే = శుక్లపక్షమునందు, ఉదితేన = ఉద యించిన, శీతాంశునా= చంద్రునిచే, రాత్రిః ఇవ = రాత్రివలె, (వికసితేన = విప్పారిన) వదనేన = ముఖముతో, అశోభత = శోభిల్లెను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

వాసుదాసస్వామి :- శీతాంశునా రాత్రి రివ - నిశాకాంతు నితో కూడినప్పటి నిశవలె, రఘురాముని కాంతయగు సీత భర్తతో గూడి నంత సంతోషముగల దయ్యె నని భావము.

తాత్పర్యము :_ తన దిగులు తొలగి నిరుత్సాహము అణిగి పోగా, మనస్తాపముతీరి, ఆనందము వృద్ధి అగుచుండగా, ఉత్సాహముతో ప్రకాశించుచున్న సీతాదేవి ముఖము, శుక్లపక్షము నందు నిండు కళలతో ఉదయించిన చంద్రుని సాన్నిధ్యమునొందిన నిశాకాంతవలె మిక్కిలి శోభిల్లు చుండెను.

ఇది శ్రీమత్సుందర కాండమునకు "సుబోధిని"
యను ఆంధ్ర వివరణమున "శుభనిమిత్తములు" అను
ఇరువది తొమ్మిదవ సర్గము.

శ్రీరామాయ నమః
శ్రీరామశరణ గురుభ్యో నమః

త్రింశస్సర్గః

శ్లో॥ హనుమా నపి విక్రాంత స్సర్వం శుశ్రావ తత్త్వతః
సీతాయా స్త్రిజటాయాశ్చ రాక్షసీనాం చ తర్జనమ్. 1

(విలాపం) త్రిజటాయాః (స్వప్నవృత్తాంతం) చ, రాక్షసీనాం తర్జనంచ సర్వం తత్త్వతః శుశ్రావ.

ప్రతిపదార్థము :— విక్రాంతః = పరాక్రమ శాలియైన, హనుమాన్ అపి = హనుమంతుడును, సీతాయాః = సీతాదేవి యొక్క, (విలాపం= విలాపమును) త్రిజటాయాః =త్రిజటయొక్క (స్వప్నవృత్తాంతం= స్వప్నవృత్తాంతమును) రాక్షసీనాం = రాక్షస స్త్రీల యొక్క, తర్జనంచ= బెదరింపును, సర్వం = అంతయును, తత్త్వతః = యథాతథముగా, శుశ్రావ = ఆలకించెను.

తాత్పర్యము :— మహావీరుడైన హనుమంతుడు, సీతాదేవి విలాపమును, త్రిజట స్వప్నవృత్తాంతమును, రాక్షసస్త్రీల బెదరింపులును, అంతయుగూడ సుస్పష్టముగా ఆకర్ణించెను.

శ్లో॥ అవేక్షమాణ స్తాం దేవీం దేవతామివ నందనే,
తతో బహువిధాం చింతాం చింతయామాస వానరః. 2

పదచ్ఛేదము :— అవేక్షమాణః - తాం - దేవీం - దేవతాం - ఇవ - నందనే - తతః - బహువిధాం - చింతాం - చింతయామాస - వానరః.

అన్వయక్రమము :— తతః వానరః నందనే దేవతాం ఇవ (స్థితాం) తాందేవీం అవేక్షమాణః బహువిధాంచింతాం చింత యామాస.

మాణః = చూచుచున్నవాడై, బహువిధాం చింతాం = పెక్కువిధములగు ఆలోచనలను, చింతయామాస = చింతించెను.

తాత్పర్యము :- స్వర్గము నందలి నందన వనమునందు గోచరించు దేవతా మూర్తివలె నున్న అసితా మాతను చూచుచు హనుమ పెక్కువిధములుగా నిట్లు ఆలోచింపసాగెను.

శ్లో॥ యాం కపీనాం సహస్రాణి సుబహూన్యయుతానిచ,
దిక్షు సర్వాసు మార్గంతే సే య మాసాదితా మయా. 3

పదచ్ఛేదము :- యాం - కపీనాం - సహస్రాణి - సుబహూని - అయుతాని - చ - దిక్షు - సర్వాసు - మార్గంతే - సా - ఇయం - ఆసాదితా - మయా.

అన్వయక్రమము :- కపీనాం సుబహూని అయుతాని, సహస్రాణి సర్వాసు దిక్షు యాం మార్గంతే, సా ఇయం మయా ఆసాదితా.

ప్రతిపదార్థము :- సుబహూని = అనేకములైన, కపీనాం = వానరుల యొక్క, అయుతాని = పదివేలు, సహస్రాణి = వేలు, సర్వాసు = సమస్తములైన, దిక్షు = దిక్కుల యందును, యాం = ఏ మహనీయురాలిని, మార్గంతే = వెదకుచున్నారో, సా ఇయం = అట్టి ఈ సీతాదేవి, మయా = నాచేత, ఆసాదితా = పొంద (చూడ) బడినది.

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

శ్లో॥ చారేణ తు సుయుక్తేన శత్రోశ్శక్తి మవేక్షతా,
గూఢేన చరతా తావ దవేక్షిత మిదం మయా. 4

పదచ్ఛేదము :- చారేణ - తు - సుయుక్తేన - శత్రోః - శక్తిం - అవేక్షతా - గూఢేన - చరతా - తావత్ - అవేక్షితం - ఇదం మయా.

అన్వయక్రమము :- సుయుక్తేన చారేణ గూఢేన చరతా, శత్రోః శక్తిం అవేక్షతా మయా ఇదం తావత్ అవేక్షితమ్.

ప్రతిపదార్థము :- సుయుక్తేన = చక్కగా నియమింపబడినట్టియు, చారేణ = చారుడనైనట్టియు, గూఢేన=రహస్యముగా. చరతా= సంచరించు చున్నట్టియు, శత్రోః = శత్రువు యొక్క, శక్తిం = శక్తిని అవేక్షతా = గ్రహించు చున్నట్టియు, మయా = నాచేత; ఇదం తావత్ = ఇదియంతయును, అవేక్షితం = చూడబడినది.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

వాసుదాసస్వామి :- ''యో యథా వర్తతే యస్మిన్ తస్మి న్నేవం ప్రవర్తయన్ నాధర్మం సమవాప్నోతి, న చాశ్రేయశ్చ విందతి. (భార - ఉద్యో) అనగా ఎవని విషయమున ఎవడెట్లు వర్తించు చున్నాడో వాని విషయమున వాడట్లు వర్తించినచో ధర్మహాని లేదు. (భీష్మవాక్యము.)

ప్రజంతి తే మూఢధియః పరాభవం
భవంతి మాయావిషు యే న మాయినః

(కిరాతార్జునీయము - 1-30)

అనగా మాయావుల విషయమై ఎవరు మాయతో వర్తింపరో వారు నాశన మగుదురు.

కావున చోరునివలె వర్తించిన రావణుని విషయమై హనుమంతుడు వంచనముగ వర్తించుట ధర్మవిరుద్ధముగాదు.

తాత్పర్యము :- నమ్మకముతో నియోగింప బడిన చారుడనైన నేను ఇచ్చట శత్రువుల శక్తిసామర్థ్యములను చక్కగా పరికించుచు రహస్యముగా సంచరించుచు ఇదియంతయును సమగ్రముగా అవలోకించితిని.

శ్లో॥ రాక్షసానాం విశేషశ్చ పురీ చేయ మవేక్షితా,
రాక్షసాధిపతే రస్య ప్రభావో రావణస్యచ. 5

పదచ్ఛేదము :- రాక్షసానాం - విశేషః - చ - పురీ - చ - ఇయం - అవేక్షితా - రాక్షసాధిపతేః - అస్య - ప్రభావః - రావణస్య-చ॥

అన్వయక్రమము :- రాక్షసానాం విశేషః చ (అవేక్షితః) ఇయం పురీచ అవేక్షితా; రాక్షసాధిపతేః అస్యరావణస్య ప్రభావశ్చ అవేక్షితః.

ప్రతిపదార్థము :- రాక్షసానాం విశేషః చ - రాక్షసుల

శ్లో॥ యుక్తం తస్యాప్రమేయస్య సర్వసత్త్వదయావతః,
సమాశ్వాసయితుం భార్యాం పతిదర్శనకాంక్షిణీమ్.

పదచ్ఛేదము :- యుక్తం - తస్య - అప్రమేయస్య - సర్వసత్త్వదయావతః - సమాశ్వాసయితుం - భార్యాం - పతిదర్శన కాంక్షిణీమ్॥

అన్వయక్రమము :- అప్రమేయస్య, సర్వ సత్త్వదయావతః తస్య పతిదర్శన కాంక్షిణీం భార్యాం సమాశ్వాసయితుం యుక్తమ్.

ప్రతిపదార్థము :- అప్రమేయస్య = అపరిమితమైన పరాక్రమము గలవాడును, సర్వసత్త్వదయావతః = సమస్తప్రాణులందును కరుణగల వాడునగు, తస్య = ఆశ్రీరాముని యొక్క, పతిదర్శన కాంక్షిణీం = భర్తృదర్శనమును కాంక్షించుచున్నట్టి, భార్యాం = ఇల్లాలిని, సమాశ్వాసయితుం = ఓదార్చుటకు, యుక్తం = తగియున్నది.

తాత్పర్యము :- అనంత మహా మహిమోపేతుడును, సర్వభూత దయాపరుడునగు ఆశ్రీరాముని భార్యయగు ఈసీతాదేవికి గల భర్తృదర్శనాభిలాషను ఫలింప చేయుదు అమెను ఓదార్చుట ఇప్పుడు నాకు న్యాయము.

శ్లో॥ అహ మాశ్వాసయా మ్యేనాం పూర్ణచంద్రనిభాననామ్
అదృష్టదుఃఖాం దుఃఖార్తాం దుఃఖ స్యాంత మగచ్ఛతీమ్.

పదచ్ఛేదము :- అహం - అశ్వాసయామి - ఏనాం - పూర్ణ చంద్ర నిభాననామ్-అదృష్టదుఃఖాం - దుఃఖార్తాం - దుఃఖస్య - అంతం- అగచ్ఛతీమ్॥

అన్వయక్రమము :- పూర్ణచంద్రనిభాననాం, అదృష్ట దుఃఖాం దుఃఖార్తాం, దుఃఖస్య అంతం, అగచ్ఛతీం ఏనాం అహం అశ్వాసయి ష్యామి.

ప్రతిపదార్థము :- పూర్ణచంద్రనిభాననాం=నిండు చందురుని వంటి ముఖము గలదియును, అదృష్టదుఃఖాం= (పూర్వము) చూడని దుఃఖ ములు కలదియును, దుఃఖార్తాం =దుఃఖములచే పీడింపబడు చున్నదియును, దుఃఖస్య = దుఃఖమునకు, అంతం = అంతమును, అగచ్ఛతీం = చేర కున్నదియు నగు, ఏనాం = ఈ సీతాదేవిని, అహం = నేను, అశ్వాసయి ష్యామి = ఓదార్చెదను.

తాత్పర్యము :- పూర్ణచంద్రుని వంటి ముఖముతో ప్రకా శించుచున్న ఈమె దుఃఖములను ఎన్నడును ఎఱుగనట్టిది. అట్టి ఈమె నేడు దుఃఖములచే పీడింపబడుచు, ఈదుఃఖములకు అవధిగానక తపించు చున్నది. ఈమెను నేనిప్పుడే ఓదార్చెదను.

శ్లో॥ యద్య ప్యహ మిమాం దేవీం శోకోపహతచేతనామ్,
అనాశ్వాస్య గమిష్యామి దోషవ ద్గమనం భవేత్.

పదచ్ఛేదము :- యది - అపి - అహం - ఇమాం - దేవీం-

ప్రతిపదార్థము :- శోకోపహత చేతనాం = దుఃఖముచే కృంగి యున్న హృదయము కలిగినట్టి, ఇమాం దేవీం = ఈ సీతాదేవిని, అహం = నేను, అనాశ్వాస్య = ఓదార్చకుండ, గమిష్యామి యది = వెళ్ళి పోయెదనేని, తదా = అప్పుడు, మే = నాయొక్క, గమనం = ప్రయాణము, దోషవత్ = దోషముతో కూడినది, భవేత్ = కాగలదు.

తాత్పర్యము :- దుఃఖభారముచే వివశురాలై యున్న ఈ సీతా మాతను నేనిప్పుడు ఓదార్చకుండ తిరిగి వెళ్ళిపోయినచో ఇప్పటి ఈ నా రాక నిరుపయోగమే కాక ఒక దుష్కృత్యముకూడ కాగలదు.

శ్లో॥ గతే హి మయి తత్రేయం రాజపుత్రీ యశస్వినీ,
పరిత్రాణ మవిందంతీ జానకీ జీవితం త్యజేత్. 9

పదచ్ఛేదము :- గతే - హి - మయి - తత్ర - ఇయం - రాజపుత్రీ - యశస్వినీ - పరిత్రాణం - అవిందంతీ - జానకీ - జీవితం - త్యజేత్.

అన్వయక్రమము :- మయి తత్రగతే (సతి) ఇయం యశస్వినీ రాజపుత్రి జానకీ పరిత్రాణం అవిందంతీ జీవితం త్యజేత్‌హి.

ప్రతిపదార్థము :- మయి = నేను- తత్ర = శ్రీరాముని సన్నిధికి, గతే (సతి) = వెడలి పోయిన వాడను కాగా, యశస్వినీ = కీర్తి మంతురాలును, రాజపుత్రీ = రాజకుమార్తెయునగు, జానకీ = సీతాదేవి,

శ్లో॥ మయాచ స మహాబాహుః పూర్ణచంద్రనిభాననః,
సమాశ్వాసయితుం న్యాయ్య స్సీతాదర్శనలాలసః 10

పదచ్ఛేదము :- మయా - చ - సః - మహాబాహుః పూర్ణ చంద్రనిభాననః - సమాశ్వాసయితుం - న్యాయ్యః -సీతాదర్శన లాలసః.

అన్వయక్రమము :- పూర్ణచంద్రనిభాననః, సీతాదర్శనలాలసః సః మహాబాహుః చ మయా సమాశ్వాసయితుం న్యాయ్యః॥

ప్రతిపదార్థము :- పూర్ణచంద్రనిభాననః = నిండుచంద్రుని వంటి ముఖము కల్గిన వాడును, సీతాదర్శనలాలసః = సీతనుచూచుటకై తహతహలాడు చున్నవాడు నగు, సః మహాబాహుః చ = ఆమహావీరుడైన శ్రీరాముడు గూడ, సమాశ్వాసయితుం = ఓదార్చుటకు, న్యాయ్యః= తగిన వాడు.

తాత్పర్యము :- మహావీరుడైన శ్రీరాముడు తన ప్రియురాలిని కనుగొనవలెనను ఉత్కంఠతో నిండు చందురుని యంత పెద్ద మొగముచేసికొని వేచియుండునుగదా। అట్టి యాతనికి సీతావచనములను వినిపించి ఓదార్చుటయే న్యాయమగును.

శ్లో॥ నిశాచరీణాం ప్రత్యక్ష మనర్హం చాపి భాషణమ్,
కథంను ఖలు కర్తవ్య మిదం కృచ్ఛ్రగతో హ్యహమ్.

పదచ్ఛేదము :- నిశాచరీణాం - ప్రత్యక్షం - అనర్హం -చ - అపి - భాషణమ్ - కథం - ను - ఖలు - కర్తవ్యం - ఇదం - కృచ్ఛ్ర

అన్వయక్రమము :– నిశాచరీణాం ప్రత్యక్షం భాషణం అపి అనర్థం; ఇదం కథంను ఖలు కర్తవ్యం; అహం కృచ్ఛ్రిగతః హి।

ప్రతిపదార్థము :– నిశాచరీణాం ప్రత్యక్షం = రాక్షస స్త్రీల సమక్షమునందు, భాషణం అపి = మాటలాడుటగూడ, అనర్థం = తగనిది, ఇదం = ఇది, కథంను ఖలు = ఎట్లుగా, కర్తవ్యం = చేయవలెను. అహం = నేను, కృచ్ఛ్రిగతః హి = చిక్కుపరిస్థితిలో పడినాడనుగదా।

తాత్పర్యము :– ఈ రాక్షసాంగనల యెదుట సీతాదేవితో మాటలాడుటకూడ ప్రమాదకరము. ఈమెతో మాటలాడుటయా? మాటలాడకుండగ వెడలుటయా యను సందేహములో చిక్కుకొని యుంటిని, నేనిప్పుడు ఏమి చేయవలెనోగదా।

శ్లో॥ అనేన రాత్రిశేషేణ యది నాశ్వాస్యతే మయా,
సర్వథా నాస్తి సందేహః పరిత్యక్ష్యతి జీవితమ్.

పదచ్ఛేదము –: అనేన - రాత్రిశేషేణ - యది - న - అశ్వాస్యతే - మయా - సర్వథా - న - అస్తి - సందేహః - పరిత్యక్ష్యతి - జీవితమ్.

అన్వయక్రమము :– అనేన రాత్రి శేషేణ, ఏషా మయా నాశ్వాస్యతేయది, సర్వథా జీవితం పరిత్యక్ష్యతి; సందేహః నాస్తి.

తాత్పర్యము :- ఈరాత్రి గడచి పోకుండగనే నేనీమె నో దార్చకున్నచో తప్పక ఈమె ప్రాణములను విడిచి పెట్టును. ఇందు సందేహ మేమియును లేదు.

శ్లో॥ రామశ్చ యది పృచ్ఛే న్మాం కిం మాం సీతాఽబ్రవీ ద్వచః,
కి మహం తం ప్రతి బ్రూయా మసంభాష్య సుమధ్య మామ్.

పదచ్ఛేదము :- రామః - చ - యది - పృచ్ఛేత్ - మాం - కిం - మాం - సీతా - అబ్రవీత్ - వచః - కిం - అహం - తం - ప్రతి బ్రూయాం - అసంభాష్య - సుమధ్యమామ్॥

అన్వయక్రమము :- రామఃచ మాం సీతా కింవచః అబ్రవీత్ (ఇతి) మాం పృచ్ఛేత్యది, సుమధ్యమాం అసంభాష్య, అహం తం కిం ప్రతి బ్రూయామ్?

ప్రతిపదార్థము :- రామః చ=శ్రీరాముడును, సీతా=సీతాదేవి, మాం=నన్నుగూర్చి, కింవచః = ఏమాటను, అబ్రవీత్=పలికినది, (ఇతి= అని) మాం = నన్ను, పృచ్ఛేత్యది = అడిగినయెడల, సుమధ్యమాం = (చక్కనినడుముగల) సీతా సాధ్విని, అసంభాష్య= పలుకరించ కుండగ, తం = ఆశ్రీరాముని గూర్చి, అహం = నేను, కిం ప్రతి బ్రూయామ్ = ఏమని సమాధానము చెప్పగలను?

తాత్పర్యము :- మఱియు శ్రీరాముడు నన్ను 'సీత నాతో

నిర్దహేదపి కాకుత్స్థః క్రుద్ధ స్తీవ్రేణ చక్షుషా.

పదచ్ఛేదము :- సీతాసందేశ రహితం - మాం - ఇతః - త్వరయా - ఆగతమ్, - నిర్దహేత్ - అపి - కాకుత్స్థః - క్రుద్ధః - తీవ్రేణ - చక్షుషా॥

అన్వయక్రమము :- ఇతః త్వరయా సీతాసందేశరహితం ఆగతం మాం కాకుత్స్థః క్రుద్ధః తీవ్రేణ చక్షుషా నిర్దహేత్ అపి.

ప్రతిపదార్థము :- ఇతః = ఈ లంకనుండి, త్వరయా = వేగిరపాటుతో, సీతాసందేశరహితం = సీత యొక్క సందేశము లేకుండగా, ఆగతం = వచ్చియున్నట్టి, మాం = నన్ను, కాకుత్స్థః = శ్రీరాముడు, క్రుద్ధః = కోపించినవాడై, తీవ్రేణ = తీక్ష్ణమైన, చక్షుషా = కంటితో, నిర్దహేత్అపి = మాడ్చివేయును గూడ ।

తాత్పర్యము :- సీతనుండి సందేశమును తీసికొని పోకుండ తొందరపాటుతో, నేనిటనుండి శ్రీరాముని కడకు చేరినచో, అతడు నాతెలివి తక్కువతనమునకు క్రోధమునొంది తీవ్రమైన ఎఱ్ఱని ఆ చూపులతోనే నన్ను మాడ్చివేయును గూడ ।

శ్లో॥ యది చోద్యోజయిష్యామి భర్తారం రామకారణాత్,
వ్యర్థ మాగమనం తస్య ససైన్యస్య భవిష్యతి.

పదచ్ఛేదము :- యది - చ - ఉద్యోజయిష్యామి - భర్తారం -

ప్రతిపదార్థము :- రామకారణాత్ = శ్రీరాముని కార్య నిర్వహణమున, భర్తారం = రాజైన సుగ్రీవుని, ఉద్యోజయిష్యామి యది చ = ప్రోత్సహించెద నేనియు, ససైన్యస్య = సైన్యసమేతుడైన, తస్య = అతనియొక్క, అగమనం = రాక, వ్యర్థం భవిష్యతి = నిరర్థకము కాగలదు.

తాత్పర్యము :- అట్లుగాక రాముని కడకేగుటమాని శ్రీరాముని నిమిత్తమై మాప్రభువైన సుగ్రీవుని ప్రోత్సహించి ఇటకు గొనివచ్చిన ప్పటికిని, అంతవఱకు సీత జీవించి యుండుట సందేహమే కాబట్టి పెద్ద సైన్యముతో వచ్చిన అతని ఆగమనము కూడ వ్యర్థమేయగును.

శ్లో॥ అంతరం త్వహ మాసాద్య రాక్షసీనా మిహ స్థితః,
శనై రాశ్వాసయిష్యామి సంతాపబహులా మిమామ్.

పదచ్ఛేదము :- అంతరం - తు - అహం - ఆసాద్య - రాక్షసీనాం - ఇహ - స్థితః - శనైః - ఆశ్వాసయిష్యామి - సంతాపబహులాం - ఇమామ్.

అన్వయక్రమము :- ఇహస్థితః అహం రాక్షసీనాం అంతరం ఆసాద్య, సంతాపబహులాం ఇమాం శనైః ఆశ్వాసయిష్యామి॥.

ప్రతిపదార్థము :- అహం = నేను, ఇహస్థితః = ఇచ్చట యున్నవాడనై రాక్షసీనాం = రాక్షసాంగనల యొక్క, అంతరం = అవకాశమును, ఆసాద్య = పొంది. సంతాపబహులాం = సంతాపముతో నిండి యున్న, ఇమాం = ఈమెను, శనైః = నెమ్మదిగా, ఆశ్వాసయిష్యామి = ఓదార్చెదను.

శ్లో॥ అహం త్వతితను శ్చైవ వానరశ్చ విశేషతః,
వాచం చోదాహరిష్యామి మానుషీ మిహా సంస్కృతామ్.

పదచ్ఛేదము :- అహం - తు - అతితనుః - చ - ఏవ - వానరః - చ - విశేషతః - వాచం - చ - ఉదాహరిష్యామి - మానుషీం - ఇహా - సంస్కృతామ్॥

అన్వయక్రమము :- అహం అతితనుః, విశేషతః వానరః చ, ఇహా సంస్కృతాం, మానుషీం వాచం ఉదాహరిష్యామి॥

ప్రతిపదార్థము :- అహం = నేను, అతితనుః = మిక్కిలి చిన్న శరీరముగలవాడను, విశేషతః = విశేషించి, వానరశ్చ = వానరుడను గూడను, ఇహా = ఇప్పుడు, సంస్కృతాం = సంస్కరింపబడినట్టి, మానుషీం వాచం = మానవభాషను, ఉదాహరిష్యామి = పలికెదను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- సంస్కృతాం వాచం - వ్యాకరణ సంస్కారయుక్తమైనట్టి భాషను.

రా. శిరోమణి :- ప్రయోగ సౌష్ఠవలక్షణములు కలిగినట్టి భాషను.

మహేశ్వరతీర్థులు :- గీర్వాణ భాషను.

గోవిందరాజీయము :- గీర్వాణ భాషను.

శ్లో॥ యది వాచం ప్రదాస్యామి ద్విజాతిరివ సంస్కృతామ్,
రావణం మన్యమానా మాం సీతా భీతా భవిష్యతి.

పదచ్ఛేదము :_ యది - వాచం - ప్రదాస్యామి - ద్విజాతిః - ఇవ - సంస్కృతామ్ - రావణం - మన్యమానా - మాం - సీతా - భీతా - భవిష్యతి.

అన్వయక్రమము :_ (కింతు) ద్విజాతిః ఇవ, సంస్కృతాం వాచం ప్రదాస్యామి యది మాం రావణం మన్యమానా సీతా భీతా భవిష్యతి.

ప్రతిపదార్థము :_ (కింతు = కాని) ద్విజాతిః ఇవ = దిజ్వుడువలె, సంస్కృతాం వాచం = సంస్కృత భాషను, ప్రదాస్యామియది = మాటాడిన యెడల, సీతా = సీతాదేవి, మాం = నన్ను, రావణం = రావణునిగా, మన్యమానా = తలచుచున్నదై, భీతా = భయగ్రస్తురాలు, భవిష్యతి = కాగలదు.

విశేషార్థములు—వ్యాఖ్యాతల అభిప్రాయములు

రా. శిరోమణి :_ తనను అపహరించుసమయమున రావణుడు సంస్కృతమునే మాటాడెననియు, తిరిగి ఇప్పుడు తన సంస్కృత భాషణమును వినినచో, అమెకు అనాటి రావణుడు జ్ఞప్తికివచ్చి భీతి నొందును అనియును హనుమ ఊహించు చున్నాడు.

నేను సంస్కృతము
లోనే మాటలాడిన యెడల సీతాదేవికి పూర్వము రావణుడు మాటలాడిన ఆ వెనుకటి భాషయే జ్ఞాపకమువచ్చి భయ గ్రస్తురాలు కాగలదు.

శ్లో॥ వానరస్య విశేషేణ కథం స్యా దభిభాషణమ్,
అవశ్యమేవ వక్తవ్యం మానుషం వాక్య మర్థవత్.

పదచ్ఛేదము :- వానరస్య - విశేషేణ - కథం - స్యాత్ - అభిభాషణమ్, - అవశ్యం - ఏవ - వక్తవ్యం - మానుషం - వాక్యం - అర్థవత్.

అన్వయక్రమము :- వానరస్య కథం విశేషేణ అభిభాషణం స్యాత్,? అవశ్యమేవ మానుషం అర్థవత్ వాక్యం వక్తవ్యమ్.

ప్రతిపదార్థము :- వానరస్య = మర్కటమునకు, విశేషేణ = విశిష్టమైన రీతిగా, అభిభాషణం = సంభాషించుట, కథం = ఎట్లు, స్యాత్ = సంభవముకాగలదు? అవశ్యమేవ = తప్పనిసరిగా, అర్థవత్ = చక్కగా అర్థమగునట్టి, మానుషం వాక్యం = మానవులయొక్క భాషను, వక్తవ్యం = పలుక వలెను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

రా. శిరోమణి :- వానరభాష సీతాదేవికి బోధపడక పోవచ్చును గనుక ఆమెను ఓదార్చుటకు మనుష్య భాషలోనే మాటాడ వలెనని హనుమ నిశ్చయించు కొనెను.

తాత్పర్యము :_ ఒక వానరము విశిష్టమైన దేవ భాషలో మాటాడుట ఎట్లు సంభవించును ? అందుచేతనేను చక్కగా బోధపడు రీతిని సాధారణ మానవుల భాషలోనే మాటాడుదును గాక ;

శ్లో॥ మయా సాంత్వయితుం శక్యా నాన్య థేయ మనిందితా,
సే యమాలోక్య మే రూపం జానకీ భాషితం తథా.
రక్షోభి స్త్రాసితా పూర్వం భూయ స్త్రాసం గమిష్యతి.

పదచ్ఛేదము :_ మయా - సాంత్వయితుం - శక్యా - న - అన్యథా - ఇయం - అనిందితా _ సా _ ఇయం - ఆలోక్య - మే - రూపం - జానకీ - భాషితం - తథా - రక్షోభిః - త్రాసితా - పూర్వం - భూయః - త్రాసం - గమిష్యతి.॥

అన్వయక్రమము :_ ఇయం అనిందితా అన్యథా మయా సాంత్వయితుం నశక్యా, పూర్వం రక్షోభిః త్రాసితా ఇయం సా జానకీ మేరూపం, తథాభాషితం అలోక్య, భూయః త్రాసం గమిష్యతి.

ప్రతిపదార్థము :_ ఇయం అనిందితా = ఈ ఉత్తమురాలు అన్యథా = వేరొకరీతిగా, మయా = నాచేత, సాంత్వయితుం = ఓదార్చుటకు, న శక్యా = శక్యు రాలుగాదు. పూర్వం = ఇంతకు ముందు, రక్షోభిః త్రాసితా = రాక్షసులచే పీడింపబడినట్టి, సా ఇయం జానకీ = అయీ సీతాదేవి, మే రూపం = నా రూపమును, అలోక్య=చూచి, తథా = అట్లే, భాషితం = మాటను, (శ్రుత్వా = వినియును) భూయః = తిరిగి,

మాటాడినచో, ఇది యంతయును రావణుని మాయయే యని సీతమ్మ భీతి నొందునని హనుమ భావము.

తాత్పర్యము :_ సీతమ్మను ఓదార్చుటకు మనుష్య భాషలో మాటాడుట తప్ప గత్యంతరము లేదుగాని నేను వానర రూపములోగాన్పించుచు, మనుష్య భాషలో మాటలాడినచో, ఇంతవఱకును రక్కసులచే పలువిధములైన రీతులలో మోసగింపబడి బాధింపబడిన ఈమె తిరిగి ఇది మఱి యొక మోస మని భీతి నొందునేమో ?

శ్లో॥ తతో జాతపరిత్రాసా శబ్దం కుర్యా న్మనస్వినీ,
జానమానా విశాలాక్షీ రావణం కామరూపిణమ్.

పదచ్ఛేదము :_ తతః - జాతపరిత్రాసా - శబ్దం - కుర్యాత్ - మనస్వినీ - జానమానా - విశాలాక్షీ - రావణం - కామరూపిణమ్.

అన్వయక్రమము :_ (మాం) కామరూపిణం రావణం జానమానా, మనస్వినీ విశాలాక్షీ జాతపరిత్రాసా, తతః శబ్దం కుర్యాత్.

ప్రతిపదార్థము :_ (మాం=నన్ను) కామ రూపిణం రావణం = కామ రూపుడైనట్టి రావణునిగా, జానమానా = తలచు చున్నదగుచు, తతః = అందువలన, జాతపరిత్రాసా = జనించిన భయముకలిగినదై, మనస్వినీ విశాలాక్షీ = అభిమానవతి యైనట్టి సీతాసుందరి, శబ్దం కుర్యాత్ = కేక పెట్ట వచ్చును.

శ్లో॥ సీతయాచ కృతే శబ్దే సహసా రాక్షసీగణాః,
నానాప్రహరణో ఘోర స్సమేయా దంతకోపమః.

పదచ్ఛేదము :- సీతయా - చ - కృతే - శబ్దే - సహసా-రాక్షసీగణాః - నానాప్రహరణః - ఘోరః - సమేయాత్ - అంతకోపమః.

అన్వయక్రమము :- సీతయా, శబ్దే కృతే, సహసా అంతకోపమః, నానాప్రహరణః ఘోరః రాక్షసీగణః సమేయాత్.

ప్రతిపదార్థము :- సీతయా = సీతాదేవిచే, శబ్దే కృతే= శబ్దముచేయ బడగా, సహసా = తక్షణమే, అంతకోపమః = యముని బోలినట్టి, ఘోరః రాక్షసీగణః = భీకరులైన రాక్షసస్త్రీల సమూహము, నానాప్రహరణః = వివిధమైన ఆయుధములు గలవారై, సమేయాత్ = మీదకు రావచ్చును.

తాత్పర్యము :- సీతాదేవి చేయునట్టి ఆక్రందన ధ్వనిని విని వెంటనే యమునివలె భయంకరులైన పెక్కురు రాక్షసస్త్రీలు బహు విధములైన ఆయుధములను చేతబూని నామీదికి రావచ్చును.

శ్లో॥ తతో మాం సంపరిక్షిప్య సర్వతో వికృతాననాః,
వధే చ గ్రహణే చైవ కుర్యు ర్యత్నం యథాబలమ్.

పదచ్ఛేదము ;- తతః - మాం, - సంపరిక్షిప్య - సర్వతః-

నుండి, మాం = నన్ను, సంపరిక్షిప్య = చుట్టుముట్టి, యథాబలం = శక్తిని అనుసరించి, వధేచ = చంపుటయందును, గ్రహణేచైవ = బంధించుటయందును, యత్నం = ప్రయత్నమును, కుర్యుః = చేయుదురు.

తాత్పర్యము :- అప్పుడు వికారమైన ముఖములుగల ఆ రాక్షసస్త్రీలు నన్ను చుట్టుముట్టి, వారికి చేతనైనంత వఱకు నన్ను బంధించుటకును చంపుటకును ప్రయత్నింప వచ్చును.

శ్లో॥ గృహ్య శాఖాః ప్రశాఖాశ్చ స్కంధాంశ్చోత్తమ శాఖినామ్.

దృష్ట్వా విపరిధావంతం భవేయుర్భయశంకితాః.

పదచ్ఛేదము :- గృహ్య - శాఖాః - ప్రశాఖాః - చ - స్కంధాన్ - చ - ఉత్తమ శాఖినాం - దృష్ట్వా - విపరిధావంతం - భవేయుః - భయశంకితాః.

అన్వయక్రమము :- ఉత్తమ శాఖినాం శాఖాఃచ, ప్రశాఖాశ్చ, స్కంధాన్‌చ గృహ్య విపరిధావంతం (మాం) దృష్ట్వా (తాః) భయశంకితాః భవేయుః.

ప్రతిపదార్థము :- ఉత్తమశాఖినాం = గొప్ప వృక్షముల యొక్క, శాఖాఃచ = కొమ్మలను, ప్రశాఖాశ్చ = చిన్న కొమ్మలను, స్కంధాన్‌చ = బోదెలను, గృహ్య = పట్టుకొని, విపరిధావంతం = ఇటు నిటుపరుగెత్తుచున్న, (మాం = నన్ను) దృష్ట్వా = చూచి, (తాః = ఆరాక్షసస్త్రీలు) భయశంకితాః = భయముచే అనుమానము నొందినవారు

భవేయుః =

తాత్పర్యము :– పెద్ద పెద్ద చెట్ల పెద్ద కొమ్మలను, చిన్న కొమ్మలను, బోదెలను చేతితోపట్టుకొని నలువైపులకును పరుగెత్తు చున్న నన్ను చూచి అరాక్షస స్త్రీలకు భయమును అనుమానమును కలుగవచ్చును.

శ్లో॥ మమ రూపంచ సంప్రేక్ష్య వనే విచరతో మహత్,
రాక్షస్యో భయవిత్రస్తా భవేయు ర్వికృతాననాః.

పదచ్ఛేదము :– మమ - రూపం - చ - సంప్రేక్ష్య- వనే- విచరతః - మహత్ - రాక్షస్యః - భయవిత్రస్తాః - భవేయుః - వికృతాననాః.

అన్వయక్రమము :– వనే విచరతః మమ మహత్ రూపం సంప్రేక్ష్య వికృతాననాః రాక్షస్యః భయవిత్రస్తాః భవేయుః.

ప్రతిపదార్థము :– వనే విచరతః = వనము నందు తిరుగాడు చున్నట్టి, మమ = నాయొక్క, మహత్ = గొప్పదైన, రూపం = రూపమును, సంప్రేక్ష్య = చూచి, వికృతాననాః = వికారమైన ముఖములుగల, రాక్షస్యః = రాక్షస స్త్రీలు, భయవిత్రస్తాః = భయ పీడితులు, భవేయుః = కాగలరు.

విశేషార్థములు–వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :– వారికి లొంగకుండుటకై నేను రూపమును పెంచు కొందును గనుక నా మహా కాయమును జూచి వారికి కంపము గలిగి

శ్లో॥ తతః కుర్యు స్సమాహ్వానం రాక్షస్యో రక్షసా మపి,
రాక్షసేంద్రనియుక్తానాం రాక్షసేంద్రనివేశనే.

పదచ్ఛేదము -: తతః -కుర్యుః -సమాహ్వానం - రాక్షస్యః- రక్షసాం - అపి - రాక్షసేంద్రనియుక్తానాం - రాక్షసేంద్రనివేశనే.

అన్వయక్రమము :- తతః రాక్షస్యః రాక్షసేంద్ర నివేశనే రాక్షసేంద్రనియుక్తానాం రక్షసాం సమాహ్వానం కుర్యుః అపి.

ప్రతిపదార్థము :- తతః = అటుపిమ్మట, రాక్షస్యః = ఆరాక్షసస్త్రీలు, రాక్షసేంద్రనివేశనే = రాక్షసరాజైన రావణుని భవనము నందు, రాక్షసేంద్రనియుక్తానాం = రావణునిచే నియమింప బడినట్టి, రక్షసాం = రాక్షసుల యొక్క, సమాహ్వానం = ఆహ్వానమును, కుర్యుః అపి = చేయగలరు కూడను.

తాత్పర్యము :- అట్లు భయపీడితలైన ఆరాక్షసస్త్రీలు రావణుని భవనమునందు నగర రక్షణకై అతనిచే నియమింప బడిన రాక్షస వీరులను పిలుచుకొని రాగలరు కూడను.

శ్లో॥ తే శూలశక్తినిస్త్రింశ వివిధాయుధపాణయః,
ఆపతేయు ర్విమర్దే ఽస్మి న్వేగే నోద్విగ్నకారిణః.

పదచ్ఛేదము -: తే - శూల శక్తి నిస్త్రింశ వివిధా యుధపాణయః - ఆపతేయుః- విమర్దే - అస్మిన్ - వేగేన -ఉద్విగ్నకారిణః.

ఆరాక్షస వీరులు, శూలశక్తినిస్త్రింశై = శూలములు, శక్తులు, ఖడ్గములు మున్నగు, వివిధాయుధ పాణయః (సంతః) = బహువిధము లైన ఆయుధములను చేతులందు ధరించినవారై, వేగేన = వేగముతో, అపతేయుః = మీదబడుదురు.

తాత్పర్యము :- అప్పుడేర్పడిన ఆకోలాహలము నందు ఇంకను భయోద్వేగమును కల్గించుచు రావణుని భటులైన ఆరాక్షస వీరులు శూలములు, శక్తి ఆయుధములు, ఖడ్గములు మున్నగు శస్త్రములను ధరించి నాపైబడుదురు.

శ్లో॥ సంరుద్ధ స్తైస్తు పరితో విధమన్ రక్షసాం బలమ్,
శక్నుయాం నతు సంప్రాప్తుం పరం పారం మహోదధేః.

పదచ్ఛేదము :- సంరుద్ధః - తైః - తు - పరితః - విధమన్ - రక్షసాం - బలమ్, శక్నుయాం - న - తు - సంప్రాప్తుం - పరం - పారం - మహోదధేః.

అన్వయక్రమము :- తైః పరితః సంరుద్ధః రక్షసాం, (తం బలం) విధమన్, మహోదధేః పరం పారంతు సంప్రాప్తుం న శక్నుయామ్.

ప్రతిపదార్థము :- తైః = ఆరాక్షస వీరులచే, పరితః = చుట్టును, సంరుద్ధః = అడ్డగింపబడిన వాడనై, రక్షసాం (తంబలం) =

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గా. శిరోమణి :– రాక్షసవీరులను పరిమార్తునుగాని, సీతమ్మతో మాటాడినట్లు విని రాక్షసు లామెను చంపివేసిన యెడల నాకు అప్పుడు సముద్రమును దాటి మా వారున్నట్టి తీరమును చేరుకొను శక్తి యుండదు.

తాత్పర్యము :– ఆ రాక్షసవీరులు నన్ను చుట్టుముట్టి ఎదుర్కొని నప్పుడు నేను వారిని పరిమార్చుచు సముద్రమును దాటి ఆవలి యొడ్డునకు చేర కొనుటకు వీలు లేక పోవచ్చును.

శ్లో॥ మాం వా గృహ్ణీయు రాప్లుత్య బహవ శ్శీఘ్రకారిణః,
స్యా దియం చాగృహీతార్థా మమచ గ్రహణం భవేత్.

పదచ్ఛేదము :– మాం – వా – గృహ్ణీయుః – అప్లుత్య – బహవః – శీఘ్రకారిణః – స్యాత్ – ఇయం – చ – అగృహీతార్థా – మమ – చ – గ్రహణం – భవేత్.

అన్వయక్రమము :– బహవః శీఘ్రకారిణః అప్లుత్య, మాం గృహ్ణీయుఃవా; ఇయంచ అగృహీతార్థాస్యాత్, మమ గ్రహణంచ భవేత్.

ప్రతిపదార్థము –: శీఘ్రకారిణః = మహావేగము కల్గినట్టి, బహవః = పెక్కు మందివీరులు, అప్లుత్య = ఎగిరి (వచ్చి), మాం = నన్ను, గృహ్ణీయుఃవా = బంధింపవచ్చునమో; ఇయంచ = ఈసీతాదేవి

యును, అగృహీతార్థా స్యాత్ = తెలియని రామవృత్తాంతము గలది కాగలదు. మమ గ్రహణంచ = నాబంధనము కూడ, భవేత్ = సంభవింపవచ్చును.

తాత్పర్యము :- ఎట్లో నేను తప్పించుకొని సముద్రమును దాటి పోవుచున్నను మహాజవ సంపన్నులైన రాక్షస వీరులు పెక్కుమంది నన్ను వెంబడించి ఆకసమునందే బంధింపవచ్చును. నన్నుబంధించినప్పుడు సీతాదేవికి రామ వృత్తాంతము తెలియక పోవుటయు సంభవించును గదా।

శ్లో॥ హింసాభిరుచయో హింస్యురిమాం వా జనకాత్మజామ్,
విపన్నం స్యాత్తతః కార్యం రామసుగ్రీవయో రిదమ్.

పదచ్ఛేదము :- హింసాభిరుచయః - హింస్యుః - ఇమాం- వా - జనకాత్మజామ్ - విపన్నం - స్యాత్ - తతః - కార్యం - రామసుగ్రీవయోః - ఇదమ్.

అన్వయక్రమము :- హింసాభిరుచయః, (రాక్షసాః) ఇమాం జనకాత్మజాం హింస్యుఃవా; తతః; రామసుగ్రీవయోః ఇదం కార్యం విపన్నం స్యాత్.

ప్రతిపదార్థము :- హింసాభిరుచయః = హింస యందు అమిత ప్రీతి గలిగినట్టి రాక్షసాః = రాక్షసులు, జనకాత్మజాం = జనక

శ్లో॥ ఉద్దేశే నష్టమార్గే౽స్మిన్ రాక్షసైః పరివారితే,
సాగరేణ పరిక్షిప్తే గుప్తే వసతి జానకీ. 31

పదచ్ఛేదము :– ఉద్దేశే - నష్టమార్గే - అస్మిన్ - రాక్షసైః పరివారితే - సాగరేణ - పరిక్షిప్తే - గుప్తే - వసతి - జానకీ.

అన్వయక్రమము :– నష్టమార్గే, సాగరేణ పరిక్షిప్తే, రాక్షసైః పరివారితే, అస్మిన్‌గుప్తే ఉద్దేశే జానకీ వసతి.

ప్రతిపదార్థము :– నష్టమార్గే = త్రోవతెన్నులు లేనట్టియు, రాక్షసైః పరివారితే = రాక్షసులచేకావలి యుంచబడినట్టియు, సాగరేణ పరిక్షిప్తే = సముద్రముచే చుట్టబడియున్నట్టియు, అస్మిన్ గుప్తే ఉద్దేశే = ఈరహస్యమైనట్టి ప్రదేశమునందు, జానకీ = సీతాదేవి, వసతి = వసించు చున్నది.

తాత్పర్యము :– ఈ ప్రదేశము చూడగా చేరుటకు త్రోవతెన్నులు లేనిది, నలువైపులను మహాసముద్రముచే మూసివేయ బడినది, రాక్షస భటులచే కావలియుంచ బడినది. ఇట్టి రహస్య ప్రదేశమునందు గదా సీతాదేవి చిక్కుకొని యున్నది.

శ్లో॥ విశస్తే వా గృహీతే వా రక్షోభి ర్మయి సంయుగే,
నాన్యం పశ్యామి రామస్య సాహాయ్యం కార్యసాధనే.

అన్వయక్రమము :- సంయుగే రక్షోభిః మయి విశస్తే - వా గృహీతేవా, రామస్య కార్య సాధనే అన్యం సాహాయ్యం న పశ్యామి.

ప్రతిపదార్థము :- సంయుగే = యుద్ధము నందు, రక్షోభిః = రాక్షసులచే, మయి విశస్తే వా = నేను చంపబడినగాని, గృహీతేవా = బంధింపబడినగాని, రామస్యకార్యసాధనే = శ్రీరాముని కార్యమును సాధించు విషయమున, సాహాయ్యం = సహాయపడునట్టి వానిని, అన్యం = వేఱొకనిని, న పశ్యామి = చూడను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

రా. శిరోమణి :- తన మరణముచే వానర వీరు లెల్లరును విషాదనిమగ్నులై యుందురు గావున సముద్రమును దాటివచ్చుశక్తి మఱివ్వరికిని ఉండదని భావము.

తాత్పర్యము :- ఈ జరుగబోవు యుద్ధమునందు రాక్షసులు నన్ను చంపినను బంధించినను శ్రీరాముని కార్యమును సాధింపగల్గినట్టి వీరుడు వేఱెవ్వడును ఉన్నట్లునాకు గాన్పింపడు.

శ్లో॥ విమృశంశ్చ న పశ్యామి యో హతే మయి వానరః,
శతయోజనవిస్తీర్ణం లంఘయేత మహోదధిమ్. 38

పదచ్ఛేదము -: విమృశన్ - చ - న - పశ్యామి - యః - హతే - మయి - వానరః - శతయోజన విస్తీర్ణం-లంఘయేత - మహోదధిమ్.

శతయోజన విస్తీర్ణం = నూరు యోజనముల వెడల్పు గల్గిన, మహోదధిం = మహాసముద్రమును, యః వానరః = ఏ వానరుడు, లంఘయేత్ = దాటగల్గునో, (తం = అట్టివానిని) విమృశన్ చ = ఆలోచించినను, నపశ్యామి = చూడలేకున్నాను.

తాత్పర్యము :- రక్కసుల చేతిలో నేను మరణించిన యెడల శతయోజన విస్తీర్ణమైన ఈ మహా సముద్రమును దాటగల వానరుడెవ్వడును ఎంత ఆలోచించినప్పటికిని నాకు కాన్పించుటలేదు.

శ్లో॥ కామం హంతుం సమర్థోస్మి సహస్రాణ్యపి రక్షసామ్,
న తు శక్ష్యామి సంప్రాప్తుం పరం పారం మహోదధేః. 34

పదచ్ఛేదము :- కామం - హంతుం - సమర్థః - అస్మి - సహస్రాణి - అపి - రక్షసామ్, న - తు - శక్ష్యామి - సంప్రాప్తుం - పరం - పారం - మహోదధేః॥

అన్వయక్రమము :- రక్షసాం సహస్రాణి అపి కామం హంతుం సమర్థః అస్మి (కిం) తు మహోదధేః పరంపారం సంప్రాప్తుం న శక్ష్యామి.

ప్రతిపదార్థము :- కామం = నిరాటంకముగా, రక్షసాం సహస్రాణి అపి = రాక్షసులను వేలకొలదియైనను, హంతుం = హతమార్చుటకు, సమర్థః అస్మి = సమర్థుడను అగుదును, (కిం) తు = కాని, మహోదధేః = మహాసముద్రము యొక్క, పరం పారం = [illegible]

తిలకము :— సముద్రమును దాటుటకు తన యుద్ధపరిశ్రాంతి
ము రావచ్చునని భావము.

రా. శిరోమణి :— రాక్షసుల చేతిలో సీతమ్మ మరణించు నను
లుచే సముద్రలంఘనమునకు తగిన శక్తి తనకుండదని హనుమ
ంము.

తాత్పర్యము :— ఈ రాక్షస వీరులు ఎన్ని వేలమంది వచ్చినను
ంశయముగా నేను తెగటార్చగలను గాని ఈ మహాసముద్రమును
అవలితీరము చేరుటకు మాత్రము నాకు శక్తి యుండదు.

అసత్యానిచ యుద్ధాని సంశయో మే న రోచతే,
కశ్చ నిస్సంశయం కార్యం కుర్యాత్ప్రాజ్ఞ స్ససంశయమ్

పదచ్ఛేదము :— అసత్యాని - చ - యుద్ధాని - సంశయః
- న - రోచతే, కః - చ - నిస్సంశయం - కార్యం - కుర్యాత్ -
జ్ఞః - ససంశయమ్॥

అన్వయక్రమము —: యుద్ధానిచ అసత్యాని; మే సంశయః న
చతే; కః ప్రాజ్ఞః నిస్సంశయం కార్యం ససంశయం కుర్యాత్ ?

ప్రతిపదార్థము :— యుద్ధానిచ = యుద్ధములును, అసత్యాని=

కలుగుననుట సందేహముగదా ! ఇట్టి సంశయగ్రస్తమైన యత్నము కోరి తెచ్చుకొనుట నాకిష్టములేదు. తెలివైనవాడు ఎవ్వడును నిస్సంశయముగ ఫలమునిచ్చు బాటనువీడి సంశయగ్రస్తమైన మార్గమును చేపట్టడు గదా !

శ్లో॥ ప్రాణత్యాగశ్చ వైదేహ్యా భవే దనభిభాషణే,
ఏష దోషో మహాన్ హి స్యాన్మమ సీతాభిభాషణే॥ 36

పదచ్ఛేదము :- ప్రాణత్యాగః - చ - వైదేహ్యాః - భవేత్ - అనభిభాషణే - ఏషః - దోషః - మహాన్ - హి - స్యాత్ - మమ - సీతాభిభాషణే

అన్వయక్రమము :- అనభిభాషణే వైదేహ్యాః ప్రాణత్యాగః భవేత్; సీతాభిభాషణేహి మమ ఏషః మహాన్ దోషః స్యాత్

ప్రతిపదార్థము :- అనభిభాషణే = మాటాడని యెడల, వైదేహ్యాః = సీతాదేవికి, ప్రాణత్యాగశ్చ భవేత్ = మరణము కలుగవచ్చును, సీతాభిభాషణేహి = సీతమ్మతో మాటాడిన యెడల, మమ=నాకు, ఏషః మహాన్ దోషఃస్యాత్ = ఈ విధమైన మహా దోషము సంభవించును.

శ్లేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

గో. శిరోమణి :- సీతమ్మతో మాటాడిన రాక్షసుల చేతిలో ఆమెకు మరణము సంభవించును. మాటాడకున్నచో స్వయముగనే సీతాదేవి మరణించును. ఇదియే హనుమంతుడు ఊహించిన మహాదోషము.

పాడనిచో భర్తృవియోగ వ్యథచే ఆమె తప్పక మరణించును. అట్లుగాక ఆమె ఎదుట నిలచి రాక్షసస్త్రీలు చూచుచుండగా రాముని వృత్తాంతమును తెలిపినచో ఆ రాక్షసస్త్రీల చేతిలో ఆమెకు మృత్యువు సంభవింపవచ్చును. ఇట్లు ఈ పక్షమున గూడ నాకు మహా దోషమే తటస్థించుచున్నది.

శ్లో॥ భూతా శ్చార్థా వినశ్యంతి దేశకాల విరోధితాః,
విక్లబం దూత మాసాద్య తమ స్సూర్యోదయే యథా. 37

పదచ్ఛేదము :- భూతాః - చ - అర్థాః - వినశ్యంతి - దేశ కాల విరోధితాః - విక్లబం - దూతం - ఆసాద్య - తమః - సూర్యోదయే - యథా.

అన్వయక్రమము :- భూతాః అర్థాశ్చ విక్లబం దూతం ఆసాద్య, సూర్యోదయే తమః యథా, దేశకాల విరోధితాః (సంతః) వినశ్యంతి.

ప్రతిపదార్థము :- భూతాః = సిద్ధించినట్టి, అర్థాశ్చ = కార్యములుగూడ, విక్లబం = మూర్ఖుడైన, దూతం = దూతను, ఆసాద్య = పొంది, సూర్యోదయే = సూర్యోదయ సమయమున, తమః యథా = చీకటివలె, దేశకాల విరోధితాః (సంతః) = దేశకాలములతో విరోధించినవై, వినశ్యంతి = చెడిపోవుచున్నవి.

తాత్పర్యము :- అంతవఱకును చక్కగా నిర్వహింపబడి యున్నట్టి కార్యములు గూడ అవివేకియైన దూతచేతిలో పడిన చెడుట

పదచ్ఛేదము :- అర్థానర్థాంతరే - బుద్ధిః - నిశ్చితా - అపి- న- శోభతే - ఘాతయంతి - హి - కార్యాణి - దూతాః-పండితమానినః.

అన్వయక్రమము :- నిశ్చితాపిబుద్ధిః అర్థానర్థాంతరే నశోభతే పండితమానినః దూతాః కార్యాణి ఘాతయంతిహి.

ప్రతిపదార్థము :- అర్థానర్థాంతరే = కార్యాకార్యవిషయమున, నిశ్చితా బుద్ధిః అపి = నిర్ణయింప బడిన ఆలోచనము గూడ, విక్లబం = అవివేకియైన, దూతం = దూతను, ఆసాద్య = చేరి, నశోభతే = శోభిల్లదు. పండితమానినః = తామే ప్రజ్ఞావంతుల మను కొనునట్టి, దూతాః = దూతలు, కార్యాణి = కార్యములను, ఘాతయంతిహి = చెఱచి వేయు చుందురుగదా.

తాత్పర్యము :- కర్తవ్యా కర్తవ్యములుతెలిసిన పెద్దలు చక్కగా నిర్ణయించి యుంచిన ఆలోచనలుకూడ మూర్ఖుడైన దూతవలన రాణింపులేక నిష్ఫలమగుచున్నవి. తామేగొప్ప ప్రజ్ఞగలవార మనుకొను దూతలు చేపట్టిన కార్యములను తఱచుగా ధ్వంసము చేయుచుందురు.

శ్లో॥ న వినశ్యే త్కథం కార్యం వైక్లబ్యం న కథం భవేత్
లంఘనంచ సముద్రస్య కథంను న వృథా భవేత్ 39

శ్లో॥ కథంను ఖలు వాక్యం మే శృణుయాన్నోద్విజేత వా,
ఇతి సంచింత్య హనుమాం శ్చకార మతిమా న్మతిమ్.

ను - న - వృథా-భవేత్, కథం - ను - ఖలు - వాక్యం - మే - శ్రుణు
యాత్ - న - ఉద్విజేత -థా ఇతి - సంచింత్య - హనుమాన్ - చకార
మతిమాన్ - మతిమ్.

అన్వయక్రమము :- కథం కార్యం నవినశ్యేత్: కథం వైక్లబ్యం నభవేత్? కథంను సముద్రస్య లంఘనం వృథాన భవేత్, కథంను మే వాక్యం సీతా శ్రుణుయాత్? నవా ఉద్విజేత? ఇతి మతిమాన్ హనుమాన్ సంచింత్య మతిం చకార.

ప్రతిపదార్థము :- కథం = ఎట్లు, కార్యం = పని, న వినశ్యేత్ = చేడిపోవక యుండును? కథం = ఎట్లు, వైక్లబ్యం = కలవరపాటు చర్య. న భవేత్ = జరుగక యుండును, కథంను = ఎట్లుగా, సముద్రస్య లంఘనం = సముద్ర లంఘనము. వృథా న భవేత్ = వ్యర్థము గాక యుండును, కథంను = ఎట్లుగా, మే = నాయొక్క, వాక్యం = వచనమును, (సీతా = సీతాదేవి) శ్రుణుయాత్ = ఆలకించును? నవా ఉద్విజేత = భయచకితురాలు గాక యుండును, ఇతి = అని, మతిమాన్ = భవిష్యత్తు నూహించు ప్రజ్ఞ గలవాడైన, హనుమాన్ = హనుమంతుడు, సంచింత్య = ఆలోచించి, మతిం = ఉత్తమ మైనట్టి నిర్ణయమును, చకార = చేసెను.

తాత్పర్యము :- నా స్వామి కార్యము ఎట్లు చెడిపోవక యుండును ? కలవరపాటునకు తావులేకుండ కార్యము నెట్లు సాధింతును? నా సముద్ర లంఘనప్రయాసము వ్యర్థము గాకుండ ఎట్లు ఫలించును? నా సందేశవచనములను సీతమ్మ ఎటు నిర్భయముగా వినగలును ? విన్న

పదచ్ఛేదము :- రామం - అక్లిష్టకర్మాణం - స్వబంధుం - అనుకీర్తయన్ - న - ఏనాం - ఉద్వేజయిష్యామి - తద్బంధు గతమానసామ్.

అన్వయక్రమము :- అక్లిష్ట కర్మాణం స్వబంధుం రామం అనుకీర్తయన్ తద్బంధు గతమానసాం ఏనాం న ఉద్వేజయిష్యామి.

ప్రతిపదార్థము :- అక్లిష్టకర్మాణం = అక్లేశకరముగ కృత్యములు గావించు వాడును, స్వబంధుం = తనకు అప్తుడును అగు, రామం = శ్రీరాముని, అనుకీర్తయన్ - ప్రశంసించుచు, తద్బంధు గతమానసాం = తనకు అప్తుడైన అతనియందే లగ్నమైయున్న మనస్సు కల్గినట్టి, ఏనాం = ఈ సీతాదేవిని, న ఉద్వేజ యిష్యామి = భయము కలుగకుండ చేసెదను.

తాత్పర్యము :- పరులకు క్లేశము సహింపని ఆచరణము కల వాడును, తనకత్యంత ప్రియుడు నగు శ్రీరాముని గుణవైభవమును కీర్తించుచు ఈ సీతమ్మ మనస్సునకు ఉద్వేగము కలుగకుండ నా మాటలు వినునట్లు చేసెదను.

శ్లో॥ ఇక్ష్వాకూణాం వరిష్ఠస్య రామస్య విదితాత్మనః,
శుభాని ధర్మయుక్తాని వచనాని సమర్పయన్. 42

శ్లో॥ శ్రావయిష్యామి సర్వాణి మధురాం ప్రబ్రువన్ గిరమ్,

శ్రావయిష్యామి - సర్వాణి - మధురాం - ప్రబ్రువన్ - గిరమ్ - శ్రద్ధాస్యతి - యథా - హి - ఇయం - తథా - సర్వం - సమాదధే.

అన్వయక్రమము :- ఇక్ష్వాకూణాం వరిష్ఠస్య, విదితాత్మనః రామస్య, ధర్మయుక్తాని, శుభాని వచనాని సమర్పయన్, మధురాం గిరం ప్రబ్రువన్ సర్వాణి శ్రావయిష్యామి; ఇయం యథా శ్రద్ధాస్యతి, తథా సర్వం సమాదధే.

ప్రతిపదార్థము :- ఇక్ష్వాకూణాం = ఇక్ష్వాకు వంశము వారిలో, వరిష్ఠస్య = శ్రేష్ఠుడై, విదితాత్మనః = ఆత్మ వేదియైనట్టి, రామస్య = రాముని యొక్క, ధర్మయుక్తాని = ధర్మోపేతములైనట్టి, శుభాని వచనాని = మంగళ కరమైనట్టి వచనములను, సమర్పయన్ = నివేదించుచు, మధురాం = తీయని, గిరం = మాటను, ప్రబ్రువన్ = పలుకుచు, సర్వాణి = అన్ని విషయములను, శ్రావయిష్యామి = వినిపించెదను, ఇయం = ఈ సీతమ్మ, యథా = ఏ విధముగా, శ్రద్ధాస్యతి = నమ్మగలదో, తథా = ఆవిధముగా, సర్వం = సమస్తమును, సమాదధే = సమకూర్చెదను.

తాత్పర్యము :- ఇక్ష్వాకు కుల భూషణుడును ఆత్మజ్ఞుడును అగు శ్రీరాముడు తెలుపుమన్న ధార్మికములైన శుభవచనముల నన్నింటిని మధురమైన వాక్కులతో ఈమె జాగ్రత్తగా విని నమ్మకము నొందునట్లు సముచితమైన రీతిలో ఈమెకు వినిపించెదను.

శ్లో॥ ఇతి స బహువిధం మహానుభావో
జగతిపతేః ప్రమదా మవేక్షమాణః,

మధుర మవితథం జగాద వాక్యం
ద్రుమవిటపాంతర మాస్థితో హనూమాన్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే సుందరకాండే
"హనుమత్ కృత్యాకృత్యవిచారణం" నామ
త్రింశ స్సర్గః

పదచ్ఛేదము :- ఇతి - సః - బహువిధం - మహానుభావః - జగతిపతేః - ప్రమదాం - అవేక్షమాణః - మధురం - అవితథం - జగాద - వాక్యం - ద్రుమవిటపాంతరం - ఆస్థితః - హనుమాన్.

అన్వయక్రమము -: మహానుభావః సః హనుమాన్, ఇతి బహువిధం (విచింత్య) జగతిపతేః ప్రమదాం అవేక్షమాణః, ద్రుమవిట పాంతరం అస్థితః, మధురం, అవితథం వాక్యం జగాద.

ప్రతిపదార్థము :- మహానుభావః = మహాత్ముడైనట్టి, సః హనుమాన్ = ఆ హనుమ, ఇతి = ఇట్లు, బహువిధం = పెక్కుభంగుల, (విచింత్య = ఆలోచించి) జగతిపతేః = జగత్ప్రభువైన శ్రీరాముని యొక్క, ప్రమదాం = ధర్మపత్నిని, అవేక్షమాణః = దర్శించుచున్న వాడై, ద్రుమవిటపాంతరం = శింశుపావృక్షము యొక్క కొమ్మచాటున, ఆస్థితః = ఆసీనుడై, మధురం = మధురమును, అవితథం = అమోఘ మును అగు, వాక్యం = వచనమును, జగాద = పలికెను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

స్వయముగనే అహ్లాదకరములు. ఇప్పుడు మనసునకు అహ్లాదకరత్వము శబ్ద మూలమున నని తెలియగునది. ఈ వాక్యములు సీతమ్మ వినిన తోడనే సంతోషపడి ప్రాణత్యాగ ప్రయత్నము మానునని భావము. ఏయుద్దేశ్యముతో ఆమాటలు చెప్పదలెనో దానిని నెఱవేర్చు శక్తి యాశబ్దములందుండు గలదని భావము.

తాత్పర్యము :— మహాత్ముడైన ఆహనుమంతుడు జగత్ప్రభువైన శ్రీరాముని అర్ధాంగిని అవలోకించుచు, ఇట్లు బహువిధములుగ ఆలోచించి తాను కూర్చున్న అశింశుపావృక్షము కొమ్మ చాటునకు చేరి మధురములగు సత్యములును గల వచనములతో ఇట్లు పలికెను.

ఇతి శ్రీమత్సుందర కాండమునకు
"సుబోధిని" యను ఆంధ్రవివరణమున
"హనుమద్వాక్యకర్తృత్వ విచారణము" అను
ముప్పదవ సర్గము.

శ్రీ రామాయ నమః
శ్రీరామానుజ గురుభ్యో నమః

ఏకత్రింశస్సర్గః

ప్రతిపదార్థము :- మహాకపిః = వానర శ్రేష్ఠుడైనట్టి హనుమంతుడు, ఏవం = ఈరీతిగా, బహువిధాం = పలు విధములగు, చింతాం = ఆలోచనను, చింతయిత్వా = ఆలోచించి, వైదేహ్యాః - సీతాదేవికి, సంశ్రవే = వినపడు నట్లుగా (అనగా సమీపమునందు) మధురం = మధురమైన, వాక్యం = వచనమును, వ్యాజహార = పలికెను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- 'సంశ్రవే మధురం' అర్థావబోధము అక్కర లేకుండగనే, శ్రవణ మాత్రము చేతనే, పూర్వాపర సందర్భ జ్ఞానము గూడ కోరకుండగనే వినినంతనే మధురమై యుండునట్టి వచనములని భావము. వైదేహ్యాః—దేహభ్రాంతి లేని జానకీదేవికి కూడ హనుమ వచనములు శ్రవణ మధురములై యున్నవి

తాత్పర్యము :- వానర శ్రేష్ఠుడైన హనుమ ఈ రీతిగా రామ సందేశ కథనము కొఱకై, బహు విధములుగ ఆలోచనము చేసి, సీతాదేవికి మాత్రము వినిపించునట్లు సమీపమునకుచేరి చాటుగనే యుండి, శ్రవణ మధురములైన వచనములతో ఇట్లు పలికెను.

శ్లో॥ రాజా దశరథో నామ రథకుంజరవాజిమాన్,
పుణ్యశీలో మహాకీర్తి రృజు రాసీన్మహాయశాః. 2

పదచ్ఛేదము :- రాజా - దశరథః - నామ - రథకుంజర

అన్వయక్రమము :- దశరథః నామ, రథకుంజర వాజిమాన్, పుణ్యశీలః, మహాకీర్తిః ఋజుః, మహాయశాః, రాజా ఆసీత్.

ప్రతిపదార్థము :- దశరథః నామ = దశరథుడని విఖ్యాతి నొందినట్టి, రథకుంజర వాజిమాన్ = మేలైన రథములు, గజములు, అశ్వములును గలవాడును, పుణ్యశీలః = పవిత్ర శీలుడును, మహాకీర్తిః = గొప్పకీర్తిగల వాడును, ఋజుః = సరళప్రవర్తనుడును, మహాయశాః = ఘనమైన యశస్సుగలవాడు నగు, రాజా = భూపతి, ఆసీత్ = ఉండెను.

తాత్పర్యము :- పూర్వము గొప్పదైన రథసంపద, గజ సంపద, అశ్వ సంపదయు గల్గినవాడును, పుణ్యచరిత్రుడును, మహాకీర్తి సంపన్నుడును, ఋజుప్రవర్తనుడును, యశశ్శాలియు నగు, దశరథుడను జగత్ప్రసిద్ధుడైన రాజు ఉండెను.

శ్లో॥ రాజర్షీణాం గుణశ్రేష్ఠ స్తపసా చర్షిభి స్సమః,
చక్రవర్తికులే జాతః పురందరసమో బలే. 3

పదచ్ఛేదము :- రాజర్షీణాం - గుణశ్రేష్ఠః - తపసా - చ - ఋషిభిః - సమః - చక్రవర్తికులే - జాతః - పురందరసమః - బలే.

అన్వయక్రమము :- సుగమము.

ప్రతిపదార్థము :- (సః = ఆ దశరథుడు) రాజర్షీణాం = రాజర్షులలో, గుణశ్రేష్ఠః = గొప్పగుణములచే ఎన్నదగి నట్టివాడు, తపసా = తపస్సంపదచే, ఋషిభిః = మహాఋషులతో, సమః = సమ మైనవాడు, చక్రవర్తికులే = చక్రవర్తుల వంశమునందు, జాతః = జనించిన వాడు, బలే = పరాక్రమమునందు, పురందరసమః = దేవే-

పములందు ఉప[illegible]

శ్లో॥ అహింసారతి రక్షుద్రో, ఘృణీ సత్యపరాక్రమః,
ముఖ్య శ్చేక్ష్వాకువంశస్య లక్ష్మీవాన్ లక్ష్మివర్ధనః

పదచ్ఛేదము :- అహింసారతిః - అక్షుద్రః - ఘృణీ - సత్యపరాక్రమః - ముఖ్యః - చ - ఇక్ష్వాకువంశస్య - లక్ష్మీవాన్ - లక్ష్మివర్ధనః.

అన్వయక్రమము :- సుగమము.

ప్రతిపదార్థము :- అహింసారతిః = అహింస యందు ప్రీతి గలవాడును, అక్షుద్రః = నీచస్వభావములేని వాడును, ఘృణీ = దయా వంతుడును, సత్యపరాక్రమః = అమోఘమైన పరాక్రమముగలవాడును, ఇక్ష్వాకు వంశస్య ముఖ్యః = ఇక్ష్వాకు వంశములో అగ్రగణ్యుడును, లక్ష్మీవాన్ = గొప్పసంపదలు గలవాడును, లక్ష్మివర్ధనః = సర్వసంపదలను పెంపొందించు నట్టి వాడును.

తాత్పర్యము :- ఆ దశరథుడు అహింసా వ్రతముగలవాడు ఉత్తముడు, దయాళువు, అమోఘపరాక్రముడు, ఇక్ష్వాకు వంశ విభూషణుడు, సర్వసంపదల కాస్పదమైనవాడు మఱియు సమస్త సంపదలను వృద్ధిచేయు శక్తిగలవాడు.

శ్లో॥ పార్థివవ్యంజనై ర్యుక్తః పృథుశ్రీః పార్థివర్షభః,
పృథివ్యాం చతురంతాయాం విశ్రుత స్సుఖద స్సుఖీ.

విస్తారమైనట్టి సంపదగలవాడు, పార్థివర్షభః = రాజులలో అగ్రగణ్యుడు, చతురంతాయాం = చతుస్సముద్ర పర్యంతమైన, పృథివ్యాం = భూమండలమునందు. విశ్రుతః = విఖ్యాతి నొందినవాడు, సుఖదః = (ప్రజలను) సుఖపెట్టువాడు, సుఖీ = (తాను) సుఖముగ నుండువాడు.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- పార్థివవ్యంజనైః యుక్తః-ఛత్రచామరాది రాజచిహ్నములు గల్గి యుండుటయేగాక, సాముద్రిక శాస్త్ర సమ్మతమైన రాజోచితమైన శరీరలక్షణము లన్నియు గల వాడని భావము.

తాత్పర్యము :- ఆదశరథుడు సమస్తరాజ లక్షణములతో ప్రకాశించునట్టివాడు. అమితమైన సంపదలు గలవాడు. చక్రవర్తులలో అగ్రేసరుడు. చతుస్సముద్ర వలయిత భూమండలము నందెల్ల ఖ్యాతి గన్నట్టివాడు, తన వారి నెల్లరను చింతలులేకుండ సుఖపెట్టువాడు. మఱియు తాను నిర్విచారముగ నుండి సుఖింపగలవాడు.

శ్లో॥ తస్య పుత్రః ప్రియో జ్యేష్ఠ స్తారాధిప నిభాననః,
రామో నామ విశేషజ్ఞః శ్రేష్ఠ స్సర్వధనుష్మతామ్.

పదచ్ఛేదము :- తస్య - పుత్రః - ప్రియః - జ్యేష్ఠః - తారాధిపనిభాననః - రామః - నామ - విశేషజ్ఞః - శ్రేష్ఠః - సర్వధనుష్మతామ్.

అన్వయక్రమము :- తస్య, రామః నామ, తారాధిపనిభాననః, విశేషజ్ఞః సర్వధనుష్మతాం శ్రేష్ఠః, జ్యేష్ఠః, పుత్రః ప్రియః (ఆసీత్).

సర్వధర్మ విశేషముల నెఱిగిన వాడును, సర్వధనుష్మతాం = విలుకాండ్రం దరిలోను, శ్రేష్ఠః = మేటియైన వాడును అగు, రామః = రాముడను, నామ = పేరుగల, జ్యేష్ఠః పుత్రః = పెద్దకుమారుడు, ప్రియః (ఆసీత్) = ప్రీతిపాత్రుడై యుండెను.

తాత్పర్యము :— ఆదశరథునకు చంద్రునివలె సుందరమైన ముఖము కలిగి, సర్వశాస్త్ర విశేషములను తెలిసి, ధనుర్ధారులలో మేటి యనిపించుకొన్న పెద్ద కుమారుడగు శ్రీరాముడు అత్యంత ప్రీతి పాత్రుడై యుండెను.

శ్లో॥ రక్షితా స్వస్య ధర్మస్య స్వజనస్యచ రక్షితా,
రక్షితా జీవలోకస్య ధర్మస్యచ పరంతపః. 7

పదచ్ఛేదము :— రక్షితా - స్వస్య - ధర్మస్య - స్వజనస్య - చ - రక్షితా - రక్షితా - జీవలోకస్య - ధర్మస్య - చ - పరంతపః.

అన్వయక్రమము :— పరంతపః [సః]. స్వస్యధర్మస్య రక్షితా, స్వజనస్యచ రక్షితా, జీవలోకస్య, ధర్మస్యచ రక్షితా.

ప్రతిపదార్థము :— పరంతపః [సః] = శత్రువులనుతపింప చేయునట్టి ఆ శ్రీరాముడు, స్వస్య ధర్మస్య రక్షితా = తనధర్మమును కాపాడు నట్టివాడు, జీవలోకస్య = ప్రాణిలోకమునకు, రక్షితా = రక్షకుడైనవాడు, ధర్మస్యచ = [వర్ణాశ్రమ] ధర్మమునకు గూడ, రక్షితా = రక్షకుడై నట్టివాడు.

పాఠాంతరము :— మొదటి ధర్మస్య, అను పదమునకు

వాసుదేవస్వామి :- అన్నివిషయములు యెఱుగును వ్యాఖ్యను
అనగా సర్వజ్ఞత్వ సర్వశక్తి మత్త్వ సంహారకత్వ సర్వరక్ష కత్వాది గుణములు గలవాడు.

"ఓహో యెవరో నామగని పేరు ఇచ్చట చెప్పుచున్నారే, ఆయన గుఱించి ఇంకను ఏమి చెప్పునో విందును గాక" యని, తహ తహతో చెవియొగ్గి హృదయ కమలము విచ్చి వినుచున్నది సీతమ్మ.

తాత్పర్యము :- శత్రుసంహారకుడైన ఆ శ్రీరాముడు తన ధర్మమును తాను ఏమఱక పాలించునట్టివాడు; తన వారి నెల్లరిని కాపాడు నట్టివాడు; సమస్త ప్రాణి లోకమును, ఎల్లవారి ధర్మములను కూడ రక్షించు నట్టివాడు.

శ్లో॥ తస్య సత్యాభిసంధస్య వృద్ధస్య వచనాత్పితుః,
సభార్యస్సహచ భ్రాత్రా వీరః ప్రవాజితో వనమ్. 8

పదచ్ఛేదము :- తస్య - సత్యాభిసంధస్య - వృద్ధస్య - వచనాత్ - పితుః - సభార్యః - సహ - చ - భ్రాత్రా - వీరః - ప్రవ్రాజితః, వనమ్.

అన్వయక్రమము :- సత్యాభిసంధస్య, వృద్ధస్య, తస్యపితుః వచనాత్, సభార్యః, భ్రాత్రాసహచ (సః) వీరః వనం ప్రవ్రాజితః.

ప్రతిపదార్థము :- సత్యాభిసంధస్య = సత్యము తప్పనట్టి వాడును, వృద్ధస్య = వృద్ధుడును, అగు, తస్య పితుః = ఆతని తండ్రి

తండ్రియైన దశరథుడు తనభార్యయైన కైక కిచ్చిన వరముల ననుసరించి, ధర్మవీరుడగు ఆ శ్రీరాముడు తన భార్యతోడను తమ్మునితోడను రాజ్యముపీడి అడవికి వెడలెను.

శ్లో॥ తేన తత్ర మహారణ్యే మృగయాం పరిధావతా,
రాక్షసా నిహతా శ్శూరా బహవః కామరూపిణః. 9

పదచ్ఛేదము :- తేన - తత్ర - మహారణ్యే - మృగయాం పరిధావతా - రాక్షసాః - నిహతాః - శూరాః - బహవః - కామరూపిణః.

అన్వయక్రమము :- తత్ర మహారణ్యే మృగయాం పరిధావతా తేన బహవః శూరాః, కామరూపిణః రాక్షసాః నిహతాః.

ప్రతిపదార్థము :- తత్ర మహారణ్యే = ఆఘోరాటవి యందు మృగయాం పరిధావతా = వేటనుగూర్చి పరిభ్రమించుచున్న, తేన = ఆ శ్రీరామునిచే, కామరూపిణః = కామరూపులైనట్టియు, శూరాః = వీరులైనట్టియు, బహవః రాక్షసాః = పెక్కుమంది రాక్షసులు, నిహతాః = వధింపబడిరి.

తాత్పర్యము :- ఆ మహారణ్యము నందు వేటాడుటకై సంచరించుచు ఆ శ్రీరాముడు కామరూపధరులైన మహావీరులగు పెక్కుమంది దుష్టరాక్షసులను వధించెను.

శ్లో॥ జనస్థానవధం శ్రుత్వా హతౌచ ఖరదూషణౌ,
తత స్త్వమర్షాపహృతా జానకీ రావణేన తు,
వంచయిత్వా వనేరామం మృగరూపేణ మాయయా

పదచ్ఛేదము :– జనస్థానవధం – శ్రుత్వా – హతౌ – చ – ఖరదూషణౌ – తతః – తు – అమర్షాపహృతా – జానకీ – రావణేన – తు – వంచయిత్వా – వనే – రామం – మృగరూపేణ – మాయయా.

అన్వయక్రమము :– జనస్థానవధం, హతౌ ఖరదూషణౌ చ, శ్రుత్వా, రావణేన మాయయా మృగరూపేణ వనే రామం వంచయిత్వా, జానకీ తతః అమర్షాపహృతా.

ప్రతిపదార్థము :– జనస్థానవధం = జనస్థానము నందలి రాక్షసుల సంహారమును గూర్చియు, హతౌ ఖరదూషణౌ చ = చంపబడిన ఖరదూషణులను గూర్చియు, శ్రుత్వా = విని, రావణేన = రావణాసురునిచే, మాయయా = మాయచే, మృగరూపేణ = లేడిరూపమున, వనే = అరణ్యమునందు, రామం = శ్రీరాముని, వంచయిత్వా = మోసగించి, తతః = ఆయడవి నుండి, జానకీ = సీతాదేవి. అమర్షాపహృతా = క్రోధముతో అపహరింప బడినది.

తాత్పర్యము :– ఆయరణ్యమున జనస్థానమునందలి రాక్షసులవధను గూర్చియు, వధింపబడిన ఖరదూషణాదులను గూర్చియు విని రావణుడు బంగారులేడి రూపమున రాముని వంచించి, ఆయడవి యందున్న సీతాదేవిని. తనక్రోధమునకు ప్రతీకారముగా దొంగిలించు కొని పోయెను.

శ్లో॥ స మార్గమాణ స్తాం దేవిం రామ స్సీతా మనిందితామ్

సుగ్రీవం నామ వానరం మిత్రం ఆససాద.

ప్రతిపదార్థము :- సః రామః = ఆ శ్రీరాముడు, అనిందితాం = ఉత్తమురాలైనట్టి, తాం సీతాం దేవీం = ఆసీతాదేవిని, మార్గమాణః = వెదకుచున్నవాడై, వనే = అరణ్యమునందు, సుగ్రీవంనామ వానరం = సుగ్రీవుడను వానరరాజును, మిత్రం = మిత్రునిగా, ఆససాద = పొందెను.

తాత్పర్యము :- ఆ శ్రీరాముడు పవిత్రురాలైన తన భార్యయగు సీతాదేవిని అన్వేషించుచుండగా ఆయరణ్యమునందు సుగ్రీవుడనెడి వానర శ్రేష్ఠుడు మిత్రుడుగా లభించెను.

శ్లో॥ తత స్స వాలినం హత్వా రామః పరపురంజయః,
ప్రాయచ్ఛ త్కపిరాజ్యం త త్సుగ్రీవాయ మహాబలః.12

పదచ్ఛేదము :- తతః - సః - వాలినం - హత్వా - రామః - పరపురంజయః - ప్రాయచ్ఛత్ - కపిరాజ్యం - తత్ - సుగ్రీవాయ - మహాబలః.

అన్వయక్రమము :- తతః మహాబలః పరపురంజయః సః రామః వాలినం హత్వా తత్కపిరాజ్యం సుగ్రీవాయ ప్రాయచ్ఛత్.

ప్రతిపదార్థము :- తతః = పిమ్మట, మహాబలః = మహాబలాఢ్యుడును, పరపురంజయః = శత్రుపుర విజేతయునగు, సః రామః = ఆ శ్రీరాముడు, వాలినం = వాలిని, హత్వా = చంపి, తత్ కపిరాజ్యం = ఆ వానర రాజ్యమును, సుగ్రీవాయ = సుగ్రీవునకు, ప్రాయచ్ఛత్ = ...

సుగ్రీవునకు శత్రువగు వాలిని సంహరించి, ఆతని అధీనమున నున్న వానర రాజ్యమును సుగ్రీవున కొసగెను.

శ్లో॥ సుగ్రీవేణా పి సందిష్టా హరయః కామరూపిణః,
దిక్షు సర్వాసు తాం దేవీం విచిన్వంతి సహస్రశః. 13

పదచ్ఛేదము :- సుగ్రీవేణ -అపి - సందిష్టాః - హరయః- కామరూపిణః - దిక్షు - సర్వాసు - తాం - దేవీం - విచిన్వంతి - సహస్రశః.

అన్వయక్రమము :- సుగ్రీవేణ సందిష్టాః కామరూపిణః హరయఃఅపి సహస్రశః తాందేవీం సర్వాసు దిక్షు విచిన్వంతి.

ప్రతిపదార్థము :- సుగ్రీవేణ = సుగ్రీవునిచే, సందిష్టాః = ఆజ్ఞాపింప బడినట్టి, కామరూపిణః = కామరూపధరులైనట్టి, హరయఃఅపి = వానరులుగూడః సహస్రశః = వేలకొలదిగ, సర్వాసు దిక్షు = అన్ని దిక్కులయందును, తాందేవీం = ఆ సీతాదేవిని, విచిన్వంతి = వెదకుచున్నారు.

తాత్పర్యము :- వానరరాజైన సుగ్రీవునిచే ఆజ్ఞాపింపబడి వేలకొలది కామరూపులైన వానరులు అన్నిదిక్కులయందును ఆ సీతమ్మ కొఱకై వెదకుచున్నారు.

శ్లో॥ అహం సంపాతివచనా చ్ఛతయోజన మాయతమ్,
అస్యా హేతో ర్విశాలాక్ష్యా స్సాగరం వేగవాన్ ప్లుతః.

అన్వయక్రమము :- [illegible]

హేతోః శతయోజనం ఆయతం సాగరం వేగవాన్ అహం ప్లుతః.

ప్రతిపదార్థము :- సంపాతివచనాత్ = సంపాతియను పక్షి యొక్క మాటవలన, అస్యాః విశాలాక్ష్యాః హేతోః = ఈ పద్మాక్షి యగు సీతాదేవి కొఱకై, శతయోజనం ఆయతం = నూరామడల పొడవుగల, సాగరం = సముద్రమును, వేగవాన్ అహం = మహావేగము లవాడనైన నేను, ప్లుతః = దాటితిని.

తాత్పర్యము :- సంపాతి యనుపక్షి చెప్పినమాట ననుసరించి ఈ మహనీయురాలినిమిత్తమై శతయోజన విస్తీర్ణమైన ఈ సాగరమును తరించి మహావేగముతో నే నిటకు చేరుకొంటిని.

శ్లో॥ యథారూపాం యథావర్ణాం యథాలక్ష్మీంచ
నిశ్చితామ్,
అశ్రౌషం రాఘవస్యాహం సేయ మాసాదితా మయా.

పదచ్ఛేదము :- యథారూపాం - యథావర్ణాం - యథాలక్ష్మీం - చ - నిశ్చితామ్ - అశ్రౌషం - రాఘవస్య - అహం - సా - ఇయం - ఆసాదితా - మయా.

అన్వయక్రమము :- రాఘవస్య [ముఖాత్] యథారూపాం, యథా వర్ణాం, యథాలక్ష్మీంచ నిశ్చితాం అహం అశ్రౌషం, సా ఇయం మయా ఆసాదితా.

నిశ్చితాం - నిశ్చయింపబడినదిగా, అహం = నేను, అశ్రౌషం = విని యుంటినో, సా ఇయం = అవితథమైనట్టి ఈమె, మయా = నాచేత ఆసాదితా = పొందబడినది (కనుగొన బడినది).

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

బొంబాయిపాఠము :- యథాలక్ష్మీంచ నిశ్చితాం అను దానికి బదులుగా, "యథాలక్ష్మవతించ తాం" అని గలదు.

వాసుదాసస్వామి :- రామచంద్రమూర్తి చెప్పిన ఆకారము, వర్ణము, కాంతి, గుణము, సౌందర్యము గల ఈ త్రివ్రతను నాపూర్వ పుణ్య ఫలమున చూచితిని.

తాత్పర్యము :- శ్రీరాముని మాటలను బట్టి ఆమె ఎట్టి స్వరూపము గలదై ఎట్టివర్ణముతో, ఎట్టి సౌందర్యముతో, ఎట్టిశుభలక్షణములతో, మన్నట్టిదిగా తెలిసికొంటినో సరిగా అట్టి ఆకృతియేగల ఈమె నాకు లభించినది.

శ్లో॥ విరరామైవ ముక్త్వా సౌ వాచం వానరపుంగవః,
జానకీ చాపి తచ్ఛ్రుత్వా పరం విస్మయ మాగతా. 16

పదచ్ఛేదము :- విరరామ - ఏవం - ఉక్త్వా -అసౌ-వాచం - వానరపుంగవః - జానకీ - చ - అపి - తత్ - శ్రుత్వా - పరం - విస్మయం - అగతా.

అన్వయక్రమము :- అసౌ వానరపుంగవః ఏవం వాచ

పలికి, విరరామ = ఊరకుండెను, జానకీ చ అపి = సీతాదేవియును, తత్ = ఆ మాటను, శ్రుత్వా = విని, పరంవిస్మయం అగతా = మిక్కిలి ఆశ్చర్యము నొందెను.

తాత్పర్యము :- హనుమ ఈ విధముగ పలికి ఊరకుండెను. సీతాదేవి అది అంతయువిని మిక్కిలి ఆశ్చర్యము నొందెను.

శ్లో॥ తత స్సా వక్రకేశాంతా సుకేశీ కేశసంవృతమ్,
ఉన్నమ్య వదనం భీరు శ్శింశుపావృక్ష మైక్షత. 17

పదచ్ఛేదము :- తతః - సా వక్రకేశాంతా - సుకేశీ - కేశసంవృతమ్ - ఉన్నమ్య - వదనం - భీరుః - శింశుపావృక్షం - ఐక్షత.

అన్వయక్రమము :- తతః వక్రకేశాంతా సుకేశీ సాభీరుః కేశసంవృతం వదనం ఉన్నమ్య శింశుపావృక్షం ఐక్షత.

ప్రతిపదార్థము :- తతః = పిమ్మట, వక్రకేశాంతా = వంకరగనున్న ముంగురులు గలిగినట్టియు, సుకేశీ = సుందరమైన కేశములు గల్గినట్టియు, సా భీరుః = అ భీతచిత్తురాలైన సీతాదేవి, కేశసంవృతం = జుట్టుచేకప్పబడినట్టి, వదనం = ముఖమును, ఉన్నమ్య = పైకిఎత్తి, శింశుపావృక్షం = శింశుపావృక్షమును, ఐక్షత = చూచెను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- కేశసంవృతం వదనం - సంస్కార రాహిత్యముచే చెదరి సీతాదేవి జుట్టు ముఖముపై బడియుండెనని భావము.

ప్రక్కలకు తప్పించి సవరించుకొని భీతచిత్తురాలై ఆ సీతాదేవి ముఖము పైదికి ఎత్తి శింశుపావృక్షమును చూచెను.

శ్లో॥ నిశమ్య సీతా వచనం కపేశ్చ
దిశశ్చ సర్వాః ప్రదిశశ్చ వీక్ష్య,
స్వయం ప్రహర్షం పరమం జగామ
సర్వాత్మనా రామ మనుస్మరంతీ ॥ 19

పదచ్ఛేదము :- నిశమ్య - సీతా - వచనం-కపేః-చ-దిశః-చ- సర్వాః - ప్రదిశః - చ- వీక్ష్య - స్వయం- ప్రహర్షం - పరమం- జగామ - సర్వాత్మనా - రామం - అనుస్మరంతీ॥

అన్వయక్రమము :- సీతా కపేఃవచనం నిశమ్య సర్వా దిశః ప్రదిశఃచ వీక్ష్యన సర్వాత్మనా రామం అనుస్మరంతీ స్వయం పరమం ప్రహర్షం జగామ.

ప్రతిపదార్థము :- సీతా = సీతాదేవి, కపేః = హనుమ యొక్క, వచనం = మాటను, నిశమ్య = ఆకర్ణించి, సర్వాః దిశః చ = అన్నిదిక్కులను, ప్రదిశఃచ = మూలలను గూడ, వీక్ష్య = చూచి సర్వాత్మనా =ఏకాగ్ర చిత్తముతో, రామం = శ్రీరాముని, అనుస్మరంతీ = ధ్యానించు చున్నదై, స్వయం = తాను, పరమం = గొప్పదైన, ప్రహర్షం = మహానందమును, జగామ = పొందెను.

న్నిరీక్షమాణా త మచింత్యబుద్ధిమ్,
దదర్శ పింగాధిపతే రమాత్యం
వాతాత్మజం సూర్య మి వోదయస్థమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే సుందరకాండే
"రామవృత్తాంత కీర్తనం" నామ
ఏకత్రింశ స్సర్గః

పదచ్ఛేదము :- సా - తిర్యక్ - ఊర్ధ్వం - చ - తథా - అపి - అధస్తాత్ - నిరీక్షమాణా - తం - అచింత్య బుద్ధిమ్, - దదర్శ - పింగాధిపతేః - అమాత్యం - వాతాత్మజం - సూర్యం -ఇవ- ఉదయస్థమ్.

అన్వయక్రమము :- సా తిర్యక్ ఊర్ధ్వంచ, తథా అధస్తాత్ అపి నిరీక్షమాణా, ఉదయస్థం సూర్యంఇవ, తం అచింత్యబుద్ధిం, పింగాధిపతేః అమాత్యం వాతాత్మజం దదర్శ.

ప్రతిపదార్థము :- సా = అసీతాదేవి, తిర్యక్ =అడ్డముగను, ఊర్ధ్వంచ = మీదుగను, తథా = అట్లే, అధస్తాత్ అపి = క్రిందుగను గూడ, నిరీక్షమాణా = పరికించి చూచుచున్నదై ..ఉదయస్థం సూర్యం, ఇవ = ఉదయమున నున్న సూర్యునివలె నున్నట్టి, అచింత్యబుద్ధిం =

అమితమైన ప్రజ్ఞగల, పింగాధిపతేః అమాత్యం = సుగ్రీవుని సచివుడైనట్టి, తం వాతాత్మజం = ఆవాయునందనుని, దదర్శ = అవలోకించెను.

విశేషార్థములు – వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :– హనుమ మాటలు వినుచునే ఆమాటలు పలుకుచున్నవ్యక్తి భయంకరమైన ఈ ప్రదేశమునకు వచ్చినవాడనగా అద్భుతమైన ప్రజ్ఞగల వాడనియును, అతని కంఠస్వర విశేషమును బట్టి, ఈతడు వానరుడు, తనరాజైనవాని కోరికపై ఆరాజ కార్యమును సాధించుటకు వచ్చిన మహనీయుడనియును, రాముని ప్రాణములును, తన ప్రాణములును, సర్వజీవుల ప్రాణములును నిలుపగలిగిన వాయుదేవుని పుత్రుడేయనియును ఆమె చక్కగా గ్రహించినదని భావము.

ఆవిధముగ ఆమెకు కానవచ్చిన హనుమ ఉదయ పర్వతముపై నున్న అనూరునివలె గోచరించి అచిరకాలములో రామదివాకరుని రాకను వెల్లడించు చున్నట్లుండెను.

వాసుదాసస్వామి :– తూరుపు కొండమీద అనూరుడు ఎట్టుని వాడు. ఎత్తున నున్నవాడు అనుటచే, సూర్యబింబము కానవచ్చియు కొన రాని సమయము సూచింపబడినది. హనుమంతుడనెడి అనూరుని దర్శన మగుటచే రామచంద్ర మూర్తియనెడి సూర్యుని దర్శనము శీఘ్రకాలము నందే తప్పక గల్గునని భావము.

తాత్పర్యము :– సీతాదేవి ప్రక్కలకును, మీదికిని, అశోక సాప్తశము క్రిందకిని, పరికించి చూచుచు ఆ వృక్షశాఖపై, ఉదయించు

ద్వాత్రింశ స్సర్గః

శ్లో॥ తత శ్శాఖాంతరేలీనం దృష్ట్వా చలిత మానసా,
వేష్టితార్జునవస్త్రం తం విద్యుత్సం ఘాతపింగళమ్.

పదచ్ఛేదము :– తతః – శాఖాంతరే – లీనం – దృష్ట్వా–చలితమానసా – వేష్టితార్జున వస్త్రం – తం – విద్యుత్సంఘాతపింగళమ్.

అన్వయక్రమము :– తతః, (సా) వేష్టితార్జునవస్త్రం, విద్యుత్సంఘాతపింగళం, శాఖాంతరే లీనం తం దృష్ట్వా చలితమానసా (అభవత్).

ప్రతిపదార్థము :– తతః = పిమ్మట, (సా = ఆజానకీదేవి), వేష్టితార్జునవస్త్రం = (ధరించిన) తెల్లని బట్టలు గలవాడును, విద్యుత్సంఘాతపింగళమ్ = మెఱపుతీగల సమూహమువలె పచ్చని వర్ణముగలవాడును, శాఖాంతరే లీనం = కొమ్మల నడుమ దాగియున్నవాడు నగు, తం = అనుమమను, దృష్ట్వా = చూచి, చలితమానసా = చెదరిన మనస్సుగలది, (అభవత్ = అయ్యెను).

విశేషార్థములు – వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :– 'చలితమానసా' వింతయైన రూపముతోనున్న వీడెవఁడో యేమాయామృగమై యుండునో యని భీతగ్రస్తురాలాయెనని భావము.

తాత్పర్యము :_ పిమ్మట తెల్లని వస్త్రములను ధరించి మెఱుపుల సమూహము వంటి పచ్చని ఛాయతో శింశుపావృక్షము కొమ్మల నడుమ దాగియున్న హనుమను జూచి సీతాదేవికి భీతిచే మనస్సునందు కలవరపాటు కలిగెను.

శ్లో॥ సా దదర్శ కపిం తత్ర ప్రశ్రితం ప్రియవాదినమ్,
ఫుల్లాశోకోత్కరాభాసం తప్తచామీకరేక్షణమ్. 2

పదచ్ఛేదము :_ సా - దదర్శ - కపిం - తత్ర-ప్రశ్రితం-ప్రియవాదినం - ఫుల్లాశోకోత్కరాభాసం - తప్తచామీకరేక్షణమ్.

అన్వయక్రమము :_ సా తత్ర ప్రశ్రితం, ప్రియవాదినం, ఫుల్లాశోకోత్కరాభాసం, తప్తచామీకరేక్షణం, కపిం దదర్శ.

ప్రతిపదార్థము :_ సా = ఆసీతాదేవి, తత్ర = అచ్చట, ప్రశ్రితం = వినయమంతుడును, ప్రియవాదినం = ప్రియభాషియును, ఫుల్లాశోకోత్కరాభాసం = వికసించిన అశోకపుష్పముల సమూహమువలె ప్రకాశించుచున్నవాడును, తప్తచామీకరేక్షణం = కరగింపబడిన బంగారమువలె పచ్చనైన కన్నులు గలవాడును అగు, కపిం = హనుమను, దదర్శ = చూచెను.

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :_ సా దదర్శ-సీతాదేవి పూర్వము హనుమను చూచి

శ్లో॥ సాఽథ దృష్ట్వా హరిశ్రేష్ఠం వినీతవ దవస్థితమ్,
మైథిలీ చింతయామాస విస్మయం పరమం గతా.

పదచ్ఛేదము :- సా - అథ - దృష్ట్వా - హరిశ్రేష్ఠం - వినీతవత్ - అవస్థితం - మైథిలీ - చింతయామాస - విస్మయం - పరమం - గతా.

అన్వయక్రమము :- అథ సా మైథిలీ, వినీతవ దవస్థితం హరిశ్రేష్ఠం దృష్ట్వా పరమం విస్మయంగతా చింతయామాస.

ప్రతిపదార్థము :- అథ = పిమ్మట, సా మైథిలీ = ఆసీతాదేవి, వినీతవత్ = మిక్కిలి వినయముగల వానివలె, అవస్థితం = ఉన్నట్టియున్నట్టి, హరిశ్రేష్ఠం = వానరశ్రేష్ఠుడైన యాహనుమను, దృష్ట్వా = చూచి, పరమం విస్మయంగతా = మిక్కిలి ఆశ్చర్యమునొందినదై, చింతయామాస ఆలోచించెను.

తాత్పర్యము :- అప్పుడు సీతాదేవి అచ్చట మిక్కిలి వినయముతో కూర్చుండియున్న ఆవానరోత్తముని గాంచి గొప్ప ఆశ్చర్యమునొంది ఇట్లు చింతించెను.

శ్లో॥ అహో భీమ మిదం రూపం వానరస్య దురాసదమ్,
దుర్నిరీక్ష్య మితి జ్ఞాత్వా పునరేవ ముమోహ సా. 4

పదచ్ఛేదము :- అహో - భీమం - ఇదం - రూపం - వానరస్య - దురాసదం - దుర్నిరీక్ష్యం - ఇతి - జ్ఞాత్వా - పునః - ఏవ - ముమోహ - సా.

ప్రతిపదార్థము :— [illegible]

యొక్క, ఇదం రూపం = ఈరూప విశేషము, భీమం = భయంకరమైనది యును, దురాసదం = చేరశక్యముగానిదిగను ఉన్నది, ఇదం = ఈరూపము, దుర్నిరీక్ష్యం = చూచుటకు శక్యముగా నట్టిది. ఇతి-అని, మత్వా-తలచి, సా = ఆసీతాదేవి, పునః ఏవ = మరల, ముమోహ = మూర్ఛిల్లెను.

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :— పునరేవ ముమోహ సా-రాక్షస మాయయే ఇదియని ఆలోచనగలిగి తిరిగి సీతమ్మ మూర్ఛిల్లినది.

తాత్పర్యము :— "అహా! వానరుని ఈరూపము భయంకరముగ నుండి సమీపించుట కశక్యముగనున్నదే! మరియు చూచుటకు గూడ ఈతని రూపము దుర్భరముగనేయున్నది" అని తలపోయుచు భీతితో తిరిగి సీతాదేవి మూర్ఛనొందెను.

శ్లో॥ విలలాప భృశం సీతా కరుణం భయమోహితా,
రామ రా మేతి దుఃఖార్తా లక్ష్మణేతి చ భామినీ. ౫

పదచ్ఛేదము :— విలలాప - భృశం - సీతా - కరుణం - భయమోహితా - రామ - రామ - ఇతి - దుఃఖార్తా - లక్ష్మణ - ఇతి - చ - భామినీ.

అన్వయక్రమము :— భామినీ సీతా భయమోహితా, దుఃఖార్తా రామరామేతి లక్ష్మణేతి [illegible]

ప్రతిపదార్థము :— భామినీ సీతా = స్త్రీయైనసీత, భయమోహితా = భయముచే విమోహితురాలును, దుఃఖార్తా = దుఃఖముచే పీడింప బడినదియునై, రామ రా మేతి = హారామా! రామా! యనుచు, లక్ష్మణ జేతిచ = హాలక్ష్మణా! యనుచును, భృశం కరుణం = మిక్కిలి దీనముగా, విలలాప = శోకించెను.

తాత్పర్యము :— సీతాభామిని భయమోహితు రాలును దుఃఖపీడితురాలును అగుచు, హా రామా! హా లక్ష్మణా! యని మిక్కిలి దీనముగా విలపించెను.

శ్లో॥ రురోద సహసా సీతా మందం మందస్వరా సతీ. 6

పదచ్ఛేదము :— రురోద - సహసా - సీతా - మందం - మందస్వరా - సతీ.

అన్వయక్రమము :— సీతా సహసా మందస్వరా సతీ మందం రురోద.

ప్రతిపదార్థము :— సీతా = ఆసీతమ్మ, సహసా = వెంటనే, మందస్వరా సతీ = మిక్కిలి మందమైన కంఠస్వరము గలదై, మందం = నెమ్మదిగ, రురోద = శోకించెను.

తాత్పర్యము :— అట్లుసీతాదేవి వెంటనే మిక్కిలి మందమైన స్వరముతో నెమ్మదిగ కొద్దిసేపు విలపించెను.

శ్లో॥ సా తథ దృష్ట్వా హరివరం విసీతవ దుపస్థితమ్,

అన్వయక్రమము :- అథ సా భామినీ మైథిలీ వినీతవత్ ఉపస్థితం హరివరం దృష్ట్వా అయం స్వప్నః ఇతి చింతయామాస.

ప్రతిపదార్థము :- అథ = పిమ్మట, సా భామినీ మైథిలీ = ఆ సీతా దేవి, వినీతవత్ ఉపస్థితం = వినయముగా చేరియున్న, హరి వరం = హనుమను, దృష్ట్వా = చూచి, అయం స్వప్నః ఇతి = ఇదిస్వప్నమా యని, చింతయామాస -. భావించెను.

తాత్పర్యము :- అప్పుడు సీతాదేవి అచ్చట మిక్కిలి వినయముతో కూర్చుండియున్న ఆ హనుమను జూచి, ఇది యంతయును తనకు గలిగినస్వప్నమేమోయని, భావించెను.

శ్లో॥ సా వీక్షమాణా పృథుభుగ్న వక్త్రం
శాఖామృగేంద్రస్య యథోక్త కారమ్,
దదర్శ పింగాధిపతే రమాత్యం
వాతాత్మజం బుద్ధిమతాం వరిష్ఠమ్.

పదచ్ఛేదము :- సా - వీక్షమాణా - పృథుభుగ్నవక్త్రం - శాఖామృగేంద్రస్య - యథోక్తకారమ్, దదర్శ - పింగాధిపతేః - అమాత్యం - వాతాత్మజం - బుద్ధిమతాం - వరిష్ఠమ్.

అన్వయక్రమము -: సా వీక్షమాణా, పృథుభుగ్నవక్త్రం, శాఖామృగేంద్రస్య యథోక్తకారం, పింగాధిపతేః అమాత్యం, బుద్ధిమతాం వరిష్ఠం వాతాత్మజం దదర్శ.

ప్రతిపదార్థము :- సా = ఆ సీతాదేవి, వీక్షమాణా = ...

నందనుడైనట్టి హనుమదు, దదర్శ = చూచెను.

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :— వీక్షమాణా - రాక్షసస్త్రీలు ఎవ్వరైన ఈ హనుమని సంభాషణమును వినుచున్నారేమోయను శంకతో ఇటునటు చూచుచున్నదని భావము. పృథుభుగ్నవక్త్రం - దేవేంద్రునియొక్క వజ్రప్రహారముచే-అణగి వంకరయైయున్న ముఖముగలవాడని భావము.

తాత్పర్యము :— సీతాదేవి రాక్షసస్త్రీలకు వెరచి నలువైపులకు చూచుచున్నదై తనకు సమీపమునయున్న సుగ్రీవుని మంత్రియును బుద్ధిశాలురలో అగ్రగణ్యుడును వంగియున్నట్టి ముఖము గలవాడు నగు హనుమను గాంచెను.

శ్లో॥ సా తం సమీక్ష్యైవ భృశం విషణ్ణా
గతాసుకల్పేవ బభూవ సీతా,
చిరేణ సంజ్ఞాం ప్రతిలభ్య చైవం
విచింతయామాస విశాలనేత్రా॥ 9

పదచ్ఛేదము :— సా - తం - సమీక్ష్య - ఏవ - భృశం - విషణ్ణా - గతాసుకల్పా - ఇవ - బభూవ - సీతా - చిరేణ - సంజ్ఞాం - ప్రతిలభ్య - చ - ఏవం - విచింతయామాస - విశాలనేత్రా.

అన్వయక్రమము :— సాసీతా తం సమీక్ష్యఏవ భృశం విషణ్ణా గతాసుకల్పా ఇవ బభూవ. విశాలనేత్రా (సా) చిరేణసంజ్ఞాంప్రతిలభ్య ఏవం విచింతయామాస

చిరేణ = చాలసేపటికి, సంజ్ఞాం = స్పృహను, ప్రతిలభ్య = పొంది, ఏవం = ఈ రీతిగా, విచింతయామాస = చింతింపసాగెను.

విశేషార్థములు – వ్యాఖ్యాతల అభిప్రాయములు

రా. శిరోమణి :– గతసుకల్పా విసన్నా-సీతమ్మ తనసముడు నున్న హనుమంతుని రావణునిగానే భ్రమించి భీతిచే స్పృహను గోల్పోయి ప్రాణములు పోయినట్టి దానివలె నయ్యెనని భావము.

తాత్పర్యము :– సీతాదేవి అట్టి యా హనుమంతుని చూచిన వెంటనే తీవ్రమైన విపత్కరదశను పొంది ప్రాణములు గోల్పోయినట్లు కాన్పించెను. తిరిగి కొద్దిసేపటికి ఎట్లో స్పృహను పొంది ఇట్లు చింతింపసాగెను.

శ్లో॥ స్వప్నో మయాయం వికృతోఽద్య దృష్టః
శాఖామృగ శ్శాస్త్రగణైర్నిషిద్ధః,
స్వస్త్యస్తు రామాయ సలక్ష్మణాయ
తథా పితుర్మే జనకస్య రాజ్ఞః॥ 10

పదచ్ఛేదము –: స్వప్నః – మయా – అయం – వికృతః – అద్య – దృష్టః – శాఖామృగః – శాస్త్రగణైః – నిషిద్ధః – స్వస్తి – అస్తు – రామాయ – సలక్ష్మణాయ – తథా – పితుః – మే – జనకస్య – రాజ్ఞః.

అన్వయక్రమము :- అద్య మయా అయం వికృతః స్వప్నః. దృష్టః శాస్త్రగణైః నిషిద్ధః శాఖామృగ (తత్ర) దృష్టః. సలక్ష్మణాయ రామాయ స్వస్తి అస్తు. తథా మే పితుః రాజ్ఞః జనకస్య (స్వస్తి అస్తు)

ప్రతిపదార్థము :- అద్య=నేడు, మయా-నాచేత, వికృతః = వికారమైనట్టి, అయం స్వప్నః = ఈ స్వప్నము, దృష్టః = చూడబడి నది, శాస్త్రగణైః = ధర్మశాస్త్రములచే, నిషిద్ధః = నిషేధింపబడినట్టి, శాఖామృగః = వానరము, (తత్రదృష్టః = ఆ స్వప్నమున చూడబడెను,) సలక్ష్మణాయ=లక్ష్మణసహితుడైనట్టి, రామాయ = శ్రీరామునకు, స్వస్తి అస్తు = శుభమగుగాక ; తథా = అట్లే, మే పితుః = నా తండ్రియైనట్టి, రాజ్ఞః జనకస్య = జనకమహారాజునకు, (స్వస్తి అస్తు = క్షేమమగుగాక ;)

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- శాస్త్రగణైః నిషిద్ధః - స్వప్నమున వానరుని చూచుట బంధు వినాశకర మని భావము.

తాత్పర్యము -: నేడు నాకు ఎంత భయంకరమైన స్వప్నము వచ్చినది! నాకా స్వప్నమున శాస్త్రములు నిషేధించిన వానర దర్శనము కలిగినది. ఇందువలన మావారి కెవ్వరి కేమి కీడు మూడునోగదా ; మా లక్ష్మణునితో గూడిన శ్రీరామునకు శుభమగుగాక; నా తండ్రియైన జనకునకు క్షేమ మగుగాక;

పదచ్ఛేదము :- స్వప్నః - హి - న - అయం - న - హి - మే - అస్తి - నిద్రా - శోకేన - దుఃఖేన - చ - పీడితాయాః - సుఖం - హి - మే - న - అస్తి - యతః - విహీనా - తేన - ఇందు పూర్ణ ప్రతిమాననేన.

అన్వయక్రమము :- అయంస్వప్నః నహి; శోకేన దుఃఖేన చ పీడితాయాః మే నిద్రా నహి అస్తి యతః (అహం) ఇందుపూర్ణప్రతిమాననేన తేన విహీనా (అస్మి అతః) మే సుఖం నహి అస్తి.

ప్రతిపదార్థము :- అయం = ఇది, స్వప్నః = స్వప్నము, నహి అస్తి = కానేకాదు, శోకేన = శోకముచేతను, దుఃఖేనచ = దుఃఖముచేతను, పీడితయాః = పీడింపబడినట్టి, మే = నాకు, నిద్రా = నిద్ర, నహి అస్తి = లేనేలేదు, యతః = ఏ కారణమున, (అహం = నేను) ఇందు పూర్ణప్రతిమాననేన = పూర్ణచంద్రసన్నిభమైన ముఖము కలిగినట్టి, తేన = ఆ శ్రీరామునిచే, విహీనా = వియోగము నొందినదాననో, అతః = అందు వలన, మే = నాకు, సుఖం = సుఖము, నహిఅస్తి = లేనేలేదు.

తాత్పర్యము :- నిండుచంద్రుని బోలిన ముఖము కలిగిన నా శ్రీరాముడు నాకు దూరమైయుండగా నాకు సుఖము ఎక్కడిది? సుఖము లకు దూరమై దుఃఖములో మునిగియున్న నాకు నిద్ర ఎట్లు సంభవించును? నిద్రయే లేనప్పుడు స్వప్నము కలుగుట ఎట్లు సంభవమగును? కాబట్టి నేను వానరుని జూచుట స్వప్నమనుటకు వీలులేదు.

పదచ్ఛేదము :- రామ - ఇతి - రామ - ఇతి - సదా - ఏవ - బుద్ధ్వా - విచింత్య - వాచా - బ్రువతీ - తం - ఏవ - తస్య - అను రూపం-చ - కథాం - తదర్థాం - ఏవం - ప్రపశ్యామి - తథా - శృణోమి.

అన్వయక్రమము :- (అహం) సదైవ రామేతి రామేతి బుద్ధ్వా విచింత్య వాచా తమేవ బ్రువతీ ఏవం తస్య అనురూపం ప్రపశ్యామి తథా ఏవం తదర్థాం కథాంచ శృణోమి.

ప్రతిపదార్థము :- (అహం = నేను) సదైవ = ఎల్లప్పుడును, రామేతి రామేతి = రామా రామాయని, బుద్ధ్వా విచింత్య = మనస్సున స్మరించి, వాచా=వాక్కుతో, త మేవ=ఆ శ్రీరాముని గూర్చియే, బ్రువతీ = పలుకుచున్నదాననై, ఏవం = ఈరీతిగా, తస్య = ఆ శ్రీరామునకు, అనురూపం = తగినట్టుగా, ప్రపశ్యామి = చూచుచున్నాను, తథా = అట్లే, ఏవం = ఈ రీతిగా. తదర్థాం కథాంచ = శ్రీరాముని (చరిత్రనే బోధించునట్టి) వృత్తాంతమును, శృణోమి = వినుచున్నాను.

తాత్పర్యము :- నేను నిత్యము రామా రామాయని మనస్సునందు స్మరించుచు, వాక్కులతో ఆ శ్రీరామునే కీర్తించుచున్నదానను కాబట్టి నా భావన కనుగుణమైన దృశ్యమునే ఎల్లయెదల చూచుచున్నాను. అట్టి రాముని చరిత్రను తెలుపునట్టివిషయములనే ఎల్లవేళల వినుచున్నాను.

శ్లో॥ అహం హి త స్యాద్య మనోభవేన
సంపీడితా తద్గత సర్వభావా,
విచింతయంతీ సతతం తమేవ
తథైవ పశ్యామి తథా శృణోమి. 12

అన్వయక్రమము :- అహం అద్య మనోభవేన సంపీడితా సతతం తమేవ చింతయంతీ తద్గత సర్వభావా తథైవ తస్యరూపం పశ్యామి తథా (తస్యకథాం) శృణోమి.

ప్రతిపదార్థము :- అహం = నేను, అద్య = నేడు, మనోభవేన = మన్మథునిచే, సంపీడితా = పీడింపబడిన దాననై, సతతం = నిరంతరము, తమేవ = ఆ శ్రీరామునే, చింతయంతీ = స్మరించుచున్నదాననై, తద్గత సర్వభావా = ఆ శ్రీరామునియందు లగ్నమైయున్న నా సమస్తమైన మనస్సు గలదాననై, తథైవ = ఆ రీతిగనే, తస్య రూపం = ఆ శ్రీ రాముని రూపమును, పశ్యామి = కనుగొనుచున్నాను, తథా = ఆ రీతిగా, (తస్య కథాం = అతని చరిత్రను) శృణోమి = ఆలకించుచున్నాను.

తాత్పర్యము :- నేను నేడు మన్మథునిచే పీడింపబడుచు నిరంతరము నా నాధునే స్మరించుచు, నా సమస్తమైనఆలోచనమును అతనియందే లగ్నముచేసి యుండుటచేత నా కన్నులతో నెల్లయెడలను శ్రీరాముని స్వరూపమునే చూచుచున్నాను. అట్లే నా చెవులకు వినిపించునదిగూడ అతని చరిత్రయే అగుచున్నది.

శ్లో॥ మనోరథ స్స్యా దితి చింతయామి
తథాఽపి బుద్ధ్యాపి వితర్కయామి,
కిం కారణం తస్య హి నాస్తి రూపం
సువ్యక్త రూపశ్చ వద త్యయం మామ్. 14

అన్వయక్రమము :- అయం మనోరథః స్యాత్ ఇతిచింతి
యామి: తథాపి బుద్ధ్యాపి (సఃనఇతి) వితర్కయామి: కిం కారణం(ఇతిచేత్)
తస్య రూపం నాస్తి హి: అయం సువ్యక్తరూపః మాం వదతిచ.

ప్రతిపదార్థము :- అయం = ఈ సంఘటనము, (మే) మనో
రథఃస్యాత్ = నా మానసికమైన అభిలాషయే యగును, ఇతి =అని, చింతి
యామి = భావింతును, తథాపి = అయినను, బుద్ధ్యాపి = నిశ్చలమైన బుద్ధి
తో (సః న ఇతి = అట్టిమానసిక భావనకాదని) వితర్కయామి =
ఊహించుచున్నాను. కిం కారణం (ఇతి చేత్) = కారణమేమి (అనగా)
తస్య = ఆ మానసిక భావనకు, రూపం నాస్తిహి = ప్రత్యక్షమైన రూప
ముండదుగదా। అయం = ఈ వానరుడు, సువ్యక్తరూపః=ప్రత్యక్షమైనట్టి
రూపముగలవాడై, మాం వదతిచ = నన్నుగూర్చి మాటాడుచున్నాడు
గాదను.

తాత్పర్యము :- నేను చూచుచున్న ఈ సంఘటనలు నా
మనోరథానుసారమైన భావన యేమో అను నేననుకొనుచున్నాను.
కాని పరిశీలనగా ఆలోచించిచూచినచో మరల ఇది కేవలము నా భావన
కాదని తెలియుచున్నది. ఎందుచేతననగా మానసికమైన భావనకు కన్నులకు
గోచరించు స్వరూపముండదుగదా। ఇప్పుడీ వానరుడు స్పష్టమైన రూప
ముతో నా ఎదుటనే మాటాడు చున్నాడుగదా।

శ్లో॥ నమోఽస్తు వాచస్పతయే సవజ్రిణే
స్వయంభువే చైవ హుతాశనాయ,
అనేన చోక్తం యదిదం మమాగ్రతః

పదచ్ఛేదము :- నమః - అస్తు - వాచస్పతయే - సవజ్రిణే - స్వయంభువే - చ - ఏవ - హుతాశనాయ - అనేన - చ - ఉక్తం - యత్ - ఇదం - మమ - అగ్రతః - వనౌకసా - తత్ - చ - తథా - అస్తు - న - అన్యథా.

అన్వయక్రమము :- సవజ్రిణే వాచస్పతయే నమః అస్తు; స్వయంభువే హుతాశనాయ (నమఃఅస్తు) మమ అగ్రతః అనేన వనౌకసా యత్ ఇదం ఉక్తం, తత్ తథాస్తు; అన్యథా న అస్తు.

ప్రతిపదార్థము :- సవజ్రిణే = దేవేంద్రునితో కూడినట్టి, వాచస్పతయే = బృహస్పతికి, నమః అస్తు = నమస్కారమగుగాక । స్వయంభువే = బ్రహ్మదేవునకు, హుతాశనాయ చైవ = అగ్నిదేవునకును, నమః అస్తు = నమస్కారమగుగాక ! మమ అగ్రతః = నా సమక్షమున, అనేన వనౌకసా = ఈ వానరునిచే, ఇదం యత్ ఉక్తం = ఇది ఏమి చెప్పబడెనో, తత్ = అది, తథాస్తు = అట్లే యగుగాక । అన్యథా న అస్తు = వేఱొకరీతిగా కాకుండుగాక ।

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- హనుమంతుని వచనములు సత్యములే కావలెనని సీతమ్మ దేవతా వందనము గావించుచున్నది. బృహస్పతి వాక్కులకు పతి (వాచస్పతి) కావున అతనికి నమస్కారము చేసినది. దేవేంద్రునికి వందన మెందుల కనగా, అతడు బృహస్పతికడ సత్యవచనములైన శబములను

కును అగ్నికిని సీతమ్మ వందన మిదెను అని గ్రహింపవలెను. "అగ్ని ర్వై వాచి శ్రితః" అని శ్రుతి ప్రమాణము.

తాత్పర్యము :- దేవేంద్ర సహితుడైన వాచస్పతియగు బృహస్పతికి నమస్కరించు చున్నాను. సత్యలోక ప్రభువైన బ్రహ్మదేవునకు నమస్కారము. వాక్కుల కధిష్ఠాన దైవమైన అగ్నిదేవునకు నమస్కారము. నేడు నాయెదుట ఈవానరుడు పలికినట్టి ఈరీతి అంతయును యథార్థముగ గాక ఇంకొక విధముగా గాకుండుగాక ।

ఇది శ్రీమద్వాల్మీకి రామాయణ సుందరకాండమునకు "సుబోధిని" యను ఆంధ్రవివరణమున "సీతావితర్కము" అను ముప్పదిరెండవ సర్గము.

శ్రీ రామాయ నమః

శ్రీ రామశరణ గురుభ్యో నమః

అథ త్రయస్త్రింశస్సర్గః

శ్లో॥ సో ఽవతీర్య ద్రుమాత్తస్మా ద్విద్రుమప్రతిమాననః,
వినీతవేషః కృపణః ప్రణిపత్యోపసృత్య చ. 1

శ్లో॥ తా మబ్రవీ న్మహాతేజా హనుమాన్ మారుతాత్మజః,
శిర స్యంజలి మాధాయ సీతాం మధురయా గిరా॥ 2

అన్వయక్రమము :_ విద్రుమప్రతిమాననః 'వినీతవేష' కృపణః, మహాతేజాః, మారుతాత్మజః సః హనుమాన్ తస్మాత్ ద్రుమాత్ అవతీర్య తాం సీతాం ప్రణిపత్య,ఉపసృత్యచ శిరసి అంజలిం ఆధాయ మధురయాగిరా (ఏవం) అబ్రవీత్.

ప్రతిపదార్థము :_ విద్రుమప్రతిమాననః = పగడముతో సమానమైన ముఖముగల వాడును, వినీతవేషః = వినయముగల వేషముగల వాడును, కృపణః = దీనుడును, మహాతేజాః = గొప్పతేజస్సు గలవాడును, మారుతాత్మజః = వాయుపుత్రుడును అగు, సః హనుమాన్ = ఆ హనుమ, తస్మాత్ ద్రుమాత్ = ఆ చెట్టునుండి, అవతీర్య = దిగి, తాం సీతాం = ఆ సీతాదేవిని, ప్రణిపత్య = మ్రొక్కి, ఉపసృత్య చ = సమీపించియు, శిరసి = శిరస్సున, అంజలిం ఆధాయ = అంజలిని ఘటించి, మధురయాగిరా = మధురమైనట్టి వాక్కుతో, (ఏవం = ఈరీతిగా) అబ్రవీత్ = పలికెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

మహేశ్వరతీర్థులు :_ కృపణః = సీతమ్మ యొక్క దుఃఖస్థితిని దర్శించుటచే దీనస్థితిని పొందిన వాడని అర్థము. అబ్రవీత్ - రాక్షసస్త్రీలు రాత్రి మేల్కొని నిద్రమత్తుగా నుండుటచేతను. త్రిజటాస్వప్న వృత్తాంతమును విని భయమునొంది-తమకు రక్షకురాలు సీతయే యనుభావముతో వెనుకటివలె ఆమెను పీడింపకుండుట చేతను, దైవానుగ్రహము

మహాతేజశ్శాలియైనను సీతమ్మ యొక్క క్లిష్టస్థితిని జూచి దీనుడై కొమ్మ నుండి క్రిందికి దిగి
నుంచిపో సీతాదేవికి మ్రొక్కి, వినయముతో ఆమెను సమీపించి, (పై కొమ్మనుండి క్రింది కొమ్మ పీదికివచ్చి) చేతులు జోడించి తలమీదికి చేర్చి భక్తితో ఆమెను చూచుచు మధురములైన మాటలతో ఇట్లు పలికెను.

శ్లో॥ కానుపద్మపలాశాక్షి క్లిష్టకౌశేయవాసిని,
ద్రుమస్య శాఖా మాలంబ్య తిష్ఠసి త్వ మనిందితా, 3

పదచ్ఛేదము :— కా - ను - పద్మపలాశాక్షి - క్లిష్టకౌశేయ వాసిని - ద్రుమస్య - శాఖాం - ఆలంబ్య - తిష్ఠసి - త్వం - అనిందితా.

అన్వయక్రమము :— పద్మపలాశాక్షి, క్లిష్టకౌశేయవాసిని, ద్రుమస్య శాఖాం ఆలంబ్య తిష్ఠసి, అనిందితా త్వం కా ను?

ప్రతిపదార్థము :— పద్మపలాశాక్షి = పద్మపత్రముల వంటి నేత్రములు గలదానవును, క్లిష్టకౌశేయవాసిని = నలిగి పోయిన పట్టు వస్త్రములను ధరించిన దానవును అగు ఓయమ్మా, ద్రుమస్య = వృక్షము యొక్క, శాఖాం = కొమ్మను, ఆలంబ్య = పట్టుకొని, తిష్ఠసి = నిలచి యున్నావు. అనిందితా త్వం = ఉత్తమురాలవైనట్టి నీవు. కాను=ఎవరవో?

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

మహేశ్వరతీర్థులు :— కా ను - స్పష్టమైన లక్షణములచే ఆమె సీతమ్మయేయని తనకు నిశ్చయము కలిగినను ఆమెచేతనే స్వయముగా చెప్పించుటకై ఎఱుగని వానివలె హనుమన్న సీత నిట్లడుగు చున్నాడని తెలియవలెను.

శ్లో॥ కిమర్థం తవ నేత్రాభ్యాం వారి స్రవతి శోకజమ్,
పుండరీక పలాశాభ్యాం విప్రకీర్ణ మి వోదకమ్. 4

పదచ్ఛేదము :- కిమర్థం - తవ - నేత్రాభ్యాం - వారి - స్రవతి - శోకజమ్, పుండరీకపలాశాభ్యాం - విప్రకీర్ణం - ఇవ - ఉదకమ్.

అన్వయక్రమము -: పుండరీకపలాశాభ్యాం విప్రకీర్ణం ఉదకం ఇవ, తవనేత్రాభ్యాం, కిమర్థం శోకజం వారి స్రవతి?

ప్రతిపదార్థము :- పుండరీక పలాశాభ్యాం = రెండు తామర పత్రముల నుండి, విప్రకీర్ణం ఉదకం ఇవ = కారిపోవుచున్న నీరువలె, తవ నేత్రాభ్యాం = నీ రెండు కన్నుల నుండియు, కిమర్థం = ఎందు కొఱకు, శోకజం వారి = దుఃఖబాష్పజలము, స్రవతి = స్రవించుచున్నది?

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- తవనేత్రాభ్యాం - ఆనంద బాష్పములు స్రవించవలసిన కన్నులనుండి. కిమర్థం - అనగా ఎవ్వని వంశచ్ఛేదము కొఱకోగదా అని భావము.

తాత్పర్యము :- పద్మపత్రముల నుండి నీరు జారిపడుచున్నట్లుగా సుందరమైన నీకన్నులనుండి ఇట్లు దుఃఖబాష్పములు స్రవించుచున్నవి. కారణమేమి తల్లీ!

రక్షసాం, యక్షాణాం - కిన్నరాణాం - చ - కా - త్వం - భవసి - శోభనే.

అన్వయక్రమము :- శోభనే, త్వం సురాణాం, అసురాణాంచ, నాగ గంధర్వ రక్షసాం, యక్షాణాం, కిన్నరాణాంచ కా భవసి॥

ప్రతిపదార్థము :- శోభనే = ఓమంగళ స్వరూపురాలా! త్వం = నీవు, సురాణాం = దేవతలలోను, అసురాణాంచ = దానవులలోను, నాగ గంధర్వ రక్షసాం = నాగులలోను గంధర్వులలోను రక్కసులలోను, యక్షాణాం = యక్షులలోను, కిన్నరాణాం = కిన్నరులలోను, కా భవసి = ఎవ్వతెవైయున్నావు?

తాత్పర్యము :- ఓమంగళ స్వరూపిణీ! నీవు దేవదానవులలోను, నాగగంధర్వులలోను, యక్షరాక్షసులలోను, కిన్నరులలోను ఏవర్గమునకు చెందినదానవు?

శ్లో॥ కా త్వం భవసి రుద్రాణాం మరుతాం వా వరాననే,
వసూనాం వా వరారోహే దేవతా ప్రతిభాసి మే. 6

పదచ్ఛేదము :- కా - త్వం - భవసి - రుద్రాణాం - మరుతాం - వా - వరాననే - వసూనాం - వా - వరారోహే - దేవతా - ప్రతిభాసి-మే.

అన్వయక్రమము :- వరాననే, వరారోహే, రుద్రాణాం మరు

దేవతా ప్రతిభాసి షే -దివ్యమైన నీసహజతేజముచే నీ పరాదేవతా రూపమునాకు భాసించుచునే యున్నది దీర్ఘశోకముతో ఉపవాస కృశమై ధూళిధూసరితమై యున్న నీ శరీరముగాని, నీక్లిష్ట కౌశేయవసనముగాని, మలినమై ఏకమైపోయియున్న నీ కేశజాలముగాని నీ దివ్యత్వమును నాకు మఱుగు పఱచలేకున్నవిసుమా అనుచు "బుద్ధిమతాం వరిష్ఠు"డైన హనుమ సీతమ్మనిజరూపమును చక్కగా గ్రహించెను, అని భావము.

కేవల తామసికులైన రక్కసులకే హనుమంతుని విక్రమమును గాంచుచున్నప్పుడు అతని స్వరూపము దివ్యమైనదిగా, త్రిమూర్త్యాత్మకమైనదిగా, "అనంత మవ్యక్త మచింత్య మేకం' (54సర్గము 36, 37, 38 శ్లోకములు) అగు పరతత్త్వముగా భాసించినప్పుడు పరమ సత్త్వసంపన్నుడైన ఆమహనీయునకు సీతామాత స్వ స్వరూపముతో భాసించుటలో ఆశ్చర్య మేమున్నది!

తాత్పర్యము:- పూజ్యురాలవైన ఓసుందరీ! రుద్రులలోగాని మరుత్తులలోగాని, వసువులలోగాని, నీవు ఏ వర్గమునకు చెందినదానవమ్మా! నాకు చూడగా నీవు మంగళ దేవతవుగా గన్పించు చున్నావు?

శ్లో॥ కిన్ను చంద్రమసా హీనా పతితా విబుధాలయాత్,
రోహిణీ జ్యోతిషాం శ్రేష్ఠా శ్రేష్ఠా సర్వగుణాధికా.

పదచ్ఛేదము :- కిం - ను - చంద్రమసా - హీనా-పతితా - విబుధాలయాత్ - రోహిణీ - జ్యోతిషాం-శ్రేష్ఠా-శ్రేష్ఠా-సర్వగుణాధికా.

ప్రతిపదార్థము :- (త్వం = నీవు) ...

స్వర్గలోకము నుండిపడినట్టి, జ్యోతిషాం శ్రేష్ఠా = నక్షత్రములలో శ్రేష్ఠురాలును, సర్వగుణాధికా = సమస్తసద్గుణములచే మహనీయురాలును, చంద్రమసా హీనా = చంద్రునితో వియోగము నొందినదియు నగు, శ్రేష్ఠా రోహిణీ కింను? = సర్వోత్తమురాలవైన రోహిణివా ఏమి?

శ్రేష్ఠగుణాధికా - అని పాఠాంతరము.

తాత్పర్యము:-సర్వగ్రహ నక్షత్రములలో శ్రేష్ఠురాలును, సర్వసద్గుణములచే సర్వాధికురాలును, చంద్రుని నుండి వియోగమునొంది స్వర్గమునుండి భూమిమీదకు జారిపడినయునదిగ అరోహిణీ తారవా యేమి?

శ్లో॥ కాత్వం భవసి కల్యాణి త్వ మనిందితలోచనే, 8

పదచ్ఛేదము :- కా - త్వం - భవసి - కల్యాణి - త్వం - అనిందితలోచనే.

అన్వయక్రమము :- కళ్యాణీ, అనిందితలోచనే! త్వం కా భవసి.

ప్రతిపదార్థము :- కళ్యాణీ! = ఓమంగళ స్వరూపురాలా! అనిందితలోచనే = ఉత్తమమైన నేత్రశోభగల ఓసుందరీ! త్వం కా భవసి = నీవు ఎవ్వతెవై యున్నావు?

తాత్పర్యము :- ఉత్తమమైన నేత్రశోభతో వెలుగొందుచున్న ఓ మంగళస్వరూపిణీ, నీ వెవ్వతెవో నాకు తెలుపుము.

శ్లో॥ కోపాద్వా యదివా మోహాద్భర్తార మసితేక్షణే.
వసిష్ఠం కోపయిత్వా త్వం నాసి కళ్యాణ్యరుంధతీ. 9

పదచ్ఛేదము :- కోపాత్ - వా - యది - వా - మోహాత్ - భర్తారం - అసితేక్షణే - వసిష్ఠం - కోపయిత్వా - త్వం - న - అసి - కళ్యాణీ - అరుంధతీ.

అన్వయక్రమము :- అసితేక్షణే, (త్వం) కోపాత్‌వా, యది వా మోహాత్ భర్తారం వసిష్ఠం కోపయిత్వా, (విబుధాలయాత్ పతితా) కళ్యాణీ అరుంధతీ నఅసి కిమ్?

ప్రతిపదార్థము :- అసితేక్షణే = నల్లనికన్నులుగల ఓసుందరీ? (త్వం =నీవు) కోపాద్వా= కోపమువలనగాని, యదివా మోహాత్= లేక మోహముచేతగాని, భర్తారం వసిష్ఠం = భర్తయైనట్టి వసిష్ఠమహర్షిని, కోపయిత్వా = కోపింపజేసి, విబుధాలయాత్ పతితా = స్వర్గమునుండి క్రిందికిపడిన, కళ్యాణీ అరుంధతీ న అసి (కిం) = మంగళ స్వరూపురాలైన అరుంధతివి కావుగదా.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- 'కళ్యాణీ అరుంధతీ' పూర్వము కాంతివిశేషముచే సీతమ్మను హనుమ రోహిణిగా శంకించినాడు. ఇచ్చట పాతివ్రత్యమహత్త్వముచే అరుంధతిగా శంకించు చున్నాడని తెలియవలెను.

పదచ్ఛేదము :– కః - ను - పుత్రః - పితా - భ్రాతా - భర్తా - వా - తే-సుమధ్యమే - అస్మాత్ - లోకాత్ - అముం- లోకం- గతం - త్వం - అనుశోచసి.

అన్వయక్రమము : సుమధ్యమే । అస్మాత్ లోకాత్ అముం లోకం గతం (యం) త్వం అనుశోచసి, (సః) తే పుత్రః పితా, భ్రాతా, భర్తావా, కోను (భవతి?)

ప్రతిపదార్థము :– సుమధ్యమే = ఓ సుందరాంగీ, అస్మాత్ లోకాత్ = ఈ లోకమునుండి, అముం లోకం = ఆ (పై) లోకమునకు, గతం = పోయినట్టి, యం = ఎవ్వనినిగూర్చి అయితే, త్వం = నీవు, అనుశోచసి = శోకించుచున్నావో (సః = అతడు) తే = నీకు, పుత్రః = పుత్రుడా, పితా = తండ్రియా? భ్రాతా = సోదరుడా? భర్తా వా = లేక భర్తయా? కోను (భవతి) = ఎవ్వడైయున్నాడు?

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :– 'అముంలోకంగతా' అని పాఠాంతరము. స్వర్గలోకమునుండి ఈలోకమునకు వచ్చిన దానవైననీవు, పుత్రుని గూర్చియా? భర్తనుగూర్చియా? ఎవ్వరినిగూర్చి దుఃఖించుచున్నావు? అని అర్థము చెప్పుకొనవలెను.

తాత్పర్యము :– ఈ లోకమును విడిచి పరలోకగతుడైనట్టి ఎవ్వనిగూర్చియో నీవు, దుఃఖించుచున్నట్లున్నది. అతడు నీకు పుత్రుడ

న త్వాం దేవి మహం మన్యే రాజ్ఞ స్సంజ్ఞావధారణాత్ ॥

పదచ్ఛేదము :- రోదనాత్ - అతినిశ్శ్వాసాత్ - భూమి సంస్పర్శనాత్ - అపి - న - త్వాం - దేవీం - అహం - మన్యే - రాజ్ఞః - సంజ్ఞావధారణాత్.

అన్వయక్రమము :- రోదనాత్, అతినిశ్శ్వాసాత్, భూమి సంస్పర్శనాత్ అపి రాజ్ఞః, సంజ్ఞావధారణాత్, అహం త్వాం దేవీం న మన్యే.

ప్రతిపదార్థము :- రోదనాత్ = ఏడ్పువలనను, అతినిశ్శ్వాసాత్ = దీర్ఘమైన నిట్టూర్పుల వలనను, భూమి సంస్పర్శనాత్ అపి = భూమియొక్క స్పర్శచేతను, రాజ్ఞః = రాజైన రామునియొక్క, సంజ్ఞావధారణాత్ = నామమును గ్రహించుట చేతను, త్వాం = నిన్ను, అహం = నేను, దేవీం న మన్యే = దేవవనితగా భావింపను.

విశేషార్థములు – వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- :- దుఃఖబాష్పములును, భూస్పర్శయును దేవతలకు గలుగవని ప్రసిద్ధము.

గోవిందరాజీయము :- రాజ్ఞఃసంజ్ఞావధారణాత్ - రాజలక్షణములను కలిగియుండుట వలన, అనగా సీతమ్మలో రాజపుత్రికా లక్షణములు అన్నియును స్పష్టముగా గోచరించుచున్నవని భావము.

[illegible] :- [illegible] వజ్రాంకం [illegible] పత్రవత్, యస్యాశ్చపాదతలం [illegible] [illegible]

ఖండభోగాయోర్వ్యాప్యం మధ్యాంగుళీ సంగతం, ఉన్నతం [illegible]
న స్త్రీలోచనల భోగదః.

చక్రము స్వస్తికము వజ్రము ధ్వజము మత్స్యము గొడుగు వీని యాకారమువంటి, రేఖలు పాదములందుండినచో ఆమె రాజపత్ని యగును.

కాలివ్రేళ్ళనడిమిభాగము భూమినిదాకియుండిన అఖండ భోగములు కల్గియుండును. బొటనవ్రేలు ఎత్తుగను, గుండ్రముగను నుండిన విశేష సౌఖ్యములు కలుగును.

రాజ్ఞీత్వసూచకం స్త్రీణాం పాదపృష్ఠసమున్నతమ్,
అస్వేద మసిరాఢ్యంచ మసృణం మృదుమాంసలమ్.

మీగా లెత్తుగను, చెమట లేనిదిగను, నరములు తెలియనివిగను, నునుపుగను, మెత్తగను, బలసినవిగను నుండినచో రాజభార్య యగును.

భ్రువోరంత ర్లలాటేవా మశకో రాజ్యసూచకః,
నాసాగ్రే మశకశ్శోణో మహిష్యాశ్చైవ జాయతే.

కనుబొమల నడుమగాని, లలాటమునందుగాని దోమవంటి నన్నని మచ్చ యుండిన రాజ్యప్రాప్తిగల దగును.

ఇత్యాది చిహ్నములచే సీతాదేవి రాజపత్నియని సాముద్రిక శాస్త్ర ప్రవీణుడగు హనుమంతుడు గ్రహించెను అని భావము.

తాత్పర్యము :- శోకించుట, నిట్టూర్పులు విడుచుట, భూమిపై నిలుచుట, రాజైనరాముని నామమును కీర్తించుట రాజస్త్రీలక్షణములతో శోభిల్లుచుండుట యను గుర్తులను బట్టి నీవు దేవతాస్త్రీవని నేను భావింపను.

పదచ్ఛేదము :— వ్యంజనాని - [illegible]
చ - లక్షయే - మహిషీ - భూమి పాలస్య - రాజకన్యా - చ - మే -
మతా.

అన్వయక్రమము :— తే యాని వ్యంజనాని, లక్షణానిచ లక్షయే (తాని) లక్షయతః మే (త్వం) రాజకన్యా, భూమిపాలస్య మహిషీ మతా.

ప్రతిపదార్థము :— తే = నీయొక్క, యాని వ్యంజనాని = ఏసాముద్రిక లక్షణములను, లక్షయే = కనుగొనుచున్నానో, (తానిలక్షయతః = వాటిని చూచుచున్నట్టి,) మే = నాకు, త్వం = నీవు, రాజకన్యా = రాజపుత్రివిగను, భూమి పాలస్య మహిషీ = మహారాజు యొక్క పట్ట మహిషివిగను, మతా = తోచుచున్నావు.

గోవిందరాజీయము :— వ్యంజనాని–స్తన జఘనాది అవయవములు, శుభకరమైన సుడులు, రేఖలు మున్నగుసాముద్రిక లక్షణములు.

వాసుదాసస్వామి :—

సువృత్తైః కరభాకారై రూరుభి ర్మస్పృశై ర్హతైః,
సువృత్తైః రోమరహితై ర్వ్యపేయు ర్వ్యాసు విశ్రుతాః.

తొడలు వృత్తముగను, ఏనుగుతొండము వలెను, నునుపుగను, లావుగను, సంపూర్ణముగను, వెంట్రుకలు లేనివిగను నుండిన రాజభార్య యగును.

చతుర్భిరంగుళైస్సా కటి రింకతి సంయుతా,

మొల ఇరువది నాలుగు అంగుళములు వెడల్పు గలిగి, ఎత్తై చదునుగా నుండిన పిరుదులుగలది రాజపత్నియగును. పిరుదు లున్నతముగను, బలసినవిగను, విశాలముగను నుండిన మహాభోగము గలది యగును.

తాత్పర్యము :— విశిష్టములైన నీయవయవముల శోభను, శాస్త్రసమ్మతమైన సాముద్రిక లక్షణములను బట్టి నీవు మహారాజ పుత్రికవును, మహారాజు భార్యవును అని నేను గ్రహించు చున్నాను.

శ్లో॥ రావణేన జనస్థానా ద్బలాత్ప్రమథితా యది,
సీతా త్వమసి భద్రంతే తన్మమాచక్ష్వ పృచ్ఛతః.

పదచ్ఛేదము :— రావణేన - జనస్థానాత్ - బలాత్ - ప్రమథితా - యది - సీతా - త్వం - అసి - భద్రం - తే - తత్ - మమ - ఆచక్ష్వ - పృచ్ఛతః.

అన్వయక్రమము :— త్వం జనస్థానాత్ రావణేన బలాత్ ప్రమథితా సీతా అసియది, తే భద్రం (అస్తు) పృచ్ఛతః మమ తత్ ఆచక్ష్వ.

ప్రతిపదార్థము :— త్వం = నీవు. జనస్థానాత్ = జనస్థానము నుండి, రావణేన = రావణునిచే, బలాత్ = బలవంతముగా, ప్రమథితా = పీడింపబడినట్టి, సీతా అసియది = సీతవేయైన యెడల, తే భద్రం (అస్తు) = నీకు శుభమగుగాక, పృచ్ఛతః మమ = ప్రశ్నించు చున్నట్టి నాకు, తత్ = ఆ సత్యమును, ఆచక్ష్వ = చెప్పుము.

శ్లో॥ యథా హి తవ వై ధైర్యం రూపం చాప్రతి
మానుషమ్,
తపసా చాన్వితో వేష స్త్వం రామమహిషీ ధ్రువమ్.

పదచ్ఛేదము :— యథా - హి - తవ - వై - ధైర్యం - రూపం - చ - అప్రతిమానుషమ్, తపసా - చ - అన్వితః - వేషః - త్వం - రామమహిషీ - ధ్రువమ్.

అన్వయక్రమము :— తవ ధైర్యం, అప్రతిమానుషం రూపం, తపసా అన్వితః వేషః చ, యథా (శ్రుతమ్) (తథా) స్థితా) త్వం ధ్రువం రామమహిషీ అసి.

ప్రతిపదార్థము :— తవ — నీయొక్క, ధైర్యం — ధీనస్థితియును, అప్రతిమానుషం రూపం — మానవాతీతమైనట్టిరూపమును, తపసా అన్వితః — తపస్సుతో కూడినట్టి, వేషః చ — వేషమును, యథా — ఏరీతిగా, శ్రుతం — వినబడియుండెనో, తథా (స్థితా) — అరీతిగా నున్నట్టి, త్వం — నీవు, ధ్రువం — నిశ్చయముగా, రామమహిషీ అసి — రామపత్నివే యగుదువు.

తాత్పర్యము :— ధీనమైన నీస్థితియు మానవాతీతమైన నీరూపమును, తాపసోచితమైన నీవేషమును, నేను విన్నదానికి సరిపడియున్నవి, కాబట్టి నీవు నిశ్చయముగా శ్రీరాముని పట్టపుమహిషివి.

శ్లో॥ సా తస్య వచనం శ్రుత్వా రామకీర్తన హర్షితా ।

ప్రతిపదార్థము :- సా వైదేహీ = ఆ సీతాదేవి, తస్య, = ఆ హనుమంతునియొక్క, వచనం = మాటను, శ్రుత్వా = విని, రామ కీర్తనహర్షితా = శ్రీరాముని కీర్తించుటచే సంతోషించినదై, ద్రుమాశ్రితం = చెట్టును చేరియున్నట్టి, హనూమంతం = హనుమంతునిగూర్చి, వాక్యం ఉవాచ = (ఈ) వచనమును పలికెను.

తాత్పర్యము :- సీతాదేవి హనుమమాటలను ఆలకించి, అతనిచే గావింపబడిన రామసంకీర్తనమునకు హర్షము నొందినదై ఆ వృక్షము నాశ్రయించియున్న హనుమనుద్దేశించి ఇట్లు పలికెను.

శ్లో॥ పృథివ్యాం రాజసింహానాం ముఖ్యస్య విదితాత్మనః,
స్నుషా దశరథస్యాహం శత్రుసైన్యప్రణాశినః.

పదచ్ఛేదము :- పృథివ్యాం - రాజసింహానాం - ముఖ్యస్య, విదితాత్మనః, స్నుషా - దశరథస్య - అహం - శత్రుసైన్య ప్రణాశినః.

అన్వయక్రమము :- పృథివ్యాం, రాజసింహానాం, ముఖ్యస్య, విదితాత్మనః, శత్రుసైన్యప్రణాశినః దశరథస్య అహం స్నుషా.

ప్రతిపదార్థము :- పృథివ్యాం = భూమియందు (గల) రాజసింహానాం = రాజశ్రేష్ఠులలో, ముఖ్యస్య = ప్రధానుడును, విదితాత్మనః = (ఆత్మజ్ఞానియును) సుప్రసిద్ధుడును, శత్రుసైన్యప్రణాశినః = శత్రుసైన్యములను నిర్మూలించునట్టివాడు నగు, దశరథస్య = దశరథునకు, అహం =

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- శత్రుసైన్యప్రతాపినః - నా మామ గారు దశరథుడు శత్రువులను పేక్షించువాడుగాదు. అతడే జీవించియున్నచో నేను ఈ విధముగా శత్రువులచే బాధనొందుదానను గానని సీతమ్మ భావము.

తాత్పర్యము :- భూమిపైగల రాజశ్రేష్ఠులలో ముఖ్యుడైన వాడు, జ్ఞాని, శత్రువీరులను హతమార్చు శౌర్యశాలి అని ప్రసిద్ధి నొందిన దశరథ మహారాజునకు నేను కోడలిని.

శ్లో॥ దుహితా జనక స్యాహం వైదేహస్య మహాత్మనః,
సీ తేతి నామ్నా చో క్తాహం భార్యా రామస్య ధీమతః.

పదచ్ఛేదము :- దుహితా- జనకస్య - అహం - వైదేహస్య- మహాత్మనః - సీతా - ఇతి - నామ్నా - చ - ఉక్తా - అహం - భార్యా- రామస్య - ధీమతః.

అన్వయక్రమము :- మహాత్మనః వైదేహస్య జనకస్య అహం దుహితా, నామ్నా సీతేతి ఉక్తా అహం ధీమతః రామస్య భార్యా (అస్మి).

ప్రతిపదార్థము :- మహాత్మనః = మహాత్ముడైన, వైదేహస్య జనకస్య = విదేహదేశాధిపతియగు జనకునకు, అహం = నేను, దుహితా = కుమార్తెను, నామ్నా = పేరుచే, సీతా ఇతి ఉక్తా = సీతయని పిలువబడుదాననైన, అహం = నేను, ధీమతః రామస్య = ధీశాలియైన రామునకు, భార్యా (అస్మి) = భార్యనై యున్నాను.

౪। సమా ద్వాదశ త త్రాహం రాఘవస్య నివేశనే,
భుంజానా మానుషాన్ భోగాన్ సర్వకామసమృద్ధినీ.

పదచ్ఛేదము :- సమాః - ద్వాదశ - తత్ర - అహం - రాఘవస్య - నివేశనే - భుంజానా-మానుషాన్- భోగాన్ సర్వకామసమృద్ధినీ.

అన్వయక్రమము :- తత్ర రాఘవస్య నివేశనే ద్వాదశ సమాః మానుషాన్ భోగాన్ భుంజానా, సర్వకామసమృద్ధినీ (అసమ్)

ప్రతిపదార్థము :- తత్ర = అచ్చట, రాఘవస్య = రఘు సంశవర్ధనుని, నివేశనే = భవనమున, ద్వాదశ సమాః = పండ్రెండు సంవత్సరములు, మానుషాన్ భోగాన్ = మానవసౌఖ్యములను, భుంజానా = అనుభవించు చున్నదాననై, సర్వకామ సమృద్ధినీ = అన్నిభోగ్య వస్తువులను సమృద్ధిగా గల్గిన దాననుగా (అసమ్ = ఉంటిని)

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- మానుషాన్ భోగాన్ భుంజానా మానవ రూపములో నున్నందున మనుష్య భోగములను నా లీలగా అనుభవించితిని, అని సీతమ్మ తనకు మానవరూపము సహజమైనదిగాదని ఇట్లు ధ్వనింపచేసినది.

వాసుదాసస్వామి :- ఇచ్చట పదియురెండు సంవత్సర

శ్లో॥ తత స్త్రయోదశే వర్షే రాజ్యే చేక్ష్వాకునందనమ్,
అభిషేచయితుం రాజా సోపాధ్యాయః ప్రచక్రమే. 19

పదచ్ఛేదము :- తతః - త్రయోదశే - వర్షే - రాజ్యే - చ - ఇక్ష్వాకునందనమ్ - అభిషేచయితుం - రాజా - సోపాధ్యాయః - ప్రచక్రమే.

అన్వయక్రమము :- తతః త్రయోదశేవర్షే సోపాధ్యాయః రాజా ఇక్ష్వాకునందనం రాజ్యే అభిషేచయితుం ప్రచక్రమే.

ప్రతిపదార్థము :- తతః = పిమ్మట, త్రయోదశే వర్షే = పదమూడవ ఏట, సోపాధ్యాయః = గురువైన వసిష్ఠునితో కూడినవాడై, రాజా = దశరథమహారాజు, ఇక్ష్వాకు నందనం = ఇక్ష్వాకు వంశ వర్ధనుడైన శ్రీరాముని, రాజ్యే = రాజ్యమున, అభిషేచయితుం = పట్టము గట్టుటకు, ప్రచక్రమే = ఉపక్రమించెను.

తాత్పర్యము :- పిమ్మట పదుమూడవ ఏట దశరథ మహారాజు తనగురువైన వసిష్ఠునితో గలసి నిజవంశ వర్ధనుడైన శ్రీరాముని రాజ్యమున పట్టాభిషిక్తుని చేయవలెనని సంకల్పించెను.

శ్లో॥ తస్మిన్ సంభ్రియమాణే తు రాఘవ స్యాభిషేచనే,
కైకేయీ నామ భర్తార మిదం వచన మబ్రవీత్. 20

పదచ్ఛేదము :- తస్మిన్ - సంభ్రియమాణే - తు - రాఘ

క్రియమాణేషు (సతి), కైకేయీనామ (తస్యపత్నీ) భర్తారం ఇదం వచనం అబ్రవీత్.

ప్రతిపదార్థము :- తస్మిన్ = ఆ, రాఘవస్య అభిషేచనే = శ్రీరాముని పట్టాభిషేకము, సంభ్రియమాణేషు (సతి) = ఏర్పాటు చేయబడు చుండగా, కైకేయీనామ = కైకేయి అనెడు, (తస్యపత్నీ = అతని భార్య), భర్తారం = పెనిమిటినిగూర్చి, ఇదం వచనం అబ్రవీత్ = ఈ మాటను పలికినది.

తాత్పర్యము :- శ్రీరాముని పట్టాభిషేకమును గూర్చి సన్నాహము జరుగు చుండగా కైకేయియను దశరథుని చిన్నభార్య తన భర్తతో ఇట్లు పలికెను.

శ్లో॥ న పిబేయం న ఖాదేయం ప్రత్యహం మమ భోజనమ్,
ఏష మే జీవిత స్యాంతో రామో య ద్యభిషిచ్యతే.

పదచ్ఛేదము :- న - పిబేయం - న - ఖాదేయం - ప్రత్యహం - మమ - భోజనమ్, ఏషః - మే - జీవితస్య - అంతః - రామః - యది - అభిషిచ్యతే.

అన్వయక్రమము -: రామః అభిషిచ్యతేయది అహం ప్రత్యహం నపిబేయం; మమ భోజనం నఖాదేయం; ఏషః మే జీవితస్య అంతః (భవిష్యతి).

ప్రతిపదార్థము :- రామః =శ్రీరాముడు, అభిషిచ్యతే యది=

పట్టాభిషిక్తుడైన యెడల, అహం = నేను, ప్రత్యహం = ప్రతిదినము, న పిబేయం = (నీరు) త్రాగను, మమ భోజనం = నా భోజనమును, న ఖాదేయం = తినను, ఏషః = ఈయది, మే = నాకు, జీవితస్య అంతః = జీవితమునకు అంతము, (భవిష్యతి = కాగలదు).

తాత్పర్యము :- శ్రీరాముడు నేడు పట్టాభిషిక్తుడైనచో నేటి నుండి నేను ఏనాడును ఆహారపానీయములను ముట్టను; ఈ రామ పట్టాభిషేకపు దినమే నా జీవితమునకు అంత్య దినము కాగలదు.

శ్లో॥ యత్తు దత్తం త్వయా వాక్యం ప్రీత్యా నృపతి
సత్తమ,
తచ్చేన్న విఫలం కార్యం వనం గచ్ఛతు రాఘవః.

పదచ్ఛేదము :- యత్ - తత్ - దత్తం - త్వయా - వాక్యం - ప్రీత్యా - నృపతి సత్తమ - తత్ - చేత్ - న - విఫలం - కార్యం - వనం - గచ్ఛతు - రాఘవః.

అన్వయక్రమము :- తత్, నృపతిసత్తమ, త్వయా ప్రీత్యా (పూర్వం) యత్ వాక్యం దత్తం, తత్ విఫలం కార్యం చేత్ రాఘవః వనం గచ్ఛతు.

ప్రతిపదార్థము :- తత్ = అందువలన, నృపతి సత్తమ = ఓరాజోత్తమా! త్వయా = నీచేత, (పూర్వం = మును), ప్రీత్యా =

మూడు అడివిత పడిలో పడియెను.

శ్లో॥ స రాజా సత్యవాగ్దేవ్యా వరదాన మనుస్మరన్,
ముమోహ వచనం శ్రుత్వా కైకేయ్యాః క్రూర
మప్రియమ్. 23

పదచ్ఛేదము :- సః - రాజా - సత్యవాక్ - దేవ్యాః - వర
దానం - అనుస్మరన్ - ముమోహ - వచనం - శ్రుత్వా - కైకేయ్యాః -
క్రూరం - అప్రియమ్.

అన్వయక్రమము :- సత్యవాక్ సః రాజా దేవ్యాః (దత్తం)
వరదానం అనుస్మరన్, క్రూరం, అప్రియం, కైకేయ్యాః వచనం
శ్రుత్వా ముమోహ.

ప్రతిపదార్థము :- సత్యవాక్ = సత్యవచనుడైన, సఃరాజా =
ఆదశరథుడు, దేవ్యాః (దత్తం) = భార్యకు (ఇచ్చిన), వరదానం = వర
దానమును, అనుస్మరన్ = జ్ఞాపకముచేసి కొనుచు. క్రూరం = ఘోరమై
నట్టిదియును, అప్రియం = బాధాకరమైనట్టియు నగు, కైకేయ్యాః =
కైకేయియొక్క, వచనం = మాటను, శ్రుత్వా = విని, ముమోహ =
మూర్ఛిల్లెను.

తాత్పర్యము:- సత్య పరిపాలకుడైన దశరథుడు తాను
పూర్వము ఆమెకు చేసిన వాగ్దానమును జ్ఞాపకము చేసికొనుచు ఆమె పలికిన
క్రూరమై, అప్రియమై యున్న ఆ మాటలకు వెంటనే మూర్ఛనొందెను.

పదచ్ఛేదము :- తతః- తం-స్థవిరః-రాజా-సత్యధర్మే-వ్యవ
తః-జ్యేష్ఠం - యశస్వినం - పుత్రం - రుదన్ - రాజ్యం - అయాచత•

అన్వయక్రమము :- తతః సత్యధర్మే వ్యవస్థితః స్థవిరః రాజా
రుదన్, యశస్వినం తం జ్యేష్ఠం పుత్రం రాజ్యం అయాచత.

ప్రతిపదార్థము :- తతః = అటుపిమ్మట, సత్యధర్మే =
సత్యవ్రతమునందు, వ్యవస్థితః = కట్టుబడి యున్నట్టివాడైన, స్థవిరః
రాజా = వృద్ధభూపతి, రుదన్ = విలపించుచు, యశస్వినం = కీర్తిశాలి
యగు, జ్యేష్ఠం పుత్రం = పెద్ద కుమారుని, రాజ్యం అయాచత = రాజ్య
మును యాచించెను.

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

రా. శిరోమణి :- 'రాజ్యం అయాచత' 'వనరాజ్యం అయా
చత ఇత్యర్థః' వనరాజ్యమునే గైకొనుమని, శ్రీరాముని యాచించెనని
భావము.

"సత్యధర్మే వ్యవస్థితః" అనుటకుబదులుగా "సత్యేధర్మే వ్యవస్థితః"
అని పాఠాంతరము.

తాత్పర్యము :- అప్పుడు సత్యమునకు కట్టుబడియుండు
వాడైన ఆ వృద్ధభూపతి, ఈ దారుణ పరిణామమునకు విలపించుచు, యశ
స్సునే (నిజ జీవితలక్ష్యముగా) భావించునట్టి పెద్దకుమారుడైన శ్రీరాముని
తనకు లభింపవలసిన రాజ్యమును (భరతునకు) ఇచ్చి వేయుమని యాచిం

పదచ్ఛేదము :- [illegible] శ్రీమాన్ - అభి-
షేకాత్ - పరం - ప్రియమ్ - మనసా - పూర్వం - అసాద్య - వాచా -
ప్రతిగృహీతవాన్.

అన్వయక్రమము :- శ్రీమాన్ (సః) అభిషేకాత్ పరం ప్రియం పితుః వచనం మనసా పూర్వం అసాద్య, (పునః) వాచా ప్రతిగృహీతవాన్.

ప్రతిపదార్థము :- శ్రీమాన్ = శుభలక్షణ సంపన్నుడైన, సః = ఆ శ్రీరాముడు, అభిషేకాత్ = పట్టాభిషేకము కంటెను, పరం ప్రియం = మిక్కిలి ప్రియమైనట్టి, పితుః వచనం = తండ్రిమాటను, మనసా = మనః పూర్వకముగా, పూర్వం అసాద్య = మొదట స్వీకరించి, (పునః = తరువాత) వాచా = వాగ్రూపముగా, ప్రతిగృహీతవాన్ = స్వీకరించెను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- 'మనసా పూర్వం అసాద్య' తండ్రియైన దశరథుడు తన నోటితో చెప్పక పూర్వమే దానిని నెరవేర్చుటకు నిశ్చయించుకొనెనని భావము.

తాత్పర్యము :- శుభలక్షణములకు నిలయమైన శ్రీరాముడు తండ్రి తనకు చెప్పుమాటను ఆచరించుటయే పట్టాభిషేకముకంటెగూడ ఘనముగా ఎంచుకొని, తనతండ్రి చెప్పక పూర్వమే తాను చేయుటకు మానసికముగ నిర్ణయించుకొని, పిమ్మట తండ్రిమాటలకు వాగ్రూపముగా తన అంగీకారము తెలిపెను.

పదచ్ఛేదము :- దద్యాత్ - న - ప్రతిగృహ్ణీయాత్ - సత్యం - బ్రూయాత్ - న - చ - అనృతమ్, అపి - జీవితహేతోః - హి - రామః - సత్యపరాక్రమః.

అన్వయక్రమము :- సత్యపరాక్రమః రామః (స్వయం) దద్యాత్; జీవిత హేతోః అపి న ప్రతిగృహ్ణీయాత్; సత్యం బ్రూయాత్; జీవిత హేతోః అపి అనృతం నచ బ్రూయాత్.

ప్రతిపదార్థము :- సత్యపరాక్రమః = సత్యపాలన నిమిత్తపరాక్రముడైన, రామః = శ్రీరాముడు, (స్వయం = తాను) దద్యాత్ = దానము చేయవలెను, జీవితహేతోః అపి = జీవితరక్షణ కొఱకు గూడ, న ప్రతిగృహ్ణీయాత్ = పరులనుండి స్వీకరింపరాదు, సత్యం బ్రూయాత్ = నిజమును పలుకవలెను, (జీవితహేతోః అపి = ప్రాణ రక్షణకు గూడ), అనృతం నచ బ్రూయాత్ = అసత్యము నెంత మాత్రము పలుకరాదు).

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

రా. శిరోమణి :- 'దద్యాత్ న ప్రతిగృహ్ణీయాత్' - శ్రీరాముడు ఏది ఇచ్చివేయునో దానిని తనప్రాణములను నిలుపుకొనుటకు గూడ తిరిగి తీసికొనడని అర్థము.

తాత్పర్యము :- సత్యపాలనము కొఱకు పీఠుడై జీవించుచున్నట్టి శ్రీరాముడు, తాను ఒకరికి ఇచ్చుటయేగాని తన ప్రాణసంరక్షణము

శ్లో॥ స విహాయోత్తరీయాణి మహార్హాణి మహాయశాః,
విసృజ్య మనసా రాజ్యం జనన్యై మాం సమాదిశత్.

పదచ్ఛేదము :- సః - విహాయ - ఉత్తరీయాణి - మహార్హాణి - మహాయశాః - విసృజ్య - మనసా - రాజ్యం - జనన్యై - మాం - సమాదిశత్.

అన్వయక్రమము :- మహాయశాః సః మహార్హాణి ఉత్తరీయాణి విహాయ, మనసా రాజ్యం విసృజ్య. మాం జనన్యై సమాదిశత్.

ప్రతిపదార్థము :- మహాయశాః = మహాయశస్సంపన్నుడైన, సః = ఆ శ్రీరాముడు, మహార్హాణి = అమూల్యములైనట్టి, ఉత్తరీయాణి = దుస్తులను, విహాయ = విడచిపెట్టి, రాజ్యం = సామ్రాజ్యమును, మనసా విసృజ్య = మానసికముగా పరిత్యజించి, మాం = నన్ను, జనన్యై = తల్లియగు కౌసల్యకు, సమాదిశత్ = అప్పగించెను.

తాత్పర్యము :- యశోధనుడైనట్టి శ్రీరాముడు, అమూల్యములైన తన రాజోచిత వస్త్రములను వెంటనే విడిచిపెట్టి అట్లే తన సామ్రాజ్యమును గూడ మనః పూర్వకముగా పరిత్యజించి, నన్ను తన తల్లియైన కౌసల్యా సేవికడ నుండుటకు ఆదేశించెను.

శ్లో॥ నా ఉహం తత్ర స్వర్గస్థా ప్రస్థితా వనచారిణీ,
నహి మే తేన హీనాయా వాసః స్వర్గే ఉపి రోచతే.

అన్వయక్రమము :- సా అహం, తస్య అగ్రతః పూర్వం ప్రస్థితా వనచారిణీ (అభవమ్), తేనహీనాయాః మే స్వర్గేవాసః అపి న రోచతే.

ప్రతిపదార్థము :- సా అహం = అట్టి నేను, తస్య అగ్రతః = అతనికి ముందుగనే, పూర్వం = శీఘ్రముగా, ప్రస్థితా = బయలు దేరిన దాననై, వనచారిణీ (అభవమ్) = వనచారిణి నైతిని, తేన హీనాయాః = అతని నుండి వియోగము నొందినట్టి, మే = నాకు, స్వర్గే వాసః అపి = స్వర్గము నందలి నివాసముగూడ, న రోచతే = ఇష్టముగాదు.

తాత్పర్యము :- అరీతిగా అదేశింపబడిననేను, ఆయనకంటెను ముందుగనే అరణ్య వాసమునకై బయలుదేరితిని. శ్రీరాముడు నాతో లేని యెడల స్వర్గమునందుగూడ ఒక్క క్షణము నేను వసింపజాలను.

శ్లో॥ ప్రాగేవ తు మహాభాగ స్సౌమిత్రి ర్మిత్రనందనః,
పూర్వజ స్యానుయాత్రార్థే కుశచీరై రలంకృతః. 29

పదచ్ఛేదము :- ప్రాక్ - ఏవ - తు - మహాభాగః - సౌమిత్రిః - మిత్రనందనః - పూర్వజస్య - అనుయాత్రార్థే - కుశచీరైః - అలంకృతః.

అన్వయక్రమము :- మిత్రనందనః, మహాభాగః సౌమిత్రిః. ప్రాక్ ఏవ పూర్వజస్య అనుయాత్రార్థే కుశచీరైః అలంకృతః (అభవత్)

...గజుడై న శ్రీరాముని యొక్క, అనుయాత్రార్థం = అనుగమించుటకై, ...చీరైః = నారచీరలతో, అలంకృతః (అభవత్) = అలంకరించుకొనిన వాడాయెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- ప్రాగేవ - శ్రీరాముడు నారవస్త్రము ...ధరించిన పిమ్మటనే లక్ష్మణుడు ధరించెను. కాని అనాటి అతని ఉత్సా...మును వెల్లడించుట కొఱకే సీతమ్మ ఇప్పుడిట్లు పలికినదని తెలియ ...ను.

మహాభాగః-దశరథపుత్రుడుగా శ్రీరామునితో భూమిపై అవతరించి శ్రీ మహావిష్ణువుయొక్క కర్తవ్యములో గొప్ప భాగమును తాను ...హించుటకై దేవతల కడ తాను చేసిన ప్రతిజ్ఞను సారసు దుష్టశిక్షణకై ...క్య సంహారము చేయవలసి యున్నవాడు.

సౌమిత్రిః- 'సృష్టః త్వం వనవాసాయ' అనియును 'అయోధ్యా ...మటవీం విద్ధి' అనియును పలుకుచు, నీ కర్తవ్యమంతయును అరణ్యము ...నందేగలదు: అందులకే నీవు జన్మించితివి. దానిని నీవు పాలింపుమని ...బోధించినట్టి ఉదారశీలయైన తల్లి సుమిత్రకు తగిన పుత్రుడని ...వము.

మిత్రనందనః - శ్రీరామునకు ఉచితమైన కైంకర్యమును నిర్వహించగల సమర్థుడని మిత్రులచే సంతోషపూర్వకముగా ప్రశంసింపబడిన ...వాని అర్థము.

తాత్పర్యము :- శ్రీరాముని సంరక్షణ విషయమున మిక్కిలి జాగరూకత గల వాడని మిత్రులచే అభినందింప బడిన మహాత్ముడు సుమిత్రానందనుడు అన్నతో వనవాసయాత్రకొఱకై వెడలుచు అతనికంటె ముందుగనే తాను నారపత్త్రములను ధరించి అతని ననుసరించెను.

శ్లో॥ తే వయం భర్తు రాదేశం బహుమాన్య దృఢవ్రతాః,
ప్రవిష్టాః స్మ పురా ఽదృష్టం వనం గంభీరదర్శనమ్.

పదచ్ఛేదము :- తే - వయం - భర్తుః - ఆదేశం - బహుమాన్య - దృఢవ్రతాః - ప్రవిష్టాః - స్మ - పురా - అదృష్టం - వనం - గంభీర దర్శనమ్.

అన్వయక్రమము :- తే వయం భర్తుః ఆదేశం బహుమాన్య దృఢవ్రతాః, పురా అదృష్టం, గంభీర దర్శనం వనం ప్రవిష్టాః స్మ.

ప్రతిపదార్థము :- తే వయం = ఆ మేము (మేము ముగ్వురము) భర్తుః ఆదేశం = ప్రభువుయొక్క ఆజ్ఞను, బహుమాన్య = గౌరవించి, దృఢవ్రతాః = స్థిరమైన నిశ్చయముగలవారమై, పురా అదృష్టం = పూర్వము చూచియుండనట్టి, గంభీర దర్శనం = భీకరమైన దృశ్యములు గల, వనం = అరణ్యమును, ప్రవిష్టాఃస్మ = ప్రవేశించిన వారమైతిమి.

తాత్పర్యము :- ఆ విధముగా మేము మహారాజు నాజ్ఞను శిరసావహించి, దృఢమైన నిశ్చయముతో పూర్వపరిచయ మేమియునులేని

అమితౌజసః - రక్షసా - అపహృతా - భార్యా - రావణేన - దురాత్మనా.

అన్వయక్రమము :- దండకారణ్యే వసతః, అమితౌజసః తస్య భార్యా అహం, దురాత్మనా, రక్షసా రావణేన అపహృతా.

ప్రతిపదార్థము :- దండకారణ్యే = దండకారణ్యమునందు, వసతః = నివసించు చున్నట్టివాడైన, అమితౌజసః = అమితప్రతాప శాలి యగు, తస్య = ఆ శ్రీరాముని యొక్క, భార్యా = భార్యనైనట్టి, అహం = నేను, దురాత్మనా = దుర్మార్గుడైనట్టి, రావణేన రక్షసా = రావణాసురునిచే, అపహృతా = అపహరింప బడితిని.

తాత్పర్యము :- మహాప్రతాప సంపన్నుడైన శ్రీరాముడు దండకారణ్యమునందు నివసించు చుండగా అతని భార్యనగు నన్ను దుర్మార్గుడైన రావణుడు అపహరించినాడు.

శ్లో॥ ద్వౌ మాసౌ తేన మే కాలో జీవితానుగ్రహః కృతః,
ఊర్ధ్వం ద్వాభ్యాం తు మాసాభ్యాం తత స్త్యక్ష్యామి జీవితమ్. 32

ఇత్యార్షే శ్రీమద్వాల్మీకిరామాయణే సుందరకాండే "హనుమత్సీతా సంభాషణోపక్రమో" నామ త్రయస్త్రింశ స్సర్గః.

పదచ్ఛేదము :- ద్వౌ - మాసౌ - తేన - మే - కాలః - జీవితానుగ్రహః - కృతః - ఊర్ధ్వం - ద్వాభ్యాం - తు - మాసాభ్యాం - తతః - త్యక్ష్యామి - జీవితమ్.

అన్వయక్రమము :— తేన మే ద్వౌమాసౌ జీవితానుగ్రహః కృతః; తతః ద్వాభ్యాం మాసాభ్యాం ఊర్ధ్వం, (స్వయమేవ) జీవితం త్యక్ష్యామి.

ప్రతిపదార్థము :— తేన = ఆరావణునిచే, మే = నాకు, ద్వౌ మాసౌ = రెండునెలలు, జీవితానుగ్రహః = జీవితమునకు అనుమతి కృతః = కల్పింప బడినది, తతః = అటుపిమ్మట, ద్వాభ్యాం మాసాభ్యాం ఊర్ధ్వం = రెండునెలల అనంతరము, (స్వయ మేవ = స్వయముగనే) జీవితం త్యక్ష్యామి = ప్రాణములను విడిచెదను.

తాత్పర్యము :— ఆ రావణుడు నాకు రెండు నెలల కాలము మాత్రమే జీవితావధి అనుమతించినాడు. ఆ రెండు నెలల అనంతరము నేనే ప్రాణములను విడిచి పెట్టెదను.

ఇది శ్రీమత్సుందరకాండమునకు "సుబోధిని" యను ఆంధ్రవివరణమున "హనుమత్సీతా సంభాషణోపక్రమము" అను ముప్పదిమూడవ సర్గము.

శ్రీ రామాయ నమః
శ్రీరామశరణ గురుభ్యో నమః

చతుస్త్రింశస్సర్గః

శ్లో॥ తస్యా స్తద్వచనం శ్రుత్వా హనుమాన్ హరి
పుంగవః,

అన్వయక్రమము :— హరిపుంగవః హనుమాన్ దుఃఖాభి ఘాతాయాః తస్యాః తత్వచనం దుఃఖాత్ శ్రుత్వా, సాంత్వం ఉత్తరం అబ్రవీత్.

ప్రతిపదార్థము :— హరిపుంగవః = వానర శ్రేష్ఠుడైన, హనుమాన్ = హనుమ, దుఃఖాభి ఘాతాయాః = దుఃఖముచే పీడింపబడినట్టి, తస్యాః = ఆసీతాదేవి యొక్క, తత్ వచనం = ఆ మాటను, దుఃఖాత్ = దుఃఖమున, శ్రుత్వా = విని, సాంత్వం ఉత్తరం = ఓదార్పుగల్గించునట్టి ప్రతివచనమును, అబ్రవీత్ పలికెను.

విశేషార్థములు — వ్యాఖ్యాతల అభిప్రాయములు

మహేశ్వరతీర్థులు :— దుఃఖాత్ దుఃఖాభి ఘాతాయాః— నిరంతర దుఃఖ పీడితు రాలైనట్టి సీతమ్మ యొక్క అని అర్థము.

తాత్పర్యము :— వానరోత్తముడైన హనుమ నిరంతర దుఃఖ పీడితురాలై యున్న ఆసీతాదేవి మాటలువిని విషాదముతో ఆమె నోదార్చుచు ఈ రీతిగా పలికెను.

శ్లో॥ అహం రామస్య సందేశా ద్దేవి దూత స్తవాగతః,
వైదేహి కుశలీ రామ స్స త్వాం కౌశల మబ్రవీత్.

పదచ్ఛేదము :— అహం - రామస్య - సందేశాత్ - దేవి - దూతః - తవ - ఆగతః - వైదేహి - కుశలీ - రామః - సః - త్వాం - కౌశలం - అబ్రవీత్.

ప్రతిపదార్థము :— దేవి = ఓజానకీదేవీ, అహం = నేను, రామస్య = శ్రీరాముని యొక్క, సందేశాత్ = సందేశమువలన, తవ (సమీపం)=నీదగ్గరకు, ఆగతః = వచ్చినట్టి, దూతః (అస్మి) = దూతనై యున్నాను, వైదేహి = ఓ జానకీ, రామః = శ్రీరాముడు, కుశలీ =క్షేమముగనున్నవాడు. సః = ఆతడు, త్వాం = నిన్ను, కౌశలం = కుశల వార్తను, అబ్రవీత్ = అడిగినాడు.

తాత్పర్యము :— తల్లీ! నేను శ్రీరాముని సందేశమును గైకొని దూతగా నీ యొద్దకు వచ్చితిని. అమ్మా, శ్రీరాముడు క్షేమముగ నున్నాడు. ఆతడు నీ క్షేమము నడిగినాడు.

శ్లో॥ యో బ్రాహ్మ మస్త్రం వేదాం శ్చ వేద వేదవిదాం వరః,
స త్వాం దాశరథీ రామో దేవి కౌశల మబ్రవీత్. 3

పదచ్ఛేదము :— యః - బ్రాహ్మం - అస్త్రం - వేదాన్ - చ వేద - వేదవిదాం - వరః - సః - త్వాం - దాశరథిః - రామః - దేవి - కౌశలం - అబ్రవీత్.

అన్వయక్రమము :— దేవి! యః బ్రాహ్మం అస్త్రం, వేదాంశ్చ వేద, వేదవిదాం వరః, సః దాశరథిః రామః త్వాం కౌశలం అబ్రవీత్.

ప్రతిపదార్థము :— దేవి! = ఓపూజ్యురాలా, యః = ఏమహానీయుడు, బ్రాహ్మం అస్త్రం = బ్రహ్మాస్త్రమును, వేదాం శ్చ = చతుర్వే

బ్రహ్మ సర్వదేవతాధికుడైనట్లే, బ్రహ్మాస్త్రము సర్వాస్త్రములలోను శ్రేష్ఠము. బ్రహ్మాస్త్రము నేర్చిన వాడనగా సర్వాస్త్రములను అభ్యసించి పరిణతి పొందినట్లే అని చెప్పినట్లు కాగలదు.

వేదాంశ్చ వేద = సర్వకర్మ పరిజ్ఞాతయని భావము.

వేదవిదాం వరః = జ్ఞానమార్గపారంగతుడని భావము.

వ్యాసుదాసస్వామి :— బ్రహ్మాస్త్రము తెలిసిన వాడనుటచే సమస్తాస్త్రములు తెలిసిన వాడని అర్థము. వేదములు తెలిసినవా డనుటచే షడంగములతో వేదముల నధ్యయనము చేసెననియు ధర్మ శాస్త్రము కర్మానుష్ఠానములను తెలిసిన వాడనియు అర్థము.

తాత్పర్యము :— అస్త్రరాజమైన బ్రహ్మాస్త్రమును, కర్మబ్రహ్మ లను బోధించు వేదములను చక్కగా నెఱిగియున్న దశరథనందనుడైన శ్రీరాముడు నిన్నుక్షేమవార్త నడుగుచున్నాడు తల్లీ!

శ్లో॥ లక్ష్మణశ్చ మహాతేజా భర్తుస్తే ఽనుచరః ప్రియః,
కృతవాన్ శోకసంతప్తః శిరసా తే ఽభివాదనమ్.

పదచ్ఛేదము :— లక్ష్మణః - చ - మహాతేజాః - భర్తుః - తే - అనుచరః - ప్రియః - కృతవాన్ - శోకసంతప్తః - శిరసా - తే - అభివాదనమ్.

అన్వయక్రమము :— తే భర్తుః ప్రియః అనుచరః, మహాతేజాః

ప్రతిపదార్థము :— తే భర్తుః = నీ భర్తకు, ప్రియః అనుచరః = ప్రీతిపాత్రుడై యొప్పుచుండు, మహాతేజాః = తేజశ్శాలియైన, లక్ష్మణశ్చ = లక్ష్మణుడును, శోకసంతప్తః సన్ = దుఃఖసంతప్తుడగుచు, శిరసా = శిరస్సుతో, తే = నీకు, అభివాదనం కృతవాన్ = అభివాదనము గావించియున్నాడు.

తాత్పర్యము :— నీ భర్తకు ప్రీతిపాత్రుడైన అనుచరుడగు తేజశ్శాలి లక్ష్మణుడు దుఃఖసంతప్తమైన హృదయముతో నీకు శిరస్సు వంచి అభివాదనము గావించియున్నాడమ్మా!

శ్లో॥ సా తయోః కుశలం దేవీ నిశమ్య నరసింహయోః,
ప్రీతిసంహృష్టసర్వాంగీ హనూమంతమ థాబ్రవీత్.

పదచ్ఛేదము :— సా - తయోః-కుశలం - దేవీ - నిశమ్య - నరసింహయోః - ప్రీతిసంహృష్ట సర్వాంగీ - హనూమంతం - అథ - అబ్రవీత్.

అన్వయక్రమము :- అథ సాదేవీ తయోః నరసింహయోః కుశలం నిశమ్య, ప్రీతిసంహృష్ట సర్వాంగీ (సతీ), హనూమంతం అబ్రవీత్.

ప్రతిపదార్థము :— అథ = పిమ్మట, సా దేవీ = అసీతాదేవి, తయోః నరసింహయోః = ఆ నరశ్రేష్ఠులైన రామ లక్ష్మణులయొక్క, కుశలం = క్షేమమును, నిశమ్య = ఆకర్ణించి, ప్రీతిసంహృష్ట సర్వాంగీ

శ్లో॥ కళ్యాణీ బత గాథేయం లౌకికీ ప్రతిభాతి మా
ఏతి జీవంత మానందో నరంవర్షశతా దపి. 6

పదచ్ఛేదము :- కళ్యాణీ - బత - గాథా - ఇయం - లౌకికీ ప్రతిభాతి - మా - ఏతి - జీవంతం - ఆనందః - నరం - వర్షశతాత్- అపి.

అన్వయక్రమము :- బత జీవంతం నరం ; వర్షశతాత్ అపి ఆనందః ఏతి, ఇతి ఇయం లౌకికీగాథా మా కళ్యాణీ ప్రతిభాతి.

ప్రతిపదార్థము :- బత = అహా, జీవంతం నరం = జీవించి యున్న మానవుని, వర్షశతాత్ అపి = నూఱు సంవత్సరములకు పిమ్మటనైనను, ఆనందః ఏతి = ఆనందము ప్రాప్తించును, ఇతి = అనునట్టి, ఇయం = ఈ, లౌకికీ గాథా = లౌకికమైన సూక్తి, మా = నాకు, కళ్యాణీ ప్రతిభాతి = మంగళకరమైన సత్యవాక్యముగా తోచుచున్నది.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- కళ్యాణీ - సత్యార్థా = యథార్థమైనదని భావము.

తాత్పర్యము:- అహా ! "కష్టములను సహించి జీవించి యుండు నరుడు, నూఱు సంవత్సరములకైనను తనజీవితమునకు సాఫల్యము లభించు ఆనందమును పొందితీరును" అను లోకములోని పెద్దల సూక్తి ఎంతయు యథార్థమని నేడు నాకు అనుభవ పూర్వకముగా బోధపడినది.

శ్లో॥ తయో స్సమాగమే తస్మి న్ప్రీతి రుత్పాదితాద్భుతా,
పరస్పరేణ చాలాపం విశ్వస్తౌ తౌ ప్రచక్రతుః. 7

పదచ్ఛేదము :- తయోః - సమాగమే - తస్మిన్ - ప్రీతిః - ఉత్పాదితా - అద్భుతా - పరస్పరేణ - చ - ఆలాపం - విశ్వస్తౌ - తౌ - ప్రచక్రతుః.

అన్వయక్రమము :- తస్మిన్ సమాగమే తయోః అద్భుతా ప్రీతిః ఉత్పాదితా; తౌ విశ్వస్తౌ పరస్పరేణ ఆలాపం ప్రచక్రతుః.

ప్రతిపదార్థము :- తస్మిన్ సమాగమే = ఆసమాగమము నందు, తయోః = వారిరువురికిని, అద్భుతా ప్రీతిః = మిక్కిలి గొప్పదైన ప్రీతి, ఉత్పాదితా = కలిగింప బడినది, తౌ = వారిరువును, విశ్వస్తౌ = నమ్మకము కలిగినవారై, పరస్పరేణ = ఒండొరులతో, ఆలాపం ప్రచక్రతుః = సంభాషణమును గావించిరి.

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- అద్భుతా ప్రీతిః - రామలక్ష్మణు లిరువురును తనను కలసి కొన్నంత అద్భుతమైనట్టి సంతోషము సీతమ్మకు కలిగినది.

గోవిందరాజీయము :- పరస్పరేణ ఆలాపం ప్రచక్రతుః

శ్లో॥ తస్యా స్త ద్వచనం శ్రుత్వా హనుమాన్ మారుతాత్మజః,
సీతాయా శ్శోకతప్తాయా స్సమీప ముపచక్రమే. ౮

పదచ్ఛేదము -: తస్యాః - తత్ - వచనం - శ్రుత్వా - హనుమాన్ - మారుతాత్మజః - సీతాయాః - శోకతప్తాయాః - సమీపం - ఉపచక్రమే.

అన్వయక్రమము :- మారుతాత్మజః హనుమాన్ తస్యాః తద్వచనం శ్రుత్వా శోకతప్తాయాః సీతాయాః సమీపం ఉపచక్రమే.

ప్రతిపదార్థము :- మారుతాత్మజః హనుమాన్ = వాయునందనుడైన హనుమ, తస్యాః=ఆ సీతాదేవియొక్క, త ద్వచనం శ్రుత్వా ఆ మాటవిని, శోకతప్తాయాః = శోకముచే సంతాపము నొందియున్నట్టి, సీతాయాః = సీతయొక్క, సమీపం = సన్నిధికి, ఉపచక్రమే = చేర బోవగెను.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- సమీపం ఉపచక్రమే - ఇంకను క్రిందికొమ్మ మీదికి వచ్చుచుండెనని భావము.

తాత్పర్యము :- వాయునందనుడైన హనుమ సీతమాటలను
[illegible]

పదచ్ఛేదము :— యథా - యథా - సమీపం - సః - హనుమాన్ - ఉపసర్పతి - తథా - తథా - రావణం - సా - తం - సీతా - పరిశంకతే.

అన్వయక్రమము :— సః హనుమాన్ యథాయథా (తస్యాః) సమీపం ఉపసర్పతి, తథా తథా సాసీతా తం రావణం పరిశంకతే.

ప్రతిపదార్థము :— సః హనుమాన్ = ఆ హనుమ, యథా యథా = ఏ విధముగానైతే (తస్యాః), సమీపం = (ఆసీతాదేవి) సమీపమునకు, ఉపసర్పతి = చేరుచున్నాడో, తథా తథా = అవిధముగనే, సా సీతా = ఆజానకీదేవి, తం = ఆ హనుమను, రావణం = రావణునిగా, పరిశంకతే = శంకించు చుండెను.

విశేషార్థములు — వ్యాఖ్యానాల అభిప్రాయములు

తిలకము :— పరిశంకతే - ఇంతకు పూర్వము రామునిల కీర్తనముచే విశ్వాసము గల్గియున్నప్పటికిని, రావణాసురుని మాయాధిక్యము యొక్క స్మరణము కలిగినంతనే శంకకు లోనైనదని భావము.

తాత్పర్యము :— అప్పుడు తనను హనుమంతుడు సమీపించుచున్నకొలదియును, సీతమ్మ అంతకంత కతనిని మరల రావణునిగా శంకించుచు భయపడసాగెను.

అన్వయక్రమము :- అహో, మే అస్య యత్ కథితం, ఇదం ధిక్ ధిక్ (యతః) అయం రూపాంతరం ఉపాగమ్య (ఆగతః) సః రావణః ఏవహి.

ప్రతిపదార్థము :- అహో = అక్కటా, మే = నాకు, అస్య = ఈతనియొక్క, యత్ కథితం = చెప్పబడిన దేదియున్నదో, ఇదం = ఇది, ధిక్ ధిక్కృతం = మిక్కిలి నింద్యమైనది, యతః = ఎందుచేత ననగా, అయం = ఈతడు, రూపాంతరం = మాఱువేషమును, ఉపాగమ్య = పొంది (ఆగతః = వచ్చినట్టి) సః రావణః ఏవ హి = ఆరావణా సురుడే యగునుగదా.

తాత్పర్యము :- అక్కటా! ఈతడు నాతో పలికి నదియు, నేనాతనితో పలికినదియు అంతయు మిక్కిలి నింద్యమైన విషయమే అయి నది. ఏల ననగా, ఈతడు మాయారూపమును ధరించి వచ్చిన ఆ రావణా సురుడేగాని మఱెవ్వడును గాడు.

శ్లో॥ తా మశోకస్య శాఖాం తు విముక్త్వా శోక
కర్శితా,
తస్యా మే వానవద్యాంగీ ధరణ్యాం సముపావిశత్.

పదచ్ఛేదము :- తాం - అశోకస్య - శాఖాం - తు - విముక్త్వా - శోక కర్శితా - తస్యాం - ఏవ - అనవద్యాంగీ - ధరణ్యాం - సముపా విశత్.

విముచ్య = విడిచి పెట్టి, తస్యాం ధరణ్యాం ఏవ = అచ్చట నేలమీదనే,
సముపావిశత్ = కూర్చుండెను.

విశేషార్థములు – వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :– అశోకస్య శాఖాం – అశోకవనము నందలి శింశుపావృక్షము యొక్క శాఖను అని అర్థము.

గోవిందరాజీయము :– అశోకస్య శాఖాం – అచ్చట అశోకము శింశుకము రెండు వృక్షములును కలసియే యున్నవని తెలియవలెను.

తాత్పర్యము :– శోకపీడితురాలైన అసితాసాధ్వి తాను పట్టుకొని యున్నవృక్షశాఖను విడిచి పెట్టి, ఆ చెట్టు క్రిందనేలపై చదికిలబడెను.

శ్లో॥ హనుమా నతిదుఃఖార్తాం తాం దృష్ట్వా భయమోహితామ్,
అవందత మహాబాహు స్తత స్తాం జనకాత్మజామ్,
సా చైనం భయసంత్రస్తా భూయో నైన ముదైక్షత.

పదచ్ఛేదము :– హనుమాన్ –అతిదుఃఖార్తాం – తాం–దృష్ట్వా – భయమోహితామ్, అవందత – మహాబాహుః – తతః – తాం – జనకాత్మజామ్, సా – చ – ఏనం – భయసంత్రస్తా – భూయః – న – ఏనం – సముదైక్షత.

అన్వయక్రమము :– మహాబాహుః హనుమాన్ అతిదుఃఖార్తాం, భయమోహితాం తాం దృష్ట్వా, తాం జనకాత్మజాం అవందత, ఏనం

అవంచత - నమస్కరించెను. ఏనం = ఈతనిని, దృష్ట్వా = చూచి, భయసంత్రస్తా = భయవిహ్వలు రాలైన, సా = ఆమె, భూయః = తిరిగి, ఏనం = ఈ హనుమను, న ఉదైక్షత = కన్నెత్తి చూడకుండెను

విశేషార్థములు-వ్యాఖ్యాతల అభిప్రాయములు

రా. శిరోమణి :- తాం అవంచత-రావణశంకా నివారణార్థమై హనుమ అట్లు సీతమ్మకు మ్రొక్కెనని తెలియవలెను.

తాత్పర్యము :- అమితమైన భయముతోడను, దుఃఖముతోడను పీడింపబడు చున్నట్టి ఆ సీతాదేవి మనస్సునందున్న భయమును శంకను తొలగించుటకై హనుమ ఆమెకు శిరస్సు వంచి వందనము చేసెను. కాని భయ విహ్వలు రాలైన ఆ సీతమ్మ మాత్రము అతని వైపు కన్నెత్తిచూడ కుండెను.

శ్లో॥ తం దృష్ట్వా వందమానం చ సీతా శశినిభాననా,
అబ్రవీ ద్దీర్ఘ ముచ్ఛ్వస్య వానరం మధురస్వరా. 13

పదచ్ఛేదము :- తం - దృష్ట్వా - వందమానం - చ - సీతా - శశినిభాననా - అబ్రవీత్ - దీర్ఘం - ఉచ్ఛ్వస్య - వానరం - మధుర స్వరా.

అన్వయక్రమము :- శశినిభాననా సీతా వందమానం తం వానరం దృష్ట్వా, దీర్ఘం ఉచ్ఛ్వస్య మధురస్వరా అబ్రవీత్.

దీర్ఘమైన నిట్టూర్పును వెడలించి, మధురస్వరా = తీయని కంఠముగలదై, అబ్రవీత్ = పలికెను.

తాత్పర్యము :- చంద్రునివోలె సుందరమైన ముఖముతో ప్రకాశించుచున్న ఆసీతాదేవి తనకు మ్రొక్కుచున్న ఆ వానర శ్రేష్ఠుని గాంచి దిగులుతో దీర్ఘముగ నిట్టూర్పును విడిచి మధురమైన కంఠస్వరముతో ఈరీతిగ పలికెను.

శ్లో॥ మాయాం ప్రవిష్టో మాయావీ యది త్వం రావణ
స్స్వయమ్,
ఉత్పాదయసి మే భూయః సంతాపం త న్న
శోభనమ్. 14

పదచ్ఛేదము :- మాయాం - ప్రవిష్టః - మాయావీ - యది - త్వం - రావణః - స్వయమ్ - ఉత్పాదయసి - మే - భూయః - సంతాపం - తత్ - న - శోభనమ్.

అన్వయక్రమము :- మాయావీ రావణః త్వం స్వయం మాయాం ప్రవిష్టః (సన్) మే సంతాపం ఉత్పాదయసి యది, తత్ శోభనం న.

ప్రతిపదార్థము :- మాయావీ రావణః = మాయావియైన రావణుడవగు, త్వం = నీవు, భూయః = తిరిగి, స్వయం = స్వయముగనే, మాయాం ప్రవిష్టః, (సన్) = మాయను స్వీకరించిన వాడవై,

నుగ మాయారూపమును ధరించి ఈ విధముగా నాకు సంతాపమును కలి గించుట నీ కెంతమాత్రమును మేలుగాదు సుమా।

శ్లో॥ స్వం పరిత్యజ్య రూపం యః పరివ్రాజకరూపవాన్,
జనస్థానే మయా దృష్ట స్త్వం స ఏవ హి రావణః.15

పదచ్ఛేదము :- స్వం - పరిత్యజ్య - రూపం - యః - పరివ్రాజక రూపవాన్ - జనస్థానే - మయా - దృష్టః - త్వం - సః - ఏవ - హి - రావణః.

అన్వయక్రమము :- యః స్వంరూపం పరిత్యజ్య, పరివ్రాజక రూపవాన్ (సన్) జనస్థానే మయా దృష్టః, త్వం సః రావణః ఏవహి.

ప్రతిపదార్థము :- యః = ఏ నీవు, స్వం రూపం = నిజ రూపమును, పరిత్యజ్య = విడిచి, పరివ్రాజకరూప వాన్ (సన్) - యతి వేషమును ధరించిన వాడవై, జనస్థానే = జనస్థానమునందు, మయా = నాచేత, దృష్టః = చూడబడితివో, త్వం = నీవు, సః రావణః ఏవ హి = ఆ రావణుడవేగదా!

తాత్పర్యము :- ఆ నాడు జనస్థానము నందు నీ నిజరూప మును విడిచి, యతివేషమును ధరించి, నాకు కాన వచ్చినట్టి ఆరావణుడవే నీవు ఇప్పుడీ రూపమున ఇట్లు వచ్చితివిగదా.

శ్లో॥ ఉపవాసకృశాం దీనాం కామరూప నిశాచర,
సంతాపయసి మాం భూయః సంతాపం త న్న

శ్లో॥ నర్హస్

పదచ్ఛేదము :- ఉపవాసకృశాం - దీనాం - కామరూప - నిశాచర - సంతాపయసి - మాం - భూయః - సంతాపం - తత్ - న - శోభనమ్.

అన్వయక్రమము :- కామరూప, నిశాచర, ఉపవాసకృశాం, దీనాం మాం భూయః సంతాపం సంతాపయసి, తత్ శోభనం న.

ప్రతిపదార్థము :- కామరూపః నిశాచరః = కామరూపుడవైన ఓరక్కసుడా! ఉపవాసకృశాం = ఉపవాసముచే కృశించియున్నట్టి, దీనాం మాం = దీనురాలనైన నన్ను; భూయః = తిరిగి, సంతాపం = సంతాపము గల్గునట్లుగా, సంతాపయసి = పరితపింపజేయు చున్నావు, తత్ = ఆకృత్యము, శోభనం న = క్షేమముగాదు.

తాత్పర్యము :- కామరూపమును ధరించుట స్వభావమైనట్టి ఓరావణుడా! ఉపవాసములు చేయుచు కృశించి దీనురాలనై యున్న నన్ను ఈరీతిగ నింకను సంతాపము నొందించుట నీకెంత మాత్రమును క్షేమము గాదు సుమా.

శ్లో॥ అథవా నైత దేవం హి య న్మయా పరిశంకితమ్,
మనసో హి మమ ప్రీతి రుత్పన్నా తవ దర్శనాత్ .17

పదచ్ఛేదము :- అథవా - న - ఏతత్ - ఏవం - హి - యత్ - మయా - పరిశంకితమ్, మనసః - హి - మమ - ప్రీతిః - ఉత్పన్నా - తవ - దర్శనాత్.

తాత్పర్యము :– లేక నేను శంకించినది యథార్థముగాదు అని ఒప్పుకొన వలెను. ఎందు చేతననగా, నిన్ను చూచుట చేత నామనస్సు నకు మిగుల హర్షమే కలిగినది గాని వ్యాకులత కలుగలేదు.

శ్లో॥ యది రామస్య దూత స్త్వ మాగతో భద్ర మస్తు తే,
పృచ్ఛామి త్వాం హరిశ్రేష్ఠ ప్రియా రామ
కథా హి మే. 18

పదచ్ఛేదము :– యది – రామస్య – దూతః – త్వం – ఆగతః – భద్రం – అస్తు–తే – పృచ్ఛామి –త్వాం – హరిశ్రేష్ఠ – ప్రియా – రామకథా – హి – మే.

అన్వయక్రమము :– త్వం రామస్య (సకాశాత్) ఆగతః దూతః యది, తే భద్రం అస్తు; (రామకథాం) పృచ్ఛామి, హి, మే రామ కథా ప్రియా.

ప్రతిపదార్థము :– త్వం = నీవు, రామస్య (సకాశాత్) = రాముని కడనుండి, ఆగతః = వచ్చినట్టి, దూతః యది = దూతవైన యెడల, తే = నీకు, భద్రం అస్తు = మంగళమగు గాక! (రామకథాం) పృచ్ఛామి = రాముని కథను గూర్చి అడుగుచున్నాను, హి = ఎందు చేతననగా, మే = నాకు, రామకథా = రాముని వృత్తాంతము, ప్రియా = ఇష్టమైనది.

తాత్పర్యము :– నీవు శ్రీరాముని కడనుండి వచ్చినట్టి దూత

వేయైన యెడల, నీకు మంగళ మగుగాక! రాముని గూర్చిన కథను విన గోరు చున్నాను. నాకు రాముని వృత్తాంతము మిక్కిలి ఇష్టము సుమా!

శ్లో॥ గుణాన్రామస్య కథయ ప్రియస్య మమ వానర,
చిత్తం హరసి మే సౌమ్య నదీకూలం యథా రయః.

పదచ్ఛేదము :— గుణాన్ - రామస్య - కథయ - ప్రియస్య మమ - వానర - చిత్తం - హరసి - మే - సౌమ్య - నదీకూలం - యథా - రయః.

అన్వయక్రమము :— వానర, మమప్రియస్య, రామస్య, గుణాన్ కథయ; సౌమ్య, రయః నదీకూలం యథా, త్వం మే చిత్తం హరసి.

ప్రతిపదార్థము :— వానర! = ఓ వానర శ్రేష్ఠుడా! మమ ప్రియస్య = నాకు ప్రియుడైనట్టి, రామస్య = శ్రీరామునియొక్క, గుణాన్ = గుణములను, కథయ = చెప్పుము, సౌమ్య! = ఓవానరోత్తమా!, రయః = ప్రవాహవేగము, నదీకూలంయథా = ఏటిగట్టునువలె, త్వం = నీవు, మే చిత్తం = నా మనస్సును, హరసి = హరించు చున్నావు.

విశేషార్థములు – వ్యాఖ్యాతల అభిప్రాయములు

వాసుదాసస్వామి :— దీనివలన భగవద్గుణాను భవమందు అభిలాషగలిగి, భగవద్గుణాను సంధానము చేయుచు, శిష్యునకు భగవద్గుణ

ప్రేషితం నామ పశ్యామి రాఘవేణ వనౌకసమ్. 20

పదచ్ఛేదము :— అహో - స్వప్నస్య - సుఖతా - యా - అహం - ఏవం - చిరాహృతా - ప్రేషితం - నామ - పశ్యామి - రాఘవేణ - వనౌకసమ్.

అన్వయక్రమము:— చిరాహృతా, యా అహం ఏవం రాఘవేణ ప్రేషితం వనౌకసం పశ్యామి, (తస్యాః మే) స్వప్నస్య సుఖతా అహో

ప్రతిపదార్థము :— చిరాహృతా = చిరకాలము క్రిందట, అపహరింప బడినట్టి, యా అహం = ఏనేను, ఏవం = ఇట్లు, రాఘవేణ ప్రేషితం = శ్రీరామునిచే పంపబడినట్టి, వనౌకసం = వానరుని, పశ్యామి = చూచుచున్నానో (తస్యాః మే = అట్టినాకు), స్వప్నస్య = స్వప్నము యొక్క, సుఖతా = సౌఖ్యము, అహో = ఎంతగొప్పదో;

తాత్పర్యము :— అహా! ఈ స్వప్నము ఎంతసౌఖ్యము కలిగించు చున్నది! ఏనాడో రావణునిచే అపహరింప బడినట్టినేను నాప్రియుడు పంపినదూతను, ఇట్లు నాకన్నులార గాంచగల్గుచున్నాను గదా!

శ్లో॥ స్వప్నే ఽపి యద్యహం వీరం రాఘవం సహలక్ష్మణమ్,
పశ్యేయం నావసీదేయం స్వప్నో ఽపి మమ మత్సరీ.

పదచ్ఛేదము :— స్వప్నే - అపి - యది - అహం - వీరం - రాఘవం - సహలక్ష్మణమ్ - పశ్యేయం - న - అవసీదేయం - ...

ప్రతిపదార్థము :— స్వప్నే౽పి = స్వప్న మందైనను, సహ లక్షణం = లక్ష్మణునితో గూడినట్టి, వీరం రాఘవం = వీరుడైన రాముని, అహం పశ్యేయం యది = నేను చూడగల్గినయెడల, న అవసీదేయం = నశింపను. మమ = నాకు, స్వప్నః అపి = కలగూడ, మత్సరీ = మాత్సర్యముగలది. (భవతి = అగుచున్నది.)

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :— వీరం రాఘవం-రాక్షసీ మధ్యమున నివసించు చున్నట్టి నాదుఃఖమును స్వప్నమునందు కనబడినప్పటికిని వీరుడైన రాముడు దానిని పరిహరింపగలడని రామ పరాక్రమమును సీతమ్మ ఇట్లు తెలుపు చున్నది.

సహలక్ష్మణం రాఘవం :— తాను పూర్వము ఇరువురిని కలసి చూచినట్లుగా, స్వప్నములో గూడ తిరిగి ఇరువురిని కలిసియే చూడగోరు చున్నదని భావము. లేక తాను వారినుండి వియోగము నొందినపుడు ఆ యన్నదమ్ములిరువురును గూడ పరస్పరము వియోగము నొందియున్నారు గావున, తిరిగి వారిరువురును కలిసికొన్న దృశ్యము కలలోనైన చూడ వలెనని సీతమ్మ కోరుచున్నదని భావము.

తాత్పర్యము :— నాస్వప్నమందైనను తమ్ముడైన లక్ష్మణునితో కలసి యున్న మహా వీరుడైన శ్రీరాముని నాకన్నులార చూడగలిగిన యెడల నాకష్టములను ఎట్లో ఓర్చి జీవించగలను. కాని నాయెడ స్వప్నము

శ్లో॥ నాహం స్వప్న మిమం మన్యే స్వప్నే దృష్ట్వా హి వానరమ్,
న శక్యో ఽభ్యుదయః ప్రాప్తుం ప్రాప్తశ్చాభ్యుదయో మయా. 22

పదచ్ఛేదము :- న - అహం - స్వప్నం - ఇమం - మన్యే - స్వప్నే - దృష్ట్వా - హి - వానరమ్, న - శక్యః - అభ్యుదయః - ప్రాప్తుం - ప్రాప్తః - చ - అభ్యుదయః - మయా.

అన్వయక్రమము :- అహం ఇమం, స్వప్నం న మన్యే; స్వప్నే వానరం దృష్ట్వా, అభ్యుదయః ప్రాప్తుం నహి శక్యః; మమ అభ్యుదయశ్చ ప్రాప్తః.

ప్రతిపదార్థము :- అహం = నేను, ఇమం=దీనిని, స్వప్నం= స్వప్నమునుగా, నమన్యే = తలపోయను; స్వప్నే = స్వప్నమునందు, వానరం దృష్ట్వా = వానరుని జూచి, అభ్యుదయః ప్రాప్తుం = శ్రేయస్సు పొందుటకు, నహి శక్యః = సాధ్యముగాదు గదా, మమ =నాకు, అభ్యుదయఃచ = శ్రేయస్సుగూడ, ప్రాప్తః = సిద్ధించినది.

తాత్పర్యము :- నేను చూచుచున్న సంఘటనను స్వప్నము అని అనుకొనను. స్వప్నము నందు వానరుడు కనబడినపుడు అభ్యుదయము సిద్ధించుట శక్యము కాదుగదా; నాకిప్పుడు హృదయానంద రూప

పదచ్ఛేదము :- కిం - సు - స్యాత్ - చిత్తమోహః - అయం - భవేత్ - వాతగతిః - తు - ఇయమ్: ఉన్మాదజః - వికారః - వా - స్యాత్ - అయం - మృగతృష్ణికా.

అన్వయక్రమము :- అయం చిత్తమోహః కింను? వా ఇయం వాతగతిః భవేత్? వా అయం ఉన్మాదజః వికారః స్యాత్? వా (ఇయం) మృగతృష్ణికా భవేత్?

ప్రతిపదార్థము:-అయం=ఇది, చిత్తమోహః కింను=మనస్సునందైన మోహమాయేమి; వా = లేక, ఇయం = ఇది వాతగతిః భవేత్ = వాయులక్షణమై యుండునా, వా = లేక, అయం = ఇది, ఉన్మాదజః వికారః స్యాత్ = ఉన్మాదము వలన జనించిన లక్షణమై యుండునా; వా = లేక, (ఇయం = ఇది), మృగతృష్ణికా భవేత్ = ఎండమావియై యుండునా!

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- చిత్తమోహః - నిరంతర రామ ధ్యానము వలన జనించిన - రాముడు పంపిన దూతను జూచుట, అతనితో సంభాషించుట మున్నగు రీతిగా కనబడినట్టి భ్రమ.

వాతగతిః :- ధాతావేశము మున్నగు వాని వలన కలిగినట్టి భ్రమ

ఉన్మాదః :- విరహ దశలోనున్న వారికి పైత్య ప్రకోపమువలన గలిగినట్టి వికార రూపమైన భ్రమ.

మృగతృష్ణికా :- ఎండమావులవలె లేనిది ఉన్నట్లు కనిపించుటనే గగన భ్రమ.

గోవిందరాజీయము :- చిత్తమోహము, ఉన్మాదము, ఈ రెండును మనస్స్వాస్థ్యము లేనివానికి జనించు వికారములు. వాతగతి, మృగతృష్ణికయను, ఈ రెండును, ఆరోగ్యవంతునికి గూడ కలుగు భ్రమలు.

తాత్పర్యము :- ఇది యంతయు నామనస్సునందు గల్గుచున్న మోహమై యుండునా? లేక వాయులక్షణముగా గలిగినట్టి వికారమై యుండునా! లేకనేను ఉన్మాదావస్థలో చిక్కుకొని యుంటినా? లేక ఈ సౌఖ్యము నా కొక ఎండమావియై యుండునా!

శ్లో॥ అథవా నాయ మున్మాదో మోహోఽప్యున్మాద లక్షణః,
సంబుధ్యే చాహ మాత్మాన మిమం చాపి వనౌకసమ్.

పదచ్ఛేదము :- అథవా - న- అయం - ఉన్మాదః- మోహః- అపి - ఉన్మాదలక్షణః - సంబుధ్యే - చ- అహం - ఆత్మానం - ఇమం- చ - అపి - వనౌకసమ్.

అన్వయక్రమము -: అథవా, అయం ఉన్మాదః న; ఉన్మాద లక్షణః మోహః అపిన; (యతః), అహం ఆత్మానం, ఇమం వనౌక

ననగా) అహం = నేను, ఆత్మానం = నన్ను, ఇమం వనౌకసం చ = ఈ వానరుని కూడ, సంబుధ్యే = చక్కగా గుర్తుపట్టుచున్నాను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- వెనుక చెప్పినట్టి నాలుగు పక్షములును, బుద్ధి విక్షేపము గోల్పోయినట్టి వారికే సంభవించునట్టివి. కాని నాకు నాబుద్ధి స్వాధీనములోనే యుండుటచే, మొదటి మూడును అసంభవములు। ఇక మృగతృష్ణికారూపభ్రమ, దూరము నందున్న విషయమును గూర్చియే గలుగును. ఈ వానరుడు నాకు నా ఎట్ట ఎదుటనే యున్నాడు, కాబట్టి అదియును అసంభవమే. కనుక ఈ విషయమున నాకు వెనుకటి భ్రమలకు తావు లేదని భావము.

తాత్పర్యము :- నేను జూచుచున్నట్టి ఇది యంతయు ఉన్మాదముకానేరదు: ఉన్మాదలక్షణమైనట్టి మోహము గూడ కాబోవదు. ఎందుచేతననగా నా బుద్ధి నావశముననే యుండి నన్ను, ఈ వానరుని గూడ నేను ఎట్టి భ్రమకును అవకాశము లేకుండగ చక్కగనే గుర్తించుచున్నాను.

శ్లో॥ ఇత్యేవం బహుధా సీతా సంప్రధార్య బలాబలమ్,
రక్షసాం కామరూపత్వాన్మేనే తం రాక్షసాధిపమ్. 25

పదచ్ఛేదము :- ఇతి - ఏవం - బహుధా - సీతా - సంప్రధార్య - బలాబలమ్, రక్షసాం - కామరూపత్వాత్ - మేనే - తం - రాక్షసాధిపమ్.

తిలకము :- బలాబలం - బలమనగా రాక్షసుల యొక్క కామరూపత్వ మనెడు బలము. అబలము అనగా రామదూతయైన వానరుడు సముద్రమును దాటి రాలేక పోవుట అనునది యనియు గ్రహించవలెను.

గోవిందరాజీయము :- బలాబలం-రావణుని యొక్క బలమువలన, తనమోహాదులనెడు బలహీనత వలనను హనుమన్నను రావణునిగా భావించినదని భావము.

తాత్పర్యము :- ఈరీతిగా తన ఆలోచనల యొక్క బలాబలములను నిర్ణయించి రాక్షసులకు కామరూపశక్తియుండుటచే ఎదుట నున్నట్టి ఆవానర శ్రేష్ఠుని రావణాసురుడని తలంచెను.

శ్లో॥ ఏతాం బుద్ధిం తదా కృత్వా సీతా సా తనుమధ్యమా,
న ప్రతివ్యాజహార వానరం జనకాత్మజా. 26

పదచ్ఛేదము :- ఏతాం - బుద్ధిం - తదా - కృత్వా - సీతా - సా - తనుమధ్యమా - న - ప్రతివ్యాజహార - అథ - వానరం - జనకాత్మజా.

అన్వయక్రమము :- అథ తనుమధ్యమా, జనకాత్మజా సా సీతా తదా ఏతాంబుద్ధిం కృత్వా తంవానరం న ప్రతివ్యాజహార.

ప్రతిపదార్థము :- అథ = పిమ్మట, తను మధ్యమా = సన్నని నడుము గల్గినదియును, జనకాత్మజా = జనకుని పుత్రికయైనదియు నగు,

వ్యాజహార = జవాబుచెప్పకుండెను.

తాత్పర్యము :- అప్పుడా సీతాసాధ్వి ఈ విధమైనట్టి నిశ్చయము గలిగి, ఎదుటనున్నట్టి వానరునితో ఏమియును పలుకక ఊరకుండెను.

శ్లో॥ సీతాయాః నిశ్చితం బుద్ధ్వా హనుమాన్ మారుతాత్మజః,
శ్రోత్రానుకూలైర్వచనైస్తదా తాం సంప్రహర్షయన్. 27

పదచ్ఛేదము :- సీతాయాః - నిశ్చితం - బుద్ధ్వా - హనుమాన్ - మారుతాత్మజః - శ్రోత్రానుకూలైః - తదా - తాం - సంప్రహర్షయన్.

అన్వయక్రమము :- మారుతాత్మజః హనుమాన్ సీతాయాః నిశ్చితం బుద్ధ్వా తదా శ్రోత్రానుకూలైః వచనైః తాం సం ప్రహర్షయన్ (అబ్రవీత్).

ప్రతిపదార్థము :- మారుతాత్మజః = వాయునందనుడైన, హనుమాన్ = హనుమ, సీతాయాః = సీతయొక్క, నిశ్చితం = నిశ్చయమును, బుద్ధ్వా = తెలిసికొని, తదా = అప్పుడు, శ్రోత్రానుకూలైః = చెవులకింపయినట్టి, వచనైః = మాటలతో, తాం = ఆసీతాదేవిని, సంప్రహర్షయన్ = మిక్కిలి సంతోషింపజేయుచు, (అబ్రవీత్ = పలికెను.)

తాత్పర్యము:- హనుమంతు డప్పుడు సీతాదేవికి గలిగినట్టి

సత్యవాదీ మధురవాగ్దేవో వాచస్పతిర్యథా. 28

శ్లో॥ రూపవాన్ సుభగ శ్రీమాన్ కందర్ప ఇవ మూర్తిమాన్,

స్థానక్రోధే ప్రహర్తా చ శ్రేష్ఠో లోకే మహారథః,

శ్లో॥ బాహుచ్ఛాయా మవష్టబ్ధో యస్య లోకో మహాత్మనః.

పదచ్ఛేదము –: ఆదిత్యః–ఇవ – తేజస్వీ – లోకకాంతః–శశీ–యథా– రాజా – సర్వస్య – లోకస్య – దేవః–వాచస్పతిః–యథా – విక్రమేణ – ఉపపన్నః – చ – యథా – విష్ణుః – మహాయశాః – సత్యవాదీ–మదురవాక్ – దేవః – వైశ్రవణః – యథా, – రూపవాన్ – సుభగః – శ్రీమాన్ – కందర్పః – ఇవ – మూర్తిమాన్ – స్థానక్రోధే– ప్రహర్తా–చ – శ్రేష్ఠః – లోకే – మహారథః – బాహుచ్ఛాయాం – అవష్టబ్ధః – యస్య – లోకః – మహాత్మనః.

అన్వయక్రమము :– లోకః మహాత్మనః యస్య బాహుచ్ఛాయాం అవష్టబ్ధః, (సఃరామః) ఆదిత్య ఇవ, తేజస్వీ; శశీయథా లోక కాంతః; వైశ్రవణః దేవః యథా సర్వస్యలోకస్య రాజా; విష్ణుః యథా మహాయశాః; విక్రమేణ ఉపపన్నఃచ, వాచస్పతిః దేవః యథా సత్యవాదీ మధురవాక్; మూర్తిమాన్ కందర్పః ఇవ శ్రీమాన్, రూపవాన్, సుభగః,

స్థాన క్రోధః ప్రహర్తా చ, లోకే శ్రేష్ఠః మహారథః చ (అస్తి)

ప్రతిపదార్థము :- లోకే = జగత్తు, మహాత్మనః = మహా నీయుడైన, యస్య = ఏ పురుషుని యొక్క, బాహుచ్ఛాయాం = భుజముల నీడను, అవష్టబ్ధః = నిలచియున్నదో, (సః రామః = ఆ శ్రీరాము చంద్రుడు) ఆదిత్యః ఇవ = భాస్కరుని వలె, తేజస్వీ = తేజశ్శాలి; శశీ యథా = చంద్రుని వలె, లోకకాంతః = జగత్తున కాహ్లాద కరమైన వాడు; వైశ్రవణః దేవః యథా = కుబేరుని వలె, సర్వస్య లోకస్య = సర్వలోకమునకును, రాజా = రాజు; విష్ణుః యథా = మహావిష్ణువు వలె, మహాయశాః = అమితమైన యశస్సుగల వాడును, విక్రమేణ ఉపపన్నః చ = అమిత పరాక్రమముతో కూడినట్టివాడును; దేవః వాచస్పతిః యథా = పూజ్యుడైనట్టి బృహస్పతి వలె, సత్యవాదీ = సత్యవచనుడును, మధుర వాక్ = మధురమైనట్టి వాక్కు గలవాడును; మూర్తిమాన్ కందర్పః ఇవ = శరీరముతో ప్రకాశించు మన్మథుని వలె, శ్రీమాన్ = గొప్పశోభగల నొప్పు వాడును, రూపవాన్ = రమ్యమైన రూపముతో ప్రకాశించువాడును, సుభగః = లావణ్యముతో నొప్పువాడును; స్థానక్రోధః = అవశ్యకమైన క్రోధసమయమునందు, ప్రహర్తా చ = (శత్రువులను) రూపుమాపువాడును, లోకే = జగత్తునందు, శ్రేష్ఠః = సర్వశ్రేష్ఠుడైన, మహారథః = మహా రథుడునుగా, అస్తే = వెలయుచున్నాడు.

విశేషార్థములు — వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- సర్వస్య లోకస్య రాజా-ఇన దాన్యట ప్రధానము

ఛ్ఛాయయందు విశ్రమించి సుఖించుచున్నదో అట్టి శ్రీరామ చంద్రుడు సూర్యునివలె తీవ్రమైన తేజస్సు గలవాడు; చంద్రునివలె లోకప్రియమైన చల్లని కాంతిగలవాడు; కుబేరునివలె లోకు లెల్లరియొక్క కోరెకలను దీర్చి రంజింపచేయు నట్టివాడు; శ్రీమహా విష్ణువు వలె సాటిలేని కీర్తితోను, అమితమైన విక్రమముతోను వెలయునట్టివాడు; బృహస్పతివలె సత్యమైన మధురమైన వాక్కులతో వెలయువాడు, శరీరముతో వెలయు మన్మధుని వలె దివ్యమైన శోభతోడను, సౌందర్యముతోడను, లావణ్యముతోడను ఒప్పారునట్టివాడు; కోపింపవలసిన సమయమునందు శత్రువును పరి మార్పగలవాడు; లోకమునందు సర్వాధికుడైన వీరుడు అని కీర్తింపబడు చున్నట్టివాడుసు సుమా.

శ్లో॥ అపక్రమ్యా శ్రమపదా న్మృగరూపేణ రాఘవమ్,
శూన్యే యే నాపనీతాఽసి తస్య ద్రక్ష్యసి తత్ఫలమ్.

పదచ్ఛేదము :- అపక్రమ్య-ఆశ్రమపదాత్ - మృగరూపేణ- రాఘవమ్, - శూన్యే - యేన - అపనీతా - అసి - తస్య - ద్రక్ష్యసి - తత్ - ఫలమ్.

అన్వయక్రమము :- ఆశ్రమ పదాత్ మృగ రూపేణ రాఘ వం అపక్రమ్య యేన శూన్యే అపనీతా అసి, తస్య తత్ఫలం ద్రక్ష్యసి.

ప్రతిపదార్థము :- ఆశ్రమపదాత్ = ఆశ్రమ స్థానమునుండి, మృగరూపేణ = మాయామృగ రూపముతో, రాఘవం = శ్రీరాముని,

[illegible]

మహేశ్వరతీర్థులు :– తస్యతత్ ఫలం–ఆరావణునకు మరణ రూపమైనట్టి ఫలితమును అని భావము,

తాత్పర్యము :– ఆనాడు ఆశ్రమము నుండి మాయలేడి రూపముతో శ్రీరాముని దూరముచేసి ఒంటరిగనున్న నిన్ను ఏనీచుడు అపహరించెనో అతడు తన పాపకృత్యమునకు తగు ఫలితము ననుభవించుట కొద్దికాలములోనే చూడగలవు.

శ్లో॥ అచిరాద్రావణం సంఖ్యే యః వధిష్యతి వీర్యవాన్,
క్రోధ ప్రముక్తై రిషుభి ర్జ్వలద్భిరివ పావకైః,
తే నాహం ప్రేషితో దూత స్త్వత్సకాశ మి హాగతః.

పదచ్ఛేదము :– అచిరాత్ – రావణం – సంఖ్యే – యః – వధిష్యతి – వీర్యవాన్ – క్రోధప్రముక్తైః – ఇషుభిః – జ్వలద్భిః – ఇవ – పావకైః – తేన – అహం – ప్రేషితః – దూతః – త్వత్సకాశం – ఇహ – ఆగతః.

అన్వయక్రమము :– వీర్యవాన్ యః, జ్వలద్భిః పావకైః ఇవ, క్రోధ ప్రముక్తైః ఇషుభిః అచిరాత్ సంఖ్యే రావణం వధిష్యతి, తేన ప్రేషితః దూతః అహం ఇహ త్వత్సకాశం ఆగతః.

ప్రతిపదార్థము :– వీర్యవాన్ యః = వీర్యశాలియైన ఏ మహనీయుడు, జ్వలద్భిః పావకైః ఇవ = ప్రజ్వలించు చున్న అగ్నులవంటి,

క్రోధప్రముక్తైః = క్రోధముచే విడువ బడినట్టి. ఇషుభిః = శరములచే, అచిరాత్ = కొద్దికాలములోనే, సంఖ్యే = యుద్ధమునందు, రావణం = రావణాసురుని, వధిష్యతి = సంహరింపగలడో, తేన = ఆ మహానీయునిచే, ప్రేషితః = పంపబడినట్టి, దూతః = దూతనైన, అహం = నేను, ఇహ = ఇచ్చట, త్వత్సకాశం = నీ సన్నిధికి, ఆగతః = వచ్చినవాడను.

తాత్పర్యము :- ఏ మహా వీరుడు తీవ్రమైన క్రోధముతో ప్రజ్వలించు చున్న అగ్నిశిఖల వంటి బాణములను ప్రయోగించి, కొలది కాలములోనే యుద్ధ భూమిలో రావణుని నేల గూల్ప నున్నాడో, ఆ మహాత్ముడు శ్రీరాముడు పంపగా నీకడకు నేను దూతగా వచ్చియుంటిని.

శ్లో॥ త్వద్వియోగేన దుఃఖార్తస్స త్వాం కౌశల మబ్రవీత్,

పదచ్ఛేదము :- త్వద్వియోగేన - దుఃఖార్తః - సః - త్వాం - కౌశలం - అబ్రవీత్.

అన్వయక్రమము :- త్వద్వియోగేన దుఃఖార్తః సః త్వాం కౌశలం అబ్రవీత్.

ప్రతిపదార్థము :- త్వద్వియోగేన = నీవియోగముచే, దుఃఖార్తః = శోక పీడితుడై యున్నట్టి, సః = ఆ శ్రీరాముడు, త్వాం = నిన్ను, కౌశలం అబ్రవీత్ = కుశలమడిగినాడు.

తాత్పర్యము :- నీ వియోగమువలన దుఃఖముచే [illegible]

పదచ్ఛేదము :— లక్ష్మణః - చ - మహాతేజాః - సుమిత్రా నందవర్ధనః - అభివాద్య - మహాబాహుః - సః - త్వాం - కౌశలం- అబ్రవీత్.

అన్వయక్రమము :— మహాతేజాః, మహాబాహుః, సుమిత్రా నంద వర్ధనః సః లక్ష్మణశ్చ, త్వాం అభివాద్య కౌశలం అబ్రవీత్.

ప్రతిపదార్థము :— మహాతేజాః = తేజశ్శాలియును, మహా బాహుః = పరాక్రమ శాలియును, సుమిత్రానంద వర్ధనః = సుమిత్రా నందనుడును అగు, సః లక్ష్మణశ్చ = ఆలక్ష్మణుడు గూడ, త్వాం అభి వాద్య = నీకు వందనముచేసి, కౌశలం అబ్రవీత్ = కుశల మడిగినాడు.

తాత్పర్యము :— మహాతేజస్సంపన్నుడును మహా పరాక్రమ శాలియును, సుమిత్ర ప్రియపుత్రుడు నైన, లక్ష్మణుడు గూడ, అభివాద నముగావించి నిన్ను కుశల వార్త నడుగు చున్నాడు.

శ్లో॥ రామస్య చ సఖా దేవి సుగ్రీవో నామ వానరః,
రాజా వానరముఖ్యానాం స త్వాం కౌశల మబ్రవీత్.

పదచ్ఛేదము :— రామస్య - చ - సఖా - దేవి - సుగ్రీవః- నామ - వానరః - రాజా - వానరముఖ్యానాం - సః - త్వాం -కౌశలం- అబ్రవీత్.

శ్లో॥ నిత్యం స్మరతి రామస్త్వాం ససుగ్రీవ స్సలక్ష్మణః.

పదచ్ఛేదము :— నిత్యం - స్మరతి - రామః - త్వాం - ససుగ్రీవః - సలక్ష్మణః.

అన్వయక్రమము :— ససుగ్రీవః, సలక్ష్మణః రామః నిత్యం త్వాం స్మరతి.

ప్రతిపదార్థము :— ససుగ్రీవః = సుగ్రీవునితో గూడినవాడును, సలక్ష్మణః = లక్ష్మణునితో గూడినవాడును అగు, రామః = శ్రీరాముడు, నిత్యం = ఎల్లప్పుడును, త్వాం = నిన్ను, స్మరతి = స్మరించు చున్నాడు.

తాత్పర్యము :— సుగ్రీవునితోడను, లక్ష్మణునితోడను కూడి యున్న శ్రీరామచంద్రుడు ఎల్లప్పుడు నిన్నే స్మరించు చున్నాడు సుమా.

శ్లో॥ దిష్ట్యా జీవసి వైదేహి రాక్షసీవశ మాగతా,
న చిరా ద్ద్రక్ష్యసే రామం లక్ష్మణం చ మహారథమ్,
మధ్యే వానర కోటీనాం సుగ్రీవం చామితౌజసమ్. 37

పదచ్ఛేదము :— దిష్ట్యా - జీవసి - వైదేహి - రాక్షసీవశం - ఆగతా - న - చిరాత్ - ద్రక్ష్యసే - రామం - లక్ష్మణం - చ - మహారథమ్, - మధ్యే - వానరకోటీనాం - సుగ్రీవం - చ - అమితౌజసమ్.

రథం లక్ష్మణం, రామం చ నచిరాత్ ద్రక్ష్యసి.

ప్రతిపదార్థము :- వైదేహి, = ఓ సీతాదేవీ! రాక్షసీవశం ఆగతా = రాక్షసులకు చేజిక్కినట్టి, (త్వం = నీవు), దిష్ట్యా = అదృష్ట వశముచే, జీవసి = జీవించియున్నావు, నచిరాత్ = త్వరలోనే, మహారథం రామం = మహా వీరుడైన శ్రీరాముని, లక్ష్మణంచ = లక్ష్మణుని, వానరకోటీనాం మధ్యే = వానరకోటులనడుమ, అమితౌజసం = అపారమైన ప్రతాపముగల, సుగ్రీవం చ = సుగ్రీవుని కూడ, ద్రక్ష్యసే = కనుగొన గలవు.

తాత్పర్యము :- తల్లీ, ఈ రాక్షస స్త్రీలకు చిక్కి నీవు మా అదృష్ట వశముననే ప్రాణములతో నున్నావు. ఇక మిక్కిలి త్వరలోనే మహావీరులైన రామ లక్ష్మణు లనిరువురిని, అపార వానరసైన్య మధ్యమున తేజరిల్లు శౌర్యశాలి సుగ్రీవుని కన్నులార చూడగలవు.

శ్లో॥ అహం సుగ్రీవసచివః హనుమా న్నామ వానరః,
ప్రవిష్టో నగరీం లంకాం లంఘయిత్వా మహోదధిమ్.

శ్లో॥ కృత్వా మూర్ధ్ని పదన్యాసం రావణస్య దురాత్మనః,
త్వాం ద్రష్టు ముపయాతోఽహం సమాశ్రిత్య పరా
క్రమమ్. 39

పదచ్ఛేదము :- అహం - సుగ్రీవసచివః - హనుమాన్ -

అన్వయక్రమము :- అహం, సుగ్రీవసచివః హనుమాన్నామ వానరః మహోదధిం లంఘయిత్వా, లంకానగరీం, పవిష్టః (సన్), దురాత్మనః రావణస్య మూర్ధ్ని పదన్యాసం కృత్వా పరాక్రమం సమాశ్రిత్య అహం త్వాం ద్రష్టుం ఉపయాతః అస్మి.

ప్రతిపదార్థము :- సుగ్రీవసచివః = సుగ్రీవుని మంత్రిని, హనుమాన్నామ వానరః = హనుమంతుడను పేరుగల వానరుడనైన, అహం = నేను, మహోదధిం = మహాసముద్రమును, లంఘయిత్వా = దాటి, లంకానగరీం = లంకా నగరమును, ప్రవిష్టః (సన్) = ప్రవేశించినవాడనై, పరాక్రమం సమాశ్రిత్య = పరాక్రమమును బూని, దురాత్మనః = దుర్మార్గుడైనట్టి, రావణస్య = రావణుని యొక్క, మూర్ధ్ని = తలపై, పదన్యాసం కృత్వా = పాదమును మోపి, త్వాం ద్రష్టుం = నిన్ను కనుగొనుటకై, అహం = నేను, ఉపయాతః అస్మి = వచ్చియున్నాను.

తాత్పర్యము :- సుగ్రీవుని మంత్రియగు హనుమంతుడనని పిలువబడు నేను, మహాసముద్రమును లంఘించి, లంకానగరమును జొచ్చి నా పరాక్రమమును ప్రదర్శించి, దుర్మార్గుడైన రావణుని శిరముపై నా వామ పాదమును మోపి నిన్ను తిలకించుటకై వచ్చినవాడను సుమా.

శ్లో॥ నా హ మస్మి తథా దేవి యథా మాం మవగచ్ఛసి,
విశంకా త్యజ్యతా మేషా శ్రద్ధత్స్వ వదతో మమ. 40

ఇత్యార్షే శ్రీమద్వాల్మీకి రామాయణే సుందరకాండే

పదచ్ఛేదము :- న - అహం - తథా - దేవి - యథా - మాం - అవగచ్ఛసి - విశంకా - త్యజ్యతాం - ఏషా: - శ్రద్ధత్స్వ - వదత: - మమ.

అన్వయక్రమము :- దేవి! (త్వం) యథా మాం అవగచ్ఛసి, అహం తథా నఅస్మి; ఏషా విశంకా త్యజ్యతామ్; వదత: మమ శ్రద్ధత్స్వ.

ప్రతిపదార్థము :- దేవి! = ఓ పూజ్యురాలా; (త్వం =నీవు) యథా = ఏరీతిగా, మాం అవగచ్ఛసి = నన్ను తలచున్నావో, అహం = నేను, తథా = అరీతిగా, నఅస్మి = కాను (సుమా), ఏషా విశంకా = ఈ యనుమానము, త్యజ్యతాం = విడువబడుగాక; వదత: మమ శ్రద్ధత్స్వ= (నీతో) మాటాడుచున్న నన్ను నమ్ముము.

విశేషార్థములు - వ్యాఖ్యాతల అభిప్రాయములు

వాసుదాసస్వామి :- సీతమ్మ హనుమంతుని పరీక్షించు చున్నది. అల్లే గురువును శిష్యుడుగా నుండ గోరువాడు పరీక్షించవలెను. రామచంద్రమూర్తి యొద్దకు, మారువేషముతో పోవుటకు సాహసించిన హనుమంతుడు, సీతాదేవియొద్ద కట్లు పోవుట నిప్పుతో నాడుకొనుట వంటి దని తలచెను.

తాత్పర్యము :- తల్లీ, నన్ను మాయావియైన రావణుడని భ్రమించు చున్నావు. కాని నేను అట్టివాడనుగాను సుమా! నీ మనస్సునం దున్న వ్యర్థమైన ఆ శంకను విడిచిపెట్టుము. నీకు సత్యమును తెలుప గోరుచు చెప్పుచున్న నామాటలను విశ్వసింపుము.